ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

హైదరాబాద్ 12-12-2021 ఆదివారం సిటీ సంపుటి 48. సంచిక 122 రూ. 8-00 పేజీలు 18+32 www.eenadu.net

Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

కొవిడ్ కిలోలను కరిగిద్దాం..!

లాక్‌డౌన్, వర్క్ ఫ్రమ్ హోంలతో పెరిగిన బరువును తగ్గిద్దాం..

'ఫ్యాట్ బ్రేక్'కు తోడుగా మనవంతు కృషి చేద్దాం

కొవిడ్ లాక్‌డౌన్ అనంతరం దుస్తులు బిగుతుగా మారాయా? కొంచెం ఒళ్లు చేసినట్లు అనిపిస్తోందా? అయితే మీలాంటివాళ్లు ప్రపంచవ్యాప్తంగా చాలామందే ఉన్నారు!! 30 దేశాల్లో 22 వేల మందిపై నిర్వహించిన ఓ అధ్యయనంలో ఈ విషయం తేలింది. వీరిలో మూడో వంతు మంది.. కొవిడ్ మహమ్మారి సమయంలో బరువు పెరిగారు. ఆంక్షల వల్ల ఇంటి నుంచి కదల్లేని పరిస్థితి, 'వర్క్ ఫ్రమ్ హోం' వంటివి ఇందుకు కారణం. లాక్‌డౌన్‌లు సంపూర్తిగా తొలగిపోయి, మరింత స్వేచ్ఛగా తిరిగేందుకు అనుమతులు లభించాక.. ఈ అదనపు బరువులో కొంతమేర సహజసిద్ధంగానే తగ్గొచ్చని ఆస్ట్రేలియా నిపుణులు చెబుతున్నారు. ...మిగతా 2లో

ఎప్పుడు తినాలి..
శరీర సంకేతాలను ఆలకించి.. బాగా ఆకలి వేసినప్పుడే..

ఏం చేయాలి..
క్రీడలు, నృత్యాలు, వ్యాయామం లాంటి ఉత్తేజం కలిగించే పనులు.

కెంటకీని కుదిపేసిన టోర్నడో

- ప్రకృతి విలయానికి 70 మంది మృతి
- అమెరికాలో ఆరు రాష్ట్రాలపై ప్రభావం

టెన్నెస్సీ: అమెరికా ఈశాన్య రాష్ట్రం కెంటకీలో టోర్నడో బీభత్సం సృష్టించింది. పెనుగాలులతో కూడిన ఈ తుపాను ధాటికి వేర్వేరు ఘటనల్లో సుమారు 70 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆ రాష్ట్ర గవర్నర్ ఆండీ బెషియర్ తెలిపారు. రాష్ట్రంలో సుమారు 200 మైళ్ల మేర పలు కౌంటీలను బలమైన టోర్నడో చుట్టేసిందని, కెంటకీ చరిత్రలోనే ఇది అత్యంత తీవ్రమైనదని పేర్కొన్నారు. మృతుల సంఖ్య 100 వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ...మిగతా 2లో

టోర్నడో ధాటికి కెంటకీలో పట్టాలు తప్పిన గూడ్సు రైలు

ఆర్ఆర్ఆర్ భూసేకరణకు ఆమోదం

- తొలిదశకు చేపట్టాలని రాష్ట్రానికి కేంద్రం లేఖ
- ప్రత్యేక విభాగాల ఏర్పాటుకు మొదలైన కసరత్తు

ఈనాడు, హైదరాబాద్: ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్.ఆర్.ఆర్) తొలిదశ నిర్మాణం కోసం భూ సేకరణ ప్రక్రియను చేపట్టాల్సిందిగా కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ తెలంగాణ ప్రభుత్వానికి తాజాగా లేఖ రాసింది. సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, యాదాద్రి, భువనగిరి, చౌటుప్పల్ మీదుగా నిర్మించతలపెట్టిన ఈ మార్గానికి కేంద్రం ఇటీవల ఆమోదముద్ర వేసింది. వచ్చే 25 నుంచి 30 సంవత్సరాల ట్రాఫిక్ అంచనాల మేరకు దీనిని నిర్మించాలని నిర్ణయించారు. హైదరాబాద్ అవుటర్ రింగు రోడ్డుకు అవతల 338 కిలోమీటర్ల మేర ప్రాంతీయ రింగు రోడ్డు నిర్మాణానికి కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. ...మిగతా 18లో

9 ఉమ్మడి జిల్లాల్లో ఒకేసారి ఉద్యోగుల బదలాయింపు

- 22 నుంచి కేటాయింపుల ఉత్తర్వులు 2లో

ఆ జిల్లాల్లో రాత్రి కర్ఫ్యూలు

- 10% పాజిటివిటీ రేటు ఉన్నచోట్ల ఆంక్షలకు కేంద్రం సూచన 17లో

ట్రైబ్యునల్-2 తీర్పు అమలు వద్దు

- వాదనలు సమర్పించిన తెలంగాణ
- 13న విచారించనున్న సుప్రీంకోర్టు 3లో

(c) eenadu

త్రివిధ దళాల్లో

మహిళలకు అవకాశాలెన్నో

- అందిపుచ్చుకుంటే అద్భుతమైన జీవితం
- ముందస్తు ప్రణాళికతో విజయం తథ్యం
- కెప్టెన్ ఎస్.రవీంద్ర, లెఫ్టినెంట్ కమాండర్ విజయలక్ష్మి
- 'ఈనాడు' వెబినార్‌కు విశేష స్పందన

ఈనాడు, విశాఖపట్నం: త్రివిధ దళాల్లో మహిళలకు అపార ఉద్యోగావకాశాలు రాబోతున్నాయని, ముందస్తు ప్రణాళికతో సాధన చేస్తే విజయం తథ్యమని విశాఖలోని తూర్పు నౌకాదళ అధికారులు కెప్టెన్ ఎస్.రవీంద్ర, లెఫ్టినెంట్ కమాండర్ విజయలక్ష్మి సూచించారు. 'త్రివిధ దళాల్లో అవకాశాలు' పేరిట శనివారం తూర్పు నౌకాదళం భాగస్వామ్యంతో 'ఈనాడు' నిర్వహించిన వెబినార్లో త్రివిధ దళాల్లో మహిళలకు ఉన్న అవకాశాలు, ఉద్యోగాలు, వాటికోసం రాయాల్సిన ప్రవేశపరీక్షలు, అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలు, విజయానికి అవసరమైన నైపుణ్యాలు తదితర అంశాలను వివరించారు. రాబోయేరోజుల్లో వేల ఉద్యోగాలు మహిళలకు అందుబాటులోకి రాబోతున్నాయని వెల్లడించారు. 16.5-27 ఏళ్ల మధ్య ఉన్న అవివాహిత యువతులకు పదోతరగతి, ఇంటర్, డిగ్రీ/బీటెక్ పూర్తిచేశాక పలు అవకాశాలు ఉన్నాయన్నారు. యూపీఎస్సీ పలు పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తుందన్నారు. దీంతోపాటు త్రివిధ దళాలు మూడు రకాల ప్రవేశపరీక్షలను నిర్వహించి ఎంపిక చేసుకుంటాయని వివరించారు. 10-14 సంవత్సరాల వరకు విధులు నిర్వర్తించడానికి (షార్ట్ సర్వీస్ కమిషన్), ఉద్యోగవిరమణ వరకు కొనసాగడానికి (పర్మినెంట్ కమిషన్) అవకాశాలుంటాయని, నచ్చినది ఎంచుకోవచ్చని తెలిపారు. మహిళలకు దేహదారుఢ్యం, ఎత్తు, బరువుల్లో వెసులుబాట్లు కల్పించారన్నారు. ఆంగ్లంపై పట్టు, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, గణితం, రసాయనశాస్త్రం, భౌతిక శాస్త్రాల ప్రాథమిక అంశాలపైనా, వర్తమాన వ్యవహారాలపైనా అవగాహన ఉండాలన్నారు. రోజూ అరగంట యోగా, వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండే వారు సిలబస్‌ను సాధన చేస్తే విజయం తథ్యమన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా విద్యారంగ నిపుణులు నీలమేఘశ్యామ్ దేశాయ్ వ్యవహరించారు. కార్యక్రమం తర్వాత పలువురి ప్రశ్నలకు నిపుణులు సమాధానాలు చెప్పారు.

మరిన్ని వివరాలు www.eenadu.netలో

ఎప్పుడైనా చూసే అవకాశం

త్రివిధ దళాల్లో మహిళలకు ఉన్న అవకాశాల గురించి వారికి నచ్చిన సమయంలో తెలుసుకునేందుకు వీలుగా కార్యక్రమ వీడియోను యూట్యూబ్‌లో అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమాన్ని ఇక్కడి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎప్పుడైనా వీక్షించవచ్చు.

ఆకట్టుకున్న నిపుణుల సూచనలు

కెప్టెన్ ఎస్.రవీంద్ర

లెఫ్టినెంట్ కమాండర్ విజయలక్ష్మి

అవగాహన కల్పించడానికి వచ్చిన అతిథుల సూచనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. కెప్టెన్ ఎస్.రవీంద్ర 1990లో ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్‌లో ప్రవేశించి నౌకాదళంలోని పలు యుద్ధనౌకల్లో విధులు నిర్వర్తించి, జలాంతర్గాముల నిపుణుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. లెఫ్టినెంట్ కమాండర్ విజయలక్ష్మి 2012లో ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్‌లో ప్రవేశించి, ప్రస్తుతం విశాఖలోని నౌకాదళ వాయుస్థావరం డోర్నియర్ స్క్వాడ్రన్‌లో అబ్జర్వర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

సొమ్ము మనది సోకు బ్రిటన్‌ది...

దిల్లీలో ఇంగ్లాండ్ రాజుకు పట్టాభిషేకం

జీవితకాలంలో చూడలేనంత సొమ్ము, ఆభరణాలు, విలువైన వస్తువులను భారత్ నుంచి బ్రిటన్‌కు తరలించి... తమ రాజకుటుంబానికి వాటిలో వాటాలిచ్చి... తరతరాలు కూర్చొని తిన్నా తరగనంతగా దోచుకున్న ఆంగ్లేయులు... మన డబ్బంతా పోసి వారి డాబూ దర్పాల్ని ప్రదర్శనకు పెట్టారు. బ్రిటన్‌లో కూడా జరగనంత అంగరంగ వైభవంగా దిల్లీ దర్బార్‌ను నిర్వహించి... 1911లో ఇంగ్లాండ్ రాజ దంపతులకు పట్టాభిషేకం చేశారు.

*1877*లో విక్టోరియా రాణి పేరిట, *1903*లో రాజు ఎడ్వర్డ్-7 పేరిట దర్బార్‌లు నిర్వహించినా... బ్రిటన్ రాజ కుటుంబం ఎన్నడూ వీటికి రాలేదు. కానీ *1911* డిసెంబరు *12* నాటి దర్బార్‌కు కింగ్‌జార్జ్-5, రాణి మేరీలు స్వయంగా హాజరవటంతో భారత్‌లోని బ్రిటిష్ అధికారులు చేసిన హంగామా అంతా ఇంతా కాదు.

1911 మార్చిలో భారత్‌కు వెళ్లాలన్న తన కోరికను కింగ్ జార్జ్-5 వెలిబుచ్చటంతో... డిసెంబరు *12*నాటి దర్బార్‌కు యుద్ధప్రాతిపదికన అంతా సిద్ధమైంది. ఈ పర్యటనకయ్యే ఖర్చు ఆ కాలంలోనే *7*లక్షల పౌండ్లుగా అంచనా వేశారు.

భారత ప్రభుత్వమే (బ్రిటిష్) ఈ మొత్తాన్ని భరించేలా ప్రణాళిక సిద్ధమైంది. దిల్లీ ఉత్తర భాగంలో (ప్రస్తుత కరోనేషన్ పార్క్ ప్రాంతం) తాత్కాలిక కొత్త పట్టణం నిర్మాణానికి ఏర్పాట్లు మొదలయ్యాయి. *30* గ్రామాలను ఖాళీ చేశారు. *25* చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో *40*వేల టెంట్లు వేశారు. ఇదంతా కూడా...

రాజకుటుంబీకులతో పాటు వచ్చే అతిథులు ఉండటానికి మాత్రమే. రాజు, రాణిల క్యాంపునకు దగ్గర్లో ఎవ్వరికీ చోటివ్వకుండా... చుట్టూ శానిటరీ జోన్‌ను ఏర్పాటు చేశారు. కొత్త రోడ్లు, పార్కులు తయారయ్యాయి. మిలిటరీ దళాల కోసం, ఆటపాటల కోసం, ఆరోగ్య కేంద్రాల కోసం... రాజదంపతులు అతిథులను కలవటానికి, ప్రజలకు దర్శనం ఇవ్వటానికి, పరేడ్‌ను తిలకించటానికి... ఇలా ప్రతిదానికీ ప్రత్యేక నిర్మాణాలు చేపట్టారు. ఈ దర్బార్‌కు అతిథిగా వచ్చే నిజాం మహారాజే తన కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని లక్ష పౌండ్లు పంపించారు.

డిసెంబరు *2*న ముంబయిలో అడుగుపెట్టిన రాజదంపతులకు గేట్ వే ఆఫ్ ఇండియా నిర్మాణంతో ఘనంగా ఆహ్వానం పలకాలనుకున్నారు. కానీ సమయానికి అది పూర్తి కాలేదు. దీంతో కార్డ్‌బోర్డుతో తాత్కాలికంగా దాన్ని తయారు చేసి పనికానిచ్చారు. డిసెంబరు *7*న రాజ దంపతులిద్దరూ రైలులో దిల్లీ చేరుకున్నారు.

రెండున్నర లక్షల మందితో...

డిసెంబరు *12*న జరిగిన ఈ పట్టాభిషేకానికి ప్రత్యేక రైళ్ల ద్వారా ప్రజల్ని రప్పించారు. సుమారు రెండున్నర లక్షల మంది హాజరయ్యారు. *20*వేల మందితో కూడిన సైన్యం కవాతు చేసింది. సంస్థానాధీశులంతా వచ్చి రాజదంపతుల ముందు మూడుసార్లు వంగివంగి సలామ్ చేస్తూ... వెన్ను చూపించకుండా అలాగే వెనకాలకు నడుస్తూ వెళ్లారు. (ఒక్క బరోడా మహారాజు సాయాజీరావు మాత్రం ఒక్కసారే వంగీవంగనట్లుగా తలవంచి... వెన్నుచూపిస్తూ వెళ్లిపోయారు.) మేవాడ్ రాజు మహారావు దిల్లీ రైల్వే స్టేషన్ దాకా వచ్చి... రాజుకు తలవంచటం ఇష్టం లేక... తన ప్రత్యేక రైలును వెనక్కి మళ్లించారు. భారత్‌లోని తమ యంత్రాంగం చేసిన హంగూ ఆర్భాటాలతో సంతుష్టుడైన కింగ్‌జార్జ్ రాజధానిని కోల్‌కతా నుంచి దిల్లీకి మార్చబోతున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

అమ్మో ఇంత బరువా... తలనొప్పిస్తోంది!

పట్టాభిషేకమంటే... హంగూ ఆర్భాటంతో కిరీట ధారణ చేయాలి. రాజు ఒక్కడికి పెడితే బాగుండదు.... కాబట్టి ఆయనతో పాటు రాణికి కూడా కిరీటం తప్పనిసరి. ఇంకేం... భారతీయులను పీల్చిపిప్పి చేసి గుంజిన డబ్బులు, సంస్థానాధీశుల నుంచి వసూలు చేసిన భారీ మొత్తాలతో... కొత్త కిరీటాలు తయారు చేయించారు. *2*వేల వజ్రాలు, పది పచ్చలు పొదిగిన ప్లాటినం బంగారంతో తయారు చేసిన కిరీటం సిద్ధమైంది. ఇక రాజుకోమో... *6100* వజ్రాలు, వైడూర్య, మరకత మాణిక్యాలు పొదిగిన కిలో బరువైన కిరీటం చేయించారు. సంబరంగా పట్టాభిషేకం చేసుకొని దీన్ని తలపై పెట్టుకున్నాక... "అమ్మో... ఈ కిరీటం మామూలు బరువు లేదు. మూడున్నర గంటలపాటు దీన్ని ధరించటంతో తలనొప్పి మొదలైంది" అంటూ వ్యాఖ్యానించాడు కింగ్ జార్జ్. సుమారు లక్ష వెండిరూపాయి నాణేలను కరిగించి... రాజురాణికి ప్రత్యేక సింహాసనాలు తయారు చేయించింది కోల్‌కతా రాయల్ మింట్.

కొవిడ్ కిలోలను కరిగిద్దాం..!

(మొదటి పేజీ తరువాయి)

అయితే కొవిడ్‌కు పూర్వ దశకు చేరుకోవడానికి మాత్రం మీ శరీరానికి ప్రేరణ అవసరమంటున్నారు. 'కొత్త సంవత్సరాల తీర్మానాల' కోటాలో చేర్చకుండా ఇప్పుడే దాన్ని రగిలించాలని కోరుతున్నారు. శరీరంలోని అంతర్గత 'ఫ్యాట్ బ్రేక్'ను సద్వినియోగం చేసుకొని, బరువును తగ్గించుకోవాలని సూచిస్తున్నారు.

'సెట్' చేస్తుంది..

సాధారణ వ్యక్తుల్లో కొన్ని కిలోలు అటూఇటుగా స్థిరమైన బరువు కొనసాగుతుంది. దీనికి కారణం 'సెట్ పాయింట్'. బరువు నిర్దిష్ట స్థాయి దాటితే అది క్రియాశీలమవుతుంది. వెంటనే రక్షణ యంత్రాంగాలను ప్రేరేపిస్తుంది. అవి మనల్ని పూర్వస్థితికి తీసుకెళుతాయి. ఒకవేళ బరువు పెరిగితే.. ఆకలిని తగ్గించడం ద్వారా శరీరం స్పందిస్తుంది. కొంచెం తినగానే కడుపు నిండిందన్న భావనను కలిగిస్తుంది. ఇందుకోసం ఆకలికి సంబంధించిన హార్మోన్ల పోకడలో మార్పులు చేస్తుంది. శరీరకంగా చురుగ్గా ఉండటంపై ఆసక్తిని పెంచుతుంది. ఫలితంగా నడక వంటి ఆలోచిత చర్యలను; అనాలోచితంగా కాళ్లు, చేతులను చిన్నగా కదిలించడం వంటి లక్షణాలను ప్రదర్శిస్తారు. ఇలాంటి అనేక శరీరక స్పందనలను 'ఫ్యాట్ బ్రేక్'గా కూడా పిలుస్తున్నారు. కొవ్వు పేరుకుపోయే ప్రక్రియను ఇది నెమ్మదింపచేయడమే దీనికి కారణం. దీన్నిబట్టి బరువును తగ్గించుకునే మీ ప్రయత్నాల్లో శరీరం కూడా తనవంతు తోడ్పాటు అందిస్తుందన్నమాట.

కొన్ని నెలలు మితిమీరి తింటే ఏమవుతుంది?

ఒక ప్రయోగంలో భాగంగా.. సన్నగా ఉన్న యువకులకు వంద రోజుల పాటు రోజుకు వెయ్యి కాలరీలకు మించి ఆహారాన్ని పరిశోధకులు అందించారు. వంద రోజుల తర్వాత.. వారిలో జీవక్రియ రేటు పెరిగినట్లు వెల్లడైంది. ప్రయోగం ముగిశాక నాలుగు నెలల్లో పెరిగిన కొవ్వు 74 శాతం మేర తగ్గింది. ఈ ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కొన్ని నెలల పాటు మితిమీరి తిన్న తర్వాత కూడా 'ఫ్యాట్ బ్రేక్' చురుగ్గానే పనిచేస్తోందని దీన్నిబట్టి స్పష్టమవుతోందని వారు తెలిపారు. అయితే వయసు మీద పడేకొద్దీ ఈ ఫ్యాట్ బ్రేక్ ప్రభావం తగ్గిపోతుందని జంతువుల్లో నిర్వహించిన పరిశోధనల్లో వెల్లడైంది. మానవుల్లోనూ ఇలాగే జరుగుతుందా.. అది ఎప్పుడు చోటుచేసుకోవచ్చు.. వంటివాటిపై నిర్దిష్ట అంచనాలు కట్టడం కష్టమని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. మితిమీరి తినడం వల్ల శరీరాలు స్పందించే తీరును జన్యువులు ప్రభావితం చేస్తాయని తెలిపారు. వయసు, జన్యువుల పరంగా అనుకూలతలు లేనివారు మరింతగా వ్యాయామం, ఆహార నియమాలు పాటించాల్సిందే. లేకుంటే బరువు బాధ మోయాల్సిందే.

అనాలోచిత తిండి తగ్గిద్దాం..

- శరీర సంకేతాలను ఆలకించడం ముఖ్యం. ఆకలిగా ఉన్నప్పుడే భోజనం చేయాలి. సంతృప్తి భావన వచ్చిన వెంటనే తిండి ఆపేయాలి.
- ఆకలిగా ఉన్నప్పుడు కొద్ది పరిమాణాల్లో తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలి.
- ప్లేట్‌లోని ఆహార పదార్థాలను తినడానికి ముందు కడుపులోకి సాధ్యమైనంత ఎక్కువగా కూరగాయలను తోసేయండి. అప్పుడు కొంచెం తిన్నా.. 'ఇక చాలు' అనే భావన కలుగుతుంది.
- శరీర సంకేతాలకు అనుగుణంగా భోజనం చేసే విషయంలో మొబైల్ యాప్‌ల సాయం కూడా తీసుకోవచ్చు.
- ఏ ఆహారం తీసుకోవాలి.. ఎంత తీసుకోవాలన్నదానిపై నిపుణుల సూచనలు పాటించాలి.
- ఆకలిగా లేని సమయంలో భోజనం చేసే పరిస్థితిని తప్పించుకోవడానికి.. చురుకైన, ఉత్తేజభరితమైన పనులు చేయవచ్చు. బృంద క్రీడలు, నృత్యాలు, లాక్‌డౌన్ సమయంలో చేయలేకపోయిన ఇతర కార్యక్రమాలను ఆలోచించండి.
- ఎదురుగా కనిపించింది కదా అని అనాలోచితంగా తినే అలవాటును తగ్గించుకోవాలి. స్నాక్స్, తినాలన్న భావన కలిగించే ఇతర ఆహార పదార్థాలు ఇంట్లో లేకుండా చూసుకోవాలి.
- లాక్‌డౌన్‌తో స్వల్పంగా పెరిగిన కిలోలకు మించి బరువుంటే నిపుణుల సలహా తీసుకోవాలి.
- ఇతర సమస్యల దృష్ట్యా బరువును తప్పనిసరిగా తగ్గించుకోవాల్సినవారికి వేరే చికిత్సలూ ఉన్నాయి. తక్కువ కాలరీలున్న ద్రవ ఆహారం వంటివి ఉంటాయి. వాటిని వైద్యుల పర్యవేక్షణలోనే తీసుకోవాలి.

- ఈనాడు ప్రత్యేక విభాగం

క్రిమినల్ లా, ఫోరెన్సిక్ సైన్స్‌ల్లో డిప్లొమా కోర్సులు

నల్సార్‌లో ప్రారంభించిన జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: నల్సార్ యూనివర్సిటీలో క్రిమినల్ లా, ఫోరెన్సిక్ సైన్స్‌ల్లో డిప్లొమా కోర్సులను శనివారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేర న్యాయ ప్రక్రియలో సమగ్ర సంస్కరణలు అవసరమన్నారు. సీఆర్‌పీసీ సెక్షన్ 41ఎ అమలులో ఉన్న సమస్యలను వివరించారు. మైనారిటీ వర్గాలతోపాటు పిల్లలు, మహిళల కేసుల కోసం ప్రత్యేక కోర్టుల ఏర్పాటు అవసరం ఉదన్నారు. క్రిమినల్ కేసుల విచారణలో ఫోరెన్సిక్ పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఫైజాన్ ముస్తఫా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ట్రూత్‌ల్యాబ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ కె.పి.సి.గాంధీ సమన్వయకర్త, సహాయ ప్రొఫెసర్ డాక్టర్ కె.వి.కె.శాంతి తదితరులు పాల్గొన్నారు.

విభజన తరువాతే కేటాయింపులు చేయాలి

పంచాయతీ కార్యదర్శుల సంఘం డిమాండ్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన గ్రామాలను నాలుగు గ్రేడ్‌లుగా విభజించాకే ఉద్యోగుల కేటాయింపులు ప్రారంభించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శుల కేంద్ర ఫోరం అధ్యక్షుడు మహేశ్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల కేటాయింపులో అప్పటికే పనిచేస్తున్న ఉద్యోగుల స్థానికత దెబ్బతినకుండా చూడాలన్నారు.

పుట్టిన జిల్లాను వదిలిపెట్టేదెలా?

- సర్వీసు సీనియారిటీకే సర్కారు ప్రాధాన్యం
- వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయులు

ఈనాడు, హైదరాబాద్: సీనియారిటీ ఉంటే చాలు.. స్థానికేతర ఉపాధ్యాయులైనా కోరుకున్న జిల్లాకు వెళ్లొచ్చు. స్థానికులైనా జూనియర్లు సొంత జిల్లాను వదిలి వేరే జిల్లాకు బదిలీ అవుతారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో నం.317లో కొత్త జిల్లాల స్థానికతను పక్కనబెట్టి సర్వీసు సీనియారిటీకి ప్రాధాన్యమివ్వడమే ఇందుకు కారణం. దీన్ని పలువురు ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు. తాము పుట్టి పెరిగిన, చదివిన జిల్లాను వదిలి మరో జిల్లాకు వెళ్లాల్సి వస్తుందని.. మరోవైపు కొన్ని జిల్లాలవారికి జోన్ సైతం మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికత ఆధారంగానే జిల్లాలు కేటాయించాలని కోరుతున్నారు. ఈ అంశంపై ఇప్పటికే కొందరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిసింది.

స్థానికేతర కోటాలో వేరినవారైనా..

రాష్ట్రంలో 1.09 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిని కొత్త జిల్లాల వారీగా కేటాయించేందుకు జారీ అయిన జీవో నం.317 ప్రకారం పాత(ఉమ్మడి) జిల్లాల్లో సర్వీసు సీనియారిటీని పరిగణనలోకి తీసుకుంటారు. స్థానికేతర కోటాలో చేరినవారైనప్పటికీ.. వారు ఇచ్చే ఆప్షన్ ప్రకారం జిల్లాను కేటాయిస్తారు. స్థానికులైనప్పటికీ జూనియర్లు మరో(కొత్త) జిల్లాకు వెళ్లాల్సి ఉంటుంది. సాధారణంగా బదిలీ అయితే కొన్నేళ్లకు మళ్లీ కోరుకున్న ప్రాంతానికి రావొచ్చు. కానీ, కొత్త జిల్లాల వారీగా కేటాయింపులు శాశ్వతం. అంటే సర్వీసు అంతా అదే జిల్లాలో పనిచేయాల్సి ఉంటుంది. దీనిపై వారు ఆవేదన చెందుతున్నారు. నేను వరంగల్‌లో పుట్టి పెరిగాను. ఇక్కడే చదువుకున్నాను. వరంగల్ జిల్లాలో పనిచేస్తున్నా. సీనియారిటీ ప్రకారం మహబూబాబాద్ జిల్లాకు వెళ్లాల్సి వస్తోంది. మరో 20 ఏళ్లు అక్కడే పనిచేయాల్సి ఉంటుంది' అని ఓ ఉపాధ్యాయుడు వాపోయారు. స్థానికతకు ప్రాధాన్యం ఇవ్వాలంటూ విద్యాశాఖ ఉన్నతాధికారులకు, మంత్రికి పలు ఉపాధ్యాయ సంఘాలు వినతిపత్రాలు సమర్పించాయి. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లా స్థానికత ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం జరిగిందని అధికారులు చెబుతున్నారు. 20 శాతం కోటాలో స్థానికేతరులు సైతం కొలువులు పొందారని, వారికి స్థానికత ఎలా వర్తిస్తుందని ఓ అధికారి ప్రశ్నించారు.

ఉపాధ్యాయుల్లో గందరగోళాన్ని నివారించాలి: టీఎస్‌యూటీఎఫ్

సీనియారిటీ జాబితాలను సమగ్రంగా రూపొందించి ఉపాధ్యాయుల్లో నెలకొన్న గందరగోళాన్ని నివారించాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్ చేసింది. నూతన జిల్లాల వారీగా ఉపాధ్యాయుల కేటాయింపు కోసం రూపొందిస్తున్న జాబితాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, పలు జిల్లాల్లో అప్పీల్ చేసుకునే సమయమూ ఇవ్వడం లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి పేర్కొన్నారు. స్థానికతనూ పరిగణనలోకి తీసుకొని కొత్త జిల్లాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

నేడు, రేపు పొడి వాతావరణం

ఈనాడు, హైదరాబాద్: తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి తెలంగాణ వైపు తక్కువ ఎత్తులో గాలులు వీస్తున్నాయని, ఆది, సోమవారాల్లో రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది. ఉష్ణోగ్రత సాధారణంకన్నా 6 డిగ్రీలు అదనంగా ఉంటున్నందున చలి తీవ్రత తగ్గిందని, గాలిలో తేమ సాధారణంకన్నా 20% అదనంగా పెరిగిందని వెల్లడించింది.

వంటనూనెల ధరలు తగ్గుముఖం

నెల రోజుల్లో రూ.10 మేర తగ్గుదల

దిల్లీ: దేశంలో వంటనూనెల ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల రోజుల్లో కేజీ నూనె ధర రూ.8-10 మేర తగ్గింది. ఇదే క్రమంలో మరో 3 - 4 రూపాయలు తగ్గే అవకాశముందని పరిశ్రమ వర్గాల అంచనా. దేశీయంగా నూనెగింజల దిగుబడులు పెరగడం, ప్రపంచ మార్కెట్లో ధరల పతనం ఇందుకు కారణాలుగా భావిస్తున్నారు. 'గత కొన్ని నెలలుగా దేశంలో వంటనూనెల ధరలు వినియోగదారులను ఇబ్బంది పెట్టాయి. పామాయిల్, సోయా, పొద్దుతిరుగుడు.. ఇలా అన్నిరకాల నూనెల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో మోతెక్కాయి' అని సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ (ఎస్ఈఏ) ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అతుల్ చతుర్వేది ఓ ప్రకటనలో తెలిపారు. 'ఈ దశలో దీపావళి పండుగకు ముందు వంటనూనెల ధరలు వీలైనంత తగ్గించాల్సిందిగా మా సభ్యులందరినీ అసోసియేషన్ తరపున కోరాం. కేంద్ర ప్రభుత్వం కూడా వంటనూనెలపై దిగుమతి ఛార్జీలు తగ్గించింది' అని వివరించారు. దేశంలో ఈ ఏడాది 120 లక్షల టన్నుల సోయాబీన్ ఉత్పత్తులు, 80 లక్షల టన్నుల మేర అదనంగా వేసిన వేరుశనగ పంటలతో పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయన్నారు.

EDUCATION
★ NIRMALA (C) : B.Ed., M.Ed., M.B.A., B.Sc., (Nursing / GNM) @ 9949391222

YVRAO - HYD
NEET
Long Term12 Students Spl. Batch
9100060601,602

9 ఉమ్మడి జిల్లాల్లో

ఒకేసారి ఉద్యోగుల బదలాయింపు

- 22 నుంచి కేటాయింపుల ఉత్తర్వులు
- ఇప్పటికే 4 జిల్లాల్లో 24 వేల ఐచ్ఛికాల స్వీకరణ
- మిగిలిన 5 జిల్లాల్లో 15 నుంచి ప్రక్రియ
- అన్ని శాఖల కార్యదర్శులకు ప్రభుత్వ ఆదేశాలు

ఈనాడు, హైదరాబాద్: కొత్త జోనల్ విధానం అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగుల బదలాయింపుల ఉత్తర్వులు ఈ నెల 22 నుంచి జారీ కానున్నాయి. ఇప్పటికే 4 జిల్లాల్లో ఈ ప్రక్రియ నడుస్తోంది. వీటికి విడిగా కాకుండా మిగిలిన 5 జిల్లాలను కలిపి మొత్తంగా 9 ఉమ్మడి జిల్లాలకు ఒకేసారి ఉద్యోగులకు కొత్త కేటాయింపు ఉత్తర్వులివ్వాలని ప్రభుత్వం శనివారం అన్ని శాఖల కార్యదర్శులు, అధిపతులు, జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. జోనల్ విధానం కింద మొదటగా ఆర్డర్ టు సర్వ్ కింద ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను సొంత జిల్లాలు, జోన్‌లు, బహుళ జోన్‌లకు పంపించేందుకు ప్రభుత్వం ఈనెల 8 నుంచి కార్యాచరణ చేపట్టింది. మొదటగా వరంగల్, నిజామాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉద్యోగుల బదలాయింపు ప్రక్రియ మొదలైంది. ఆయా జిల్లాల్లో సీనియారిటీ జాబితాలను రూపొందించి, ఐచ్ఛికాలను స్వీకరించారు. జిల్లా స్థాయి కేటాయింపుల కమిటీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ముందుగా నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం వారికి ఈ నెల 15 నుంచి ఉత్తర్వులు జారీ కావాలి. మరోవైపు కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ దృష్ట్యా అక్కడ ఉద్యోగుల బదలాయింపులను ప్రారంభించలేదు. ఆ అయిదు జిల్లాల్లో ఈనెల 14తో స్థానిక సంస్థల కోడ్ ముగుస్తుంది. అక్కడ 15 నుంచి ఉద్యోగుల బదలాయింపులను చేపట్టాలని ప్రభుత్వం నిర్దేశించింది. 15న సీనియారిటీ జాబితాలు, 16న ఐచ్ఛికాలు, 17 నుంచి 21 వరకు కేటాయింపుల కమిటీ సమావేశాలు జరుగుతాయి. మొదటి 4 జిల్లాలు, ఆ తర్వాత చేపట్టిన 5 జిల్లాలకు కలిసి 22 నుంచి ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. మొత్తంగా 9 జిల్లాలకు సంబంధించి ఒకే రకమైన మార్గదర్శకాలతో కేటాయింపులు జరగనున్నాయి.

ఒక్కో జిల్లాలో వేలకుపైగా ఐచ్ఛికాలు

ఉద్యోగుల బదలాయింపు ప్రక్రియ మొదలైన 4 జిల్లాల్లో శనివారం వరకు 24 వేలకు పైగా ఐచ్ఛికాలు బదలాయింపుల కోసం ఉద్యోగుల నుంచి వచ్చాయి. ప్రతీ ఉమ్మడి జిల్లాలో సగటున ఆరువేల మందికి పైగా ఉద్యోగులు సొంత జిల్లాల్లో పోస్టింగు కోరారు. దీనిపై నాలుగు జిల్లాల్లోని కేటాయింపుల కమిటీ సమావేశాలు నిర్వహించాయి. ఉమ్మడి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, అందులోని కొత్త జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు ఇందులో పాల్గొని ఉద్యోగుల కేటాయింపుల గురించి చర్చించారు.

ఉపాధ్యాయులకు విడిగా ఉత్తర్వులు

ముందుగా ఉద్యోగులకు సంబంధించిన బదలాయింపుల ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తుంది. ఉపాధ్యాయులకు సంబంధించిన కేటాయింపుల ప్రక్రియ విడిగా సాగుతుంది. అది పూర్తయ్యాక వ్యక్తిగత కేటాయింపులపై ఉత్తర్వులను విద్యాశాఖ జారీ చేస్తుంది.

అమెరికాలో టోర్నడో బీభత్సానికి ధ్వంసమైన ఇల్లినోయీలోని అమెజాన్ గిడ్డంగి ★ మేఫీల్డ్‌లో కుప్పకూలిన కొవ్వొత్తుల కర్మాగారం

కెంటకీని కుదిపేసిన టోర్నడో

(మొదటి పేజీ తరువాయి)

కొవ్వొత్తుల తయారీ కర్మాగారం పైకప్పు కుప్పకూలటంతో భారీగా ప్రాణ నష్టం జరిగినట్లు చెప్పారు. ఆ సమయంలో 110 మంది ఆ కర్మాగారంలో ఉన్నారని తెలిపారు. శుక్రవారం రాత్రి అత్యంత దుర్భరమైనదిగా అభివర్ణించారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ప్రకటించారు. సహాయక చర్యల కోసం 180 మంది సిబ్బందిని రంగంలోకి దించామని, శిథిలాల తొలగింపు కొనసాగుతోందని చెప్పారు. దాదాపు ఐదు దుగుల ఎత్తున కర్మాగార శిథిలాల్లో రెండు గంటలకు పైగా చిక్కుకుపోయి సురక్షితంగా బయటపడ్డ ఉద్యోగిని పార్టన్స్ పెరెజ్ ఆ విషయంలో గ్రేవ్స్ కౌంటీ కారాగార ఖైదీలకు కృతజ్ఞతలు తెలిపారు. అవకాశం వచ్చినా పారిపోకుండా వారంతా వచ్చి తనలాంటివారికి సాయపడ్డారని చెప్పారు.

కెంటకీలోని బౌలింగ్ గ్రీన్ ప్రాంతంలో అనేక అపార్ట్‌మెంట్లు భారీగా దెబ్బతిన్నాయి. కొన్ని కర్మాగారాలు కూలిపోయాయి. రహదారులపై శిథిలాలు పడి ఉండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. టోర్నడో ప్రభావం ఆరు రాష్ట్రాలపై పడింది. ఇల్లినోయీలో అమెజాన్ గిడ్డంగి పైకప్పు ఎగిరిపోయి, భారీ గోడ కూలిపోయింది. అలాస్కాలో ఓ నర్సింగ్‌హోం దెబ్బతింది. పలు ప్రాంతాల్లో భవనాలు కూలిపోయాయి. మిస్సౌరి, మిసిసిపి, ఆర్కాన్సాస్, టెన్నెసీలపైనా టోర్నడో విరుచుకుపడింది. విద్యుత్తు సరఫరా స్తంభించిపోయి దాదాపు 3 లక

పంట మారుద్దామా!

- ప్రత్యామ్నాయ పంటల దిశగా రైతుల ఆలోచన
- చిరుధాన్యాలు, పొద్దుతిరుగుడు, పప్పుధాన్యాల వైపు దృష్టి
- విత్తనాలు, మద్దతు ధరలపై ముసురుకున్న సందేహాలు
- ప్రభుత్వం భరోసా ఇస్తే ముందడుగు పడే అవకాశం

నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాల నుంచి 'ఈనాడు' ప్రతినిధి

యాసంగిలో వరి మానేసి ఇతర పంటలను సాగుచేయాలని ప్రభుత్వం చెబుతోంది. ఈ మాటలు రైతుల్లో ఆలోచన రేకెత్తిస్తున్నా ప్రత్యామ్నాయ పంటల విషయంలో వారికి అనేక సందేహాలు నివృత్తి కావాల్సి ఉంది. విత్తనాల లభ్యత, మార్కెటింగ్.. ఇలా పలు అంశాలపై ప్రభుత్వం వారికి భరోసా కల్పించాల్సి ఉంది. 'ఈనాడు' పలు గ్రామాలను సందర్శించి.. ప్రత్యామ్నాయ పంటల సాగు ఎలా ఉంటుంది, లాభదాయకమేనా అని కొందరిని అడిగితే జాగ్రత్తగా చేసుకుంటే వరికంటే లాభదాయకం కావచ్చేమోనని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇతర పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, వాటిని పండించాక అమ్ముకునే విషయంలో మాత్రం ప్రభుత్వ సాయం కోరుతున్నారు. ముఖ్యంగా కోతుల బెడద చాలామందిని భయపెడుతోంది. గతంలో సాగునీరు అందుబాటులో లేనప్పుడు వరికి బదులు ఇతర పంటలు సాగుచేసిన విషయాన్ని కొందరు గుర్తుచేస్తున్నారు. ఈ యాసంగిలో వరి సాగు విస్తీర్ణం చాలామేరకు తగ్గే అవకాశాలున్నాయని వ్యవసాయశాఖ భావిస్తోంది. యాసంగిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండవంటూ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపై మారుమూల గ్రామాల్లో కూడా చర్చ జరుగుతోంది. 'ఈనాడు'తో వారు పంచుకున్న అనుభవాలివి..

పంట మార్పిడికి ఇలా సహకరించాలంటున్న రైతులు

- 'ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల' (ప్యాక్స్)లో విత్తనాలను విక్రయించాలి.
- ప్రభుత్వం తరఫున రాయితీ విత్తనాల అమ్మకాలు లేక ప్రైవేటు కంపెనీలు వాటి ధరలను పెంచేశాయి. గత మే, జూన్‌లో క్వింటా వేరుసెనగ విత్తనాలను రూ. 12,500 నుంచి 18,000కు పెంచడంతో భారంగా మారింది.
- నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆవాలు వంటి పంటలకు మార్కెట్‌లో మంచి ధరలున్నాయి. అధిక దిగుబడినిచ్చే వాటి పంగడాలు గ్రామాల్లో దొరకడం లేదు. వాటిని వ్యవసాయశాఖ విక్రయించాలి.
- కొర్రలు, సామలు, ఊదలు, అరిగెల వంటి చిరుధాన్యాలు పండించాలని ప్రైవేటు కంపెనీలు, వ్యాపారులు అడుగుతున్నారు. కానీ ఈ పంటలు సాగుచేయడానికి విత్తనాల కొరత ఉంది. పండించాక శుద్ధికి, మర పట్టించడానికి గ్రామాల్లో ఎక్కడా మిల్లులు లేకపోవడంతో సరైన ధరలు రావడం లేదు. మండలానికో మిల్లు అయినా ఏర్పాటు చేయిస్తే వీటి సాగు విస్తీర్ణం బాగా పెరుగుతుంది.
- వరికి నాటు యంత్రాలు, కోత యంత్రాలున్నట్లే ఇతర పంటలకూ యంత్రాలు గ్రామాల్లో అద్దెకిచ్చేలా సర్వీసు కేంద్రాలు పెడితే మేలు.
- ధాన్యాన్ని మద్దతు ధరకు కొన్నట్లే ఇతర పంటలనూ వ్యవసాయ మార్కెట్లలో కొంటామని ప్రభుత్వం హామీ ఇస్తే బాగుంటుంది.

కూరగాయలు, పప్పు ధాన్యాల సాగు మేలు

– వ్యవసాయ, ఉద్యానశాఖల మంత్రి ఎన్.నిరంజన్‌రెడ్డి

రాష్ట్రంలో కూరగాయలు, పండ్లు, వంటనూనెలు, పప్పుధాన్యాలకు తీవ్ర కొరత ఉంది. వాటిని సాగుచేస్తే మంచి లాభాలొస్తాయి. ఈ యాసంగిలో వేరుసెనగ, మినుము వంటి పంటల సాగును బాగా ప్రోత్సహిస్తున్నాం. హైదరాబాద్ నగరానికి చుట్టూ ఉన్న జిల్లాల్లో కూరగాయల సాగు ప్రోత్సహించాలని ఉద్యానశాఖను ఆదేశించాం. శ్రీగంధం చెట్లు పెంచితే దీర్ఘకాలంలో మంచి ఆదాయం వస్తుంది. ఈ యాసంగిలో పప్పు ధాన్యాలు, నూనెగింజలను సాగు చేస్తే లాభాలు వస్తాయని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ పరిశోధనా విభాగం అధ్యయనంలో తేలింది. పంటల మార్పిడి వైపు రైతులను పెద్దయెత్తున ప్రోత్సహిస్తున్నాం.

విత్తనాల కోసం తిరుగుతున్నా

– చిమ్ముల శ్రీనివాసరెడ్డి
తుమ్మపల్లి గ్రామం, నాగర్‌కర్నూల్ జిల్లా

గత జూన్‌లో ఐదెకరాల్లో వరి సాగుచేశాను. ఈ యాసంగిలోనూ వరే వేయాలనుకున్నా. కానీ సీఎం కేసీఆర్ వద్దని చెప్పడంతో మానేశాను. పొద్దుతిరుగుడు సాగుచేయాలని అయిదెకరాలను దున్ని సిద్ధం చేసినా నాణ్యమైన విత్తనాలు దొరకడం లేదు. ప్రభుత్వం వాటిని ఇప్పిస్తే ఎంతో ఉపయోగం. మూడేళ్ల క్రితం పొద్దుతిరుగుడు వేస్తే లాభమొచ్చింది. కానీ నీళ్లున్నాయని వరి సాగు మొదలుపెట్టాను అంతే.

క్వింటా పల్లీ విత్తనాలు రూ.18 వేలకు కొన్నా

– ఎన్.రఘుపతిరెడ్డి
వేరుసెనగ రైతు, వంగూరు గ్రామం, నాగర్‌కర్నూల్ జిల్లా

నాకున్న 4 ఎకరాల్లో వరి మానేసి వేరుసెనగ, కంది, జొన్న సాగుచేశాను. వేరుసెనగ విత్తనాలు ప్రైవేటు కంపెనీ నుంచి క్వింటా రూ.18 వేలకు కొన్నా. ధర చాలా ఎక్కువే. ప్రభుత్వమే వాటిని తక్కువ ధరకు ఇప్పిస్తే ప్రయోజనం ఉండేది. సామలు, ఊదలు, కొర్రలు వంటి చిరుధాన్యాలు సాగుచేయాలనుకున్నా నాణ్యమైన విత్తనాలు దొరకడం లేదు. మిల్లులు కూడా లేవు. ప్రభుత్వం ఈ పంటలకు మద్దతు ధర ప్రకటించాలి.

టమాటా సాగుతో ఎకరానికి రూ.లక్ష ఆదాయం వచ్చింది

– మల్లేశ్, రైతు, నాగులపల్లి గ్రామం, రంగారెడ్డి జిల్లా

నాకున్న 3 ఎకరాల్లో టమాటా సాగుచేశాను. ఎకరానికి రూ.25 వేల దాకా పెట్టుబడి పెట్టాను. వరి సాగుచేసినా అంతే అవుతుంది. కానీ వరిధాన్యం అమ్ముకోవాలంటే ఎన్నో తిప్పలు. టమాటా ధరలు బాగుండటంతో ఎకరానికి రూ.లక్ష దాకా ఆదాయమొచ్చింది. కూరగాయల సాగుతో ప్రతి సీజన్‌లో లాభాలొస్తాయి. వరికన్నా వీటి సాగు ఎంతో మేలని నాకు అనుభవపూర్వకంగా అర్థమైంది.

నల్లరేగడి భూముల్లో సాగుకు సలహాలివ్వాలి

మమత, రైతు, బొగ్గులదోన తండా, నల్గొండ జిల్లా

నాకు ఎకరంన్నర పొలం ఉంది. వానాకాలంలో వరి సాగుచేశాను. ఇప్పుడు యాసంగిలో వరి వద్దంటున్నారు. నల్ల రేగడి భూమి మాది. డిండి రిజర్వాయర్ వల్ల తేమ ఎక్కువగా ఉంటుంది. ఈ తరహా భూమిలో ప్రత్యామ్నాయ పంట విత్తనాలిచ్చి సాగుకు సలహాలిస్తే వేస్తాం. మా తండా రైతులంతా ఇతర పంటల గురించే ఆలోచిస్తున్నారు.

తిరుమలకు మూడో ఘాట్ రోడ్డు

- అన్నమయ్య మార్గంలో రహదారి, కాలిబాట
- కొత్త సంవత్సరంలో శ్రీవారి సర్వదర్శనం టికెట్ల పెంపు

తిరుమల, న్యూస్‌టుడే: అలిపిరి-తిరుమల ఘాట్‌రోడ్లలో రద్దీ నియంత్రణలో భాగంగా ప్రత్యామ్నాయంగా మూడో ఘాట్ రోడ్డును అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగా కడప జిల్లా కోడూరు సమీపంలోని బాలపల్లి చెక్‌పోస్టు నుంచి శేషాచలం అటవీ ప్రాంతం మీదుగా తిరుమల చేరే అన్నమయ్య కాలిబాట మార్గాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తితిదే ధర్మకర్తల మండలి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. శనివారం స్థానిక అన్నమయ్య భవనంలో నిర్వహించిన తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి తర్వాత శ్రీవారి సర్వదర్శనానికి ఎక్కువ మంది భక్తులకు అనుమతిస్తామన్నారు. పరిమిత సంఖ్యలో భక్తులను శ్రీవారి ఆర్జిత సేవలకు అనుమతించే విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాయాలని నిర్ణయించామన్నారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తులకు జనవరి 13 నుంచి 10 రోజులు వైకుంఠ ద్వారదర్శనం ఉంటుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకారులకు ఉచిత దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు శ్రీ వేంకటేశ్వర నామ కోటి పుస్తకాల పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు.

BHARAT P.G. College for Women
Approved by AICTE, Affiliated to OU,
Opp. Tourist Hotel, Kachiguda, Hyderabad. Ph: 040-27560123, 91540 40435, 96666 69344
MBA B-CATEGORY & SPOT ADMISSION 2021-2022
Eligible Candidates can attend with Original Certificates along with photocopies in the college premises in between 10 AM to 4 PM. Admission will be made as per guidelines given by the convener TSICET-2021

అమూల్ పాలని తాగుతోంది ఇండియా
30g ప్రోటీన్
₹47* / 1 L
అమూల్ తాజా
Amul Taaza Milk
500 mL: ₹24* | 15g ప్రోటీన్
*ఎంఆర్‌పి (అన్ని పన్నులూ కలుపుకుని), రవాణా మరియు కూలింగ్ ఛార్జీలు వేరే ఉన్నాయి. షరతులు వర్తిస్తాయి. విచారణలు/లభ్యతలకై దయచేసి సంప్రదించండి: 7702444328; 040 - 27172863

రాష్ట్రవ్యాప్తంగా 1.80 లక్షల కేసుల పరిష్కారం

- బాధితులకు రూ.85 కోట్ల పరిహారం
- జాతీయ ప్రజా న్యాయపీఠానికి విశేష స్పందన

ఈనాడు డిజిటల్, హైదరాబాద్, కంటోన్మెంట్, న్యూస్‌టుడే: జాతీయ ప్రజా న్యాయపీఠానికి విశేష స్పందన లభించింది. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,80,000 కేసులు పరిష్కారం అయ్యాయి. బాధితులకు రూ.85 కోట్ల పరిహారం అందజేశారు. ఇందులో పెండింగ్ కేసులు 1,30,125 కాగా ప్రాథమిక దశలో ఉన్న కేసులు 49,875. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ జస్టిస్ పి.నవీన్‌రావుల సూచనలు, మార్గదర్శకాలతో జాతీయ ప్రజా న్యాయపీఠం నిర్వహించినట్లు తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ ఎం.వి.రమేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. హైకోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 447 కేసులు పరిష్కారమైనట్లు హైకోర్టు న్యాయమూర్తి, లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ జస్టిస్ పి.నవీన్‌రావు తెలిపారు. హైదరాబాద్ వ్యాప్తంగా 39,988 కేసులు పరిష్కారమయ్యాయి.

సూరత్ తెలంగాణ కార్మిక సొసైటీకి 135 ఎకరాలు

ఈనాడు, హైదరాబాద్, గీసుకొండ, న్యూస్‌టుడే: వరంగల్ జిల్లా చింతలపల్లి-శాయంపేట గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కాకతీయ మెగా జౌళి పార్కులో 135 ఎకరాలను సూరత్‌లోని ప్రవాస తెలంగాణ కార్మికుల సొసైటీ దుర్గాశక్తి మల్టీ మెగా టెక్స్‌టైల్ వీవర్స్, మ్యానుఫ్యాక్చరర్స్‌కు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 500 మంది చేనేత కార్మికులు సూరత్ వెళ్లి అక్కడ సొసైటీగా వస్త్ర పరిశ్రమలను ఏర్పాటు చేశారు. వీరంతా వరంగల్ ఉమ్మడి జిల్లా మంత్రులు, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తదితర ప్రజాప్రతినిధులతో కలిసి ఇటీవల చేనేత, జౌళి శాఖల మంత్రి కేటీఆర్‌ను హైదరాబాద్‌లో కలిశారు. తాము సొంత జిల్లాకు తిరిగి వచ్చి కాకతీయ జౌళి పార్కులో పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని, భూమిని కేటాయించాలని కోరారు. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) దుర్గా శక్తి సొసైటీకి భూకేటాయింపు జరిపింది. ఎమ్మెల్యే ధర్మారెడ్డి శనివారం సాయంత్రం ఈ ఉత్తర్వులను వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి కుమారస్వామికి అందజేశారు. ఈ భూమిలో 500 మందికి స్థల కేటాయింపులు జరుపుతామని కుమారస్వామి తెలిపారు. మంత్రి కేటీఆర్‌కు, ఎమ్మెల్యే ధర్మారెడ్డి, జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రైబ్యునల్-2 తీర్పు అమలు వద్దు

- సుప్రీంకోర్టులో వాదనలు సమర్పించిన తెలంగాణ
- నోటిపై చేయాల్సిందేనన్న కర్ణాటక, మహారాష్ట్ర

ఈనాడు హైదరాబాద్: కృష్ణా జల వివాద ట్రైబ్యునల్-2 తీర్పు అమలుపై భాగస్వామ్య రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానంలో తమ వాదనలు వినిపించేందుకు సిద్ధమయ్యాయి. అది అమల్లోకి వస్తే బచావత్ ట్రైబ్యునల్ ప్రకారం క్యారీ ఓవర్ కింద చేసిన కేటాయింపులు కూడా దక్కే పరిస్థితి ఉండదని తెలంగాణ పేర్కొనగా, అమలుకు అనుమతించాలని కర్ణాటక కోరింది.

ఏమిటీ వివాదం

కృష్ణా జలాల వినియోగంపై బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణా జల వివాద ట్రైబ్యునల్-2 నవంబరు, 2013న తుది తీర్పు ఇచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారించిన న్యాయస్థానం తుదితీర్పును కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌లో(నోటిపై చేయకుండా) ప్రచురించకుండా స్టే ఇచ్చింది. పునర్విభజన తర్వాత తెలంగాణ కూడా ఇందులో భాగస్వామి అయింది. అప్పట్నుంచి దీనిపై వాయిదాలు కొనసాగుతున్నాయి. ఇటీవల కర్ణాటక మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. సుప్రీం కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి నీటిని వినియోగించుకునేలా గెజిట్ నోటిఫికేషన్ జారీచేయాలని కోరింది. దీనికి మహారాష్ట్ర సానుకూలంగా వ్యవహరించగా, తెలుగు రాష్ట్రాలు వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని తేల్చేందుకు సుప్రీంకోర్టు సిద్ధమైంది. ఈ నెల 13న విచారిస్తామని, ఆలోపు కేంద్రం సహా నాలుగు రాష్ట్రాలు తమ వాదనలను సమర్పించాలని ఆదేశించింది. అందుకు అనుగుణంగా ఈ నెల 10న తెలంగాణ, 11న కర్ణాటక, మహారాష్ట్ర, శనివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ తమ వాదనలను లిఖిత పూర్వకంగా సమర్పించాయి. కేంద్రం తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు ఇంకా సమర్పించలేదని తెలిసింది. ఆయా రాష్ట్రాల వాదనలు ఇలా..

సమగ్ర అధ్యయనం అవసరం: తెలంగాణ

"బచావత్ ట్రైబ్యునల్ కృష్ణా నదిలో 75 శాతం నీటి లభ్యత ఆధారంగా 2,130 టీఎంసీలు పంపిణీ చేసింది. దిగువనున్న తమ రాష్ట్రానికి 25 సంవత్సరాలు కేటాయించిన నీటికన్నా తక్కువ లభ్యత ఉంటుంది కనుక క్యారీ ఓవర్ కింద 150 టీఎంసీలు కేటాయించింది. ఇందులో 65 శాతం నీటి లభ్యత కింద ఎగువ రాష్ట్రాలకు కేటాయింపులు చేసిన తర్వాత క్యారీ ఓవర్‌కు 30 టీఎంసీలు, సరాసరి నీటి లభ్యత కింద ఎగువ రాష్ట్రాలకు పంపిణీ చేసిన తర్వాత 120 టీఎంసీలు కేటాయించింది. వాస్తవానికి ఈ పద్ధతిలో క్యారీ ఓవర్ కింద నీటి వినియోగం సాధ్యంకాదు. కాబట్టి ట్రైబ్యునల్ తీర్పులో మార్పులు చేయాలి. తీర్పును నోటిపై చేయకముందే కర్ణాటక ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి ఆ మేరకు నీటిని వాడుకుంటోంది. 75 శాతం నీటి లభ్యతకు మించి ఆ రాష్ట్రం వాడుకోవడంతో తాము చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనిపై సమగ్ర అధ్యయనం జరగాల్సి ఉంది. కాబట్టి తీర్పును నోటిపై చెయ్యొద్దని కోరుతున్నాం" అంటూ తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాదులు హరీశ్‌సాల్వేతోపాటు సి.ఎస్.వైద్యనాథన్, కె.రామకృష్ణారెడ్డి వాదనలు దాఖలు చేశారు.

అత్యవసరంగా నోటిపై చేయాలి: కర్ణాటక

"కృష్ణా జల వినియోగానికి సంబంధించి మౌలిక వసతుల కోసం రూ.13,321 కోట్లు ఖర్చు చేశాం. ఎగువ కృష్ణా పరిధిలోనే 5.94 లక్షల హెక్టార్లకు సాగునీటి వసతి కల్పించాల్సి ఉన్న నేపథ్యంలో రాష్ట్రానికి కేటాయించిన దానిలో(173 టీఎంసీలు) 75 టీఎంసీలు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాలి. అలా కాకపోతే మౌలిక వసతుల కోసం చేసిన వ్యయమంతా వృథా అవుతుంది. కేటాయించిన నీటిని వాడుకునేలా గెజిట్‌ను నోటిపై చేయడం వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు ఎలాంటి నష్టం జరగదు. 2020 జూన్ నుంచి 75 టీఎంసీల వినియోగానికి అనుమతించాలి. ఈ నీటి వినియోగానికి సంసిద్ధత అవసరం కనుక త్వరగా వాదనలు పూర్తిచేసి తీర్పును నోటిపై చేయాలి' అని ఆ రాష్ట్రం వాదనలు దాఖలు చేసింది. మహారాష్ట్ర కూడా కర్ణాటక తరహా వాదననే వ్యక్తంచేసింది.

బెంగళూరు ఎయిర్‌బేస్‌లో సాయితేజ మృతదేహానికి వందన సమర్పణ

సాయితేజకు అంత్యక్రియలు నేడు

ఈనాడు డిజిటల్-చిత్తూరు, న్యూస్‌టుడే-మదనపల్లె గ్రామీణ: హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందిన చిత్తూరు జిల్లా కురబలకోట మండలం ఎగువరేగడకు చెందిన లాన్స్‌నాయక్ సాయితేజ భౌతికకాయం శనివారం మధ్యాహ్నం బెంగళూరులోని యలహంక ఎయిర్‌బేస్‌కు చేరుకుంది. సైనిక లాంఛనాల అనంతరం బెంగళూరులోని కమాండ్ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఆయన కుటుంబానికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో అధికారిక లాంఛనాలతో దహన క్రియలు జరుగుతాయని కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డి, కలెక్టర్ హరినారాయణన్ శనివారం మధ్యాహ్నం ఎగువరేగడకు చేరుకొని సాయితేజ కుటుంబసభ్యులను పరామర్శించారు. రూ.50 లక్షల చెక్కును అమరవీరుడి భార్య శ్యామలకు అందించారు.

నా కుమారుడు తిరిగి వస్తాడు

కెప్టెన్ వరుణ్ సింగ్ తండ్రి ఆశాభావం

ఈనాడు డిజిటల్, బెంగళూరు: 'నా కుమారుడు ఓ పోరాటయోధుడు. మృత్యువును జయించి వస్తాడు' అని తీవ్ర గాయాలతో బెంగళూరు కమాండ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గ్రూప్ కెప్టెన్ వరుణ్ సింగ్ తండ్రి విశ్రాంత కర్నల్ కేపీ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన శనివారం తన కుమారుడి ఆరోగ్య వివరాలను బెంగళూరులో విలేకరులకు వివరించారు. కుమారుడి ఆరోగ్యం క్షణానికో రీతిగా మారుతోందన్నారు. గంట గంటకూ వరుణ్ సింగ్ ఆరోగ్యాన్ని వైద్యులు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. నిపుణులైన వైద్య బృందంతో చక్కగానే చికిత్స అందిస్తున్నారని చెప్పారు. మరోవైపు.. ప్రస్తుతం బెంగళూరు కమాండ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గ్రూప్ కెప్టెన్ వరుణ్ సింగ్ ఆరోగ్యం ఆందోళనకరంగా ఉన్నా స్థిరంగా ఉన్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

ZEE LABORATORIES
MultipreX™
MultipreX
Multivitamin, Multiminerals & Antioxidant Soft Gelatin Capsules
Advanced Formula for Strong Immunity
ఆధునిక సూత్రీకరణ
దృఢమైన వ్యాధినిరోధక శక్తికి
క్యాప్సూల్స్ • సిరప్ • ఓరల్ డ్రాప్స్ • పౌడర్
మల్టీవిటమిన్, మల్టీమినరల్స్ మరియు యాంటీఆక్సిడెంట్స్
వ్యాధినిరోధకశక్తిని పెంచుతుంది, విటమిన్లు & మినరల్ లోపాన్ని పూరిస్తుంది & వ్యాధుల నుంచి రక్షిస్తుంది.
Required RSMs , ASMs & Sales Executives Call - 9896306767 or Email - corp@zeelab.co.in

ITC Enduring Value
Savlon Swasth India
మంచి పరిశుభ్రత పాటించండి.
మీ, మీ చిన్నారి బాల్యానికి
భద్రత కలిగించుకోండి.
మంచి పరిశుభ్రత అలవాట్లు అంటే, మాస్క్ ధరించడం, హ్యాండ్‌వాషింగ్ మరియు క్రిములు మరియు వ్యాధులు వ్యాప్తిచెందకుండా నివారించి మీ ఇంటికి క్రిమిసంహారక శక్తిని సమకూర్చడం. ఇదంతా ముఖ్యం, ఎందుకంటే మనం సాంతానికి రక్షణ కలిగించుకోవడమే కాదు, మన చిన్నారి బాల్యాన్ని కూడా కాపాడబోతున్నాము. మనం క్రిములు వ్యాప్తిచెందకుండా నివారించడంతో, మన పిల్లలు మరోసారి ఆనందమైన మరియు ఆరోగ్యవంతమైన బాల్యానికి చేరువయ్యేలా చేయగలుగుతాము. ఎందుకంటే, మెరుగైన పరిశుభ్రతతో వస్తుంది మెరుగైన ఆరోగ్యం.
ఈ 3 పరిశుభ్రత పద్ధతులను పాటించండి
హ్యాండ్ వాషింగ్
మాస్క్ ధరించడం
క్రమం తప్పకుండా ఇంట్లో క్రిములను సంహరించడం

సమ్మెటివ్ అసెస్‌మెంట్ - 1
మోడల్ పేపర్లు
ఈనాడు ప్రతిభ
9 వ తరగతి
10 వ తరగతి
తెలుగు & ఇంగ్లిష్ మీడియం
pratibha.eenadu.net | eenadupratibha.net

ఉద్యోగినిపై తహసీల్దార్ అనుచిత ప్రవర్తన

- సరెండర్ చేసిన కలెక్టర్

దయాకర్‌రెడ్డి

గుండాల, న్యూస్‌టుడే: రెవెన్యూ ఉద్యోగినిపై అనుచితంగా ప్రవర్తించిన యాదాద్రి జిల్లా గుండాల తహసీల్దార్ ఉల్సాల దయాకర్‌రెడ్డిని సీసీఎల్ఏ కార్యాలయానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పనులు పెండింగ్‌లో లేకున్నా రాత్రి, పగలు తేడా లేకుండా మూడు, నాలుగు నెలల నుంచి గుండాల తహసీల్దారు దయాకర్‌రెడ్డి తనకు ఫోన్ చేసి అసభ్యంగా మాట్లాడుతున్నారని, దూషిస్తున్నారని అదే కార్యాలయంలో పని చేసే మహిళా ఉద్యోగి ఈ నెల 8న కలెక్టర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అతని ప్రవర్తనలో మార్పు కోసం ఎదురుచూసి విసిగిపోయి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు చెప్పారు. ఆమె ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ శనివారం ఉదయం నిందితుణ్ని హైదరాబాద్‌లోని సీసీఎల్ఏ కార్యాలయానికి సరెండర్ చేశారు.

(c) eenadu

ఈనాడు

నేను నుంచి మనంలోకి...

మనం కతికే మెతుకు ఎవరో పండించింది. మనం బతికే బతుకు ఎవరో రూపొందించింది. మనం నివసించే ఇల్లు ఎవరెవరో నిర్మించింది. మనం కట్టే బట్ట వేరెవరో నేసింది. మన మనుగడ వాస్తవానికి ఎందరిమైనో ఆధారపడింది. అందుకే మనిషిని సంఘజీవి అన్నారు. 'వర్తమానం' కవి ఎండ్లూరి చెప్పినట్లు- మనిషి 'చెట్టునుంచి పచ్చదనాన్ని, నిప్పునుంచి వెచ్చదనాన్ని' తోడుగా తెచ్చుకుంటూ 'బతుకువాసన'ను పీల్చుకుంటాడు. చలనచిత్ర నటీనటులందరూ నిజానికి 'సంఘం చెక్కిన శిల్పాలు'. మన అభిమానానికి పాత్రులు కావడంలో వారిదే కాదు, వేలాది అదృశ్య హస్తాల చేయూత అందుకు కారణం అవుతుంది. రూపురేఖలు చక్కదిద్దేవారు రకరకాల హంగులద్దేవారు మాట పాట ఆట... అన్నింటా వారికి మద్దతిచ్చేవారు- ఇలా ఎందరో చక్కగా చెక్కగా చివరకు ఆ శిల్పం మన కంటికి విందు చేస్తోంది. 'కాగితాలెన్నెన్ని పితికితే కవిత ఒలికెను చుక్కలా, అనుభవాలెన్నెన్ని అలికితే ఆత్మ మొలిచెను మొక్కలా' అని ప్రపంచ పదుల్లో సినారె చెప్పినట్లు- ఎందరెందరో చచ్చి బతికితే ఒక చలనచిత్రం బట్ట కడుతుంది. నటులకు పేరు తెస్తుంది. చాలా సందర్భాల్లో తనను తొక్కినవారిని, తనకు మొక్కినవారిని గుర్తుంచుకున్నంత స్పష్టంగా మనిషి తనను శిల్పంగా చెక్కినవారిని గుర్తించలేకపోవడం, గుర్తుంచుకోకపోవడం- కలి స్వభావం. 'స్నేహ పూరంబుతో ప్రకాశించి మించె... మానవులు నిల్పికొన్న సమాజ దీపము! అది చెదరి, చింది పంకిలమైనది' అని రాయప్రోలు చింతించింది- దాని గురించే. 'మాటలు- ఉమ్మడి కావాలి, కలయికలు- సమష్టి కావాలి, మనసులు- ఏకం కావాలి, హృదయాలు- చేరువ కావాలి, సంకల్పాలు కలవాలి, సంఘటితం కావాలి...' అంటూ రుగ్వేదం మనిషిని హెచ్చరించింది- ఆ ప్రమాదాన్ని ఊహించే! ఈ భావాలన్నింటినీ చేర్చి 'కలిసి ఉంటే కలదు సుఖం' అనే చిన్న సూక్తిగా రూపుదిద్దుకొంది.

నలుగురితో కలిసి నడవాలని మన పెద్దలు చెప్పిన మాటలకు అర్థం- అయిదోవాడి జోలికి పోరాదని కాదు, సంఘజీవిగా బతకమనే! బతుకు బాటలో ఆ నలుగురూ తోడు నిలుస్తారు, మరణయాత్రలో పాడె మోస్తారని అంతరార్థం. 'నడవకుమీ తెరువొక్కట, నుడువకుమీ పరుల మనసు నొవ్వగ సుమతీ' అని బద్దెనకవి చెప్పినా, 'సజ్జనముల చెలిమి చాలింపగా రాదు, ప్రకృతి నెరుగకున్న భక్తి లేదు...' అని వేమన కవి చెప్పినా- పదిమందితోను, ప్రకృతితోను బంధం పెంచుకొమ్మనేదే దాని ఆంతర్యం. ప్రజల వలన, ప్రజల చేత, ప్రజల కొరకు ఏర్పడినదే ప్రజాస్వామ్యం' అన్నారు అబ్రహాం లింకన్. సమాజం అనే మాటకూ అదే నిర్వచనం. సామాజిక జీవనమంటే- 'నేను' అనే సందులోంచి 'మనం' అనే రహదారిలోకి ప్రయాణం. 'వర్ణభేదములెల్ల కల్లయి, ఎల్లలోకము ఒక్క ఇల్లయి' అనే అద్భుత భావన వెనక సమైక్య జీవన సరాగ మాలికే- మహాకవి గురజాడ కోరిక. 'మనసు ఒకటై మనుషులుండి అన్నదమ్ములవలెను జాతులు, మతములన్నియు మెలగవలెనోయ్' అన్నది ఆయన ప్రగాఢ వాంఛ. 'అవసరాల కోసమే కాదు, ఆరోగ్యం కోసమూ సామాజిక బంధం తప్పనిసరి' అంటున్నారు ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు. ఆధునిక జీవనసరళి మనిషిపై నానాటికీ ఒత్తిడి పెంచుతూ పోతున్న నేపథ్యంలో- సామాజిక బంధం వల్ల ఏర్పడే సానుకూల ప్రభావమే ఆ ఒత్తిడికి విరుగుడని వారి అభిప్రాయం. 'పువ్వు పువ్వు కలసి పూదండగా మారి మురిపెమెంతొ కంఠమునకు తెచ్చె! కలసి కట్టుతనము కలిమికి కాణాచి' అని ప్రముఖ కవి రసరాజు చెప్పినట్లు- సమాజంతో సాన్నిహిత్యం ఆరోగ్యానికి మేలు చేస్తోందని వారి తాజా పరిశోధనల్లో తేలింది. దాని వల్ల 'మనసు మీద జబ్బు మరక పడదు' అంటున్నారు. అటువంటి హితబోధకు తలొగ్గడమే అందరి తక్షణ కర్తవ్యం!

సార్థక జీవనం

సృష్టిలో ప్రతిప్రాణికీ జన్మతోనే భగవంతుడు కొన్ని అమూల్య సంపదలిస్తాడు. వాటిలో మాతాపితలు, దేహం, నివాస ప్రదేశం, జీవన కాలం ముఖ్యమైనవి. అదృష్టవంతులకే మాతాపితల ప్రేమ బహుకాలం దక్కుతుంది. దురదృష్టవంతులు బాల్యంలోనే ప్రథమ సంపదలైన తల్లినో, తండ్రినో లేక ఇద్దరినో పోగొట్టుకుంటారు. అలాగే ఆరోగ్యవంతమైన, అంగవైకల్యం లేని దేహం ఒక సంపద. సుఖవంతమైన, సురక్షితమైన నివాస ప్రదేశం ఒక సంపద. అన్నింటికంటే విలువైనది ఆయువుగా చెప్పుకొనే జీవితకాలం.

భగవంతుడు సృష్టిని- ఎంతో ప్రేమగా, ఆర్ద్రతతో, అద్భుతమైన సృజనాత్మకశక్తితో సృష్టించిన సంగతి కేవలం రసజ్ఞులే గుర్తించగలుగుతారు. వారిని మలయమారుతం పరవశింపజేస్తుంది. కోయిల కమ్మనిగానం వివశుల్ని చేస్తుంది. నేలతల్లి సింగారించుకున్న పచ్చదనం కనువిందు చేస్తుంది. అనేక ప్రాణుల కదలికలు మంత్రముగ్ధం చేస్తాయి. ప్రకృతి ఒడి, తల్లి ఒడితో సమానమనిపిస్తుంది.



కన్ను తెరవగానే కనిపించే కమనీయ ఉదయ రేఖల్ని ఎందరు కనురెప్పల్లో దాచుకుంటున్నారు? పచ్చని పసిడి వెలుగులో పారిజాతాల్లా కురిసే అమృత జల్లుల్ని ఎందరు ఆలింగనం చేసుకుంటున్నారు? మనం ప్రకృతిలోనే బతుకుతున్నాం. కానీ, మనసుతో కాదు, శరీరంతో. అందువల్లే, ఆనందం అందరాని అనుభూతిగా ఉంటోంది. మనం వెతుక్కునే చోట ఆనందం కనిపించదు. ఆనందం ఉన్నచోట్లను మనం గుర్తించలేకపోతున్నాం. తల్లి ప్రేమలో, తండ్రి ఆలింగనంలో, బిడ్డ నవ్వులో, స్వార్థంలేని భక్తిలో... పాయసంలోని మాధుర్యంలా ఆనందం దాగి ఉంది. దాన్ని అనుభూతికి తెచ్చుకోవాలంటే మనకు మనసుతో ఎలా జీవించాలో తెలియాలి.

మనసు మానవుడికి భగవంతుడిచ్చిన భిక్ష. దాని కక్ష్యలో బందీగా కాకుండా బంధువుగా జీవిస్తే, నిత్యమూ ఆనందార్ణవంలో అమృతస్నానమే. మనసును మందిరం చేసుకుని, మన ఇష్టదైవాన్ని ప్రతిష్ఠించుకోవాలి. అప్పుడు ప్రతిబంధకాలన్నీ తొలగిపోయి, అదే అంతర్యామి కోవెలగా మారిపోతుంది. మనసును ప్రాపంచిక ప్రలోభాలు, తద్వారా కలిగే చీకాకులతో నింపివేస్తే శిక్షగా మారి, కక్ష తీర్చుకుంటుంది. మితిమీరిన వేగంతో వాహనం అదుపుతప్పి ప్రమాదంలో పడినట్లే, మానసిక శక్తిని దుర్వినియోగం చేస్తే అదే మన అశాంతికి కారణమవుతుంది.

మనం ఏది చేసినా, ఏమి చేయాలనుకున్నా మనకున్న ఆయువు సమయంలోనే జరిగిపోవాలి. గతించిన కాలం తిరిగి రాదు. జీవితకాలం క్షణమైనా పెరగదు. అమూల్య సంపద అయిన జీవనకాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

కొందరు పెద్దలిచ్చిన సంపదను దుబారా, దుర్వినియోగం చేసి భ్రష్టులవుతారు. అలాగే చాలామంది భగవంతుడిచ్చిన సమయ సంపదను చేజార్చుకుంటారు. వ్యసనాలతో, విలాసాలతో సమయం వ్యర్థం చేసుకుంటారు. సోమరులకు సమయ సంపద ఎంత ఘనమైనదో తెలిసే అవకాశమే లేదు. వారు మనిషి రూపంలోని పశువుల్లా జీవించి, ఆయువు ముగియగానే మరణిస్తారు. చేయడానికి ఏమీ లేదని కొందరంటారు. విశ్రాంత జీవితాన్ని వృథాగా గడిపేస్తుంటారు. అంతకన్నా సమయ దుర్వినియోగం మరొకటి లేదు, ఉండదు. ఒకప్పుడు గొప్ప హోదా, అధికారం చలాయించాక ఇంకేమీ చెయ్యాల్సింది లేదనుకోకూడదు. మన శేష జీవిత కాలాన్ని సమాజ సేవలో సద్వినియోగం చేసుకోలేమా? ఆలోచించండి.

– కాటూరు రవీంద్ర త్రివిక్రమ్

గాడితప్పిన పట్టణీకరణ

పుల్లూరు సుధాకర్

ప్రపంచీకరణ, ఆర్థిక వ్యవస్థలో పరిణామాలు, వినియోగ సంస్కృతులవల్ల ప్రపంచంలో పట్టణాలు, నగరాల ప్రాధాన్యం పెరిగింది. అవి ఆర్థిక చోదకశక్తులుగా మార్పు చెందాయి, చెందుతున్నాయి. ప్రపంచ స్థూల ఉత్పత్తిలో 60శాతం వాటా పట్టణాలదే. నేడు పట్టణీకరణ దేశాల ఆర్థికాభివృద్ధికి కొలమానంగా నిలుస్తోంది. అభివృద్ధి చెందిన దేశాల్లో పట్టణీకరణ 16వ శతాబ్దం నుంచే ప్రారంభమైంది. పారిశ్రామిక విప్లవం అందుకు ప్రధాన కారణం. భారతదేశంలో పట్టణీకరణ స్వాతంత్ర్యానంతరమే వేగం పుంజుకొంది. 1950-51లో భారత స్థూల దేశీయోత్పత్తిలో 29 శాతంగా ఉన్న పట్టణాల వాటా... 2011 నాటికి 65 శాతానికి పెరిగింది. భారత్‌లో ఈ శతాబ్దం ప్రథమార్ధంలో వేగం అందుకున్న పట్టణీకరణ ద్వితీయార్ధం నాటికి గణనీయంగా పెరిగింది. దేశంలో పట్టణ జనాభా 1901 నుంచి అయిదు దశాబ్దాల్లో 3.68 కోట్ల మేర పెరిగింది. 1951-2001 మధ్య కాలంలో మొత్తం జనాభా 28 రెట్లు, పట్టణ జనాభా 4.6రెట్లు పెరిగింది. 2011 లెక్కల ప్రకారం దేశ జనాభా 121 కోట్లలో పట్టణాల్లో నివసించే వారు 37.71 కోట్లు... అంటే 31.16శాతం. 2030 నాటికి దేశ జనాభాలో పట్టణ ప్రజల వాటా 50శాతానికి చేరుతుందని 'ప్రపంచ బ్యాంకు, మెకిన్సే' నివేదికలు వెల్లడించాయి.

రాష్ట్రాల మధ్య అంతరాలు

దేశంలో పట్టణాలను జనాభా ప్రాతిపదికన ఆరు తరగతులుగా వర్గీకరించారు. వీటిలో లక్ష జనాభా ఉన్నవి, 5000 కంటే తక్కువ జనాభా ఉన్న పట్టణాలు ఉన్నాయి. 1951లో దేశంలో పది లక్షలకంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాల సంఖ్య తొమ్మిది. 2011 నాటికి అది 53కు పెరిగింది. అందులో హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ ఉన్నాయి. దేశంలోని పట్టణ జనాభాలో 37శాతం మెట్రోపాలిటన్ నగరాల్లోనే నివసిస్తోంది. దిల్లీ, ముంబయి, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్‌లలో జనాభా 40లక్షల పైమాటే కాబట్టి, వాటిని మెగా నగరాలుగా వర్గీకరించారు. పట్టణీకరణ దేశం మొత్తం మీద ఒకే రకంగా లేదు. రాష్ట్రాల మధ్య అంతరాలున్నాయి. 49.7శాతం పట్టణ జనాభాతో గోవా అత్యధిక పట్టణీకరణ చెందిన రాష్ట్రంగా నిలిచింది. తరవాతి స్థానాలను వరసగా మిజోరం, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ్‌బెంగాల్ ఆక్రమించాయి. పారిశ్రామికీకరణలో పెరుగుదల ఆర్థికాభివృద్ధితో పాటు పట్టణీకరణను వేగవంతం చేస్తుంది. జనాభా సహజ వృద్ధి రేటు, వలసలు, విస్తరిస్తున్న సేవా రంగం, పారిశ్రామికీకరణ, ఉపాధి అవకాశాలు పట్టణీకరణకు ప్రధాన కారకాలని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

భారతదేశంలో పట్టణీకరణ విధానాలన్నీ స్వాతంత్ర్యానంతరం రూపుదిద్దుకొన్నవే. 75 సంవత్సరాల పట్టణీకరణ విధానాలు, ప్రణాళికల వల్ల భారత స్థూల దేశీయోత్పత్తిలో పట్టణాల వాటా పెరిగింది. ప్రైవేటు రంగం విస్తరించి ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. సేవారంగం కీలకంగా మారింది. రవాణా, విద్యుత్ వంటి మౌలిక వసతులు అభివృద్ధి చెందాయి. విద్య, వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. భారత్‌లో పంచవర్ష ప్రణాళికల ద్వారా ప్రభుత్వాలు పట్టణీకరణ విధానాల రూపకల్పన, సంస్థల ఏర్పాటుపై దృష్టి సారించాయి. ఆధునిక భారతదేశానికి సంకేతంగా నిలిచిన మొట్టమొదటి ప్రణాళిక నగరం చండీగఢ్ తొలి పంచవర్ష ప్రణాళికా కాలంలో నిర్మితమైంది. పట్టణీకరణకు ఊతమిచ్చే వ్యవస్థలను, సంస్థలను వివిధ ప్రణాళికా కాలాల్లో ఏర్పాటు చేశారు. సమతులాభివృద్ధి లక్ష్యంగా చిన్న పట్టణాల అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చారు. పట్టణ భూవిధానాన్ని రూపొందించి, బలహీన వర్గాల ఇళ్ల నిర్మాణానికి పథకాలు రూపొందించారు. 1976లో పట్టణ భూపరిమితి చట్టం చేశారు. 1988లో జాతీయ గృహ విధానానికి, పట్టణ మౌలిక సేవల పథకానికి రూపకల్పన చేశారు. 1989లో పట్టణ పేదల ఉపాధి కల్పన కోసం నెహ్రూ రోజ్‌గార్ యోజన ప్రారంభించారు. 74వ రాజ్యాంగ సవరణ స్థానిక ప్రభుత్వాల స్వయం ప్రతిపత్తికి, నిర్ణయాత్మక శక్తికి, వికేంద్రీకరణకు బలమైన పునాదులు వేసింది. పట్టణ పేదరిక నిర్మూలనకు వివిధ ప్రణాళికల కాలంలో పలు కార్యక్రమాల్ని చేపట్టారు. ప్రధాన మంత్రి రోజ్‌గార్ యోజన, ప్రధాన మంత్రి సమగ్ర పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం, స్వర్ణ జయంతి షహరి రోజ్‌గార్ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, మురికివాడల నిర్మూలన లాంటి కార్యక్రమాలు పథకాలు పట్టణీకరణపై ప్రభావం కనబరచాయి. స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం పట్టణాల్లో పారిశుద్ధ్య మెరుగుదలకు, ఆరోగ్య భద్రతకు దోహదం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం 2016లో ఎంపిక చేసిన 100 నగరాల్లో ఆకర్షణీయ నగరాల కార్యక్రమాన్ని ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల్లో విశాఖపట్నం, కాకినాడ, వరంగల్, కరీంనగర్ ఆకర్షణీయ నగరాల పథకానికి ఎంపికయ్యాయి. వారసత్వ నగరాల అభివృద్ధి ధ్యేయంగా 'హృదయ్' పథకం పని చేస్తోంది. పట్టణాలు అభివృద్ధి పథంలో పోటీ పడటానికి పరిశుభ్ర నగరం, వారసత్వ నగరం, జీవన నాణ్యత సూచీలు... తదితర పోటీలను నిర్వహించి ఎంపికైన నగరాలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తోంది.

పట్టాలకెక్కిస్తేనే సుస్థిరాభివృద్ధి

పౌరసేవలే లక్ష్యం కావాలి

భారత్‌లో పట్టణీకరణలోని లోపాలను సరిదిద్ది, దిశ మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వలసల మార్గం మారాలి. మహా నగరాల్లో సంతృప్త స్థాయికి చేరిన జనాభా-ముకివాడల విస్తరణకు, ఉపాధి అవకాశాల క్షీణతకు కారణమవుతోంది. మహా నగరాలకు బలమైన ఆర్థిక పునాదులను నిర్మించాలి. ఇప్పటి వరకు నిర్లక్ష్యానికి గురైన చిన్న పట్టణాలకు పెట్టుబడులను, వలసలను మళ్ళించాలి. అప్పుడే పట్టణ ఆర్థిక వ్యవస్థ సామర్థ్యం పెరుగుతుంది. తులనాత్మకమైన పట్టణ ప్రణాళికలను రూపొందించాలి.

సుస్థిరాభివృద్ధి, పర్యావరణ హితకరమైన విధానాల ద్వారా పట్టణ వ్యవస్థల నిర్మాణం జరగాలి. చాలా ఏళ్లగా దేశంలో కొత్త నగరాల నిర్మాణం జరగలేదు. 5000 జనాభా కలిగిన అనేక పట్టణాలు పుట్టగొడుగుల్లా విస్తరించినా, వాటిని పట్టణాలుగా ప్రకటించక పోవడంతో, స్థానిక సంస్థల ఏర్పాటు జరగలేదు. 2001లో 1,862గా ఉన్న పట్టణాలు 2011 నాటికి 3,894కు పెరిగాయని గణాంకాలు వివరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎనిమిది నూతన నగరాల నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం సంకల్పించింది. ఆ నగరాలను ఉపగ్రహ పట్టణాలుగా కాక గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులుగా ప్రకటించాలి. ఈ మధ్య కాలంలో అమెరికా, యూరప్ దేశాల్లో 'నవీన పట్టణీకరణ' అనే భావన ప్రాచుర్యం పొందుతోంది. ఈ సిద్ధాంతం అనేక చిన్న పట్టణాల నిర్మాణానికి ప్రేరణ కలిగిస్తోంది. అమెరికాలో ఫ్లోరిడాలోని 'సీసైడ్' పట్టణం ఇందుకు ఉదాహరణ. బిల్డర్లు బలవంతంగా రుద్దే జోనింగ్ వ్యవస్థ బదులుగా, పౌరుల ఆకాంక్షలను ప్రతిబింబించే క్రమబద్ధమైన ప్రణాళికా నగరాల నిర్మాణం నవీన పట్టణీకరణ లక్ష్యంగా సిద్ధాంతవేత్తలు చెబుతున్నారు. సుస్థిర ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పేదరిక నిర్మూలన, జీవన భద్రత ప్రాధాన్యాంశాలుగా జాతీయ పట్టణ విధానాన్ని తీర్చిదిద్దాలి. పట్టణ పరిపాలనలో మౌలిక సంస్కరణలు అవసరం. పరిపాలన పౌర కేంద్రీకృతంగా ఉండాలి. అప్పుడే సుస్థిర నగరాలు రూపుదిద్దుకుంటాయి. పట్టణీకరణ అర్థవంతమవుతుంది.

(రచయిత– పట్టణాభివృద్ధి వ్యవహారాల నిపుణులు)

కుంగదీస్తున్న ప్రణాళికారాహిత్యం

క్రమపద్ధతి, ప్రణాళిక, దిశ... లోపించడంతో పట్టణీకరణ పలు సమస్యలను సృష్టిస్తోంది. పట్టణ పేదరికం పెరిగింది. మురికివాడలు విస్తరించాయి. తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. జల, వాయు కాలుష్యం పెచ్చరిల్లింది. మెరుగైన విద్య, వైద్య సేవలు అందడంలేదు. చెరువులు, నాలాల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలతో పట్టణాలు జల విలయానికి గురవుతున్నాయి. ప్రణాళికా రాహిత్యం నగరాలను కుంగదీస్తోంది. దేశంలోని సగం నగరాలకు మాస్టర్ ప్లాన్లు లేవని నీతి ఆయోగ్ తాజా నివేదిక తెలిపింది. గుంతల రోడ్లు, మురుగునీటి పారుదల వ్యవస్థలు నరకాన్ని తలపిస్తున్నాయి. పర్యావరణ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. జీవన నాణ్యత సూచీలో ఇండియాలోని నగరాలు అధమ స్థాయిలో ఉన్నాయి. నిరుద్యోగం, నేరాల రేటు పెరుగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో పట్టణీకరణ- ఒక క్రమ పద్ధతిలో సుస్థిరంగా రూపుదిద్దుకొంది. ఈ తరహా విధానాలను ప్రభుత్వాలు పరిశీలించాలి.

లోటుపాట్లు దిద్దుకొంటేనే ప్రజారోగ్యం

ఆరోగ్యం సర్వ మానవాళికీ ప్రాథమిక హక్కు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఉద్ఘాటిస్తోంది. నేడు అన్ని దేశాలూ స్వాస్థ్య రక్షణ దినోత్సవాన్ని జరుపుకొంటున్న సందర్భంగా 'అందరికీ ఆరోగ్యం' అందించే దిశగా పునరంకితం కావాలని పిలుపిస్తోంది. ప్రపంచంలో ప్రతి మనిషికీ నాణ్యమైన వైద్య, ఆవాస, ఉపశమన సేవలను జీవితకాలం ఉచితంగా అందించడం ప్రభుత్వాల బాధ్యత. సుశిక్షితులైన వైద్య సిబ్బంది తగినంత మంది అన్నివేళలా అందుబాటులో ఉంటే అత్యుత్తమ వైద్యసేవలు సాధ్యమవుతాయి. ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఈ సేవలు లభించాలన్నదే ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన. ప్రజారోగ్య వ్యవస్థ పటిష్ఠంగా ఉంటే- మిగతా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలమని నిపుణులు పేర్కొంటున్నారు. సాధారణ చికిత్సలతో పాటు అత్యవసర సేవలనూ పటిష్ఠపరచే దిశగా వైద్య వ్యవస్థలను అభివృద్ధి చేసుకుంటేనే అందరికీ ఆరోగ్య భద్రత కల్పించగలమని అంటున్నారు.

వైద్యవ్యవస్థలోని నాలుగు ప్రధాన విభాగాల్లోని సేవలను అనివార్యంగా పటిష్ఠపరచుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది. పునరుత్పత్తి విభాగానికి చెందిన ప్రసూతి, కుటుంబ నియంత్రణ, తల్లీ బిడ్డల వైద్యం, వ్యాధి నిరోధక టీకాలు వంటివి సమగ్రంగా అందించాలి. క్షయ, మలేరియా, ఎయిడ్స్ వంటి సాంక్రామిక వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు పటిష్ఠంగా అమలు కావాలి. రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, పొగాకు ఉత్పత్తుల వినియోగంపై ఆంక్షలు వంటివి మూడో విభాగానికి చెందినవి. నాలుగో విభాగం కింద సమర్థులైన వైద్య సిబ్బంది, వైద్య పరీక్షలు, మేలైన మందుల అందుబాటు అనివార్యం. తడిసి మోపెడవుతున్న వైద్య ఖర్చుల కారణంగా ఏటా ప్రపంచవ్యాప్తంగా పెద్దయెత్తున ప్రజలు పేదరికానికి చేరువవుతున్నారని, ప్రతి మనిషి సంపాదనలో పది శాతానికి పైనే వైద్య అవసరాలకు వినియోగించవలసి వస్తోందని డబ్ల్యూహెచ్ఓ విశ్లేషిస్తోంది. తక్కువ, మధ్యాదాయ దేశాల్లో అందరికీ ఆరోగ్యాన్ని అందించగలిగితే ఏటా అదనంగా ఆరు లక్షల ప్రాణాలను కాపాడవచ్చని అంటోంది. ఇది సాకారం కావాలంటే ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలపై సుమారు 30 వేల కోట్ల డాలర్ల మేర అదనపు పెట్టుబడులు సమకూర్చాల్సి ఉంటుందని అంచనా. ఇందుకోసం ప్రతి దేశం తలసరి ఆదాయంలో ఒకశాతం అదనంగా ప్రభుత్వ వైద్య రంగానికి కేటాయించాలని డబ్ల్యూహెచ్ఓ ప్రతిపాదిస్తోంది.

ప్రస్తుతం ప్రపంచ జనాభాలో కనీసం 50శాతం ప్రజలకు వైద్య సదుపాయాలు అంతంత మాత్రంగానే లభ్యమవుతున్నాయి. 2030 నాటికి ప్రపంచానికి ఆరోగ్యపరమైన భరోసా కల్పించే దిశగా ఐక్యరాజ్య సమితి సభ్యదేశాలు 2015లో ఒక వేదికగా ఏర్పాటయ్యాయి. ఇందులో సుమారు 193 దేశాలు కలిసికట్టుగా పారదర్శకంగా వ్యూహాలు రచించుకుంటూ ప్రజారోగ్యంపై స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను రూపొందిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం 2030 నాటికి అందరికీ ఆరోగ్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కట్టుబాటు చాటుతోంది. సుమారు 50 కోట్ల భారతీయులకు వివిధ మార్గాల ద్వారా ఆరోగ్య బీమా అందుతోంది. అధిక జనాభా, నిరక్షరాస్యత, వ్యాధుల సంక్రమణ తీవ్రత, వైద్య సిబ్బంది కొరత, గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య వైద్యసేవల్లో నెలకొన్న వ్యత్యాసం తదితర సవాళ్లను అధిగమించాల్సి ఉంది. కొవిడ్ సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని- ప్రజారోగ్య వ్యవస్థలోని లోటు పాట్లను సరిదిద్దుకొని, నిలకడైన పురోగతిని యుద్ధ ప్రాతిపదికన సాధించాల్సిన తరుణమిది.

– ఆరుష్

నేడు సార్వత్రిక స్వాస్థ్య రక్షణ దినోత్సవం

రాజ్యాంగ విలువలకు నిలువు పాతర

ప్రజాస్వామ్యం అంటే అందరూ ఒకే పాట పాడటం కాదు. అలా ఆలపించడమే 'దేశభక్తి'కి నిదర్శనమంటే, అంతకంటే చోద్యం లేదు! మూడేళ్ల క్రితం ఈ అంశాన్నే స్పష్టీకరించిన భారతీయ న్యాయ సంఘం(లా కమిషన్)- దేశ శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వ విధానాల్లోని లోపాలను ప్రశ్నించడం, చర్చించడం, నిర్మాణాత్మకంగా విమర్శించే స్వేచ్ఛ ప్రజలకు ఉంటుందని ఉద్ఘాటించింది. కొందరు వ్యక్తుల కఠిన భావాలు కొంతమందికి మింగుడుపడలేదని వారిని 'రాజద్రోహులు'గా ఈసడించడం కుదరదని తేల్చిచెప్పింది. కానీ, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోంది? మాట్లాడటమే మహాపాపం అన్నట్లుగా రైతులు, విద్యార్థులు, సామాజిక ఉద్యమకారులు, పాత్రికేయులు, కార్టూనిస్టుల నుంచి భిన్న రంగాల ప్రముఖుల వరకు ఎందరిపైనో సెక్షన్ 124(ఏ) కింద రాజద్రోహం కేసులు బనాయిస్తున్నారు. గుడ్డెద్దు చేలో పడ్డట్టుగా ప్రవర్తిస్తున్న పోలీసులు- పౌరుల భావప్రకటనా హక్కును నిర్లజ్జగా నిష్పూచీగా బలితీసుకుంటున్నారు. అలనాటి ఉన్మత్త రాజులేరు... జనాన్ని కాల్చుకుతిన్న వైశాచిక రాచరికాలూ లేవు... అయినా ఆంగ్లేయులు అంటగట్టి పోయిన 'రాజద్రోహం' నిబంధన మాత్రం భారతీయ శిక్షాస్మృతికి పట్టిన ఏలిన నాటి శనిగా మిగిలిపోయింది. దాన్ని తొలగించే ప్రతిపాదనేదీ లేదని కేంద్ర ప్రభుత్వం తాజాగా లోక్‌సభలో ప్రకటించింది. నూటయాభై ఏళ్లుగా పౌరహక్కులను కబళిస్తున్న ఆ కరకు శాసనాన్ని అలాగే కొనసాగించడమంటే- సమున్నతమైన రాజ్యాంగ విలువలకు నిలువునా పాతరేయడమే!

తెల్లదొరల పాలనను తప్పుపట్టినందుకు 1891లో 'బంగోబాసి' పత్రికా సంపాదకులు జోగేంద్ర చంద్రబోసుపై తొలిసారి 124(ఏ) కింద కేసు నమోదైంది. వలస కార్మికులను దిక్కులేని పక్షులుగా మార్చి, మానవ మహావిషాదానికి మూలకారణమైన నిరుటి లాక్‌డౌన్‌కు సంబంధించి సర్కారీ విధానాలను తూర్పారబట్టినందుకు ప్రముఖ పాత్రికేయులు వినోద్ దువాపై రాజద్రోహం అభియోగాలను మోపారు. అప్పటికీ ఇప్పటికీ రాజ్య స్వభావంలో వీసమెత్తు మార్పు రాలేదనడానికి నిదర్శనమిదే! స్వాతంత్ర్యోద్యమాన్ని అణచివేయడమే లక్ష్యంగా ఆంగ్లేయులు తెచ్చిన ఆ నల్ల నిబంధన ఇంకా అవసరమా అంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ఇటీవల సంధించిన సూటిప్రశ్న నూటికి నూరుపాళ్లు సమంజసమే! ప్రభుత్వం పట్ల ఏ రకంగానైనా అవిశ్వాసం, అవిధేయతలను ప్రదర్శించడాన్ని 124(ఏ) నేరంగా నిర్వచిస్తోంది. ఆ 'పాప పరిహారానికి' మూడేళ్ల నుంచి యావజ్జీవ కారాగారవాసం అనుభవించాలని అది నిర్దేశిస్తోంది. వలస పాలకుల దౌష్ట్యానికి ప్రతీక అయిన ఆ నిబంధన, స్వతంత్ర భారతానికి గుదిబండగా మారకూడదని రాజ్యాంగ నిర్మాణ సభలో సభ్యులు అభిలషించారు. 'హింసాత్మక విధానాలను అనుసరించకుండా ప్రభుత్వాన్ని పడగొట్టడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు కావాలి. సర్కారు పెడపోకడలను ఎండగడుతూ, ప్రజలకు వాటిపై అవగాహన కల్పించడం ఆ హక్కును వినియోగించుకోవడంలో భాగం. కాబట్టి ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయడాన్ని నేరంగా పరిగణించకూడదు' అని దిగువసభకు ద్వితీయ స్పీకర్‌గా సేవలందించిన ప్రముఖ నాయకులు



ఎం. అనంతశయనం అయ్యంగార్ అప్పట్లో స్పష్టీకరించారు. 124(ఏ)ను ఎంత త్వరగా వదిలించుకుంటే దేశానికి అంత మంచిదని ప్రథమ ప్రధాని నెహ్రూ అభిప్రాయపడ్డారు. అప్రజాస్వామికమైన ఆ నిబంధన నేటికీ కర్కశంగా కోరచాస్తూ- జాతినేతల ఆకాంక్షలను అపహాస్యం చేస్తోంది. భిన్నాభిప్రాయాలను ప్రకటించే పౌరులు, రాజకీయ ప్రత్యర్థులను పీడించే పదునైన ఆయుధంగా పాలకులకు అది మహాబాగా అక్కరకొస్తోంది!

కుడంకుళం అణు విద్యుత్కేంద్రం ఏర్పాటును వ్యతిరేకించిన పాపానికి 2011-13 మధ్య తమిళనాడులో దాదాపు తొమ్మిది వేల మంది రాజద్రోహులయ్యారు! భూమిహక్కుల కోసం గళమెత్తిన పది వేలకు పైగా ఝార్ఖండ్ గిరిజనులు ఆ తరవాతి కాలంలో అదే వేటకత్తి బారినపడ్డారు. 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రి కాగానే ఆ కేసులను ఉపసంహరించిన హేమంత్ సొరెన్- పౌరుల భద్రతకు చట్టాలు భరోసాగా నిలవాలి తప్ప వారిని

Please Call: 040 – 4753 5555

vijay sales

For the widest range in electronics

54 ఏళ్ళ నమ్మకం | 100+ షోరూమ్స్ | 20 నగరాలలో

ఆన్‌లైన్ షాపింగ్ కొరకు ఇక్కడ స్కాన్ చేయండి.

Shop On www.vijaysales.com

ఇయర్ ఎండ్ క్లియరెన్స్ సేల్

పరిమిత కాలపు ఆఫర్లు!

50% వరకు తగ్గింపు

AMERICAN EXPRESS 1st Oct to 31st Dec 2021 **7.5% Cashback** *T&C Apply

Upto ₹5000 on CC Bank EMI | Minimum Transaction ₹20,000

RBL BANK apno ka bank 1st Dec to 31st Dec 2021 **5% Cashback** Upto ₹2000 *T&C Apply

On Credi Card EMI, Non EMI and Debit Card Non EMI Transactions
Minimum Transaction ₹15,000

Bank of Baroda Credit Card 5th Dec to 31st March 2022 **5% Cashback** Upto ₹2000 *T&C Apply

On Bank Of Baroda Credit Card EMI Transactions only
Minimum Transaction ₹15,000

'ఎలక్ట్రానిక్స్' ఉపకరణాలపై మున్నెన్నడూ చూడని భారీ తగ్గింపులు

Skybags FREE Worth ₹6,399/- ON SELECT BRANDS & MODELS OF MOBILE PHONES!

UP TO 60% Off ON SMALL APPLIANCES

UP TO 42% Off ON TOP LOAD WASHING MACHINES

UP TO 27% Off ON FROST FREE REFRIGERATORS

UP TO 35% Off ON MICROWAVES

HAPPY RETAIL EMPLOYEES' DAY
WE THANK YOU FOR YOUR EFFORTS AND COMMITMENT

UP TO 70% Off ON ACCESSORIES

UP TO 27% Off ON SEMI AUTOMATIC WASHING MACHINES

UP TO 31% Off ON FRONT LOAD WASHING MACHINES
+Cashback Up to ₹9,000

UP TO 60% Off ON LED TVS
+Cashback Up to ₹20,000

UP TO 29% Off ON SIDE BY SIDE REFRIGERATORS
+Cashback Up to ₹3,000

UP TO 31% Off ON DIRECT COOL REFRIGERATORS

UP TO 40% Off ON AIR CONDITIONERS

Never Settle 1+ Nord 2 Starting from ₹29,990 ₹2,000 Cash Back on ICICI BANK

vivo Y21 4 GB | 64 GB Starting from ₹13,990

55% Savings BoAt Watch Storm RTL MRP ₹5,990/- VSP ₹2,699/-

Lenovo DOWN PAYMENT ₹10,166/- EMI. ₹3,388 x 6

hp DOWN PAYMENT ₹15,430/- EMI. ₹5,143 x 6

54 years of legacy | VS+ EXTENDED WARRANTY | MY VS REWARD POINTS SHOP.EARN.REDEEM | ₹1 Down Payment on BAJAJ FINSERV EMI FINANCE | GET UP TO 15%* Additional Cashback on Leading Brands & Banks | FREE Delivery within the city limits only.

Give us a missed call 99110 12303 to connect with us on Whatsapp for sales, delivery, service and demo related inquiries.

HYDERABAD | WARANGAL | VIJAYAWADA | VISAKHAPATNAM | RAJAHMUNDRY | TIRUPATI | GAJUWAKA | KAKINADA
MUMBAI | DELHI | THANE | NAVI MUMBAI | PUNE | SURAT | VADODARA | AHMEDABAD | GURUGRAM | FARIDABAD | NOIDA | INDIRAPURAM

VISIT OUR SHOWROOMS:

AS Rao Nagar: Beside Max Fashions - Srikanth Reddy, 99517 78667
Begumpet: Opp Old Airport Flyover - Prabhu, 99483 11196
Malakpet: Opp. Metro Pillar No. 1441 - Saber, 99483 11149
Kothapet: Opp. Metro Pillar No. 1632 - Lateef, 99517 78674
Champapet: Beside Onus Hospital - Balakrishna, 91333 40164
Nagole: Opp. Green Honda Showroom - Raj Kumar, 99483 11168
Vanasthalipuram: Beside VRK Silks - Rupesh, 91334 78681
Tolichowki: Beside Max ENT Hospital - Suleman, 99517 78670
Sun City: Beside Vijaya Diagnostic Centre - Anuj, 91549 03543
Attapur: Opp. Pillar No. 143 - Navaneeth, 99482 64111
BHEL: Beside SBI, Kanukunta- Sujatha, 91549 03522
Kukatpally: Opp. Metro Pillar No. 771, Vivekananda Nagar - Shashikanth, 98480 41190
Madinaguda: Opp. South India Shopping Mall - Avinash, 91337 78656
Suchitra X Roads: Beside HDFC Bank - Karunakar, 99482 84111
Nallakunta: Padma Colony, Near Shankar Mutt - Arun, 98480 41153
Nacharam: Beside: Spar Hyper Market - Charan, 88866 23100
Warangal: Opp : SBI Bank, Nakkalagutta - Madhu Mohan, 99486 44490

*Conditions apply | Images shown are for illustration purpose only | Finance offer applicable at the sole discretion of financier | *Cashback on select banks & cards only, for details please contact store staff | For corporate bookings or bulk orders, please mail us at corporatesales@vijaysales.com

(c) eenadu

నా పాట.. నాన్న వరం

మాది మహబూబాబాద్‌లోని బేరువాడ అనే చిన్న పల్లెటూరు. నాన్న ఉప్పలయ్య, అమ్మ కనకలక్ష్మి వ్యవసాయదారులు. నాకో అన్నయ్య. నా అసలు పేరు వరలక్ష్మి. కానీ వరంగానే అందరికీ తెలుసు. అందుకే దాన్నే కొనసాగిస్తున్నా. నాన్న పద్యాలు బాగా పాడేవారు. ఆయన పాడుతుంటే విని నేర్చుకున్నా. స్కూల్లో ఏ అవకాశమొచ్చినా పాడేదాన్ని. గొంతు బాగుందని అందరూ మెచ్చుకుంటోంటే చెప్పలేని ఆనందం. అయితే తరగతిలో ఓసారి మా టీచర్ వాక్‌మెన్ తెచ్చారు. ఓ పాట వినిపించి, పాడమన్నారు. దాన్ని రికార్డ్ చేసి వినిపించారు. దీనిలోనే ఇంత భావుంటే.. సినిమాలో ఇంకెలా ఉంటుందో అనిపించింది. అలా సినిమాలో పాడటం నా లక్ష్యమైంది. కానీ ఎలా ప్రయత్నించాలి, ఎవరిని కలవాలన్నది మాత్రం తెలీదు. దీంతో కొత్త పాటలు నేర్చుకుని ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొనేదాన్ని. ఎనిమిదో తరగతిలో కొందర మ్మాయిలు మైదానంలో హాకీ ఆడుతోంటే చూశా. ఆసక్తి కలిగి పీఈటీ దగ్గరికెళ్లి నేర్చుకుంటానన్నా. ఇంటర్‌లో హాకీ నేషనల్స్‌కీ ఎంపికయ్యా. కానీ రెండింటికీ సమన్వయం కుదర్లేదు. దీంతో ఆటను పక్కన పెట్టా. డిగ్రీ చదవడానికి హైదరాబాద్ చేరుకున్నా. సింగర్ హేమచంద్ర వాళ్లమ్మ శశికళ దగ్గర సంగీతం నేర్చుకున్నా. అప్పుడే సంగీత దర్శకుడు బోలే షావలీ 'హమ్ తుమ్' అనే సినిమాలో అవకాశమిచ్చారు. అలా నా కెరియర్ ప్రారంభమైంది. ధనలక్ష్మి తలుపు తడితే, బంతిపూల జానకి, సాగర తీరంలో వంటి 30వరకూ సినిమాల్లో పాడా.

సినిమా అవకాశాలు వచ్చినప్పుడు నాన్న ఎంత సంతోషించారో! 'నా కల తీర్చావు' అని మెచ్చుకున్నారు. కానీ నేను డిగ్రీ రెండో సంవత్సరంలో ఉండగానే నాన్న చనిపోయారు. తట్టుకోలేకపోయా. అమ్మ, అన్నయ్య నేను మామూలు మనిషయ్యేలా చేశారు. సినిమాలో పాడుతున్నప్పుడే జానపద అవకాశం

పుట్టిందేమో చిన్నపల్లెటూరు. శ్రావ్యంగా పాడటం మినహా సంగీతంలో ఓనమాలు తెలియవు. కానీ సినిమాల్లో పాడాలనే కోరిక. పోనీ.. పరిశ్రమపై అవగాహనుందా అంటే.. అదీ లేదు. బలంగా కోరుకుందేమో త్వరగానే అవకాశం దక్కింది. అయితే ఆశించిన గుర్తింపే రాలేదు. అయినా నిరాశపడకుండా ప్రయత్నిస్తూనే ఉంది. ఆ క్రమంలోనే జానపద గీతాలు పాడే అవకాశమొచ్చింది. ఈసారి వచ్చిన గుర్తింపు విదేశాల్లో ప్రదర్శనలిచ్చే స్థాయికి తీసుకెళ్లింది. సినిమాలు, జానపదాలు రెండిట్లో ముందుకు సాగుతోంది.. గాయని వరం! వసుంధర ఆమెను పలకరించగా.. తన గురించి పంచుకుందిలా!

మళ్లీ బోలే గారి నుంచే వచ్చింది. నాలుగు మాడ్యులేషన్స్‌లో పాడా. అది విని.. 'నలుగురితో పాడించారా?' అన్నారట. ఆ పాట హిట్ అయ్యి నాకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఓ వార్తాఛానెల్ కోసమూ పాడా. అవీ ఆదరణ పొందాయి. చాలా మంది సినిమా అవకాశాలున్నప్పుడు జానపదాలెందుకు పాడటం అని అడుగుతుంటారు. ఏ పాటైనా పాడగలిగితేనే కదా.. గాయనిగా నా వృత్తికి న్యాయం చేసేది? పైగా ఇవి ప్రజల పాటలు. వినేవారికే కాదు.. పాడేవారికీ ఆనందాన్నిస్తాయి. అందుకే కొనసాగిస్తున్నా. నిజానికి ఇవే ఆస్ట్రేలియా, అబుదాబి వంటి దేశాలకెళ్లి ప్రదర్శనలిచ్చే స్థాయికి తీసుకెళ్లాయి.

దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ ఎన్నికల సమయంలో 'శిల మోసే గాయాలే...' పాట పాడించారు. దీన్ని విని మణిశర్మ ఇస్మార్ట్ శంకర్, సీటీమార్, నారప్పల్లో అవకాశమిచ్చారు. ఆర్ఎక్స్100లోనూ పాడా. ప్రస్తుతం ఆచార్య మోషన్ పోస్టర్ కోసం ఓ బిట్ పాడా. ఇప్పటివరకూ 200కుపైగా జానపదాలు పాడా. 'కోలో కోలో కోల్ కొమ్మ పూసే కోల్', 'పాలపిట్టల గుంపు చూడు ఓ రాసా గుమ్మడి..', 'తంగేడు పూలో తడి తామర పూలో...' మొదలైనవి మంచి పేరు తెచ్చిపెట్టాయి. బతుకమ్మ పాటలు బాగా గుర్తింపు తెచ్చాయి. ఇటీవల చరణ్ అర్జున్ సంగీత దర్శకత్వంలో పాడిన సుక్కురారమ్ మహాలచ్చిమి పాటకు మంచి స్పందన వస్తోంది. చదువునూ కొనసాగిస్తున్నా. ఎంఏ ఇంగ్లిష్ పూర్తి చేశా. హాకీ సీనియర్ నేషనల్స్‌కీ సాధన చేస్తున్నా. చిన్న పల్లె నుంచి వచ్చా, పరిశ్రమలో పరిచయాలూ లేకపోయినా సాధించగలిగానంటే కుటుంబ ప్రోత్సాహమే కారణం. సినిమాల్లో పాడుతూ మంచి పేరు తెచ్చుకోవాలన్న నాన్న కోరిక తీర్చడమే నా లక్ష్యం. ఆర్థికంగా నిలదొక్కుకున్నాక సొంతంగా ఆల్బమ్స్ చేస్తా. ఆ ఆదాయంతో అనాథాశ్రమం ఏర్పాటు చేస్తా.

జ్యోతికిరణ్, ఈటీవీ, హైదరాబాద్

వసుంధర

vasundhara@eenadu.net

నిద్రలేమికి ఆసనం

శరీరంలో ఏ భాగానికీ ఒత్తిడి, అలసట కలిగించకుండా సేద తీరుతున్నట్టుగా పడుకోవడమే యోగనిద్ర. దీనిలో శ్వాసమీద దృష్టిపెట్టి మనసుతో శరీర భాగాలను గమనించాలి. ఎక్కడైనా నొప్పిగా అనిపిస్తే శ్వాస దాని దగ్గరకు వెళ్తున్నట్లు ఊహించి, మెల్లగా వదలండి. ఆపై కీళ్లు, చీలమండ, కండరాలు, చర్మం, మోకాళ్లను గమనించండి. మోకాలిచిప్పల్లో ద్రవం ఉందా లేక ఎండిపోయినట్లుందో మీకు కనిపించాలి. తొడల లోపల, బయట గమనించి పొత్తికడుపు, పెద్దపేగు, మూత్రనాళాలు, మూత్రకోశం, పొట్ట పైభాగం, ఉదరభాగం, ఊపిరితిత్తులు అన్నిటినీ చూడండి. బాగా శ్వాస తీసుకుని, అది గుండె, తక్కిన భాగాలకి అందుతున్నట్లు భావించి ఊపిరితిత్తుల్ని క్లియర్ చేసుకోండి. లోపలున్న కాలుష్యాలన్నీ వెళ్లిపోవాలి. తర్వాత గుండె, రక్తప్రసరణ, థైరాయిడ్ గ్రంథి, స్వరతంత్రులు, గొంతు, రెండు చేతులనూ గమనించండి.

ఇవన్నీ శరీరం కదలకుండా మనసుతో చేయాలి. తొడ నుంచి పిరుదులు, వెన్ను పూస, కండరాలు, వీపు, మెడ, తల వెనుక భాగం వరకూ గమనించండి. మెడ కండరాలను రిలాక్స్ చేయండి. హాయిగా శ్వాస తీసుకుని వదలండి. తల పైభాగమంతా పరిశీలించి సేదతీరి కళ్లు, ముక్కు, చెంపలు, పెదాలు, నోరు, చెవులను గమనించి, నుదుటి మధ్య ఆజ్ఞాచక్రం దగ్గర దృష్టిపెట్టండి. 'శరీరంలో అన్ని భాగాలకూ శక్తినిచ్చాను ప్రతిదీ హాయిగా ఉంది' అనుకుంటూ శ్వాస వదలండి. ఏ ఆలోచనలూ వద్దు. ఒకవేళ వచ్చినా తిరిగి శ్వాసమీద దృష్టిపెట్టండి. ఈ యోగనిద్రతో నిద్రలేమి సమస్య ఉండదు. ఒత్తిడి, ఆందోళన తగ్గి, రోగనిరోధకశక్తి మెరుగవుతుంది. అన్ని వయసులవారూ దీన్ని చేయొచ్చు.

కంటికి కాఫీ

కంప్యూటర్‌పై అధిక సమయం పనిచేసినా, సరిగా నిద్ర పోకపోయినా కంటిచుట్టూ నల్లని వలయాలు మొదలవుతాయి. ఈ సమస్యకు సహజసిద్ధమైన పదార్థాలతోనే చెక్ పెట్టొచ్చు. కళ్లను తాజాగా, మెరిసేలా చేసుకోవచ్చు.

◆ రెండు చెంచాల బ్లాక్‌టీ పొడిని కప్పు నీటిలో వేసి 5 నిమిషాలపాటు మరిగించి చల్లార్చి వడకట్టాలి. ఇందులో చెంచా తేనె వేసి ఆరనివ్వాలి. ఈ మిశ్రమంలో గుండ్రంగా కట్ చేసి ఉంచిన కాటన్ ప్లెయిన్ ప్యాడ్స్ ముంచి ఆరబెట్టాలి. కొంచెం ఆరిన తర్వాత ఫ్రిజ్‌లో భద్రపరిస్తే సరి. అవసరమైనప్పుడు వీటిని కంటిపై ఉంచి పది నిమిషాలయ్యాక శుభ్రం చేస్తే కంటి అలసట దూరమై, ఉపశమనం కలుగుతుంది.

◆ మెత్తగా రుబ్బిన ఒక కీర మిశ్రమంలో చెంచా తేనె కలపాలి. దీనిలో గుండ్రని ప్లెయిన్ కాటన్ ప్యాడ్స్‌ను ముంచి పై విధంగానే ఆరబెట్టి ఫ్రిజ్‌లో భద్రపరచాలి. నిద్రపోయే ముందు కంటిపై పది నిమిషాలుంచితే చాలు. కంటి చుట్టూ నల్లని వలయాలు, కళ్ల మండటం తగ్గుతాయి.

◆ చెంచా కాఫీ పొడిని కప్పు నీటిలో మరిగించి, చల్లార్చి వడకట్టాలి. దీంతో చేసిన ప్యాడ్స్‌ను ఆఫీస్ నుంచి వచ్చాక కంటిపై ఉంచుకుంటే విశ్రాంతి కలుగుతుంది. కంటికింద వాపు, మచ్చలు దూరమవుతాయి.

కత్రినా ఫిట్‌నెస్ రహస్యం...

మల్లీశ్వరిగా తెలుగువారికి పరిచయమైన కత్రినా ఫిట్‌నెస్‌తో ఎక్కువమంది అభిమానుల్ని సంపాదించుకుంది. ఆ రహస్యాన్ని చెప్పుకొచ్చిందిలా... 'వర్కవుట్ నా దినచర్యలో భాగం. స్క్వాట్స్, క్రాస్-ఫిట్, ప్లాంక్స్ వంటివన్నీ చేస్తా. హ్యాంగింగ్ కోర్ వ్యాయామాలు నా కండరాలను బలోపేతం చేసి సరైన శరీరాకృతినిస్తాయి. బేసిక్ బాడీవెయిట్ వ్యాయామాలతోపాటు యోగా కూడా చేస్తా. ఉదయం 4 గ్లాసుల గోరువెచ్చని నీటితో ప్రారంభిస్తా. ఇంటి భోజనానికే ప్రాధాన్యం. డెయిరీ ఫ్రీ, గ్లూటెన్ ఫ్రీ ఆహారాన్ని ఎంచుకుంటా. పాలకు బదులు సోయా, బాదం, స్కిమ్డ్ మిల్క్ తీసుకుంటా. భోజనంలో ఆవిరిపై ఉడికించే చేప, పప్పుదినుసులు, క్వినోవా పాన్‌కేక్స్, గుమ్మడి నూడుల్స్‌తోపాటు తాజా కూరగాయలు, గుడ్లు, ఉడికించిన చిలగడదుంపలకు ప్రాధాన్యమిస్తా. రిఫైన్డ్ షుగర్, నూనె పదార్థాలు, మసాలా వంటకాలు, బ్రెడ్, పాస్తాలకు దూరముంటా. సాయంత్రం బాదంపాలు, అవకాడో వేసి చేసే బెర్రీ స్మూతీ తీసుకుంటా. రాత్రి వీగన్ చీజ్‌తో కలిపి చేసిన మాంసం, చిలగడ దుంప తింటా. స్వీట్లపై ఆసక్తి ఉండదు కానీ ఇంట్లో చేసే వేరుశనగ ఉండలను మాత్రం వదలను. జలుబు, దగ్గు వంటి వాటిని దూరం చేసుకోవడానికి వంటింటి పదార్థాలు పసుపు, మిరియాల పొడి, తేనె, శొంఠిపొడి, దాల్చినచెక్కలనే ఉపయోగిస్తా'.

బంగారం వెండి

నిన ముగింపు-క్రితం

	హైదరాబాద్		విజయవాడ	
బంగారం(24క్యా)	49,200	49,050	49,400	49,350
ఆర్నమెంట్	45,100	44,960	45,900	45,950
వెండి (కిలో)	65,100	64,800	62,300	62,300
	ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం	
బంగారం(24క్యా)	49,300	49,200	49,540	49,320
ఆర్నమెంట్	45,650	45,650	45,380	45,080
వెండి (కిలో)	62,600	62,100	62,400	61,800
	విశాఖపట్నం		తమిళనాడు	
బంగారం(24క్యా)	48,850	48,850	------	------
ఆర్నమెంట్	44,950	44,950	4,538	4,508
వెండి (కిలో)	63,000	63,000	65.10	64.50

చీకట్లోనూ చూడొచ్చు!

శ్రీ వారు రాత్రుళ్లు ఆలస్యంగా వస్తారు. వార్డ్‌రోబ్‌లో దుస్తులు తీసుకోవాలంటే లైట్ కావాల్సిందే. పిల్లలు పడుకున్నాక ఏదో గుర్తొచ్చింది, అలమరా తెరవాలి.. సందర్భమేదైనా లైట్ వేస్తేనేమో పడుకున్నవాళ్లకి నిద్రాభంగం. మరీ చిన్నపిల్లలైతే ఏడుపు లంకించుకుంటారు. ఇలాంటివాటికి ఈ చిన్న లైట్ మంచి పరిష్కారం. 'క్యాబినెట్ కంపార్ట్‌మెంట్ సెన్సార్ లైట్'ను కంపార్ట్‌మెంట్‌కు అనుసంధానిస్తే సరి. దీనిలో ఉండే సెన్సర్లు తలుపు తెరవగానే లైట్ వెలిగేలా చేస్తాయి. మూయగానే అదే ఆఫ్ అయిపోతుంది. బ్యాటరీతో పనిచేస్తాయి. బాగుంది కదూ!

ఒంటరిగా ఉండొద్దండీ!

సుధ కాలేజీలో ఎవరితోనూ మాట్లాడదు. ఇంటికెవరైనా బంధువొచ్చినా తనగదిలోకి వెళ్లిపోతుంది. ఇలా ఒంటరిగా ఉండటాన్ని ఇష్టపడేవారిని ఇంట్రావర్ట్స్ అంటున్నారు మానసిక నిపుణులు. ఇది మంచి లక్షణం కాదు.. మార్చుకోమంటున్నారు. ఎలాగంటే..



■ పిల్లల్లో ఈ తరహా ప్రవర్తన కనిపిస్తే తల్లిదండ్రులే నలుగురిలో కలిసేలా ప్రోత్సహించాలి. లేదంటే ఆత్మన్యూనత పెరిగి, వ్యక్తిగత నైపుణ్యాలు తగ్గుతాయి. ఓటమి, గెలుపుల అర్థం తెలియదు. తమకన్నా ముందంజలో ఉన్నవారిని చూసి అసూయపడటం, వారి గెలుపును ఆస్వాదించలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

■ కాలేజీ స్థాయి వారైతే తామెందుకు నలుగురితో కలవడానికి ఇష్టపడటం లేదో ఆలోచించాలి. నేనింతే, ఇలాగే ఉంటా అని భావించొద్దు. అందరితో కలిసి మాట్లాడటానికి ప్రయత్నించడం, క్లాడల్లో పాల్గొనడం, ఇంట్లో అందరితో కలిసి సరదాగా మాట్లాడటం వంటివి సాధన చేస్తే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు. తోబుట్టువులతో కలిసిమెలిసి ఉండటం నేర్చుకోవాలి. అప్పుడే నైపుణ్యాలు పెరిగి అనుకున్నది సాధించగలుగుతారు.

■ విమర్శలను సానుకూలంగా తీసుకోవాలి. మీలోని లోపాన్ని గుర్తించినంత మాత్రాన ఎదుటివారిని అపార్థం చేసుకుని కోపాన్ని ప్రదర్శించకూడదు. దీన్ని అధిగమించాలంటే ముందు మీరు మంచి శ్రోతగా మారాలి. అవతలివ్యక్తి చెప్పేది ప్రశాంతంగా వినగలగాలి. దీంతో ఏకాగ్రత అలవడుతుంది.

అందానికి.. బాత్ బాంబ్స్

కాలమేదైనా చర్మ పరిరక్షణలో స్నానానిదే ప్రధాన పాత్ర. అసలే శీతాకాలం.. చర్మాన్ని మరింత జాగ్రత్తగా చూసుకోవాలి. అందుకు ఈ బాత్‌బాంబ్స్ సాయం తీసుకోండి. వీటిని గోరు వెచ్చని నీటిలో వేస్తే చాలు. ఆమ్లాలు వాటర్‌లోకి విడుదలవుతాయి. వీటిలోని గుణాలు దెబ్బతిన్న చర్మాన్ని రిపేర్ చేయడమే కాకుండా దానికి అవసరమైన మాయిశ్చరైజింగ్, హైడ్రేషన్‌నూ అందిస్తాయి. దీంతో చర్మం మృదువుగా, మెరుస్తూ ఉంటుంది. సిట్రస్, లావెండర్, గులాబి.. ఇలా భిన్న సువాసనలతో, పలు రంగుల్లోనూ దొరుకుతున్నాయి. ప్రయత్నించి చూడండి మరి!

వృథాతో వ్యాపారం

దుస్తులు చిరిగినా, పాడైనా పక్కనపెట్టేస్తాం. ఇదీ పర్యావరణానికి హానే! వీటిని రీసైక్లింగ్ చేస్తే వృథాని అరికట్టొచ్చు కదా! ఇదే ఆలోచించింది దిల్లీకి చెందిన ఫ్యాషన్ డిజైనర్. పరిశ్రమల్లో వృథాగా పడేసే వస్త్రాలను రీసైక్లింగ్ చేస్తూ కొత్త డిజైన్లను సృష్టిస్తోంది. కృతి తుల.. ఎకోఫ్రెండ్లీ బ్రాండ్ డూడ్‌లెజ్‌ను ప్రారంభించింది.

ప్రకృతిలో ఏదీ వృథా కాదు.. రీసైకిల్ చేస్తే తిరిగి వాడుకోవచ్చు అంటుంది కృతి. పర్ల్ అకాడమీ, లండన్ కాలేజ్ ఆఫ్ ఫ్యాషన్స్‌లో ఫ్యాషన్ డిజైన్ అండ్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ పొందింది. చదువు పూర్తయ్యాక 2010లో ఒక అతిపెద్ద ఎక్స్‌పోర్ట్ హౌస్‌లో ఇంటర్న్‌షిప్ కోసం చేరింది. అక్కడ పెద్ద ఎత్తున వృథా వస్త్రాలన్నీ కుప్పలా చూసింది. దీన్ని చూసి ఆమెలోని సృజనాత్మకత కొత్త మార్గాలను అన్వేషించింది. డిజైన్‌లో పొరపాట్లు, రంగుల తేడా, మిషన్‌పై వచ్చినప్పుడు జరిగే తేడాలే ఈ వృథా ఏర్పడటానికి కారణమయ్యేది. ఎక్స్‌పోర్ట్‌కు ఉపయోగపడకపోవడంతో వాటిని వ్యర్థంకింద లెక్కేసేవారు. వాటిని రీసైకిల్‌చేసి కొత్త దుస్తులుగా మారిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. కొన్నేళ్లు అక్కడ పనిచేసి, ఓ సంస్థను స్థాపించాలనుకుంది.

తాను ప్రారంభించే బ్రాండ్ పర్యావరణాన్ని పరిరక్షించేదిగా ఉండాలనుకుంది కృతి. 2012లో ఎకో ఫ్రెండ్లీ స్టార్టప్ 'డూడ్‌లేజ్'ను ప్రారంభించింది. తన డిజైన్లకు పూర్తిగా వృథా వస్త్రాన్నే ఎంచుకుంది. పెద్దపెద్ద తానుల్లో మిగిలిన చివరి పీసెస్, మెషిన్‌పై జరిగిన పొరపాటు కారణంగా మిగిలిన వస్త్రం.. వంటివన్నీ కృతి చేతిలో ముడిసరుకుగా మారాయి. వీటి కోసం వివిధ ఫ్యాబ్రిక్ ఎక్స్‌పోర్ట్, మాన్యుఫాక్చరింగ్ సంస్థల నుంచి వస్త్రాన్ని సేకరించడం మొదలుపెట్టింది.

ఏదీ వృథా కాదు.. 'నైలాన్, పాలిస్టర్ వంటివి భూమిలో కలవడానికి 200 ఏళ్లకు పైగానే పడుతుంది. పత్తి పంటకు వినియోగించే ఎరువులు, పురుగుల మందులు.. కాలుష్య కారకాలే. భవిష్యత్తులో ఇది పెద్ద విపత్తుకు కారణమవచ్చు కూడా. ఇదే కొనసాగితే రేపటి తరానికి ఆరోగ్యవంతమైన, సారవంతమైన భూమిని ఇవ్వలేం. ఆ తర్వాత పండే పంటలూ అనారోగ్యాలకు దారితీసే ప్రమాదముంది. ఒక పెద్ద గార్మెంట్ లేదా ఎక్స్‌పోర్ట్ సంస్థ నుంచి రోజుకి సుమారు 45వేల మీటర్ల వృథా వస్త్రం బయటికి వస్తుంది. ఇందులో కొంత భాగాన్ని తయారీదారులకు, ఆటోమొబైల్ మాన్యుఫాక్చరింగ్ సంస్థలకు విక్రయించగా మిగతాది బయటపడేస్తుంటారు' అని ఆవేదన వ్యక్తం చేస్తోంది కృతి.

'సేకరించిన వస్త్రాన్ని రకాన్ని బట్టి విడదీస్తాం. అన్నింటినీ కలిపి ఒకే వస్త్రంలా స్టిచ్ చేయిస్తాం. ఆ తర్వాత మిక్సింగ్, పేచింగ్, ఎంబ్రాయిడరీ, మిషన్ వర్క్ వంటివన్నీ చేయిస్తూ డిజైన్‌కు తగ్గట్టుగా తీర్చిదిద్ది, ఆపై దుస్తులను రూపొందిస్తాం. మిగిలిన ఫ్యాబ్రిక్‌లో కొంత భాగాన్ని బ్యాగులు, హోమ్ ఫర్నీచర్ లేదా కలెక్షన్స్ వంటి తయారీకి, మరికొంత భాగాన్ని మా ప్రత్యేక యూనిట్‌కు అందిస్తాం. ఈ వస్త్రంతో కాగితం తయారుచేసి ట్యాగ్స్, కవర్లు రూపొందిస్తాం. ప్యాకింగ్‌కీ వృథా వస్త్రాన్నే వినియోగిస్తాం. అసలు వృథా అనేదే లేకుండా ప్రతిఒక్కదాన్ని ఉపయోగకరంగా మార్చాలన్నదే నా లక్ష్యం. రీసైక్లింగ్ ఇప్పుడు నయాఫ్యాషన్. దేశంలో మా డిజైన్స్ 40 మల్టీ డిజైనర్ స్టోర్స్‌తో దొరుకుతున్నాయి. సొంత వెబ్‌సైట్‌నూ ప్రారంభించాం. విదేశాల నుంచీ ఆర్డర్లు అందుకుంటున్నాం. ఇప్పుడు ఎన్నో ఎక్స్‌పోర్ట్, మాన్యుఫాక్చరింగ్, వీవింగ్ సంస్థలు, బ్రాండ్స్ తమ వృథా వస్త్రాల్ని పంపి, షార్ట్ కలెక్షన్స్ తయారు చేసివ్వమని కోరుతున్నాయి' అని చెబుతున్న కృతి ఈ క్రమంలో ఎన్నో సవాళ్లనూ ఎదుర్కొంది. వాటిని దాటుకుంటూ ముందుకు సాగుతోన్న ఈమె కృషికి 'గ్రీన్ వార్డ్‌రోబ్ ఇనీషియేటివ్', 'గ్రేజియాయంగ్ ఫ్యాషన్' అవార్డులు పరిచాయి.

బద్ధకంగా ఉంటే.. ఆహారం మార్చండి!

కొవిడ్ మన జీవితాల్లో చాలా మార్పులు తెచ్చింది. వ్యాయామం, నడక అన్నీ పడిలేశాం. దీనికితోడు ఇంటి నుంచే పని. చెరసి.. అనారోగ్యాలకు కారణమవుతున్నాయి. దొరికిన కాస్త సమయం విశ్రాంతికే సరిపోతోంది. ఇవన్నీ ఆరోగ్యాన్నీ, మనసునీ స్తబ్ధుగా మార్చేస్తున్నాయి. గతంలోలా ఫిట్‌గా, ఉత్సాహంగా ఉండాలంటే.. ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలంటున్నారు నిపుణులు.



❖ **చక్కెర...** మధ్యాహ్న భోజనం తర్వాత చాలామందికి తీపి తినే అలవాటు ఉంటుంది. ఫలితం రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇది శరీరంలో ఇన్ఫ్లమేషన్‌కూ కారణమవుతాయి. అంతే కాదు అవయవాలవాపు, శరీరంలో అదనపు నీరు చేరడం, కీళ్ల నొప్పులు, అధికబరువు సమస్యలు మొదలవుతాయి. వీటితోపాటు పలురకాల అనారోగ్యాలూ దరిచేరుతాయి. రోజుమొత్తంలో అతి తక్కువ మోతాదులోనే చక్కెరను తీసుకోవాలి.

❖ **ఏం తింటున్నారు..** రాత్రి, ఉదయపు ఆహారానికి మధ్య దాదాపు 10 గంటల తేడా ఉంటుంది. కాబట్టి, అల్పాహారాన్ని తప్పక తీసుకోవాలి. అప్పుడే శరీరం తిరిగి శక్తిని తెచ్చుకోగలదు. దానిలో పీచు ఎక్కువగా ఉన్న ఆహారం ఉండేలా చూసుకుంటే శరీరానికి తగినంత శక్తి అంది రోజంతా ఉత్సాహంగా ఉండొచ్చు. మధ్యాహ్న భోజనంలో పోషకాలు, ఖనిజ లవణాలు మెండుగా ఉండే కూరగాయలకు 50 శాతం చోటివ్వాలి. సాయంకాలాల్లో స్నాక్స్ తినే అలవాటు ఉంటే బదులుగా తాజా పండ్లు తీసుకోవాలి. నూనె, మైదాతో చేసే స్నాక్స్‌కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

❖ **మంచినీరూ..** రోజుకి కనీసం 3-4 లీటర్ల నీటిని శరీరానికి అందించాలి. రెండు మూడుసార్లు తాజా పండ్ల రసంతోపాటు నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు తీసుకోవాలి. దీంతో వ్యర్థాలు బయటికి వెళ్లిపోయి, అనారోగ్యాలు దరిచేరవు. రాత్రి త్వరగా పడుకోవడం, ఉదయాన్నే నిద్రలేవడం చేయాలి. నడక, యోగా వంటివి శరీరాన్ని, మెదడును రోజంతా ఉత్సాహంగా ఉంచుతాయి. ఈత, మనసుకు నచ్చిన క్రీడలో శిక్షణతోపాటు లైఫ్‌స్టైల్‌లో మార్పులు చేసుకుంటే చాలు. బద్ధకం ఆమడ దూరంలో ఉంటుంది.

(c) eenadu

ఇన్‌స్టా పోజు.. యువత మోజు

ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసుకొనేందుకు వీలుగా నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా వద్ద ఆ మాధ్యమం ఓ సెట్టింగును ఏర్పాటు చేసింది. వారాంతం కావడంతో యువత పెద్దఎత్తున చేరి అక్కడ పోజులిస్తూ ఫొటోలు తీసుకుంది.

కొన్నా.. కన్న ప్రేమే!

ఈనాడు డిజిటల్, హైదరాబాద్

పిల్లలతో సమానంగా పెంపుడు జంతువుల పెంపకం

నెలకు రూ.లక్షల్లో ఖర్చు

తప్పిపోయినవి అప్పగిస్తే నజరానాలు

'కొన్ని పాలు పోస్తే.. ఓ ముద్ద పెడితే ఇంటి ముందు పడుంటుంది.. పహారా కాస్తుందనే భావనే ఇన్నాళ్లూ శునకాలపై. 'అమ్మో వద్దు.. ఎదురొస్తే అపశకునం..' ఇదే భయం మొన్నటిదాకా మార్జాలమంటే. 'అరుపులా.. అబ్బా తలనొప్పి.. మనకే స్థలం లేదు.. ఇంకా అవెక్కడ.' ఇదే ప్రతికూల ఆలోచన పక్షులంటే కొన్నాళ్ల దాకా. కానీ, ఇప్పుడివన్నీ మారిపోయాయి. కుక్క, పిల్లి, పక్షి.. కన్నోళ్లు, తోడపుట్టినోళ్లంత సమానం. మరీ చెప్పాలంటే ఎక్కువ కూడా. పోస్ట్ కొవిడ్ తర్వాత మూగజీవాల పెంపకంపై మనసు పడుతున్నారు నగరవాసులు. కొనేందుకు, పెంచేందుకు నెలకు రూ.లక్షల్లో ఖర్చు పెడుతున్నారు.

ఖరీదే.. అయినా తగ్గేదేలే!

నగరంలో ప్రస్తుతం పక్షుల్లో ఎక్కువగా పెంచుకుంటున్న రామచిలుక జాతికి చెందిన హ్యాసింత్ మకావ్ రూ.10లక్షల దాకా ఖరీదు చేస్తోంది. శునకాల్లో ఎక్కువగా పెంచుకుంటున్న కప్ పొమేరియన్ రూ.1లక్ష డాల్మేషన్ జాతి కుక్క రూ.40వేలు, హచ్ రూ.30వేలు, లాబ్రడార్ జాతి శునకం రూ.35వేలు, గోల్డెన్ రిట్రీవర్ రూ.30వేల దాకా ధర పలుకుతున్నాయి. మెయిన్ కూన్ జాతికి చెందిన మార్జాలం రూ.4.70లక్షలు ఖరీదు కాగా నగరంలో పలువురు దీన్ని పెంచుకుంటున్నారు. బ్లాక్ ప్యాంథర్ జాతి పిల్లి రూ.2లక్షలు, ఏషియన్ లియోపార్డ్ రూ.2.40లక్షలు, పర్షియన్ క్యాట్ రూ.2లక్షల దాకా ఖరీదు చేస్తున్నాయి. వీటికి ఒక్కో దానికి నెలకు కనీసం రూ.40వేల నుంచి రూ.1లక్ష దాకా ఆహారం, ఇతర అవసరాలకు ఖర్చవుతున్నా పెట్టేందుకు.. పెంచేందుకూ ఏమాత్రం తగ్గట్లేదు ఈ మూగ ప్రేమకు బానిసలు.

కనబడుటలేదు

ఇన్నాళ్లూ మనుషులు తప్పిపోతేనే, కనబడుట లేదనే ప్రకటనలు గోడలపై కనిపించేవి. ఇప్పుడు పెంపుడు జంతువుల కోసమూ దర్శనమిస్తున్నాయి. అదీ రూ.వేల పారితోషికం ప్రకటించారు. ఇటీవల 'జింజర్' అనే ఓ పిల్లి తప్పిపోయిందని, వివరాలు చెబితే రూ.30వేలిస్తామని టోలిచౌకికి చెందిన ఓ కుటుంబం ప్రకటించింది. వారం కిందట 'జోయా' అనే పిల్లి తప్పిపోయిందంటూ బంజారాహిల్స్‌కు చెందిన ఓ కుటుంబం రూ.20వేల నజరానా ప్రకటించారు. మూసాపేటకు చెందిన ఓ కుటుంబం పెంపుడు కుక్క 'విక్కీ' తప్పిపోయిందని తెలిసి విజయవాడ పర్యటన రద్దు చేసుకొని వెనక్కొచ్చింది. వివరాలు చెప్పినవారికి రూ.10వేల నజరానా ప్రకటించింది.

ఆరోగ్య బీమా.. ఆహార కేంద్రాలు!

ప్రపంచవ్యాప్తంగా పెంపుడు జంతువులకు ఆరోగ్య బీమా అందించే సంస్థతో నగరానికి చెందిన ఓ ఆసుపత్రి ఒప్పందం కుదర్చుకుని బీమా అందిస్తోంది. వెటర్నరీ ధ్రువీకరణ పత్రంతోపాటు మెడలో మైక్రోచిప్‌ను అమర్చి దాన్ని స్కాన్ చేస్తే వివరాలన్నీ తెలిసేలా పొందుపరుస్తున్నారు. రూ.1460 ప్రీమియంగా చెల్లిస్తే రూ.40వేల దాకా బీమా, రూ.15వేలు చెల్లిస్తే రూ.1.50లక్షల దాకా బీమా వర్తిస్తోందని నిర్వాహకులు చెబుతున్నారు. మరోవైపు గచ్చిబౌలి, హైటెక్‌సిటీ, బంజారాహిల్స్‌లో పెట్స్ ఫ్రెండ్లీ రెస్టారెంట్లు వెలుస్తున్నాయి. ప్రత్యేకంగా మీట్‌బాల్స్, సూప్స్, ప్రొటీన్ బౌల్, కెఫెలో కేక్స్‌లాంటి మెనూ ఉంచుతున్నాయి. పార్కులు, జిమ్‌లూ ఏర్పాటు చేయడం విశేషం.

- కొవిడ్ అనంతరం పంథా మార్చిన సంప్రదాయ హోటళ్లు
- విదేశీ బ్రాండ్ల మాదిరి క్విక్ సర్వీస్ రెస్టారెంట్లుగా మార్పు

తినొచ్చు..

తీసుకెళ్లొచ్చు!

ఈనాడు, హైదరాబాద్: కొవిడ్‌తో బాగా ప్రభావితమైన వాటిలో రెస్టారెంట్లు ఒకటి. కొన్ని మూతబడగా, మరి కొన్ని కష్టంగా నెట్టుకొచ్చాయి. ఎక్కువ శాతం టేక్ అవే(ఇంటికి తీసుకెళ్లే) సేవలకే పరిమితం అయ్యాయి. కొవిడ్ తర్వాత మారిన పరిస్థితులు, ఆహార ప్రియుల ఆలోచనల్లో వచ్చిన మార్పులకు అనుగుణంగా రెస్టారెంట్ల యాజమానులు 'క్విక్ సర్వీస్ రెస్టారెంట్ల'కు శ్రీకారం చుట్టారు.

తక్కువ విస్తీర్ణంలో..

ఫాస్ట్‌ఫుడ్ రెస్టారెంట్లు అయిన కేఫ్‌సీ, మెక్‌డొనాల్డ్స్, పిజ్జాహట్, డొమినోస్‌కి చెందిన అవుట్‌లెట్లు నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో కన్పిస్తుంటాయి. ప్రధాన రహదారిలో కింది అంతస్తులో తక్కువ విస్తీర్ణంలో వీటి ఏర్పాటును గమనించవచ్చు. కొద్ది మంది మాత్రమే కూర్చుని తినే ఏర్పాట్లు ఉంటాయి. ఎక్కువ మంది పార్శిల్ తీసుకెళ్తుంటారు. కొవిడ్ సమయంలోనూ వీటికి గిరాకీ బాగానే ఉంది. ఇప్పుడు ఇదే పంథాను హైదరాబాద్‌లోని సంప్రదాయ రెస్టారెంట్లు, బిర్యానీ హోటళ్లు అనుసరిస్తున్నాయి. విశాలమైన రెస్టారెంట్ల స్థానంలో 800 నుంచి వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంలోనే క్విక్ సర్వీస్ రెస్టారెంట్లను ఆరంభిస్తున్నాయి. కొన్నింటిలో అక్కడే వండి వడ్డిస్తుండగా.. మరికొన్ని సెంట్రల్ కిచెన్ నుంచి ఆహారశాల వరకు రప్పిస్తున్నాయి. ఆహారప్రియుల అభిరుచులను పరిశీలించిన అనంతరం ఇటీవలనే హైదరాబాద్ హౌస్ ఈ తరహా క్విక్ సర్వీస్ రెస్టారెంట్‌ను బేగంపేటలో పునఃప్రారంభించింది. ఇక్కడ కబాబ్స్, బిర్యానీ, పాయాలతో పాటు ప్రత్యేక వంటకాలైన లుక్మీ, మటన్ మరాగ్, లెగ్ రోస్ట్ నోరూరిస్తున్నాయి. హలీం ఇక్కడ రోజూ ఆరగించొచ్చు. కూరలను తూకం కొద్దీ ఎంత కావాలంటే అంత వడ్డించడం ప్రత్యేకత అని యాజమానుల్లో ఒకరైన ఆదిత్యరావు 'ఈనాడు'తో అన్నారు. ఇష్టం లేకపోయినా ఇద్దరు కలిసి ఒకే కూరను తినాల్సిన అవసరం లేదని, చెరో 50 గ్రాములు ఆర్డర్ ఇచ్చుకోవచ్చన్నారు.

మీర్‌జుబేర్ అహ్మద్, ఆదిత్యరావు

1991లోనే తొలి 'టేక్ అవే'..

మీర్ జుబేర్ అహ్మద్, హైదరాబాద్ హౌస్

మా తాత మొదట్లో కేటరింగ్ చేసేవారు. 1975 నుంచి ఈ రంగంలో ఉన్నారు. తర్వాత మా నాన్న కొనసాగించారు. అప్పట్లో వీఎస్‌టీ, అల్విన్, సీఎంసీ, సత్యం వంటి కంపెనీల్లో క్యాంటీన్లు నిర్వహించేవారు. క్యాటరింగ్ సేవలు అందించేవారు. మొదట్లో వేడుకల్లో మాత్రమే విందు భోజనం ఉండేది. ఇళ్లలో బిర్యానీ వంటి వంటకాలు తక్కువ పరిమాణంలో వేసుకోవడం సాధ్యం అయ్యేది కాదు. కానీ చాలామంది కావాలని అడిగేవారు. దీంతో 1999లో మొదటగా మా నాన్న హైదరాబాద్ హౌస్‌ని మాసాబ్‌ట్యాంక్‌లో ఏర్పాటు చేశారు. నగరంలోనే తొలి టేక్ అవే అది. తర్వాత ప్రజల ఆదరణతో వేర్వేరు ప్రాంతాలు, నగరాలకు విస్తరించింది. డెక్కన్ వంటకాలు ప్రసిద్ధి కావడంతో రెస్టారెంట్ వ్యాపారం విదేశాల వరకు విస్తరించినా.. ఆర్థిక సమస్యలతో 2014లో మూతపడింది. మూడో తరంగా నేను ఈ వరంపరను కొనసాగిస్తున్నాను. హోటల్ మేనేజ్‌మెంట్‌లో నా సహాధ్యాయుడిగా ఉన్న ఆదిత్యరావు లింగాలతో కలిసి పునఃప్రారంభించాను.

45 రోజుల్లో క్యాథ్‌ల్యాబ్, ఎమ్మారై స్కాన్

'గాంధీ'లో సీటీ స్కానింగ్ ప్రారంభోత్సవంలో మంత్రి హరీశ్‌రావు హామీ

సిటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు మహమూద్‌అలీ, హరీశ్‌రావు, తలసాని, మేయర్ విజయలక్ష్మి

గాంధీ ఆసుపత్రి, న్యూస్‌టుడే: కరోనా టీకాలను ప్రతి ఒక్కరూ వేయించుకోవాలని, వైరస్‌లు ఎన్నివచ్చినా మాస్కు ధరించడం ద్వారానే మనల్ని మనం కాపాడుకోగలుతామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సూచించారు. శనివారం గాంధీఆసుపత్రి ఓపీ విభాగంలో రూ.2 కోట్లతో ఏర్పాటుచేసిన సీటీ స్కానింగ్ యంత్రాన్ని మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాసయాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, కలెక్టర్ శర్మన్‌లతో కలిసి హరీశ్‌రావు ప్రారంభించారు. ఓపీలోనే కొనసాగుతున్న డయాగ్నస్టిక్ ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిలో కొన్నేళ్లుగా పనిచేయని క్యాథ్‌ల్యాబ్ స్థానంలో రూ.6.5కోట్లతో కొత్తదాన్ని కొనుగోలు చేస్తామని, ఇప్పటికే రూ.12.5కోట్లతో కొనుగోలు చేసిన ఎమ్మార్‌ఐస్కాన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కొత్తగా విద్యుత్తు నియంత్రికను 45 రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆసుపత్రి ఆవరణలో మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌ను మరో ఆరునెలల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఒమిక్రాన్ కేసు ఒక్కటే నమోదుకాలేదని అన్నారు. డీఎంఈ రమేష్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఎం.రాజారావు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, హెచ్‌ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

కెవ్వు కేక

క్రిస్మస్ సమీపిస్తున్న తరుణంలో కేపీ హెచ్‌బీలోని ఓ బేకరీలో శనివారం కేక్ ఫెస్టివల్ నిర్వహించారు. కపటనాటక సూత్రధారి చిత్రం ఫేమ్ శ్రీలేఖ, సినీ నటులు రితిక చక్రవర్తి, జెన్నీ, పలువురు మోడళ్లు హాజరై దీన్ని ప్రారంభించారు. 300 కిలోల ప్లమ్ కేకు మిక్సర్‌ను ప్రదర్శించారు.

– న్యూస్‌టుడే, కేపీహెచ్‌బీకాలనీ

డా.రాజ్‌కుమార్

సెలైన్‌తో విషం ఎక్కించుకుని వైద్యుడి ఆత్మహత్య

సనత్‌నగర్, న్యూస్‌టుడే: ఎస్సార్‌నగర్ ఠాణా పరిధిలో ఓ వైద్యుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఐ సైదులు వివరాల ప్రకారం.. కడప జిల్లా బద్వేలుకు చెందిన డా. రాజ్‌కుమార్(29) అమీర్‌పేట శ్యామ్ కరణ్ రోడ్డులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యుడిగా పనిచేస్తూ బీకేగూడలో అద్దె ఇంట్లో ఒంటరిగా ఉంటున్నాడు. శుక్రవారం స్నేహితుడికి ఫోన్ చేసి తన మనసు బాగోలేదని చెప్పాడు. స్నేహితుడు తిరిగి ఫోన్ చేసినా స్పందించలేదు. అనుమానం వచ్చిన అతను మరో వైద్యుడు శ్రీకాంత్‌కు సమాచారమిచ్చాడు. అతను హుటాహుటిన వచ్చి చూడగా రాజ్‌కుమార్ తన చేతికి సెలైన్ బాటిల్ పెట్టుకుని అపస్మారక స్థితిలో కనిపించాడు. ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి కొండిపల్లి సుబ్బారావు ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. సెలైన్‌లో విషం ఎక్కించుకున్నట్లు గుర్తించారు.

నీకు మేమక్కర్లేదు.. ఈ జీవితం మాకక్కర్లేదు

- భర్త వేధింపులు తాళలేక ఇద్దరు పిల్లలు సహా గృహిణి ఆత్మహత్య

దంపతులు కుసుమ, సాయికుమార్

శ్రేయ

తన్విక్

"నా హజ్బెండ్ సైకో, శాడిస్ట్. ఊరంతా అప్పులు, మా బంగారం అమ్మేశాడు. అతడి అనుమానాలను భరించలేను. మా అక్క చెల్లెళ్లనీ తప్పుగా చూస్తాడు. సాయి నువ్వు చేసింది.. చేస్తోంది ఆలోచించుకో. పిల్లలకి, నాకు ఏం చేశావ్. జత వస్త్రాలు కొన్నావా! చదివిస్తున్నావా! నా పిల్లలకి నేనంటే పిచ్చి. నేను లేందే వాళ్లను ఎవరూ చూస్కోరు. అందుకే తీస్కాని పోతున్నా"

– ఇంట్లోని గోడపై స్వాతి రాసిన ఆత్మహత్య లేఖ

ఏపీలోని రాజమహేంద్రవరానికి చెందిన జగన్నాథం, శారద దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు. రాజేంద్రనగర్ ఫోర్షువ్యూ కాలనీకు వచ్చి స్థిరపడ్డారు. రెండో కుమార్తె స్వాతికుసుమ(32) ఇంజినీరింగ్ చదివేటప్పుడు వెస్ట్‌మారేడ్‌పల్లికి చెందిన సాయికుమార్(32)ను ప్రేమించింది. ఆరేళ్ల క్రితం స్వాతి సోదరి దగ్గరుండి కులాంతర వివాహం జరిపించింది. తొలుత యూసుఫ్‌గూడలో ఉండేవారు. భార్యభర్తలిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేసేవారు. భార్య గర్భం దాల్చటంతో ఉద్యోగం మాన్పించాడు. అత్తవారింట గొడవల వల్ల ఫోర్షు వ్యూకాలనీకు మకాం మార్చారు. వారికి తన్విక్(4), శ్రేయ(3) ఇద్దరు పిల్లలు. కొంతకాలంగా దంపతుల మధ్య గొడవలు తారస్థాయికి చేరాయి. అప్పులు తీర్చాలంటూ భార్యను వేధించసాగాడు. నెల క్రితం అత్త అతనికి రూ.2.50 లక్షల రుణం ఇప్పించింది. శుక్రవారం రాత్రి విధులకు వెళ్లిన సాయికుమార్ శనివారం ఉ. 5 గంటలకు వచ్చి హాలులో నిద్రపోయాడు. సాయంత్రం నిద్రలేచి, పడకగదిలో ఉన్న భార్య, పిల్లల్ని పిలిచాడు. స్పందన లేకపోవడంతో తలుపులు పగులకొట్టినట్టు పోలీసులకు తెలిపాడు. అప్పటికే భార్య, పిల్లలు మరణించారని వివరించాడు. స్వాతి కుటుంబ సభ్యులు మాత్రం ఆమె ఆత్మహత్య చేసుకున్నప్పుడు అతడు ఇంట్లోనే ఉన్నాడని ఆరోపిస్తున్నారు. భార్య ఆత్మహత్య చేసుకుంటున్నా సాయి పట్టించుకోలేదని మృతురాలి సోదరి ఆరోపించారు. పిల్లలను అల్లుడే హత్యచేశాడని స్వాతి తల్లి శారద ఆరోపించారు. సాయికుమార్ ఓ మహిళతో సన్నిహితంగా మెలుగుతున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై భార్య నిలదీయటంతోనే గొడవలు ఎక్కువయ్యాయన్నారు.

– ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, రాజేంద్రనగర్

పర్యావరణ హితం.. ఈ-వాహనం

నెక్లెస్ రోడ్డులో ప్రదర్శనకు మంచి స్పందన • కొలువుదీరిన బ్యాటరీ వాహనాలు

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, ఖైరతాబాద్

విద్యుత్ వాహనాల రోడ్ షో

నడిపి చూస్తున్న యువతి

సైకిల్, స్కూటీ, బైక్, ఆటో, కారు.. అన్నీ విద్యుత్తు వాహనాలే.. పదుల సంఖ్యలో మోడళ్లు.. ఆకట్టుకునే డిజైన్లు.. ఇప్పటికే కొన్ని మార్కెట్లోకి రాగా, మరికొన్నింటిని వచ్చే ఏడాది ప్రవేశ పెట్టేందుకు ఆయా సంస్థలు సన్నాహాలు చేస్తున్నాయి. పీపుల్స్‌ప్లాజాలో ప్రారంభమైన 'గో ఎలక్ట్రిక్ రోడ్ షో'లో కొలువుదీరిన ఈ-వాహనాలు నగరవాసులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వయంగా నడిపి వాటి పనితీరును తెలుసుకున్నారు. ఆదివారం సైతం ప్రదర్శన కొనసాగనుంది.

బైకులు వచ్చేశాయ్..

ఓహెచ్‌ఎం సంస్థ ఎలక్ట్రిక్ బైక్‌ను ఒడిస్సీ పేరుతో ప్రదర్శనలో ఉంచింది. ఒకసారి ఛార్జింగ్ చేస్తే 140 కి.మీ. ప్రయాణించవచ్చు. 3 కిలోవాట్ సామర్థ్యం కాగా, ఛార్జింగ్‌కు ఆరు గంటలు పడుతుంది. ధర రూ.లక్షన్నర. కెమోటార్స్ విక్రయిస్తున్న ఒన్ ఎలక్ట్రిక్ డిజైన్ వాహనం ధర రూ.1.50 లక్షలు. 3.50 గంటలు ఛార్జింగ్ చేస్తే 120-130 కి.మీ. వెళ్లొచ్చు.

● ఓహెచ్‌ఎం సంస్థ తక్కువ వేగం, ఎక్కువ వేగంతో వెళ్లే స్కూటర్లను అభివృద్ధి చేసింది. 3 గంటలు ఛార్జింగ్ చేసే 60 కి.మీ వెళ్లే స్కూటీ ధర రూ.68వేలు, మైలేజీ 140 కి.మీ., ధర రూ.1.20 లక్షలు. ● బౌన్స్ సంస్థ ఇన్ఫినిటి పేరుతో స్కూటర్లను రూ.68 వేలకు విక్రయిస్తోంది. బ్యాటరీ లేకపోతే రూ.38వేలకే వాహనం ఇస్తోంది. ఒకసారి ఛార్జింగ్ చేస్తే 90 కి.మీ. వెళ్లవచ్చు. రూ.27 వేలతో పాత స్కూటర్లను విద్యుత్తు వాహనాలుగా మార్చుకునే అవకాశాన్ని కల్పించబోతున్నట్లు తెలిపింది. ఇది వాయిదాల్లో చెల్లించవచ్చు. ● అథెర్ స్కూటర్లు నగరంలో ఇప్పటికే 500 వరకు తిరుగుతున్నాయి. ఒకసారి ఛార్జింగ్ చేస్తే 85 కి.మీ తిరగొచ్చు. ధర రూ.1.55 లక్షలు.

రెండు విధాలుగా..

స్కూటరు, బైకు కలిపి ఉన్న డిజైన్లలో ఈవీ వాహనాలను గ్రావ్‌టన్ సంస్థ తయారు చేసింది. 3 కిలోవాట్ బ్యాటరీ సామర్థ్యం ఉంటుంది. ఒకసారి ఛార్జింగ్ చేసే 160 కి.మీ. వెళుతుంది. ● మహేంద్ర సంస్థ రూ.3 లక్షలలోపు ప్యాసింజర్ ఆటోను అందుబాటులోకి తెచ్చింది. ఈటో, వోల్టా ఆటో మోటిక్ సంస్థలూ తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. ● టాటా నెక్సాన్, ఎంజీ ఎలక్ట్రిక్‌తో పాటూ బీవైడీ సంస్థ ఈవీ మోడల్స్‌ను ప్రదర్శించాయి. బీవైడీ ఎలక్ట్రిక్ కారు ఒకసారి ఛార్జింగ్ చేస్తే 520 కి.మీ ప్రయాణించవచ్చని ప్రతినిధులు తెలిపారు. ఖరీదు రూ.31 లక్షలు.

పాత ఆటోలను మార్చుకోవచ్చు

– రాణి శ్రీనివాస్, వ్యవస్థాపకులు, జీరో వన్ ఎలక్ట్రిక్

విద్యుత్తు వాహనాల తయారీ సంస్థ జీరో వన్ ఎలక్ట్రిక్ ప్రారంభించాను. గూడ్స్ ఆటో ఇప్పటికే సిద్ధమైంది. ప్యాసింజర్ ఆటో కొద్దినెలల్లో అందుబాటులోకి రానుంది. పెట్రో, డీజిల్ ఆటోలను రెట్రోఫిట్టింగ్ చేసి విద్యుత్తు వాహనాలుగా మారుస్తున్నాం.

భవిష్యత్తు విద్యుత్ బండ్లదే

ఆ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆటో నడుపుతున్న జగదీశ్‌రెడ్డి

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: భవిష్యత్తులో విద్యుత్తు వాహనాల వాడకం తప్పనిసరి అవుతుందని విద్యుత్తు శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి అన్నారు. వీటి వినియోగంతో పర్యావరణ పరిరక్షణతో పాటు వినియోగదారులకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. టీఎస్ రెడ్కో ఆధ్వర్యంలో శనివారం నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన విద్యుత్ వాహనాల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. వాహనాలను స్వయంగా నడిపారు. రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ యన్.జానయ్య అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు సీఎం కేసీఆర్ హరితహారం ప్రారంభించారని, ఇది ఉద్యమంలా కొనసాగుతోందన్నారు. కొనసాగింపుగా విద్యుత్ వాహనాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఛార్జింగ్ కేంద్రాలను త్వరలో 600కు పెంచనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఎం.ఆర్.ఎం.రావు, భారత ప్రభుత్వ బీఈఈడీజీ అభయ్ బక్రే, టీఎస్ రెడ్కో ఛైర్మన్ సయ్యద్ అబ్దుల్ అలీమ్, రెడ్కో జీఎం జీఎస్‌వీ ప్రసాద్, పవర్ గ్రిడ్ ఈడీ అనూప్ కుమార్, సీజీఎం అనిల్ కుమార్, ఈఈఎస్‌ఎల్ జీఎం సావిత్రి సింగ్, బ్రిటీష్ హై కమిషనర్ ఆండ్రూ ఫ్లెమింగ్ తదితరులు పాల్గొన్నారు.

WANTED
MBA Finance / Marketing
Having fluency in English to work at Ghana. West Africa.
Apply with full details and recent Photograph to:
E-mail: rvripl@gmail.com

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our PUNJAGUTTA BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALMENT	CHIT VALUE
LT V PG	50	1,00,000	50,00,000
LT D PG	50	50,000	25,00,000
LT C PG	50	30,000	15,00,000
LT X PG	50	20,000	10,00,000
LT T PG	50	10,000	5,00,000
LT S PG	50	6,000	3,00,000
FT VV PG	40	2,00,000	80,00,000
FT Z PG	40	25,000	10,00,000
FT N PG	40	12,500	5,00,000
FT B PG	40	5,000	2,00,000
FT W PG	40	2,500	1,00,000
TT T PG	30	10,000	3,00,000
ST X PG	25	20,000	5,00,000

Please contact Branch Manager **Mr. N. SRINIVASA RAO** for further details. **Mobile Nos.9908816065, 8008551649**

(c) eenadu

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

యాదాద్రి క్షేత్రంలో ప్రసాదాల ధరలు తగ్గించాలని వినతి

బోరబండ (రహ్మత్‌నగర్), న్యూస్‌టుడే: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సేవలు, ప్రసాదాల ధరలు తగ్గించాలని దాతలు-భక్తసేవా హక్కుల సంరక్షణ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్, యాదాద్రి కార్యనిర్వహణాధికారికి సంఘం ప్రతినిధులు వినతిపత్రాలు సమర్పించారు. హెచ్.ఎఫ్.నగర్‌లో శనివారం జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర దేవాలయాల సంరక్షణ సమితి కార్యదర్శి మూర్తి మహరాజ్ మాట్లాడుతూ.. వివిధ కారణాలతో రెండేళ్లుగా భక్తుల దర్శనాలకు ఇబ్బంది కలిగిందని, కరోనా పరిస్థితుల నుంచి తేరుకుంటూ స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తులకు పెంచి ధరలు భారంగా ఉన్నాయన్నారు. భక్తుల మనోభావాలను గౌరవించాలని కోరారు.

19 నుంచి మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ పోటీలు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: మేధుల్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ (ఎండీబీబీఏ) ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కపిల్‌రాజు, ఎండీబీబీఏ అధ్యక్షుడు కె.మేఖేష్‌కుమార్ తెలిపారు. పోటీలకు సంబంధించి గోడపత్రికను శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే ఇటీవల బాడీ బిల్డింగ్ పోటీలకు ప్రోత్సాహం పెరిగిందన్నారు. పోటీలు కాప్రా మండల పరిధిలోని బాలాజీనగర్ జిల్లాపరిషత్ పాఠశాల మైదానంలో ఉంటాయని, విజేతలకు రూ.50వేల విలువైన బహుమతులు అందజేస్తామన్నారు. సమావేశంలో తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రేమేందర్‌గౌడ్, సంజీవ్‌యాదవ్, ఏసప్ప, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రసంగిస్తున్న బిషప్ డా. కె.ఉదయ్‌రాయ్ భూషణ్

బంజారాహిల్స్ న్యూస్‌టుడే: వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి డివిజన్ పరిధి బంజారాహిల్స్ రోడ్డు నం.9లో సెమీ క్రిస్మస్ వేడుకలు సందడిగా నిర్వహించారు. బిషప్ డా. కె.ఉదయ్‌రాయ్ భూషణ్ దైవ సందేశం వినిపించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరయ్యారు. తెరాస నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. పాస్టర్లు రెవరెండ్ ప్రభుదాస్, పీటర్ తదితరులను శాలువాలతో సత్కరించారు. క్రైస్తవ సంఘ నేతలు శౌరి రాజు, ఆంథోనీ, తెరాసవి నియోజకవర్గ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ వైరల్, పెద్దసంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ సంగీత

సోమాజిగూడ, న్యూస్‌టుడే: సోమాజిగూడ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానిక కార్పొరేటర్ వనం సంగీత యాదవ్ శంకుస్థాపన చేశారు. బీఎస్‌ఎం క్తాలో దాదాపు రూ.18లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు, ప్రభుత్వ పాఠశాల, బస్తీలో మరో కటి బోర్ల పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. స్థానికంగా ఎలాంటి సమస్య ఉన్నా కార్పొరేటర్ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నగర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రసన్న, అధికారులు, తెరాస నాయకులు ఉన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ప్రదర్శనను ప్రారంభిస్తున్న జయేష్ రంజన్

శ్రీనగర్‌కాలనీ, న్యూస్‌టుడే: విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. శ్రీనగర్‌కాలనీలోని క్వీన్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో 'ఇన్‌స్పైర్ ఇండియా ఫెస్ట్-2021' పేరుతో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను జయేష్ రంజన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించి నమునాలను తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం. రామలింగం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని బీఎస్‌డీ డీఏవీ (బాదం సరోజినీదేవి దయానంద్ ఆంగ్లో వేదిక్ స్కూల్) పాఠశాలలో 'తన్మత్ర' (పంచ భూతాలు) పేరిట వైజ్ఞానిక, సాంస్కృతిక ప్రదర్శనలు శనివారం సందడిగా సాగాయి. గాలి, నీరు, నిప్పు, ఆకాశం, భూమి అంశాలను ఇతివృత్తాలుగా తీసుకొని చిన్నారులు తాము రూపొందించిన నమూనాలను ప్రదర్శించారు. పలువురు విద్యార్థులు సంప్రదాయబద్ధంగా వైదిక కార్యక్రమాలు నిర్వహించి అబ్బురపరిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవితో కలిసి ప్రదర్శనను తిలకించి విద్యార్థులను అభినందించారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు ఆటపాటలతో అలరించారు. కర్ణాటక సంగీత కళాకారిణి రంజని సంపత్, పాఠశాల ప్రిన్సిపల్ పార్తీపన్, పెద్దసంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అలరించిన 'రాక్షసుడి తోట' నాటక ప్రదర్శన



బంజారాహిల్స్, న్యూస్‌టుడే: దురాశ, పర్యావరణ మార్పులను అంతర్లీనంగా చూపుతూ రూపొందిన 'రాక్షసుడి తోట' నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. బంజారాహిల్స్‌లోని సాంస్కృతిక కళావేదిక లామకాన్‌లో శుక్రవారం రాత్రి 'శుద్రుక హైదరాబాద్' నాటకరంగ సంస్థ ఆధ్వర్యంలో ఈ నాటకాన్ని ప్రదర్శించారు.

ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ రోశయ్య

రోశయ్యకు నివాళి అర్పిస్తున్న టి.జి. వెంకటేష్, ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ రోశయ్య అని పలువురు ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులు కొనియాడారు. వాసవీసేవా కేంద్రం ఆధ్వర్యంలో తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య సంస్మరణ సభ శనివారం ఖైరతాబాద్‌లోని వాసవీ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సభకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీ టీజీ వెంకటేష్, తెలంగాణ ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, రాష్ట్ర పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటిదామోదర్ గుప్తా, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అమరవాది లక్ష్మీనారాయణ, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ తదితరులు హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ.. వైశ్యులకు రోశయ్య గొప్ప గుర్తింపు తెచ్చారన్నారు. 14 నెలల పాటు ముఖ్యమంత్రిగా శాంతియుత వాతావరణంలో పాలన సాగించారని కొనియాడారు. బొగ్గారపు దయానంద్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులకు భీష్మపితామహుడిగా ఉన్న వ్యక్తి దూరమవ్వడం బాధాకరమన్నారు. ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ.. రోశయ్య స్ఫూర్తి భవనంతో పాటు ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. వాసవీ సేవా కేంద్రం అధ్యక్షులు ఆలంపల్లి రవికుమార్, ప్రధాన కార్యదర్శి కొల్పూరు రమేష్, కోశాధికారి పంపాటి జ్ఞానచందర్, తక్షణ పూర్వాధ్యక్షులు కొసనగొట్టు రాజశేఖర్‌గుప్తా, జీవిత కాలపు ముఖ్య సలహాదారులు కొండ్లె మల్లికార్జున్, కూర రఘువీర్, సోదర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం స్వాధీనం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: గుర్తుతెలియని మృతదేహాన్ని జూబ్లీహిల్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యూసుఫ్‌గూడ బస్తీ కూడలి సమీపంలోని సెట్వీన్ వద్ద ఓ వ్యక్తి అచేతనంగా పడి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని 108 సిబ్బందికి సమాచారం అందించారు. అతన్ని పరిశీలించిన సిబ్బంది మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతదేహానికి శవపంచానామా నిర్వహించి ఉస్మానియా మార్చురీలో భద్రపరిచారు. మృతుడి వయసు 50 ఏళ్ల పైన ఉంటుందని, నలుపు రంగు చొక్కా ధరించి ఉన్నాడని అడ్మిన్ ఎస్సై నాయుడు తెలిపారు.

అప్పట్లో హామ్ రేడియో సేవలు అమోఘం

ఉత్సాహంగా లార్క్-4 సదస్సు ప్రారంభం

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాలు అందుబాటులో లేని సమయంలో హామ్ రేడియో ఎనలేని సేవలను అందించిందని వక్తలు పేర్కొన్నారు. లామకాన్ అమెచ్యూర్ రేడియో క్లబ్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాల సహకారంతో నిర్వహిస్తున్న లామకాన్ యాన్యువల్ రేడియో కన్వెన్షన్ (లార్క్-4) రెండు రోజుల సదస్సు శనివారం ప్రారంభమైంది. క్లబ్ ఉపాధ్యక్షులు అషర్ వర్షాన్, ప్రతినిధులు అమరేంద్ర ప్రసాద్, జార్జ్ థామస్, ఎంజేసీఈటీ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ఆరీఫుద్దీన్ సోహాయిల్ పాల్గొని హామ్ సాంకేతిక విభాగాలకు సంబంధించిన క్యూఎస్‌వో జర్నల్ విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ.. క్లబ్ తరపున ఎన్నో ఏళ్లుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆరీఫుద్దీన్ సోహాయిల్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆసక్తి పెంచుతాయన్నారు. డబ్ల్యూపీసీ (వైర్‌లెస్ ప్లానింగ్ కో-ఆర్డినేషన్) విభాగం నిర్వహించే పరీక్షల్లో కళాశాలలో ఇప్పటికే 42 మంది ఉత్తీర్ణులై లైసెన్సులు పొందారని తెలిపారు. ఆయా కార్యక్రమాలకు తెలంగాణ టుడే సంపాదకులు శ్రీనివాసరెడ్డి తదితరులు సహకారం అందించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 200 మందికి పైగా హామ్ రేడియో ఆపరేటర్లు హాజరయ్యారు.

జర్నల్‌ను విడుదల చేసిన అమరేంద్ర ప్రసాద్ తదితరులు

41 మందికి లైసెన్సు ఉంది

సయ్యద్ జిలానీ, ఉపాధ్యాయుడు, ఆదర్శ పాఠశాల, డిండి

నల్గొండ జిల్లా డిండి గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల నుంచి వచ్చాం. 2019లో ఈ రంగంపై ఆసక్తి మొదలైంది. మా పాఠశాలలో 41 మందికి లైసెన్సు ఉంది. వచ్చే ఫిబ్రవరిలో 100 మంది పరీక్ష రాయబోతున్నారు. డిండి అమెచ్యూర్ రేడియో క్లబ్‌ను త్వరలో మా పాఠశాలలో ప్రారంభించనున్నాం. రాహుల్ రంగనాథ్ అనే విద్యార్థి అంధుల కోసం ప్రత్యేకంగా 'థర్డ్ ఐ ఫర్ బ్లైండ్' పేరిట సాంకేతిక కళ్లజోడు రూపొందించారు. మా ప్రయత్నాల్లో లామకాన్ అమెచ్యూర్ రేడియో క్లబ్ సహకారం ఉంది.

టికెట్టు కొని నాటకం చూసే రోజులు రావాలి

రవీంద్రభారతి: టికెట్టు కొని నాటకాలు చూసే రోజులు రావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి అన్నారు. రసరంజని 28 సంవత్సరాలుగా ఆ ప్రయత్నం చేస్తోందని ప్రశంసించారు. 'రసరంజని' ఆధ్వర్యంలో 'నిషుంబిత' బాలే అండ్ థియేటర్ గ్రూప్ సహకారంతో ఉచితంగా నిర్వహిస్తున్న 30 రోజుల రంగస్థల శిక్షణా శిబిరం రవీంద్రభారతి ప్రివ్యూ థియేటర్‌లో శనివారం ప్రారంభమైంది. ఆక్కినేని నాటక కళాపరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు.

సందడిగా బధిర సాంస్కృతికోత్సవం

జాతీయ బధిర సాంస్కృతిక ఉత్సవం రవీంద్రభారతిలో సందడిగా సాగింది. ఆలిండియా డెఫ్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ (దిల్లీ), తెలంగాణ డెఫ్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించి ఈ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి మాట్లాడుతూ.. బధిరులతో నాటకాలు ప్రదర్శింపజేయడం గొప్ప సాహసమన్నారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, జాతీయ దివ్యాంగుల హక్కుల పరిరక్షణ వేదిక కొల్లి నాగేశ్వరరావు, హెచ్‌కేఏఆర్‌ఆర్‌డీసీ (సికింద్రాబాద్) ఛైర్మన్ పి. ఉమర్‌ఖాన్, స్టేట్ టాక్స్ (విజయవాడ) అప్పిలేట్ జాయింట్ కమిషనర్ పి.వైష్ణవి, హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'దివిటీలు' పుస్తకావిష్కరణ

వెంగళరావునగర్: సమాజంలో ప్రజల జీవితాలను మలుపు తిప్పే రచనలు రావాలని, ఈ దిశగా రచయితలు ఆలోచనలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రమాణాచారి సూచించారు. పాత్రికేయుడు, రచయిత ఏముల ఈశ్వర్‌బాబు రచించిన స్ఫూర్తిదాయక కథా సంకలనం 'దివిటీలు' పుస్తకాన్ని వెంగళరావునగర్ డివిజన్ సిద్ధార్థనగర్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారం సాయంత్రం ఆయన ఆవిష్కరించారు.

మాట్లాడుతున్న డా.కె.వి.రమణాచారి, మామిడి హరికృష్ణ, కొండలరావు తదితరులు

వీరులకు నివాళి

హిమాయత్‌నగర్ వైజంక్షన్‌లో

హిమాయత్‌నగర్ న్యూస్‌టుడే: ఇటీవల హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన త్రిదళాధిపతి బిపిన్ రావత్‌తో పాటు.. ప్రాణాలు వదిలిన సైనికులకు తెరాస శ్రేణులు నివాళులర్పించాయి. శనివారం రాత్రి హిమాయత్‌నగర్ వైజంక్షన్ కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు యాదగిరి, వార్డు కమిటీ మాజీ సభ్యుడు రాజేందర్‌కుమార్, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, రామకృష్ణ, యశ్వంత్, చాంద్‌బాయి, అత్తాస్ తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్ రోడ్డు ప్రమాద సంఘటనలో మరొకరి పాత్ర

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్ రోడ్ నంబరు 2లో జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనలో కొత్త కోణం వెలుగు చూసింది. ప్రమాద సమయంలో కారులో జబార్ రోహిత్ గౌడ్, సాయి సోమన్‌లతో పాటు మరో వ్యక్తి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 5న స్నేహితుడి జన్మదిన వేడుకల నేపథ్యంలో రోహిత్‌గౌడ్ తోపాటు అతని స్నేహితురాలైన ప్రియాంక జన్మదినం నేపథ్యంలో దుర్గంచెరువు సమీపంలోని ఆలివ్ బిస్ట్రో రెస్టారెంట్‌లో ఇచ్చిన విందుకు తన పోషే కారులో హాజరయ్యారు. అక్కడే వారి స్నేహితులైన సాయి సోమన్, వెంకటేష్ అలియాస్ వెంకీ కలిసి మద్యం సేవించారు. అనంతరం సాయి సోమన్, రోహిత్‌గౌడ్, వెంకటేష్‌లు అక్కడి నుంచి జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 45లోని ఫ్యాట్ పీజియన్‌కు వచ్చారు. అదే సమయంలో వెంకటేష్ తీసుకొచ్చిన బీఎండబ్ల్యూ కారును జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 5లోని ప్రియాంకకు చెందిన బొటిక్ ఉన్న పద్మావతి అపార్ట్‌మెంట్ వద్ద నిలిపి అక్కడి నుంచి బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళ్లారు. అక్కడ మరో స్నేహితుడితో కలిసి విందు చేసుకున్నారు. అనంతరం రోహిత్ గౌడ్ పార్క్‌హయత్‌లో బుక్ చేసుకున్న గదికి వెళ్లేందుకు రోహిత్‌గౌడ్, సాయి సోమన్, వెంకటేష్‌లు బయలుదేరి నాగార్జున సర్కిల్ మీదుగా ప్రయాణించారు. ఈ క్రమంలోనే రెయిన్‌బో ఆసుపత్రి ముందు ప్రమాదం జరిగింది. అనంతరం పద్మావతి అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో ప్రమాదానికి కారణమైన కారును నిలిపి వెంకటేష్‌కు చెందిన బీఎండబ్ల్యూ కారులో బయటకు వెళ్లారు. ప్రమాదం జరిగిన సంఘటనను పరిశీలించి తిరిగొచ్చారు. ఈ క్రమంలోనే పోలీసులకు చిక్కడం, ప్రమాదానికి కారణమైన కారును అదుపులోకి తీసుకున్నారు. అయితే పోలీసుల విచారణతోపాటు కాల్‌డేటాను పరిశీలించిన పోలీసులు వెంకటేష్ సైతం ప్రమాద సమయంలో ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు పశ్చిమ మండల డీసీపీ ఏఆర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురి అదృశ్యం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: వేర్వేరు ఘటనల్లో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ఠాణాల పరిధిలో ముగ్గురు అదృశ్యమయ్యారు. రహమత్‌నగర్ ప్రాంతంలో నివసించే యువతి(17) గురువారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అన్ని ప్రాంతాల్లో కుటుంబీకులు వెదికినా ఫలితం లేకుండాపోయింది. అయితే, రెండేళ్ల క్రితం మంగళహాట్‌కు చెందిన సురేందర్ అలియాస్ సోనుతో ఫోన్‌లో సంభాషిస్తుండగా తల్లిదండ్రులు మందలించారు. కుమార్తె అదృశ్యం వెనుక సురేందర్ హస్తం ఉండి ఉంటుందని అనుమానిస్తూ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు. ● ఇదే ప్రాంతానికి చెందిన మరో యువతి(22) శుక్రవారం ఉదయం ఓ చెత్త పారబోసేందుకు వెళ్లి తిరిగి రాలేదు. వంశీకృష్ణ అనే యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ● మరో ఘటనలో మానసిక స్థితి సరిగా లేని ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. బంజారాహిల్స్ ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 11లోని సింగాడకుటలో నివసించే శశికుమార్(17) మానసిక స్థితి సరిగా లేదు. గత నెల 29న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. గతంలోనూ ఇలానే వెళ్లి తిరిగి వచ్చాడు. రోజులు గడుస్తున్నా రాకపోవడంతో శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నియామకం

బోరబండ, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్‌జిల్లా యువమోర్చా అధికార ప్రతినిధిగా బోరబండ డివిజన్‌కు చెందిన ఎం.మన్మధరావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, యువ మోర్చా అధ్యక్షుడు సి.సందీప్ యాదవ్ నియామక పత్రం అందజేశారు.

'ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి'

హిమాయత్‌నగర్ న్యూస్‌టుడే: ఉత్తర్ ప్రదేశ్ గోహరిలో దళిత కుటుంబాన్ని అంతమొందించిన ఠాకూర్‌లను శిక్షించాలని, ఆ రాష్ట్రప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని తెలంగాణ దళిత, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం రాత్రి ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ మేరకు ధర్నా నిర్వహించాయి. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో తప్పుదారి పట్టిస్తోందని ధర్నాలో పాల్గొన్న ప్రజాసంఘాల ప్రతినిధులు ప్రొఫెసర్ కె.వై.రత్నం (హెచ్‌సీయూ), అవిలయ్య (అంబేద్కర్ యువజన సంఘం), లక్ష్మీదేవి (ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ), జె.చక్రవర్తి (కుల అసమానత నిర్మూలన పోరాటసమితి) తదితరులు విమర్శించారు.

సీవరేజీ పనుల పరిశీలన

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధి బంజారాహిల్స్ సింగాడికుంటలో నిర్వహిస్తున్న సీవరేజీ మరమ్మతు పనులను కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ ప్రాంతంలో నాలా నిండిపోయి, మురుగునీరు పైకి రావడంతో దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు సంబంధిత శాఖ సిబ్బందిని పిలిపించిన కార్పొరేటర్ దగ్గరుండి మరమ్మతులు చేయించారు.

రచయిత స్వతంత్రంగా ఉన్నపుడే ఉత్తమ సాహిత్యం

నందిని సిధారెడ్డిని సన్మానిస్తూ..

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: సాహిత్యం ఏదైనా రాజకీయ పక్షానికి అమ్ముడుపోయినప్పుడు విలువలు దెబ్బతింటాయని, రచయిత స్వతంత్రంగా ఉన్నపుడే ఉత్తమ సాహిత్యం సృష్టించగలుగుతాడని తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ ఛైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. రెండేళ్లకోసారి అమెరికా తెలుగు సంఘం (ఆటా) ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో జరిగే అంతర్జాతీయ సదస్సును 'ఆటా అక్షరాల బాట' పేరుతో శనివారం లక్డీకాపూల్‌లోని అశోక హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిధారెడ్డి మాట్లాడుతూ.. సినీ పరిశ్రమ సాహిత్యకారుల్ని పక్కన పెట్టిందని, దాశరథి వంటి గొప్ప సాహితీవేత్తలనూ అవమానించిందన్నారు. ఎక్కువ పుస్తకాలు అమ్ముడుపోతేనే గొప్ప సాహిత్యం అనే భావన సరికాదన్నారు. పోతన మహాభారతం రాసినపుడు ముద్రణ లేదని, అయినా ఇప్పటికీ విశేష ఆదరణ పొందుతోందన్నారు. అనంతరం రచయితలు కె.శివారెడ్డి, బి.నర్సింగరావు మాట్లాడారు. 'తెలుగు కథ స్క్రీన్ ప్లే' మన కాలపు నవల' 'అనువాదం - అవసరం' 'కవిత్వ కాన్వాసుపై కొత్త రంగులు' తదితర అంశాలపై సాహితీవేత్తలు తమ ఆలోచనల్ని పంచుకున్నారు. అనంతరం 'ఆటా' ఆధ్వర్యంలో సాహితీవేత్తల్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆటా అధ్యక్షులు భువనేష్ బూజల, కార్యక్రమ ఛైర్‌పర్సన్ మధు బొమ్మినేని, కోఛైర్మన్లు అనిల్ బొద్దిరెడ్డి, శరత్ వేముల, ప్రతినిధులు సుధీర్ బండారు, శారద సింగిరెడ్డి, కాశీకొత్త, తిరుపతిరెడ్డి, రామకృష్ణారెడ్డి, రవి వీరెళ్లి తదితరులు ఉన్నారు.

హైటెక్‌సిటీకి బస్సులు నడపాలని వినతి

బోరబండ, న్యూస్‌టుడే: బోరబండ డివిజన్ బలహీనవర్గాల కాలనీ నుంచి హైటెక్‌సిటీ, ఎర్రగడ్డ ఇతర ప్రాంతాలకు బస్సులు నడపాలని డివిజన్ భారతీయ జనతా పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎం.డి. మీసే సజ్జనార్‌కు వినతిపత్రం సమర్పించారు. సైట్-3 బలహీనవర్గాల కాలనీనుంచి హైటెక్‌సిటీ నాలుగైదు కిలోమీటర్ల దూరంలోనే ఉంటుందని, అయితే బస్సులు లేనందున యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్ మీదుగా చుట్టూ తిరగాల్సి వస్తోందని డివిజన్ భాజపా అధ్యక్షుడు కె.వెంకటేశ్ తెలిపారు.

తొలి దశలో గుర్తిస్తే క్యాన్సర్ దూరం

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా నయం చేయవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రేమ్ మార్గ్ శంషాబాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నెక్లెస్ రోడ్డులో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ 5కే రన్నథాన్ నిర్వహించారు. సంజీవయ్య పార్క్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ వరకు కొనసాగిన ఈ పరుగును రాష్ట్ర మూడో బెటాలియన్ కమాండర్ ఎస్పీ సన్నీ, శంషాబాద్ బిషప్ రాఫెల్ తట్టిల్ జెండా ఊపి ప్రారంభించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఖైరతాబాద్	80085 73345
జూబ్లీహిల్స్	80085 73352
బంజారాహిల్స్	80085 73348

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు.లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

మహాపడిపూజలో బండి సంజయ్

బోరబండ (రహ్మత్‌నగర్), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు. రహ్మత్‌నగర్ డివిజన్ హబీబ్ ఫాతిమా నగర్ శ్రీ నల్లపోచమ్మ ఆలయ ప్రాంగణంల

పబ్బు.. గబ్బు

● బేగంపేట్‌లోని క్లబ్ టాలీవుడ్‌లో యువతుల అసభ్య నృత్యాలు

● ఇద్దరు పబ్ యజమానుల అరెస్ట్

బేగంపేటలోని టాలీవుడ్ పబ్

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, పంజాగుట్ట: రాజధాని నగరం నడిబొడ్డున బేగంపేట్‌లోని కంట్రీక్లబ్‌లో యువతులతో అసభ్యంగా నృత్యాలు చేయిస్తూ.. అర్ధరాత్రిదాటాక కూడా మద్యం సరఫరా చేస్తున్న క్లబ్‌టాలీవుడ్ పబ్‌పై ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి వేళ దాడులు నిర్వహించారు. మూడుగంటల పాటు తనిఖీలు నిర్వహించి పబ్ యజమానులు ఎన్. వేణుగోపాల్, ఆర్.సాయిభరద్వాజ్‌ను అరెస్ట్ చేశారు. పబ్‌లో ఉన్న 39 మంది పురుషులు, అసభ్యంగా నృత్యాలు చేస్తున్న 9మంది యువతులను అదుపులోకి తీసుకున్నారు. పబ్ మేనేజర్ రాము పారిపోగా, ఇద్దరు మేనేజర్లు సహా 42మందిని పంజాగుట్ట పోలీసులకు అప్పగించామని టాస్క్‌ఫోర్స్ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావు తెలిపారు. గతంలో లిస్బన్ పబ్ పేరుతో కార్యకలాపాలు కొనసాగిస్తుంటే కఠిన చర్యలు తీసుకున్నారు. మళ్లీ క్లబ్ టాలీవుడ్ అంటూ పేరు మార్చారని వివరించారు.

కుర్చ దుస్తులు... ప్రత్యేక గదులు... మద్యం తాగేందుకు వచ్చే యువకులు, వృత్తి నిపుణులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లను ఆకర్షించేందుకు వేణుగోపాల్, సాయిభరద్వాజ్‌లు నాలుగైదేళ్ల నుంచి అనైతిక కార్యక్రమాలకు తెరతీశారు. పబ్‌కు వస్తున్న కొందరు యువతులకు డబ్బు ఆశచూపించి.. కురచదుస్తులు వేసుకుని అసభ్యంగా నృత్యాలు చేయాలంటూ సూచించేవారు. పబ్‌కు వస్తున్న యువకులను ఆకర్షించేందుకు యువతులు వారివద్దకు వెళ్లి నృత్యాలు చేసేవారు. మరికొందరు యువతులను ప్రత్యేక గదుల్లోకి పంపించేవారు. వారికి రోజుకు రూ. వెయ్యి మాత్రమే ఇచ్చేవారు. పోలీసుల దాడుల్లో పబ్‌లో అసభ్య, అశ్లీల కార్యకలాపాలు వెలుగుచూశాయి.

నాలుగేళ్ల నుంచీ అంతే... బేగంపేట్‌లో లిస్బన్ పబ్ నిర్వాహకులు నాలుగేళ్ల నుంచి అసభ్య, అశ్లీల కార్యకలాపాలు నిర్వహిస్తున్నారంటూ పోలీసులు తెలిపారు. తమకు సమాచారం అందినప్పుడల్లా వెళ్లి యజమానులను అరెస్ట్ చేస్తున్నామని వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో దాడులు నిర్వహించి లైసెన్స్ సీజ్ చేయాలంటూ ప్రభుత్వాన్ని కోరగా.. కొద్దిరోజులు పబ్‌ను మూసేసిన వేణుగోపాల్ తర్వాత క్లబ్ టాలీవుడ్ పేరుతో పబ్ ప్రారంభించాడని పోలీసులు పేర్కొన్నారు.

నేరాల దర్యాప్తులో సాంకేతికత కీలక పాత్ర

డీజీపీ మహేందర్‌రెడ్డి

రాయదుర్గం, న్యూస్‌టుడే: నేరాల దర్యాప్తులో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. అసోసియేషన్ ఆఫ్ సర్టిఫైడ్ ఫ్రాడ్ ఎగ్జామినర్స్ (ఏసీఎఫ్ఈ) హైదరాబాద్ చాప్టర్ మూడో వార్షిక సదస్సు శనివారం నిర్వహించారు. అన్ ఫోల్డింగ్ ఫ్రాడ్ డిటరెన్స్ అంశంగా ఈ సదస్సు నిర్వహించారు. డీజీపీ ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించి మాట్లాడారు. సాంకేతికత ఆధారిత మోసాలు పెరుగుతున్న క్రమంలో పోలీసు శాఖ తన సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు సన్నద్ధమవుతోందన్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ప్రసంగిస్తూ.. సాంకేతికత వినియోగించడం ద్వారా అటు ఆర్థిక, ఇటు సంప్రదాయ నేరాల కేసులను ఛేదిస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ డీజీ(ఐజీ) ఆలోక్ ప్రభాకర్ మాట్లాడుతూ నైతిక, అనైతిక ఆలోచనల మధ్య సున్నిత రేఖకు ఎటువైపు ఉన్నామనేది గ్రహించాలని చెప్పారు. ఏసీఎఫ్ఈ అంతర్జాతీయ అధ్యక్షుడు బ్రూస్ డోరిస్, హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు శరత్ కుమార్ మాట్లాడారు.

రోడ్డు ప్రమాదాల్లో నలుగురి దుర్మరణం

ఇంజినీరింగ్ విద్యార్థిని చిదిమేసిన లారీ

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: లారీ ఢీకొని ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం చెందాడు. ఈ ఘటన శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెట్ కూడలిలో జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రగతినగర్‌కి చెందిన పి.ప్రణయ్‌గౌడ్(21) నగరంలోని చింతల్‌కుంటలో ఉంటూ అబ్దుల్లాపూర్‌మెట్ సమీప దేశ్‌ముఖ్‌లోని విజ్ఞాన్ కళాశాలలో ఈసీఈ ఫైనలియర్ చదువుతున్నాడు. ఇటీవల ప్రాంగణ నియామకాల్లో టీసీఎస్ సంస్థలో కొలువుకు ఎంపికయ్యాడు. శనివారం కళాశాల నుంచి ప్రణయ్‌గౌడ్ ద్విచక్ర వాహనంపై బయలుదేరి అబ్దుల్లాపూర్‌మెట్ కూడలిలోని మైసమ్మ ఆలయం వెనుక సీసీ రోడ్డు ప్రాంతం నుంచి ఎన్‌హెచ్65 మీదకు వస్తుండగా.. నగరం నుంచి విజయవాడ వైపునకు అతివేగంగా వెళుతున్న లారీ అదుపు తప్పి ప్రణయ్‌గౌడ్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంటూ పక్కనే ఉన్న మైసమ్మ ఆలయ ప్రహరీని సైతం ఢీకొట్టింది. ప్రణయ్‌గౌడ్ మృతి చెందాడు. లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

కారు, ద్విచక్ర వాహనం ఢీ..

నవాబ్‌పేట: కారు, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న దుర్ఘటనలో యువకుడు దుర్మరణం చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పర్వతాపురం గ్రామానికి చెందిన మరారి శ్రీనివాస్ (28) శనివారం ద్విచక్ర వాహనంపై మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేటకు వచ్చారు. మధ్యాహ్న తిరిగి వెళ్తుండగా.. కొందుర్గు వైపు నుంచి నవాబ్‌పేటకు వస్తున్న కారు చౌదూర్ గేట్ సమీపంలో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మరారి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న వ్యక్తికి గాయాలు కావడంతో మరో వాహనంలో మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.

ఆలయ ప్రహరీని ఢీకొన్న లారీ, ప్రణయ్‌గౌడ్

బావ, బావమరిది..

ఆమనగల్లు: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. ఆమనగల్లు ఎస్సై ధర్మేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కడ్తాల్ మండలం కర్కులపహాడ్‌కి చెందిన నల్లబోతుల రాకేశ్ (22), వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చైతన్యనగర్‌కు చెందిన మాదాసు యాదయ్య (31) స్వయానా బావ, బావమరిది అవుతారు. ఇద్దరూ కలిసి ద్విచక్రవాహనంపై ఆమనగల్లు వైపు నుంచి కర్కులపహాడ్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో ఎదురుగా వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. రాకేశ్, యాదయ్య అక్కడికక్కడే మృతి చెందారు. యాదయ్యకు భార్య స్వప్న, ఇద్దరు కుమారులు ఉన్నారు.

సరస్వతీ పీఠాన్ని సందర్శించిన సినీ నటుడు బాలకృష్ణ

నేరేడ్‌మెట్ డివిజన్ శక్తినగర్‌లోని సరస్వతీ పీఠాన్ని శనివారం సినీనటుడు నందమూరి బాలకృష్ణ సందర్శించారు. అఖండ సినిమా ఘన విజయం సాధించడంతో గురూజీ విశ్వనాథ సరస్వతి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అమ్మవారికి పూజలు నిర్వహించారు. -న్యూస్‌టుడే, డిఫెన్స్‌కాలనీ

ఆకర్షణ ఇంపుగా.. వైవిధ్యం మెండుగా..

నగరంలో పార్కులు ఆధునిక హంగులతో కొత్త పుంతలు తొక్కుతున్నాయి.. సుందరీకరణలో భాగంగా జీవ వైవిధ్యానికి పెద్దపీట వేస్తున్నారు. జూబ్లీహిల్స్‌లోని లోటస్‌పాండ్‌లో పిల్లలు, పెద్దల్ని ఆకట్టుకునేలా.. డైనోసార్ బొమ్మల్ని ఏర్పాటు చేశారు.

ఎక్కొద్దు చెక్క బల్ల.. పడితే ఒళ్లు గుల్ల

ట్యాంక్‌బండ్‌పై సందర్శకులు సేద తీరేందుకు వివిధ రకాల చెక్కబల్లలు ఏర్పాటు చేశారు. సుందరీకరణలో భాగంగా ఇవి వినూత్నంగా ఆకట్టుకుంటున్నాయి. అయితే కొంతమంది యువకులు వాటి సాయంతో చెట్లెక్కి ఫొటోలకు పోజులిస్తున్నారు.

ప్రజల వద్దకే పండ్లు

చైతన్యపురిలో గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ మూతపడి నాలుగు నెలలు కావొస్తోంది. చిరు వ్యాపారుల సౌకర్యం కోసం కొంతమంది ఉదయమే మినీ లారీల్లో పండ్లను తెచ్చి కొత్తపేటలో పాదబాటలపైనే విక్రయాలు పూర్తి చేసుకుని వెళుతున్నారు.

నగరంలో బాలికల అనాథ విద్యార్థి గృహాల స్థాపనకు కృషి చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. చిత్రా లేఅవుట్ కాలనీలో అనాథ విద్యార్థి గృహం 103వ వార్షికోత్సవానికి శనివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రోచర్‌ని విడుదల చేశారు. నిస్వార్థ సేవ చేస్తున్న గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్‌ను అభినందించారు. ఈ నెల 15న మంత్రి కేటీఆర్‌తో కలిసి మరోసారి అనాథ గృహాన్ని సందర్శిస్తామన్నారు. మంత్రి, ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థి గృహ కమిటీ సభ్యులు పద్మజా, సుప్రసన్నా దేవి, శశి మోహన్ పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, ఆర్కేపురం

ఈ-మిత్ర.. సైబర్ నేరస్థుల కొత్త ఏటీఎం

జనం నుంచి కొల్లగొట్టిన సొమ్ము తీసుకునేందుకు సులువైన మార్గం ● హైదరాబాద్ పోలీసుల దర్యాప్తులో వెల్లడి

సునీల్‌కుమార్

ఈనాడు, హైదరాబాద్: పూటకో మోసం.. రోజుకో మాయాజాలం ప్రదర్శిస్తున్న సైబర్ నేరస్థులు.. జనం నుంచి రూ.కోట్లు కాజేస్తున్నారు. నగదు విత్‌డ్రా చేసుకునేందుకు కొత్త ఏటీఎంలను తెలుసుకున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ-మిత్ర పేరుతో కొనసాగుతున్న బ్యాంకుల సేవా కేంద్రాల నుంచి రూ.లక్షలు విత్‌డ్రా చేసుకుంటున్నారు. ఒకట్రెండు నెలల నుంచి కొనసాగుతున్న ఈ అక్రమాలను హైదరాబాద్ సైబర్ క్రైమ్స్ పోలీసులు అడ్డుకున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని భరత్‌పూర్‌లో సైబర్ నేరస్థులకు నగదు ఇస్తున్న ఈ-మిత్ర నిర్వాహకుడు సునీల్‌కుమార్‌ను అరెస్టు చేయగా.. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నిందితులు ఇస్తున్న ఏటీఎం కార్డులకు సునీల్‌కుమార్ నగదు ఇస్తున్నాడని తెలుసుకున్నారు. సూత్రధారులను అరెస్టు చేసేందుకు త్వరలో ప్రత్యేక బృందంతో వెళ్లనున్నారు.

గ్రామీణ.. పట్టణ ప్రాంతాలకు ఈ-మిత్ర సేవలు

రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు సులభంగా డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు వీలుగా జాతీయ, కార్పొరేట్ బ్యాంకులు నాలుగేళ్ల క్రితం ఈ-మిత్ర సేవలను ప్రారంభించాయి. తెలుగు రాష్ట్రాల్లో మీ-సేవ కేంద్రాల తరహాలో ఇవి పనిచేస్తున్నాయి. బ్యాంకులు, ఏటీఎంలకు వెళ్లి నగదు విత్‌డ్రా చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్న వారి కోసం జాతీయ, కార్పొరేట్ బ్యాంకుల యాజమాన్యాలు అర్హులైన వారికి ఈ-మిత్ర ఏజెన్సీలు ఇచ్చాయి. షాపింగ్ మాల్స్, దుకాణాల్లో డిజిటల్ నగదు చెల్లించేందుకు వీలుగా ఈ-పోస్ యంత్రాలను ఇచ్చినట్టే ఈ-మిత్ర నిర్వాహకులకు ఈ-పోస్ యంత్రాలను బ్యాంకు అధికారులు సమకూర్చారు. ఈ-మిత్ర నిర్వాహకులు రోజుకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు నగదు విత్‌డ్రా చేసుకుంటారు. ప్రజలు, బ్యాంకు ఖాతాదారులు వీరి వద్దకు వచ్చి డెబిట్ కార్డును స్వైప్ చేయగానే.. వారి డెబిట్ కార్డు పరిమితికి లోబడి నగదును ఈ-మిత్ర నిర్వాహకులు ఇస్తున్నారు. అనంతరం బ్యాంకుకు వెళ్లి వీరు ఈ-పోస్ యంత్రం లావాదేవీలను చూపించగానే మళ్లీ నగదు ఇచ్చి.. వారికి కమీషన్ ఇచ్చేస్తున్నారు. సైబర్ నేరస్థులు జనం నుంచి కాజేసిన సొమ్మును ఏటీఎం కేంద్రాల నుంచి తీసుకుంటున్నారని పోలీసులు దర్యాప్తులో తెలుసుకున్నారు. వీరిని పట్టుకునేందుకు ఇతర ఏటీఎంలున్నాయా? అని పరిశోధించారు.

పోలీసుల అదుపులో హత్య కేసు నిందితుడు?

సంతోశ్

మూసాపేట, న్యూస్‌టుడే: అనుమానంతో పెళ్లైన ఏడు నెలలకే భార్యను హత్య చేసి పరారైన నిందితుడు సంతోశ్ కూకట్‌పల్లి పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డులోని లచ్చయ్యనగర్‌కు చెందిన బి.సంతోశ్ (28), భార్య పుణ్యవతి అలియాస్ భవానీ శిరీషను గొంతు నులిమి చంపి పరారైన సంగతి తెలిసిందే. నిందితుడు తన సొంతూరైన శ్రీకాకుళం జిల్లా హిర మండలం గొట్ట గ్రామానికి శుక్రవారం చేరుకున్నాడు. అయితే అప్పటికే టీవీల్లో హత్య గురించి తెలుసుకున్న గ్రామస్థులు..అతన్ని హిర మండలం ఠాణాలో అప్పగించారు. ఈ మేరకు అక్కడి పోలీసులు కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కూకట్‌పల్లి ఠాణాలోని ఓ ఎస్సై ఆధ్వర్యంలోని బృందం శనివారం హిర పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. సదరు బృందం నిందితుడిని తీసుకుని సాయంత్రం నగరానికి బయలుదేరినట్లు తెలుస్తోంది. ఆదివారానికి నిందితుడు కూకట్‌పల్లి ఠాణాకు చేరుకుంటాడని తెలుస్తోంది.



స్నానం చేస్తుండగా చరవాణిలో చిత్రీకరణ

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఓ మహిళ స్నానం చేస్తుండగా వీడియో చిత్రీకరించిన యువకుడిపై బంజారాహిల్స్ ఠాణాలో కేసు నమోదు చేశారు. ఫిలింనగర్ ప్రాంతంలో నివసించే మహిళ స్నానం చేస్తుండగా ఇంటి పక్కన నివసించే దిలీప్ బాత్‌రూం కిటికీలోంచి తన చరవాణితో వీడియో తీశాడు. గమనించిన ఆమె తన కుటుంబ సభ్యులతో పాటు దిలీప్ కుటుంబీకులకు విషయం తెలియజేసింది. మూడు నెలలుగా యువకుడు వీడియో తీస్తున్నట్లు అనుమానం ఉందని ఆమె శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విమానాశ్రయ ఉద్యోగులకు రిమాండ్

శంషాబాద్, న్యూస్‌టుడే: నకిలీ వీసాలతో గల్ఫ్ దేశాలకు వెళ్తున్న వారికి శంషాబాద్ విమానాశ్రయంలో సహకరిస్తున్న ముగ్గురు ఇమ్మిగ్రేషన్ ఉద్యోగులను ఆర్జీఐఏ పోలీసులు శనివారం కటకటాల్లోకి నెట్టారు. ఇమ్మిగ్రేషన్ విభాగంలో ఫయాజ్, శశిధర్, శ్యామ్, నూర్ మహ్మద్, జజీరా ఎయిర్‌లైన్స్‌లో సోమయ్య అనే ఉద్యోగి కొన్నాళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. దళారులతో కుమ్మక్కైన నేపథ్యంలో శశిధర్, శ్యామ్, నూర్ మహమ్మద్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ప్రజా న్యాయపీఠంలో 1400 కేసుల పరిష్కారం

పద్మారావునగర్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ రైల్వే కోర్టులో శనివారం జాతీయ ప్రజా న్యాయపీఠంలో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారానికి నోచుకున్నాయి. నాంపల్లి ఎంఎస్‌జే తిరుమలదేవి ఉత్తర్వుల మేరకు రైల్వే కోర్టు 2వ, అదనపు న్యాయమూర్తి కాసమల్ల సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన లోక్ అదాలత్‌లో 1400 కేసులకు పైచిలుకు పరిష్కారమయ్యాయి. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్లు, ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లతో సమావేశాన్ని నిర్వహించి, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న క్రైమ్ కేసులను పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని సూచించారు.

PUBLIC NOTICE

The general public at large are hereby informed that my client **SRI.ARUGONDA RAJAIAH GUPTA**, owner for (Plot No. 648, in Block No.33, area 266.66 Sq.yds, in Lahari Green Park forming part of Sy.Nos. 542, 543, 545, 546, 547,548 & 560, Situated at Bowrampet Village, Quthbullapur Mandal, R.R.Dist.) & (Plot Nos.29,30 & 31, total area 799.98 Sq.yds, in Sy.No.44/5/A, Situated at Maktha Mahaboobpet Village, Serilingampally Mandal, R.R.Dist.)inherited from his brotherLate.Argonda Laxmipathy (owner vide Regd Sale Deeds Doc Nos.18641/2005 (link 538/2004) & 6762/2008 (link 4332/1991)) hereby Notify to the general public and claimants that the above original Regd Sale Deeds Doc Nos.18641/2005 (link 538/2004) & 6762/2008 (link 4332/1991), Regd with the S.R.O.Medchal, were misplaced / lost and it is not traceable.

If any person(s) having any right, title or objection in the said property shall approach the under signed with all original documents within 15 days failing which the said transaction will be completed and no claim or objection of any kind thereafter will not be entertained in any manner.

B.NAGENDER RAO B.Sc., DPM., LLB.
ADVOCATE & NOTARY
128/C, S.R.Nagar, Hyderabad-38, 9391011961

మురుగు సమస్య గుర్తించకుండా సేవల్లో లోపం

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: మురుగు సమస్యను పట్టించుకోకుండా సేవల్లో లోపం కలిగించిన జలమండలికి జిల్లా వినియోగదారుల కమిషన్-3 రూ.30వేల జరిమానా విధించింది. సయ్యద్ మహ్మద్ అలీ అనే న్యాయవాది తన ఇంటికి సమీపంలో ఉన్న తక్కువ వ్యాసం ఉన్న పురాతన డ్రైనేజీ పైవులైన్ స్థానంలో ఎక్కువ వ్యాసం ఉన్న పైపు మార్చాలని జలమండలికి విన్నవించారు. అయితే జలమండలి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. చివరికు జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. విచారించిన జిల్లా కమిషన్-3 బెంచ్‌కి ప్రతివాద జలమండలి.. ఫిర్యాదీ తమ వినియోగదారు కాదని చెప్పుకొచ్చింది. కేసు విచారించిన జిల్లా వినియోగదారుల కమిషన్ జలమండలి తీరును తప్పు పట్టింది. పరిహారం రూ.25వేలు, కేసు ఖర్చుల రూ.5వేలు చెల్లించాలని తీర్పు వెలువరించింది.

ఒక్క రోజులో ఫలితం మారిపోతుందా..?

అనారోగ్యంతో వచ్చిన వ్యక్తికి తప్పుడు వైద్య నిర్ధారణ రిపోర్టు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేసిన బంజారాహిల్స్‌లోని ల్యూసిడ్ మెడికల్ డయాగ్నస్టిక్స్ ప్రయివేటు లిమిటెడ్‌కి జిల్లా వినియోగదారుల కమిషన్-2 జరిమానా విధించింది. రూ.25వేల పరిహారం, కేసు ఖర్చులకు రూ.5వేలు ఇవ్వాలని తీర్పు వెలువరించింది. ఖైరతాబాద్‌కి చెందిన పల్లె శ్రీనివాస్‌రెడ్డి కొంతకాలంగా హృద్రోగంతో బాధపడుతున్నారు. 2004లో ఈయనకు మిట్రల్ వాల్వ్ రిప్లేస్‌మెంట్ (ఎంవీఆర్) శస్త్రచికిత్స జరిగింది. ఈ క్రమంలో 2018 జూన్‌లో ఆయనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతూ, ఛాతి నొప్పి ఎక్కువగా ఉండటంతో జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుని ఐదు రోజుల తర్వాత డిశ్చార్జి అయ్యారు. 2019 ఆగస్టు 4న ల్యూసిడ్ డయాగ్నస్టిక్స్ ప్రయివేటు లిమిటెడ్‌లో పీటీఐఎన్ఆర్ టెస్ట్ చేయించగా... పీటీఐఎన్ఆర్ 4.30గా వచ్చింది. రిపోర్టును పరిశీలించిన అనంతరం..ఫలితం ఇలా వచ్చిన వ్యక్తి ప్రాణాలకే ముప్పు అని తెలిపి.. మరికొన్ని నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని వైద్యుడు సూచించారు. దీంతో మరుసటి రోజు అపోలో ఆసుపత్రిలో పీటీఐఎన్ఆర్ టెస్ట్‌ను మరోసారి చేయించారు. ఇందులో ఫలితం 3.0గా రావడంతో ఊపిరి పీల్చుకున్నాడు. అనంతరం ల్యూసిడ్ తప్పుడు రిపోర్టు ద్వారా తాను మానసికంగా తీవ్ర వేదనకు గురయ్యానంటూ జిల్లా వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల వాదన విన్న జిల్లా వినియోగదారుల కమిషన్-2 అధ్యక్షుడు వక్కంటి నర్సింహారావు, సభ్యురాలు ఆర్.ఎస్. రాజేశ్రీతో కూడిన బెంచ్ పై తీర్పు వెలువరించింది.

క్రైస్తవుల రక్షణకు ప్రభుత్వం చర్యలు

మంత్రి తలసానికి బైబిల్ అందజేస్తున్న క్రైస్తవ సోదరులు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ క్రైస్తవుల రక్షణ విషయంలో అన్ని చర్యలు తీసుకుంటున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. రానున్న క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలోని పోలీస్ మైదానంలో యునైటెడ్ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి మహమూద్ అలీ, ది లాడ్జ్ చర్చి వ్యవస్థాపకులు డా.రాజ్ ప్రకాష్ పాల్, కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, బాబా ఫసీయుద్దీన్, సీఎన్.రెడ్డి, దేదీప్య, సంగీతయాదవ్, వివిధ చర్చిలకు చెందిన పాస్టర్లు తెరాస నాయకులు పాల్గొన్నారు.

అరగంటలో తాళం.. గంటలో కారు మాయం!

ఈనాడు, హైదరాబాద్: సాంకేతికత సాయంతో ఖరీదైన కార్లను అపహరిస్తున్న అంతర్రాష్ట్ర దొంగలను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. నేరేడ్‌మెట్ రాచకొండ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో అదనపు సీపీ జి.సుధీర్‌బాబు శనివారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

అలారం మోగకుండా చేసి... మహారాష్ట్రలోని అమరావతికి చెందిన ఇమ్రాన్‌ఖాన్ పఠాన్ కారు డ్రైవర్. ఇటీవల

EENADU eClassifieds

AGRI BUSINESS

గేమాత ఆర్గానిక్స్: మొక్కలు, డైరీ, చేప, రొయ్య, గొర్రె, మేక, పౌల్ట్రీ, ఫీడ్ సుప్లిమెంట్స్ కమీషన్ మీద సేల్స్‌కు డీలర్స్ కావలెను. ఫోన్: 8978494227, 7306219696.

AUTO

Vehicle for sale mahindra Renald Logan, diesel model 2007, runing reading 2 lacs, good condtion. Ph: 9866326777.

We are having 184 Maruti Omni (2 Years Old) vehicles in good condition in AP&TS. Interested Transport Companies can approach the below numbers Ph: 9581241111, 9550024870

కార్ అమ్మాలనుకుంటున్నారా? మేము అన్ని రకముల కార్లు కొంటాము. మీ ఇంటికి వచ్చి మీ కారుని సరైన ధరకు కొని స్పాట్ క్యాష్ ఇస్తాము. Ph: 9908000076.

VEHICLES FOR SALE

Vehicle for Sale 29KL S.S. Tanker 31-12-2017 Model Eicher PRO 6037S, with Explosive & Calibration ✆ 9703744455/ 9949039885.

School and College Buses 2012 to 2018 models 21 to 66 seats sale. 60 to 90% Finance. Monthly Rent also 32S 30K, 42S 40K, 52S 45K and 60S and above 50K. Gopal ✆ 89713 33111.

Tata Star (2017) 40 సీట్స్ 15 బస్సులు & Tata (2015) TSRTC 51 సీట్స్ 2 బస్సులు అమ్మకమునకు కలవు ✆ 9440144967/ 9966934234

VEHICLES WANTED

Wanted Xylo, Sumo, Ertiga, Marazzo, Swift Dezire, Tata Zest, Etios, Xcent for Monthly Hire Package with 2017 & Above model. Contact: 9849470703, 9394500079, 9885302345.

టెహికల్స్ Etios, ఎరిటో, స్విఫ్ట్, డిజైర్, జెస్ట్, జైలో, మరాజో, వింగర్, టెంపో ట్రావెలర్ 2018 తర్వాత మోడల్స్ కావలెను. 2 కోవిడ్ వ్యాక్సిన్లు పూర్తయిన Exp. డ్రైవర్లు కావలెను. ✆ 7995050891.

BUSINESS SERVICES

వ్యాపార అభివృద్ధికి లీడ్స్/ రెఫరల్స్ జనరేషన్ (వెరిఫైడ్, జెన్యూన్, లేటెస్ట్ లీడ్స్) వెబ్, గ్రాఫిక్, లోగో డిజైన్ & ఆఫీస్ స్టాఫ్ కోసం కాల్/ వాట్సప్: 6304826162.

స్వల్ప పెట్టుబడితో మహిళా గ్రూపులకు ఇంటి నుంచి వ్యాపారం. గుంటూరు కారం, పసుపు, ధనియాలు, మినపగుళ్ళ ప్యాకింగ్‌చేసి ఇవ్వాలి. నెలకి 20 వేలు ఆదాయం. లోన్ సౌకర్యం కలదు. ✆ 99514 83414.

WANTED DEALERS/AGENTS

Grow & Expand your Business with Franchise Low invest good reruns leading manufacture comp hyd. ✆ 9100700441

Wanted Distributors & Dealers for Solar Water Heaters, Water Softner & RO Water Purifiers. Call/ WhatsApp ✆ 9964599647.

BUSINESS OFFER

Do Invest On Best Leading Manufacturing Company Hyd Good Returns Long Term 10Lk & Above. Con: 9100700441

I Need Good Investors for my Construction Company Income Monthly & Double the Amount in 2 Yrs. Call: 9866549820

APERIO Loan against Viable Projects, Lap, Business, Binding Properties, Institutions, Industries, Sick Units & Take over, Transperent Process, Solicit Enquiry. 7200418844, Mail: aperiofunds@gmail.com.

Wanted Sleeping Partner with 5L Investment for Expansion of Educational Institute, 24% Returns per Year. (Monthly Payment) ✆ 9949888899.

Invest Rs: 50 Lacs on Plot get 100% Apprecation in 3.5 Yrs, 200% in 5.5 Yrs, 300% in 7 Yrs. ✆ 9100995559, 9100996662, 9100885551.

Best investment &good returns monthly in reputed college & school in hyd with documentation. ✆ 6300758153

Earn 10% on Your Investment. Min 1 Lakh to Max Unlimited. Weekly, Monthly Payments. For Security Property will Be Registered. ✆ 6309345838.

Start Export Business Without Investment, Earn Monthly Good Income. SMS/ Whatsapp Address: 98421 16924.

Agriculture is Future Oppurtunity to Become a Investor in a Successfull Agro Based Company with Experience of 16 Years in Organic Food Products Exports. Limited Req. with Returns in Limited Period. ✆ 9053247365.

TATA IndiCash ATM (AP-TS) Wanted Franchise Dealers in All Areas low Investment High Margins Ph. 9885828999

We are Ready to Invest Long Term Projects All Over the World: 08610936362/ 07708215904.

Wanted Investment Partners to Setup Restaurant with Live Band & Ramp Walkin Horse Riding & Multi Sports Club in 10 Acres @ Hayathnagar, Huge Daily Counter, Details @ Club Only Investment Agents & Consultans Welcome. Monthly Honorarium Upto 1 Lakh. ✆ 8977010990

స్త్రీ/ పురుషులు రూ॥ 5000 - 2,50,000 పెట్టుబడితో e-business-stores.com ద్వారా రూ 25000/-, ఫిక్స్‌డ్ జీతభత్యాలు పొందండి. ✆ 8520916520/ 7386276520.

రియల్‌ఎస్టేట్ ప్రాజెక్ట్‌లో పెట్టుబడి పెట్టి మంచి రిటర్న్స్ పొందండి. మీ పెట్టుబడికి గ్యారెంటీ ఇవ్వబడుతుంది. ఆసక్తి గలవారు సంప్ర: 7337546859.

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో బస్టాండ్ ఎదురుగా సుమారుగా ఒక ఎకరం స్థలంలో, రన్నింగ్‌లో ఉన్న సినిమా హాల్లో 60% షేరు అమ్మబడును. Ph: 9845024636, 9542167859, 9966559144, 9866755820.

అన్ని ఏరియాలు/ మండలాలు/ జిల్లాల వారీగా స్త్రీ/పు ప్రాజెక్ట్ల మేనేజర్ల కావలెను. రూ॥ 25,000 PM, ఆపైన ఫిక్స్‌డ్ జీతభత్యాలు పొందండి. ✆ 8074676933/ 8074520758.

స్త్రీ/పు. చిన్న పెట్టుబడితో మీ ఇంటివద్దే Food Stores నిర్వహించండి. 24 నెలలు పిక్స్‌డ్ ప్రాఫిట్ & జీతభత్యాలు పొందండి! ✆ 7386036562, 7013544075.

వాటర్‌బాటిల్ మాన్‌ఫాక్చరింగ్ & మార్కెటింగ్ కొరకు వాటర్ బాటిల్ స్టాక్ కొరకు పెట్టుబడులు కావలెను. తక్కువ పెట్టుబడితో వారపు ఆదాయం ఇవ్వబడును. ✆ 9963076473.

పెట్టుబడులు పెట్టండి అధిక లాభాలు పొందండి. మాది అతిపెద్ద రైస్ & ఫుడ్ బిజినెస్, పార్టనర్స్ కావలెను. రోజు లారీ బియ్యం అమ్మును. లాభం 27 పేలు. రిటైరైన వారు, ఫైనాన్స్ ఇన్వెస్ట్ వారు, కొత్తగా వ్యాపారం పెట్టేవారు, డైరెక్ట్. ✆ 8008251356

సూపర్‌మార్కెట్: యాప్రాల్‌లో రెసిడెన్షియల్ ఏరియాలో 4000 S.Ft. లో స్టాక్, DG సెట్, ఫర్నిచర్‌తో 2 సం॥ల నుండి మంచి ఆదాయంతో నడుస్తున్నది 51 లక్షలు. ✆ 98665 42170.

6 లక్షల పెట్టుబడితో గొర్రెల పెంపకముతో బాగస్వామ్యం+ షాట్ ప్రీ. (121 Sq.Yds). ✆ 9666445811, 9666445469, 9666544525.

PVR కిసాన్ కో-ఆపరేటివ్ స్టోర్స్ బ్రాంచీ తెరచి నెలకు 30 వేలు జీతం మరియు కమీషన్ పొందండి. ట్రైన్, కిరాణా స్టాక్ ఫ్రీ డెలివరీ కలదు. ఫోన్: 7093144162.

ఉప్పల్‌లో రన్నింగ్‌లో ఉన్న ఓల్డేజ్‌హోమ్ పార్టనర్‌షిప్‌కు ఇవ్వబడును. ప్రతినెలా మంచి ఆదాయము. సంప్ర: 9705385867, 9014957286.

బంగారు అవకాశం. స్త్రీ/పు. పార్ట్/ఫుల్ మీ ప్రీ టైంలో ఇంటి నుంచే అదనపు ఆదాయం పొందండి. టెలిమార్కెటింగ్ కావలెను. ✆ 6309047555

వావ్ వర్క్ ఇండియా కే॥ 39,000/- పెట్టుబడిలోనే (టీమ్ డిజిటల్ మార్కెటింగ్+ HR రిక్రూట్‌మెంట్+ మీడియా+ CA ట్యాక్స్ కన్సల్టెన్సీ+ స్కిల్ డెవలప్‌మెంట్) బ్రైట్‌టైమ్ వ్యాపారం. మంచి ఆదాయం.✆ 9908743603.

అద్భుతమైన పెట్టుబడి అవకాశం

ప్రముఖ రియల్ ఎస్టేట్ వెంచర్లలో పెట్టుబడి పెట్టి తక్కువ కాలంలో ఎక్కువ అధిక ఆదాయం పొందండి మరిన్ని వివరాలకు

లక్ష్మీ ✆ 7093562773

FOR SALE

Banquet Halls & Restaurant for Sale. Kitchen & Banquet Items Available. Beautiful Location Anandbagh 'X' Road Malkajgiri. ✆ 9133292999.

Girls Hostel For Sale 250 Capacity All aminities, At Good Location, Good Montly Income At Hyderabad. ✆ 9063247260.

Good Running Super Market-Vegetables, Fruits, Groceries, Home Needs & Stationery Store for Sale @ Chaitanyapuri. Ph: 9100446642

Running Mess hotel & boys hostel for sale Warangal Highway, Nr. Busstop, Narapally, Good Location. ✆ 7032551128, 8179827258.

Good Running Srinidhi Textiles Matching & Tailoring Shop @ Chittaramma Temple Complex, Shop No.2, Kukatpally. 9704750009.

శిక్షణ సంస్థ ఫర్నీచర్ అమ్మకానికి టేబుల్స్, క్లాస్‌రూమ్ కుర్చీలు, కంప్యూటర్ టేబుల్స్, కంప్యూటర్లు, స్లిట్ ఏసీలు, అల్యూమినియం & గ్లాస్ పార్టిషన్స్, బంకర్ బెడ్‌లు మొదలైనవి. సంప్రదించండి: 9100928504, 9160791608.

మంచి రన్నింగ్‌లో ఉన్న 50-250 కెపాసిటీగల గర్ల్స్ & బాయ్స్ హాస్టల్స్ అమ్మ/ కొనబడును DSNR, కొత్తవేట్, BNరెడ్డిలో, MT బిల్డింగ్స్ కలవు. Ph: 9704853899.

సేల్ సేల్ సేల్ మంచి రన్నింగ్ కండిషన్‌లో గల AC Deluxe Mess అమ్మకమునకు కలదు. సంప్రదించండి ఫోన్: 9966555013, 9966696989.

హయత్‌నగర్ కుంట్లూర్ చౌరస్తా యందు రన్నింగ్ కండీషన్‌లో ఉన్న పూజా స్టోర్ అమ్మకమునకు కలదు. Ph: 9390189907.

XEROX

Chikki Machinery for Sale/ Shed for Rent at Chegicherla Nacharam, Hyderabad. Sheeting Cutting Machine/ Packing Machine, Kadai/ Roaster/ Boiler/ Steamer/ Genarator/ Peeling Machine, 4500 Sft. Shed. Cont: 98483 73327, 89784 39804.

PACKERS & MOVERS

S.K. Packers & Movers: House/ Industry Materials across India & Local ✆ 9948822826, 8686337778, www.skpackersandmovers.com.

WEBSITES

Website @ 499, SEO Google 1st Page, Bulk SMS & Mobile Apps @ Low Price. VV Technology (Training & Development) ✆ 8142281001, 8074129031.

BUILDING CONSTRUCTION

We Do Construction Works With Materials All Over Hyderabad TATA/JINDAL TMT Ultratech Cement, River Sand, Red Bricks Teak Doors Vitrified Flooring Putty Finish Walls. UPVC Windows Hindware Fittings. Service Since 25 Yrs. Persons Looking for quality and Ready to start only Please call Rate @ 1500/- Sq.Ft. S P Road Marredpally. Call: 9515346397

Save Money. Avail 35yrs expert advise. Ask doubts(free). Economical budget friendly designs Vastu. ✆ 9394033140

We Execute all kinds of Earth Works, Cellar Clearance, Rock removing, Land levelling & Earth Filling works. ✆ 9866441750.

Poojitha Constructions 30yrs Exp. We Construct Buildings, Flats Good Quality Material & Vasthu. Ph: 9989422229

Permission Planning Construction of your House @ 1500/- P.Sft. as per Vaasthu & We under Take Renovation works also. ✆ 9390032209.

Dhurjati Homes All Const. Materials Iron, Cement, Sand 20/ 40 MM Metals & Construct Houses with Best Material Quality & Permission & Plan, LRS & BRS ✆ 7729836303.

అతి తక్కువ Sft రేట్లతో మంచి క్వాలిటీ మెటీరియల్స్‌తో వాస్తు ప్రకారంగా GHMC పర్మిషన్స్ & ప్లాన్‌తో తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. సంప్ర॥ 9133514347.

ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ Sft రేట్లతో (1400-1600) గుడ్ క్వాలిటీ మెటిరియల్స్‌తో, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతి తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ✆ 9676804219.

ఫ్లోరింగ్.. టైల్స్.. వాల్ టైల్స్ వేసే పని తెలిసిన వర్కర్స్ కావలెను. బ్యాచ్ 15 మంది ఉండాలి. సైట్ పటాన్‌చెరు, హైదరాబాద్. వీక్లీ పేమెంట్. ✆ 8106161821.

HB కన్‌స్ట్రక్షన్స్: స్కూల్స్, కాలేజీలు, హాస్పిటల్స్, అపార్ట్‌మెంట్స్, షాపింగ్ మాల్స్ హాస్టల్స్, All బిల్డింగ్స్ డే & నైట్ వర్క్ చేయబడును. ★ వాస్తు, క్వాలిటీ 100% ★ 20 సం॥ అనుభవంతో సంప్ర॥ 7729937669.

WATER PROOFING

Sri Ganesh water Proofing. Slabs, walls, Sumps, Bathrooms, Tanks Lkgs, Crack filg. By Chem. 10yrs grty. ✆ 9959985171, 9963112662.

Expert Waterproof Leakage Side Walls/ Roof/ Crack-Filling/ Water Tanks & Sumps/ Bath Rooms/ Injection Grounting, Chem, 10 yrs- Warranty ✆ 9666642635

We Do All kind of Building Structural Problems including Retrofitting, Water Proofing, Walls Repairs & Roof Repairs are Analysed thoroughly using (Profometer, Rebar Scanner, Ultasounds, Rebound hammer, Corrosion Meter, Moisture meter) & Restore with International Standards & Equipments. ✆ 9347532044, 7791079999, 9985561924.

రాజ్‌కమల్ వాటర్‌ప్రూఫింగ్: సైడ్‌వాల్స్, బాత్రూమ్స్, బెర్రస్, క్రాక్‌ఫిల్లింగ్, ట్యాంక్ లీకేజ్ (పగలగొట్టకుండా), ప్రెషర్ గ్రౌటింగ్‌తో ట్రాడెల్ కెమికల్స్‌తో 10సం॥ గ్యారంటీతో అరికట్టబడును. 32సం॥ అనుభవం.✆ 8121107040.

అక్షిత్ వాటర్ ప్రూఫింగ్ సైడ్‌వాల్స్, బెర్రర్స్, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంక్, సంప్స్ పగలకొట్టకుండా, కెమికల్స్‌తో చేయబడును. (15 సం॥ Exp.) ✆ 8106475220.

101% వాటర్‌ప్రూఫింగ్ సీనియర్ సివిల్ ఇంజినీర్ పర్యవేక్షణలో అత్యాధునిక పవర్‌మెషిన్ ద్వారా ఇంటి కప్పులు, ఫ్లోరింగ్, బాత్‌రూమ్, (పగలకొట్టకుండా) 25 సం॥ అనుభవం సంప్ర: ✆ 80967 22999 Hyd, 99124 71999 VJA. www.water-proofing.in

BOREWELLS

శ్రీ సిద్ధివినాయక బోర్‌వెల్స్ 6 1/2" - 2100, 4 3/4" - 1000 ఫీట్లు, 6 1/2" - రోబోటిక్ అండర్‌రూఫ్ డ్రిల్లింగ్, లేటెస్ట్ టెక్నాలజీ కంప్రెసర్. ✆ 9550552664, 9848042664

శ్రీసాయి బోర్‌వెల్స్ 6 1/2" - 2500 4 3/4 1000 ఫీట్స్ 6 1/2" రోబోటిక్ అండర్ రూఫ్ డ్రిల్లింగ్ లేటెస్ట్ టెక్నాలజీ కంప్రెసర్ సంప్ర: 9399444435/ 9494231034.

BEAUTY & PERSONAL CARE

Wanted Beautician, Ramya Herbal Beauty Parlour & Training Institution, Nallakunta. Veg Market Road. ✆ 9246219043

WANTED

Wanted Female Beautician & Helpers to work at "Trezollis Beauty Clinic", Malakpet. Contact: 8374059422.

EDUCATION

10th/ Inter, Degree, PG (All) Diploma (All) B.Tech (All) M.Tech (All) Ph.D (All) L.L.B, B.Ed Admissions. St. Pious Ph: 09505921890/ 8106724092.

చదువు మధ్యలో ఆపినవారు/ డిస్‌కంటిన్యూడ్ చేసినవారు వన్ సిట్టింగ్ ద్వారా SSC/ ఇంటర్/ డిగ్రీ పూర్తిచేసే అవకాశం. రాఘవ్ కాలేజ్ 1994. ✆ 9550599988.

TUITIONS

Guide Tuitions: I-X SSC/ CBSE/ ICSE Inter, Diploma, B.Tech, EAMCET/ IIT/ NEET/ JEE. Mob: 8309350775

Tuitions for visually challenged children for classes 6 to 10. contact no: 8374208119

HOME TUITIONS

Home Tuitions/ Online Classes for Inter, IIT, NEET, B.Tech, Degree all Subjects Gate Exp. Faculty. Cont: ✆ 8328354633.

Akshara Online Classes/ Home Tuitions. I- Inter (EAMCET/ IIT/ NEET), B.Tech/B.E, /CA/ CPT. Welcome M/F. Tuitors. ✆ 9441661365

పర్ఫెక్ట్‌గా ఎక్కువ మార్కులు పొందటం కోసం వేలిముద్రాత్ మార్చుకోండి. Cursive, Non-Cursive, Lucida, కాలిగ్రఫీ, తెలుగు, హిందీ. Distance ఎడ్యుకేషన్ also. Home Tutions. ✆ 7993131239.

ఏం మాట్లాడటం రాకున్నా ఇంగ్లీసు చదవటం, వ్రాయడం వస్తే చాలు, ఈజీ టిప్స్‌తో మీతో గ్యారంటీగా ఎలాంటి ఫియర్ లేకుండా ధారాళంగా మాట్లాడిస్తామని హామీ ఇస్తున్నాము. ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ క్లాసులు ✆ 9246040121.

DISTANCE EDUCATION

Cont. For 10th/ 12th (Inter). Online Result. COBSE-Board. Exam Dec-21. Only Institutes/ Consultants with bulk admn. Adhayapak. Nizamabad. Mob: 7075070951 Email: adhayapakshiksha9@yahoo.com (Admn. Guidance)

Join Direct SSC/ Inter/ B.A/ B.Com/ B.Sc/ BCA/ B.Tech/ M.A/ M.Com/ M.Sc/ MBA/ MCA/ Diploma Polytechnic. Ph: 79815 97599. "LIMRA Institutions."

Phd, BAMS, BHMS, LLB, B.Ed, M.Ed, M.Tech, B.Sc(Agri), Diploma, Master Diploma, Yoga/ Homeopathic Pharma, Acupuncture, Alternative Medicine/ Panchakarma, DMLT, BMLT, OTT. ✆ 9010481577

FINANCIAL SERVICES

With/ Without Income Proof & Building Permission Plan, Plot/ House Purchase/ Constn./ Mortgage/ Take Over & Topup/ NRI/ Existing Industry. With Latest 2 Y. Docts & wtih Out Old Link Docts Can Be Processed. Ultimate Fin'sers ✆ 9246578746

Home Loans Mortgage & Project Loans (For CIBIL & Eligibility Problems Also) Takeover & NRI Loans Quick Process ✆ 9966914118/ 9160608977.

INVESTMENTS

Housing Loan, Mortgage, Business, Personal, Doctor, Construction, Take Over. lgfinvest.in Ph: 7842288487.

ఉచితం! ఉచితం! ఉచితం! మీ కష్టార్జిత పొదుపుని తెలంగాణా రాష్ట్ర శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ సంస్థ యందు పెట్టుబడి పెట్టి అధిక రాబాలు పొందండి. మీ పెట్టుబడి రెట్టింపు అయ్యే సువర్ణావకాశాన్ని ఈ రోజు సద్వినియోగం చేసుకోండి. Limited Offer. KYC. T&C. 9515406529, 9704540220

CHITS

Daily Chits available from 2Lks to 50Lks committed chit's & monthly also avil @ Govt Registered. ✆ 6302822638.

Shriramraghavendra Chits Since 2005 New & Vacant Chits 3 Lks, 5 LK, 10 LK, 15 LK, 25 LK, 50 Lk & 1 Cr Chits Available. ✆ 94932 66649.

కపిల్ చిట్స్‌లో 1 నుండి 50 లక్షల వరకు న్యూ చిట్స్ కలవు & పెండింగ్ చిట్స్ ఇప్పించబడును. పిక్స్‌డ్ డిపాజిట్స్ కలవు. Ph: 9866117243.

INSURANCE

కరోనా రక్షక్ (Cash Less) 5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కొరకు రూ. 2,600/- ప్రతి సం॥ము కట్టాలి. 2.40 లక్షల పెన్షన్ ప్రతి సం॥ము కొరకు రూ. 10,000/- చొప్పున ప్రతినెల కట్టాలి. శ్రీరామ్ చిట్స్ (1లక్ష నుండి 1 కోటి వరకు)+ పిక్స్‌డ్ డిపాజిట్స్ కొరకు సాప్రాట్ 9246351657. WWW.LICSAMRAT.COM

FINANCIAL PLANNER

Semi Commercials మరియు Commercials, Residentials House కు ఫైనాన్స్ ఇవ్వబడును. Call: 7207155668, 8291146911, 8247279772, 9154344143.

HOME NEEDS

MOSQUITO SCREENS

Netlon/ Pleated Fiber Net for Windows & Mesh Doors Iri's Frames/ Roller Systems, Curtains & UPVC/ Shadenet's/ PVC Wall. 9849333828

PEST CONTROL

Sri PNS White Ant's & Woodborer Tremt., with Bayer Chemical No smell Cockroach Gel. 5 Yrs. Guarentee. ✆ 9246505724/ 9440484154.

Om Swasthik White Ants & Woodbores Tremt. 10 Yrs Guarantee. Cockroach Gel & Spray Tremt. Rs. 499/- ✆ 9542212700, 9542212800.

J.V.Pest Control Bayer's Chemicals ISO Company. Spl. Termites & Cockroach Etc. 15 Years experience. Ph: 9573900122 for inspection.

INDUSTRY

MACHINERY FOR SALE

Flyash 1B Bricks Machine 1000 Pallets with 600 KG 2 Pann Mixers and Cover Belt 100 Stands. 62 Lakhs ✆ 9246332759.

RMC Plant- ECIL Nagaram-120 TPH- SCHW EIN STTETER 2 Pumps- 10 TM's Loader Running Plant for Sale. Ph: 8977280181/ 9030000767

INDUSTRIAL SHED

APIIC- Industrial- All The Areas- (Sell/ Buy/ Lease)-Sheds/ Godowns/ Warehouse/ Lands In & Around Hyderabad/ Vizag. Parties. ✆ 9398310063/ 9652900045 (Agents Excuse).

Industrial Shed for Sale 1500 Sq.Yds with 10,000 Sq.Ft Shed Phase-1 TSIIC Pashamylaram (V), Patancheru (M), Sangareddy (D), Mob.No: 8179555447.

PERSONAL CLASSIFIEDS

LOST

M.Balaraju, S/o. Late M.Dasappa, R/o. Boduppal, Medipalli (Md), Medchal Dt. My House original Document No.1669 of 1980 missed at the time of House shifting. If any one found, Pl Call ✆ 8096663609.

I, Penmetsa Madhavi, W/o Penmetsa Narendra Varma, R/o G-95, Ward No.8, Madhuranagar, Hyd-38, TS. Have Lost My Original Sale Deed No: 2814/2001, Which Was Executed On 14th March 2001, at Joint Sub Regestrer, RR) at SBI (Sanjeeva Reddy Nagar, Hyd) I Am Unable to Trace it and it is Lost Beyond Recovery. In Case, if any One Finds That Link Document Please Call: 9959401233.

I, D.Ravi Varma, S/o D.Murali Krishnan Raju, R/o G-95, No.8, Madhuranagar, Hyd-38, TS. That I Have Lost My Original Sale Deed (Link Document No: 2813/2001, Which Was Executed On 14th March 2001, at Joint Sub Regestrer, RR)At SBI Sanjeeva Reddy Nagar, Hyd. I Am Unable to Trace it & it is Lost Beyond Recovery. In Case, if Any One Finds That Link Document Call: 9959401233.

PEOPLE CARE

OLD AGE HOME

ఆరోగ్య ఓల్డ్ ఏజ్ హోమ్ & పేషెంట్ కేర్, డీలక్స్ & షేరింగ్ రూమ్స్ (టి.వి & వైఫై). ఫ్రీ యోగా క్లాసెస్ & మెడిటేషన్ క్లాసెస్ వాకర్స్‌కి బొటానికల్ గార్డెన్స్ వరకు రవాణా సౌకర్యం. 24/7 నర్సింగ్, పర్సనల్ కేర్ & డాక్టర్ కేర్, జనరేటర్, సిసిటివి సౌకర్యం. ఫోన్: 7780375667

వినాయక ఓల్డేజ్‌హోం వృద్ధులకు, మంచానపడ్డ వారికి 24 గం॥లు వైద్య సౌకర్యం & అన్ని వసతులతో వనస్థలిపురంలో నడుపబడుచున్నది. 9121019341/ 9848688824.

డా॥ యమ్.యస్. ఆర్ ఓల్డేజ్‌హోం వృద్ధాప్యం, పక్షవాతం, మంచాన ఉన్నవారికి 24 గం॥ డాక్టర్‌చే మెడికల్, నర్సింగ్ ఆయాసేవలు శివంరోడ్ Ph: 9246399662

రామకృష్ణ హోంకేర్ సర్వీస్ (TS & AP No.1) 24 గం॥ వృద్ధులకు, పేషెంట్ల సేవకు బేబీకేర్, ఇంటి/వంటపనికి, పని మనుషులను మీ ఇంటికి పంపబడును. ✆ 9515119430/ 9705297788

రాజేశ్వరి వృద్ధాశ్రమం: సొంత భవనము - ప్రేమ, పోషకాహారం వైద్యం - మంచానపడ్డ వారికి ప్రత్యేక రూమ్స్ - శాతవాహన నగర్, L.B.నగర్, ✆ 6309168518/ 8125435413.

శ్రీమల్లిఖార్జున వృద్ధాశ్రమం చైతన్యపురి, DSNR: వృద్ధావ్యం, దీర్ఘకాలిక వ్యాధులతో గల వారికి 24 గం॥ ఆయా, అటెండర్, డాక్టర్ సదుపాయం. స్పెషల్ రూమ్స్ కలవు. ✆ 9347604726

ఎస్ఆర్ ఓల్డేజ్ హోం వృద్ధుల బెడ్ రిడెన్ మెంటల్లీచాలెంజ్డ్ వారికి సేవలు లిఫ్ట్ సౌకర్యం మా వద్ద 24/7 డాక్టర్ ఫిజియోథెరపి నర్సు ఆయా సేవలు కలవు. మల్కాజ్‌గిరి Hyd. ✆ 9959624593.

ప్రేరణ ఓల్డేజ్‌హోం & హాంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచానపడ్డ వారికి 24 గం॥ మీ ఇంటివద్దనే సేవ చేయుటకు ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపిస్తాం. ✆ 9848432559, 9989052667.

హర్ష ఓల్డ్‌ఏజ్ హోమ్ వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానున్న వారికి ఆయా, నర్సు, డాక్టర్ ఫిజియోథెరపీ సేవలు. మరియు రుచికరమైన భోజనం. వనస్థలిపురం ✆ 9346569584.

గాయత్రి హోంకేర్ సర్వీస్: No.1, 24 గం॥ వృద్ధులకు, పేషెంట్ల సేవకు బేబీకేర్, ఇంటి/వంట పనికి, పనిమనుషులను మీ ఇంటికి పంపబడును. ✆ 9133905588, 9133525588.

రామకృష్ణ హోంకేర్ సర్వీస్: No.1, 24 గం॥ వృద్ధులకు, పేషెంట్ల సేవకు, బేబీకేర్, ఇంటి/ వంటపనికి, పనిమనుషులను మీ ఇంటికి పంపబడును. ✆ 9642741122, 9515106670.

త్రివేణి హోంకేర్ వృద్ధులను/ పేషెంట్స్‌ని/ పిల్లల్ని చూసుకోవడానికి, వంట, ఇంటి పనికి వర్కర్స్‌ని మీ ఇంటికే పంపబడును. నాగోల్, Hyd. ✆ 9160900023/ 9160900024.

సాయి చైతన్య ఓల్డేజ్‌హోమ్, వృద్ధులు, మంచాన ఉన్నవారికి భోజనం, వసతి & ఆయా, డాక్టర్, నర్సింగ్ సేవలు కలవు. మీ ఇంటి వద్దకు అటెండర్స్‌ని పంపగలం. మల్‌కాజ్‌గిరి. ✆ 9440365944.

సంపూర్ణ ఎల్డర్స్ హోమ్. వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గంటలు నర్సులు, ఆయాలతో హోంనర్సింగ్. నేరేడ్‌మెట్ X రోడ్స్. సంప్రదించండి, శర్మ: 7901456214.

శ్రీసాయి ఓల్డేజ్ హోం 24/7 డాక్టర్స్‌తో ఫ్రీ బ్రేక్‌ఫాస్ట్, న్యూరో, సైకో, మెంటల్లీ ఛాలెంజ్‌డ్, పోస్ట్ ఆప॥ కేర్, ఫ్రీ ఫైవర్స్, యూరో బ్యాగ్స్, మెడిసిన్స్, నర్సింగ్, రిహాబి॥, రుచి॥ భోజనం, ప్రశాంత వాతావరణం తార్నాకాలో ✆ 9515383437.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

వాస్తు జ్యోతిష్య సాముద్రికములకు సంబంధించి గత 30 సం॥లుగా ఎంతో మంది ప్రముఖులకు చెప్పిన పండిత్ JVR రాజు వద్యకాలనీ నల్లకుంట. Ph: 9849995282.

REAL ESTATE

Farm Lands @ Nedanur, Sri Sailam H/W, Shankarpally & Villas for Sale. In Kolluru, Velimala & Deluxe Flats @ Manikonda. ✆ 9866549820.

111 GO Lands/ Plots. Buy/ Sale/ Development Direct Party Owners or Developers. Contact: 9371279999.

Visakhapatnam City: In & Around for Buying & Selling of Plots/ Flats / Individual Houses & House Sites.... ✆ 7569397533/ 7842473219.

Consult 35 years expert before you buy. Avoid wrong properties, Litigation/ Technical issues. ✆ 9394033140.

Independent Houses & Open Plots for Sale at Isnapur HMDA Approved Layout Cell No. 9849049842, 8464899922.

Old Flats, Independent Houses, Open Plots Available at Saroornagar, Attapur, HUDA Complex, Balapur. Cont✆ 7731082637

Hyderabad & Surroundings Villa/Indp. House/Flats. Ready To Move Properties. Sale/Purchase: All Kinds Of Properties in Your Comfortable Price. PR Gruha's. ✆ 7287987664, 7675828975

ఇబ్రహింపట్నం జనహర్షలో ప్లాట్స్ కొనబడును only purchase. ✆ 8977826266, 8985732767.

ఇబ్రహింపట్నం, జనహర్షలో (only కొనబడును) కోహెడ, జనచైతన్య, భవాని నగర్, AL నగర్‌లో కొనబడును. Ph: 9849223952, 9392616173.

జనహర్ష డ్రీమ్‌సిటీ - II & I ఇబ్రహీంపట్నం రాయపోల్ పొల్కంపల్లి నాగన్‌పల్లి బండరావిరాలలో ప్లాట్లు కొనబడును. సంప్ర॥ ✆ 9908567667.

సౌత్ ఇండియన్ రియల్ ఎస్టేట్ చరిత్రలో మొదటిసారి Real Investors Club మెంబర్ షిప్ రూ.1999 ద్వారా అద్భుతమైన బహుమతులు కారు, బంగారం, సిల్వర్, బైక్, టీవీ, AC, I Phone, ల్యాప్ టాప్ Life Long ఉచితంగా పొందే అవకాశం✆ 9491604444

DILSUKHNAGAR

DSNR Kothapet Alkapuri Near Saibaba Temple, 2BHK Flat, 1000Sft, Ground Floor, N/F, Woodwork, Enterior & Italian Marble Flooring, A/C's & Beds. Ph: 9866145740, 9346572731.

Dilsukhnagar Singreni Colony, 2BHK Newly Constructed Flat 1000 Sft (Approx) W/F with all amenities ✆ 9949202222.

Saidabad, Laxminagar Colony, 3BHK Flat, 1750 Sft. Good Interior, Car Parking, All facilities. Rs. 1 Cr. (Neg) ✆ 9000911185.

Dilsukhnagar, beside Noble College, ready to occupy, 3BHK & 2BHK ultra Dlx Flats for sale. Eternal Group. Ph: 9246335145, 8639726918.

హైటెక్ సిటీలో ప్రముఖ MNC కంపెనీల నందు పనిచేయుటకు 2 డోస్‌ల వ్యాక్సినేషన్ పూర్తయిన అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. ✆ 7893088470, 9100917527, 9581942319.

డ్రైవరు కావలెను. ఆటోమేటిక్ కార్లు నడుపుటకు అనుభవం కల్గినవారు కావలెను. ECIL లో నివసించే వారికి ప్రాధాన్యత. ✆ 9177777200, 9100119412.

Kompally 407 వాహన డ్రైవర్లు కావలెను. డ్రైవర్ బ్యాడ్జ్ అవసరం, మంచి జీతం + బత్తా + OT. Ct: 9533316622, 7013963488.

యోషిత హౌసింగ్ & ఇన్‌ఫ్రా డెవలపర్స్ @ మియాపూర్ Hyd లో అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. మంచి జీతం కలదు. ✆ 8179466415.

ACCOUNTING

Req. Accountant Exp in Tally, MS Office. Q: MBA/ any Graduate- 3Yrs Exp. (M). Hyderabad Tower Industries P.Ltd Ph: 9866016899

Accountant M/F with 3-5 Yrs Exp. Knowledge in Tally, GST Capable of Finalizing the Accounts. Sal: 10K-12K. ✆ 9059210705.

Learn GST, IT Returns, PF, ESI, Business Accounts, Excel, TDS, TCS, Payroll, Tallyprime in Online Classes. 9292959527.

Wanted Immediately B.Com/ M.com./ CA-Inter/ CWA-Inter, With/ Without Experience for an Auditors and their Clients office. Who are willing to Secure their future & to work for min.. of 2-3 Yrs with increments, are required to send their resumes to: mrkreddyca.hrd@gmail.com.

Required Accounts Assistant B.Com 1-2 Yrs Exp at Srinagar Colony, send your Resume with Photo manjuinfrajobs@gmail.com

Urgently Required Accountant & Store Incharge with 2-3 Years Exp for a Chemicals Authorized Distributor Forward Resume: srikanth.kujala@crystalscientifics.com

Wanted Accountant with 1-2 Yrs Experience in Tally. Contact Ph: 9246582877, 9985316367, tabeazyacc@gmail.com.

ARCHITECTS/ INTERIOR DESIGNERS

Looking for Jr architect or diploma with 3ds max knowledge for interior design firm in tarnaka. ✆ 9347006060

BPO/ CALL CENTER

Wanted Female Telecallers for Car Loans salary 15K+ incentives Languages English, Kanada, Tamil. ✆ 7013097622.

Need Female Telecallers for Loans Process for Pvt.Ltd Co@AMEERPET & SR.NAGAR. @9K-20K+Inc ✆ 7731000010, 9705005337

MEDICAL

Wanted Medical Representives for TS+ AP. 1 to 2 Yrs Exp Preferred. Franchise Available. Veliks Pharmaceuticals. Ph: 9618793569.

S.L.Diagnostics Nallakunta Reuire: Security Guards, Drivers, Front office, Admn/Accts Executives With Computer/ Good Communication skills with 3-5 yrs Exp. ✆ 7036333781

Wanted Process Executives for Online Pharmacy at Manikonda. Qly inter and above Good Salary+Incentives. ✆ 8008

ఈనాడు పెళ్లిపందిరి

అనువైన సంబంధాల ఎంపికలో మీ ఆత్మీయ బంధువు

వధువు కావలెను

బ్రాహ్మణ, 28Y, 5'10", గోత్రం ఆత్రేయస/ నియోగి. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న, అందమైన అబ్బాయికి బ్రాహ్మణ అందమైన అమ్మాయి కావలెను. సంప్రా॥ ఫ్లాట్ నెం. 14, కృష్ణానగర్ కాలనీ, సికింద్రాబాద్. పిన్: 500003 ✆ 040-27840564, 8179979892 (A)

బ్రాహ్మణ, శ్రీవైష్ణవ/ 50/BE, MBA/ HR కన్సల్టెంట్ MNC, Hyd, 9L/PA సొంత ఇల్లు తగిన వధువు కావలెను. ✆ 9581599099, 9703979604 (A)

కమ్మ / 55 సం॥/ 2nd మ్యారేజ్ మంచి ఆస్తిగల వరుడుకు 1st లేదా 2nd మ్యారేజ్ వధువు కావలెను. ✆ 94947 95377 (B)

కమ్మ, 29, 5'9", B.Tech, MS, SWE, Amazon (USA) 240K P/A వరునికి సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను. ✆ 9618483383 (A)

కమ్మ/ U/M 38/6' బిజినెస్, వెల్‌సెటిల్డ్ అబ్బాయికి OC/BC 32 సం॥లోపు వధువు కావలెను. (కట్నం ముఖ్యం కాదు) నో బ్రోకర్స్ ✆ 9912343860, 9849662899 (A)

కమ్మ/ M.Tech/ C.Govt. Asst. డైరెక్టర్ (IESOI)/ ఇంజినీరింగ్ Dept/ 85,000/- PM/ 6' ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ✆ 6309319756 (A)

కాపు: 28/5'10" MBBS, MD, జనరల్ మెడిసిన్, DM న్యూరాలజీ గల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9949753760 (A)

కాపు/ 37Y/ 5'9"/ B.Tech, SW Job/ 20L PA కోటానుకోట్లకు అధిపతియైన హ్యాండ్‌సమ్ అబ్బాయికి చదువుకున్న (బీద) అందమైన కాపు, రెడ్డి, చౌదరి, వెలమలకి చెందిన అమ్మాయి కావలెను. కట్నం పట్టింపులేదు. సం॥ ✆ 9989849458 (A)

పద్మశాలి, 71/ 5'7" పెన్షనర్ 60 వేలు P/M వరునికి తగిన వధువు కావలెను. Direct: 7799325074 (A)

పద్మశాలి/ M.Tech, NIT/ C.Govt. డిప్యూటీ మేనేజర్ (DGM)/ రైల్వే/ 16 Lakhs PA/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 9908209244 (A)

SC హిందు మాల. M.Tech/ C.Govt. లోకో పైలట్ (రైల్వేస్)/ 70,000/- PM/ 6' ఎత్తు/ 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ✆ 9618007652 (A)

విశ్వబ్రాహ్మణ 29, 5'10", B.Tech, MS, SWE, MNC, 18 Lacs P/A వరునికి సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను. ✆ 6309630353 (A)

వైశ్య, 31, 5'10", B.Tech, బిట్స్ పిలానీ SWE, MNC, 63 Lacs P/A వెల్‌సెటిల్డ్ వరునికి సాంప్రదాయ కుటుంబపు వధువు కావలెను. ✆ 9866158793 (A)

రాజులు: బ్యాంక్‌లో ఉద్యోగం, 46 సం॥, 2వ పెళ్ళి సొంత ఇల్లు వరుడికి సంప్రదాయం కల్గిన కుల ప్రసక్తి లేని వధువు కావలెను. ✆ 95734 28169 (B)

యాదవ/ M.Tech/ C.Govt. సైంటిఫిక్ Asst./ మెట్రోలాజికల్ Dept/ 55,000/- PM/ 5'11" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ✆ 9963410191 (A)

రజక: కట్నప్రసక్తిలేదు/ M.Sc/ Govt. గ్రేడ్- II ఆఫీసర్/ లేబర్ Dept/ 55,000/- PM/ 6' ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ✆ 9618008271 (A)

గమనిక

పెళ్ళిపందిరి ప్రకటనలకు ప్రతిస్పందించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాల కోసం డబ్బు డిపాజిట్ చేయడం/ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. "భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునే ముందు ఆరోగ్యపరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యాదవ/ CA/ అకౌంటెంట్/ 80,000/- PM/ 5'10" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తిలేదు. ✆ 7842467851, 7075953400 (A)

కులపట్టింపులేదు, 5'11", 2 లక్షలు PM, Fair వరుడికి 1st or 2nd మ్యాచ్ వధువు కావలెను. SC అయినా, పిల్లలు ఉన్నా OK. Ph: 9494731201, 7569712461 (A)

★ ★

రెడ్డి, 2వ వివాహం, డైవర్స్, 5'9" ప్రైవేట్ జాబ్, జీతం 30 వేలు నెలకు అందమైన కుల ప్రసక్తిలేని వరునకు అందమైన తగిన వధువు కావలెను. వాట్సప్: 9951456753 నో బ్రోకర్స్ (A)

CNB రెడ్డి, విజేపర 49/5'10"/ Govt. జాబ్, 90,000/- PM & రెడ్ మ్యారేజ్ 40/5'6"/ B.Com, 35,000/- PM. వరులకు వధువు కావలెను. ✆ 9885144375 (అర్జెంట్) (A)

మాదిగ, 29/5'9" B.Tech, IIT, SWE, 20L P/A, Job TCS వెల్‌సెటిల్డ్ in Hyd వరుడికి వధువు కావలెను. ✆ 6281925716 (A)

44 Yrs, 5'7", డైవర్స్, గౌడ, BE, ప్రైవేట్ కంపెనీలో మేనేజర్, వరునకు పిల్లలులేని (కులపట్టింపులేదు) OC/BC కుటుంబపు వధువు కావలెను. Ph: 6309608785, 8919959791 (A)

రెడ్డి / మోటాటి / MBA / Job / 15 ఎ॥ మాగాణి భూమికి ఏకైక వారసుడు 30 సం॥/నో డౌరి/నేరుగా సంప్రా॥ 9908828563.

38Y, Physically challenged Looking for Bride. Caste no bar. Late Marriage Widow/ Divorced. 10L/PA. Ph: 8639007925 (A)

మున్నూరుకాపు, 38Y/ 5'10"/ B.Com/ బిజినెస్/ హైదరాబాద్‌లో 5 Cr ప్రాపర్టీ గల వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. ✆ 9849367216, 8885176089 (A)

ముదిరాజ్ 30/5'9" B.Tech, IIT (HPCL), Govt. Job. 20L P/A వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. ✆ 7702195227 నో బ్రోకర్స్ (A)

(బైస్) గంగపుత్ర 29/5'9" B.Tech Govt. Job (DRDO) 12L P/A రెండు సొంత ఇండ్లు, Hyd లో వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. ✆ 6301621607 (A)

★ ★ ★

కమ్మ 33 5'10" MBBS, MD (పీడియాట్రిక్స్) 30 L p.a. సంపన్న కుటుంబ వరునకు కట్నప్రసక్తి లేని వధువు కావలెను. ✆ 63034 33873 (I)

వరుడు కావలెను

బ్రాహ్మణ, 33Y/ 5'4" శ్రీవాత్సస గోత్రం/ డిగ్రీ/ Pvt. జాబ్/ రిక్రూట్‌మెంట్/ ఎసీ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ/ Pvt. Govt. జాబ్ & పురోహితం అయినా OK. ✆ 9959725419 (A)

బ్రాహ్మణ, 43/5'4" ఇంటర్/ Govt. జాబ్/ జీతం: 45,000/- సొంత ఇల్లు/ Any Caste also OK/ 2nd మ్యారేజ్ also OK. వరుడు కావలెను. ✆ 7207552927 (A)

బ్రాహ్మణ/ 32/5'3"/ ఇంటర్ ★ 36/5'3"/ B.Com ★ 40/5'2"/ ఇంటర్. కట్నాలు ఇచ్చుకోలేని వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్. వాట్సప్: 7207378467 (A)

బ్రాహ్మణ/ 25/5'2" ఇంటర్ ★ 28/5'3" ఇంటర్ 31/5'2" ఇంటర్ ★ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్ పురోహితం అయినా OK. Ph: 9848779312 (A)

బ్రాహ్మణ/ 32/5'3" ఇంటర్/ Pvt. జాబ్. అందమైన వధువుకు తగిన జాబ్/ బిజినెస్ వరుడు కావలెను. సంప్ర ✆ 9030056547, 9676812525 (A)

బ్రాహ్మణ, 25/5'4" డిగ్రీ/ 1st మ్యారేజ్/ No జాబ్/ సొంత ఇల్లు/ ప్రాపర్టీస్ వధువుకు 2nd Match also OK. పురోహితం అయినా OK. వరుడు కావలెను. ✆ 8712287843 (A)

కమ్మ, కులపట్టింపులేదు/ 47/5'4" పెయిర్/ MA/ B.Ed/ Govt. జాబ్/ 80K (PM)/ 1 పాప మ్యారేజ్/ 2 ఇల్ల వధువుకు వరుడు కావలెను. (ఇల్లరికం OK) ✆ 7893689763 (A)

Kamma/ 46/ 5'3"/ Railway Accounts Officer/ M.Com/ Widow/ No Children/ 17 Acres kala Vadhuvuki Varudu Kavalenu. Ph: 9652628783 (A)

కమ్మ/ B.Tech/ C.Govt. బ్యాంక్ PO (ఆంధ్రా బ్యాంక్)/ 55,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 7288048678 (A)

కమ్మ/ 46/ 5'3"/ కులపట్టింపులేదు/ విడో Gold & Jewelles బిజినెస్, సొంత ఇల్లు కలిగిన వధువుకు తగిన వెల్ సెటిల్డ్ వరుడు కావలెను. ✆ 9391933783 (A)

కమ్మ: 26Y/ 5.6/ V.Fair/ B.Tech (CSE), MS (USA)/ S/W in USA/ H1-B/ 110 K $ P/A/ 5 Cr Property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 83097 63574. (D)

రెడ్డి/ ఏకైక కుమార్తె/ B.Tech/ Govt. SI (Prohibition)/ 50,000/- PM/ 5'3" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 8790689274 (A)

రెడ్డి, ఏడే, 36 సం॥ పెద్ద స్థిరాస్తి కలిగి పిల్లలులేని ఒంటరి వధువుకు అర్జెంటుగా వరుడు కావలెను. (ఆస్తి కుల వయసు పట్టింపులేదు) ఫొటోస్ WhatsApp: 7207516654 (A)

రెడ్డి: 25Y/ 5.5/ V.Fair/ B.Tech (IT), MS (USA), S/W in USA/ H1-B Visa/ 100 K $ P/A/ 6 Cr Property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 93461 24845. (D)

కాపు, కులపట్టింపులేదు/ 55/ 5'5" పెయిర్/ C.Govt. జాబ్/ 85K (PM), నో చిల్లర్స్/ ఫ్యామిలీ వెల్‌సెటిల్డ్/ సొంత ప్రాపర్టీకు వరుడు కావలెను. (ఇల్లరికం OK) ✆ 8897587959 (A)

కాపు, 22, 5'6", B.Tech, SWE, CTS, 35,000/- PM, సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9393891760 (A)

పద్మశాలి/ B.Tech/ Govt. Asst. (UCO బ్యాంక్)/ 55,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 7288048678 (A)

మాల 25/5'4", B.Tech, IIT, సెంట్రల్ Govt. జాబ్, 1 Lac P/M అందమైన వధువుకి వరుడు కావలెను. No Brokers. ✆ 9390788452, 9493285326 (A)

మాల హిందూ/ M.Pharma/ 33/ Fair & Good Looking/ Pvt. Empl. 7 Lac PA గల వధువుకి తగిన వరుడు కావలెను. ✆ 9849574947, 9176066368 (A)

గౌడ/ B.Tech/ C.Govt. Jr. Asst. (రెవెన్యూ Dept)/ 30,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9908209244 (A)

గౌడ/ B.Tech/ Govt. Jr. Asst. (R&B Dept)/ 28,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9052296834 (A)

గౌడ: MBA/ Govt. అకౌంటెంట్ ఆఫీసర్/ ఎలక్ట్రికల్ Dept/ 60,000/- PM/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9908222406 (A)

విశ్వబ్రాహ్మణ/ B.Tech/ Govt. Jr Asst. (పంచాయతీరాజ్ Dept)/ 28,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 8886512010 (A)

36Y ఇద్దరు ఆడపిల్లలు కల్గిన ఆర్యవైశ్య యువతికి వరుడు కావలెను. స్థిరకలిగిన వారైనను లేదా ఉపాధి కావాల్సిన ఏర్పరచగలము. ఇల్లరికమైన సమ్మతమే. ✆ 94909 60237 (B)

రెండోపెళ్లి/ కులపట్టింపులేదు/ 56Y/ 5'2"/ Govt./ 80 వేలు/ ఒక కోటి & 47Y/ 5'1"/ Govt./ 50 వేలు/ ఒక కోటి & 33Y/ 5'4"/ 35 లక్షలు/ "మాసేవ" ✆ 9291503949 (A)

కులపట్టింపులేదు/ డైవర్స్/ 41/ Dept of Markfed/ 1L PM/ ఓన్ హౌస్ & కమర్షియల్ బిల్డింగ్/ కోట్ల ప్రాపర్టీస్ గల వధువుకు వరుడు కావలెను. ✆ 9652496881 (A)

Yadava 28/5'4" M.Pharm/ Hyd ★ 24/5'5" B.Tech/ HCL/ Sirisila/ 9440759945 ★ 28/5'5" B.Tech/ MBA/ 5 Cr./ Guntur ★ 24/5'5", B.Tech/ 10 Cr. Gudivada ★ 25/ 5'2" B.Tech/ MS/ 10 Cr./ Nellore 9440831748 (A)

అర్యవైశ్య/ 24/5'3" ఇంటర్ ★ 27/5'3"/ ఇంటర్ ★ 30/5'3"/ B.Sc కట్నాలు ఇచ్చుకోలేని వధువులకు వరులు కావలెను. బిజినెస్ అయినా OK. వాట్సప్: 6281094625 (A)

రజక/ B.Tech/ Govt. Asst. ఇంజినీర్ (R&B Dept)/ 55,000/- PM/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 8897389698 (A)

కుమ్మరి/ B.Tech/ C.Govt. బ్యాంక్ PO (సిండికేట్ బ్యాంక్)/ 30,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9989450693 (A)

వాల్మీకి బోయ: B.Tech/ Govt. AEE పంచాయతీరాజ్ Dept/ 45,000/- PM/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. ✆ 8297439565 (A)

2వ పెళ్ళి: 52Y Govt VRS 60,000/- P.M సొంత ఇల్లు గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. ✆ 8340059430. (A)

★ ★

రెడ్డి, 29, 5'5", IIT, SWE, 25 లక్షలు PA గల అందమైన వధువుకు USA, UK, Ind లో తగిన అందమైన వరుడు కావలెను. (SWE) ✆ 9966621170 (A)

మున్నూరుకాపు: M.Tech (సివిల్)/ Govt. AE (ఇరిగేషన్ Dept)/ 60,000/- PM/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9912280929 (A)

★ ★ ★

బ్రాహ్మిన్స్ వధువు Caste No Bar, 26Y, 5'4", MBBS, MD, డాక్టర్ వెల్‌సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9246960888 (A)

కమ్మ / 25/ 5'4" B.Tech Job (Hyd) సంప్రదాయ కుటుంబానికి చెందిన అందమైన వధువుకు తగిన వరుడు వెంటనే కావలెను. ✆ 75695 75733 (B)

రెడ్డి వధువు 28Y, 5'7", MBBS, MD డాక్టర్ (DM), వెల్ సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 7207930999 (A)

రెడ్డి వధువు 24Y, 5'9", B.Tech, Diamond Graduate కోర్సు Own బిజినెస్ 50 Crores ప్రాపర్టీ వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9030315599 (A)

వివాహ వేదిక

25 సం॥లు అనుభవం కల్గిన బ్రాహ్మణ వివాహ వేదిక శ్రీ సత్యసాయి వివాహ వేదిక, సంప్ర: 9849414098/ 040-66317515, satyasaivivahavedika.com (A)

బ్రాహ్మణ వధువు, వరుల సంబంధాలకై సంప్రదించండి. S.N.శర్మ, Hyd. ✆ 9248600342, 8019207503. brahmininformationmatri@gmail.com (A)

ఒన్లీ కమ్మచౌదరి: (20 వేల ప్రొఫైల్స్) డాక్టర్స్, సాఫ్ట్‌వేర్స్, బిజినెస్ హైరిచర్స్ & అల్ 1వ, 2వ, దేశ, విదేశీ సంబంధాలు ఫాస్ట్‌గా కుదుర్చబడును. ✆ 9959305599 (A)

★ ★

కాపు, బలిజ, మున్నూరుకాపు, ఇంజినీర్స్, డాక్టర్స్ సివిల్స్, IIM, IIT, బిట్స్, బిజినెస్, హై ప్రొఫైల్స్ ప్రత్యేక శ్రద్ధతో చూడబడును. Since: 21 Yrs. శ్రీ ప్రియదర్శిని మ్యాట్రిమోని ✆ 9346344474 (A)

పద్మశాలి పెళ్ళి సంబంధాలకై సంప్రా॥ Verified ప్రొఫైల్స్ & నమ్మకమైన సంస్థ. ★ Sanjay ✆ 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd (A)

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IES, IFS, IRS, IRTS, గ్రూప్స్, USA, IIT, IIM, PG. డాక్టర్స్, బ్యాంక్ PO, AEE సం॥లకై డా.బీమ్‌రావ్ మ్యాట్రిమోని. ✆ 9966621170 (A)

మాల, మాదిగ IAS, IPS, IRS, IRTS, IES, గ్రూప్ I, II, బ్యాంక్ PO, USA, UK, SWE, B.Tech (IIT), MBA, IIM, Govt. Officers ✆ 7396915712 (A)

మాదిగ మాల పెళ్ళి సంబంధాలకై సంప్రా॥ Verified ప్రొఫైల్స్ & నమ్మకమైన సంస్థ. ★ Nikhil ✆ 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd (A)

P.Supriyareddy, Rich Reddy Boys & Girls, Indian & Abroad as SWE/ Docs/ Govt. Emp. Cont: Munna Computers, Sagar Society, Sri Nagar Colony, Hyd-73. ✆ 040-23544820, 23545762. e-mail: palletisupriyareddy@gmail.com (A)

శ్రీ సాయి మహాలక్ష్మీ మ్యారేజ్ లింక్స్: అన్ని కులముల వారికి వివాహ సంబంధములు చూడబడును. సంప్ర: ✆ 93926 58058, 91107 05210 (B)

కేవలం యాదవ/ కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజాయాదవ్ www.gokulmarriage.com Hyd: 9440831748, Gunt: 9440759945, VSP: 9441735157 (A)

WhatsApp Photo & Biodata to 9293806639, We send suitable Matches. Download Pellisandadi App. (A)

కులపట్టింపు లేనివారికి, అన్నికులాల/ 1వ/2వ/ లేట్/ విధో/విడోయర్స్/ సెన్షనర్స్ వ: 22-70 సం॥. స్త్రీలకు... ప్రీ, పురుషులకు సర్వీస్ ఛార్జ్ ఓన్లీ. ✆ 7673923785 (A)

స్పెషల్లీ డాక్టర్స్: (5 వేల ప్రొఫైల్స్) MBBS, MD, MS, DM, MCH, MDS & డాక్టర్ మాత్రమే. 1వ, 2వ, లేటు దేశ, విదేశీ సంబంధాలు అన్ని కులములకు కుదుర్చబడును. ✆ 9866411588 (A)

డాక్టర్స్: డాక్టర్స్ All Caste. MBBS/ MD/ DM/ MCH/ BDS & All మెడికల్స్. ఇండియా & అబ్రాడ్ సంబంధాలు కలవు. సంప్ర: 9966808059 (A)

★ ★

ఓన్లీ మున్నూరుకాపు మ్యారేజ్ బ్యూరో, కరీంనగర్. డాక్టర్స్/ ఇంజినీర్స్/ NRI/ Govt. మీరు కోరిన పెళ్ళి సంబంధాలకు సంప్రా॥ క్రమరూంబ M.B. ✆ 99484 83542 (F)

గౌడ్ మ్యారేజ్‌బ్యూరో (ఓన్లీ గౌడ్స్) ఇంజినీర్స్/ డాక్టర్స్/ NRI/ బిజినెస్ Govt/ Pvt. పెళ్ళి సం॥లకై. ✆ 9440454842. www.goudmarriage.com (A)

గంగపుత్రుల పెళ్లిసంబంధాలకై బెస్ట్ గూండ్ల అగ్నికుల క్షత్రియ, వాడబలిజ, జాలరి & ఇతరత్రా. శ్రీగంగాభవాని గంగపుత్రుల వివాహ పరిచయాలు, అంబర్‌పేట్, Hyd. ✆ 9000541008 (A)

వెల్సుల బిక్షపతి సారథ్యంలో కాపు, రెడ్డి, బలిజ, నాయుడు, తెలగ, మున్నూరుకాపు, ఇండియా/ అబ్రాడ్స్ కలాంతర వివాహములు మా ప్రత్యేకత. ✆ 9849027778, 9396617778 (A)

"శుభమస్తు" మ్యారేజ్‌బ్యూరో TM Estd 1995 గౌడ, ఈడిగ, శెట్టిబలిజ 1st/2nd దేశ/విదేశీ సంబంధాలకై సం॥ లింగాల కాంప్లెక్స్ DSNR, Hyd. Late. S.శారదాగౌడ్ వ్యవస్థాపకులు. S.రాములుగౌడ్- 8790690309. (A)

★ ★ ★

రెడ్డి కులస్తులకు పెళ్ళి సంబంధాలు చూడబడే ఏకైక సంస్థ మొదటి, రెండవ, లేటు మ్యారేజ్, Dr. ఇంజినీరింగ్, గవర్నమెంట్ సంబంధాలు కలవు. సంప్ర: 8125831394 (A)

V.R.Reddy Marriage Bureau. Local & USA Matches, 20 Yrs Experience. Cont ✆ 9581725589, Send Resume ramana.narsingi@gmail.com (A)

వైశ్యుల వివాహ సంబంధాలకు మాత్రమే "కళ్యాణమస్తు" ప్లాట్: 363, షిరిడీ హిల్స్, జగద్గిరిగుట్ట, Hyd. సంప్ర: బాదం ఉమాశంకర్ ✆ 9849134206 (WhatsApp) (A)

భార్యలను కోల్పోయిన భర్తలకు/ భర్తలను కోల్పోయిన భార్యలకు సంబంధాలు చూడబడును. వైశ్య/ బ్రాహ్మిన్స్/ రిజిస్ట్రర్ ఎంప్లాయీస్‌కి సంబంధాలు చూడబడును. ✆ 7801046814 (A)

'పెళ్ళిపందిరి' ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురింపబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.

ఇంటికి వెళ్లాలా.. వద్దా..?

- ఒమిక్రాన్ ముప్పు దేశాల నుంచి వచ్చేవారికి సంశయం
- జాగ్రత్తలు అవసరమంటున్న వైద్యులు

ఈనాడు, హైదరాబాద్: దక్షిణాఫ్రికా నుంచి నగరానికి వచ్చిన ఓ యువకుడికి విమానాశ్రయంలో ఆర్టీపీసీఆర్ పరీక్ష నిర్వహించారు. నెగెటివ్ వచ్చింది. అయినా ఇంటికి వెళ్లేందుకు ఆయన ఇష్టపడలేదు. అది పల్లెటూరు కావడం.. ఇంట్లో పెద్దవాళ్లు ఉండటం వల్ల కుటుంబానికి ఎక్కడ ఇబ్బంది అవుతుందనే ఉద్దేశంతో నగరంలోనే ఓ స్నేహితుడి వద్ద ఉన్నాడు. వారం తర్వాత మళ్లీ ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకుని నెగెటివ్ రావడంతో ఆ రెండు నివేదికలు పట్టుకొని సొంతూరుకు వెళ్లాడు.. .ఒమిక్రాన్ వేరియంట్ ముప్పు నేపథ్యంలో విదేశాల నుంచి వచ్చే వారు వెంటనే సొంతూరు/ఇళ్లకు వెళ్లేందుకు వెనకాడుతున్నారు. నగరాల్లో ఉంటున్న వారికి ఈ ఇబ్బంది పెద్దగా లేకపోయినా.. ఊళ్లకు వెళ్లే వారు ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. ఎయిర్‌పోర్టులో నెగెటివ్ రిపోర్టు వచ్చినా.. వెంటనే ఇంటికి వెళ్లేందుకు వెనుకడుగు వేస్తున్నారు. గ్రామాలలో ఇబ్బందులతోపాటు ఇంట్లో పెద్దలు, పిల్లలు గురించి వారు ఆలోచిస్తున్నారు. రెండు, మూడు రోజులపాటు సొంతంగా క్వారంటైన్‌లో ఉంటున్నారు. కొందరు ఇళ్లల్లోనే ప్రత్యేక గదిలో కొన్ని రోజులపాటు గడుపుతున్నారు. మరికొందరు బయట హోటళ్లలో గది అద్దెకు తీసుకొంటున్నారు. నాలుగైదు రోజుల తర్వాత మళ్లీ ఆర్టీపీసీఆర్ పరీక్ష చేసుకొని నెగెటివ్ వచ్చిన తర్వాతే ఇతర కుటుంబసభ్యులతో కలుస్తున్నారు. ఇంటికి వెళ్లినా.. కొన్నిరోజులపాటు కుటుంబసభ్యులకు దూరంగా ఉంటేనే మంచిదని.. ఒకవేళ ఆలస్యంగా లక్షణాలు బయట పడితే ఇతరులకు సోకకుండా చూసుకోవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు.

నెగెటివ్ వచ్చినా అప్రమత్తత అవసరం

– డాక్టర్ ఎంవీ రావు, సీనియర్ ఫిజీషియన్

సాధారణంగా విదేశాలు, ఒమిక్రాన్ ముప్పు ఉన్న దేశాల నుంచి వచ్చే వారికి విమానం ఎక్కేటప్పుడు, దిగిన తర్వాత ఆర్టీపీసీఆర్ టెస్టులు చేస్తున్నారు. ఇందులో నెగెటివ్ వచ్చిన వారిని ఇళ్లకు పంపుతున్నారు. కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అయితే, ఆర్టీపీసీఆర్ చేసినా.. 30-33 శాతం మందిలో కరోనా ఉన్నా నెగెటివ్ రావచ్చు. విదేశాల నుంచి వచ్చిన వారు లక్షణాలు లేకున్నా 10-14 రోజుల వరకు అప్రమత్తంగా ఉండాలి. ఆ సమయంలో ఇతరులకు దూరం పాటించాలి.

సింగరేణి సమ్మె నష్టం రూ.120 కోట్లపైనే!

ఈనాడు, హైదరాబాద్: కార్మికుల మూడు రోజుల సమ్మెతో సుమారు నాలుగు లక్షల టన్నులకుపైగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోవడంతో సింగరేణి సంస్థ రూ.120 కోట్లకుపైగా రాబడిని కోల్పోయింది. తెలంగాణలో నాలుగు బొగ్గు గనులను కేంద్రం వేలం జాబితాలో పెట్టినందుకు నిరసనగా కార్మికులు ఈ నెల 9 నుంచి 11 వరకు సమ్మె చేశారు. సమ్మెతో ఆందోళన తీవ్రతను కేంద్రం దృష్టికి తీసుకెళ్లగలిగామని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. ఉత్పత్తి లక్ష్య సాధనలో గత రెండేళ్ల(2019-21)లో సంస్థ పనితీరు నిరాశాజనకంగానే ఉంది. గతేడాది కరోనా, లాక్‌డౌన్‌ల కారణంగా ఐదు కోట్ల టన్నుల ఉత్పత్తే సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2021-22)లో 6.80 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలనే లక్ష్యాన్ని సంస్థ నిర్దేశించుకున్నప్పటికీ, ఇప్పటివరకూ అంతకన్నా 6 శాతం తక్కువగానే తవ్వింది. లక్ష్యాన్ని చేరుకోవాలంటే మార్చి 31 వరకు రోజుకు సరాసరిన 2.10 లక్షల టన్నులు బయటికి తీయాల్సి ఉంటుంది. ప్రస్తుతం రోజుకు 50 వేల టన్నులు తక్కువగా తవ్వుతున్నారు.గత మూడు రోజులుగా ఉత్పత్తి తగ్గిన నేపథ్యంలో సంస్థ దిద్దుబాటు చర్యలు ఆరంభించింది. నిబంధనలు సడలించి ఆదివారం(ఈ నెల 12న) కార్మికులతో అదనంగా పనిచేయించాలని నిర్ణయం తీసుకుంది. సాధారణంగా వారంలో కనీసం నాలుగు రోజులు పనిచేసిన కార్మికులనే ఆదివారం పనిచేయడానికి అనుమతించాలనే నిబంధన ఉంది. సమ్మె కారణంగా నిబంధనను సడలించామని, వారంలో కనీసం రెండు రోజులు పనిచేసిన వారిని కూడా ఆదివారం విధులకు వచ్చేలా అనుమతించామని సంస్థ అధికారులు 'ఈనాడు'కు చెప్పారు.

సింగరేణి గనుల నుంచి తెలంగాణతోపాటు ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర విద్యుత్ కేంద్రాలకు బొగ్గు రవాణా అవుతుంది. మూడు రోజుల సమ్మెతో రవాణా నిలిచిపోవడంతో కేంద్రం ఆరా తీసింది. విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు ఎన్ని ఉన్నాయి? ఈ నెల 9 నాటికి విజయవాడ, రాయలసీమ థర్మల్ కేంద్రాలలో మూడు రోజులకు, కృష్ణపట్నం ప్లాంటులో ఒకరోజుకు సరిపోయే బొగ్గు మాత్రమే ఉన్నట్లు కేంద్ర విద్యుత్‌శాఖ తాజా నివేదికలో వెల్లడించింది.

బొగ్గు బ్లాకుల వేలాన్ని ఆపాలి: నామా

ఈటీవీ, ఖమ్మం: సింగరేణి పరిధిలో ఉన్న నాలుగు బొగ్గు బ్లాకులను వేలం వేసే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని ఖమ్మం ఎంపీ, తెరాస లోక్ సభా పక్షనేత నామా నాగేశ్వరరావు, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వేలంపై వెనక్కి తగ్గకుంటే రైతు చట్టాల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఎదురైన పరిస్థితే మళ్లీ తలెత్తుతుందని నామా అన్నారు. ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వాన్ని

ఆసియా రోయింగ్

అర్జున్ జోడీకి స్వర్ణం

పర్మీందర్‌కు రజతం

బ్యాంకాక్: ఆసియా రోయింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత రోయర్లు అర్జున్ లాల్-రవి సత్తా చాటారు. పురుషుల డబుల్స్ స్కల్స్‌లో వీరు స్వర్ణం గెలుచుకున్నారు. శనివారం జరిగిన రేసులో అర్జున్-రవి జంట 6 నిమిషాల 57.8 సెకన్లలో లక్ష్యాన్ని చేరి అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రమంలో భారత ద్వయం చైనా జంట క్వింగ్ లీ-జాంగ్ (7 నిమిషాల 2.37 సెకన్లు), ఉజ్బెకిస్థాన్ ద్వయం దారోనోవ్-ముక్‌మదెవ్ (7 నిమిషాల 7.73 సెకన్లు)లను వెనక్కి నెట్టింది. మరోవైపు సింగిల్ స్కల్స్‌లో పర్మీందర్ సింగ్ రజతం గెలిచాడు. ఫైనల్లో పర్మీందర్ 8 నిమిషాల 7.32 సెకన్లలో లక్ష్యాన్ని అందుకుని రెండో స్థానంలో నిలిచాడు. షఖ్‌బోజ్ (ఉజ్బెకిస్థాన్, 7 నిమిషాల 56.3 సెకన్లు) స్వర్ణం కైవసం చేసుకున్నాడు. శనివారం భారత రోయర్లు మరో అయిదు ఫైనల్స్‌లో బరిలో దిగే నేపథ్యంలో మన ఖాతాలో మరిన్ని పతకాలు చేరే అవకాశాలున్నాయి.

సాత్విక జోడీకి టైటిల్

సోలాపుర్: తెలుగమ్మాయి సామ సాత్విక సత్తా చాటింది. ఐటీఎఫ్ టెన్నిస్ టోర్నమెంట్లో ఆమె తమిళనాడు క్రీడాకారిణి రమ్య నటరాజన్ జంటగా డబుల్స్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. మహారాష్ట్రలోని సోలాపుర్‌లో జరిగిన ఫైనల్లో సాత్విక-రమ్య 6-3, 1-6, 13-11తో సౌజన్య భవిశెట్టి-శర్మద బాలుపై విజయం సాధించారు. తొలి సెట్‌ను పెద్దగా కష్టపడకుండా నెగ్గిన సాత్విక జంట.. రెండో సెట్‌ను పోరాడకుండానే చేజార్చుకుంది. కానీ హోరాహోరీగా సాగిన మూడో సెట్లో ఒత్తిడిని అధిగమిస్తూ సాత్విక జంట విజయాన్ని అందుకుంది.

హైదరాబాద్‌కు తొలి ఓటమి

విజయ్‌హజారె ట్రోఫీ

మొహాలీ: విజయ్ హజారె ట్రోఫీలో వరుసగా రెండు విజయాలతో జోరు మీదున్న హైదరాబాద్ జట్టుకు తొలి ఓటమి ఎదురైంది. శనివారం జరిగిన ఎలైట్ గ్రూప్-సి మ్యాచ్‌లో సౌరాష్ట్ర 7 వికెట్ల తేడాతో హైదరాబాద్‌పై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 49 ఓవర్లలో 221 పరుగులు చేసింది. 68 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన స్థితిలో రవితేజ (63; 86 బంతుల్లో 6×4, 1×6) జట్టును ఆదుకున్నాడు. సుమంత్ (32)తో కలిసి అతడు అయిదో వికెట్‌కు 76 పరుగులు జత చేశాడు. వీరిద్దరితో పాటు తనయ్ త్యాగరాజన్ (22), మిలింద్ (20 నాటౌట్), అభిరథ్ (22), తిలక్‌వర్మ (20) తలా చేయి వేయడంతో హైదరాబాద్ మోస్తరు స్కోరు చేయగలిగింది. ప్రేరక్ మన్కడ్ (4/54) ప్రత్యర్థిని కట్టడి చేశాడు. హార్విక్ దేశాయ్ (101 నాటౌట్; 108 బంతుల్లో 13×4, 2×6) అజేయ సెంచరీ చేయడంతో లక్ష్యాన్ని సౌరాష్ట్ర 39 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి అందుకుంది. హార్విక్‌తో పాటు షెల్డన్ జాక్సన్ (65) రాణించాడు. బౌలింగ్‌లో సత్తా చాటిన ప్రేరక్ మన్కడ్ (49 నాటౌట్; 50 బంతుల్లో 4×4, 2×6) బ్యాటింగ్‌లోనూ మెరిసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

ఆంధ్ర బోణీ

రికీ భుయ్

ముంబయి: గిరినాథ్ రెడ్డి (4/29), చీపురుపల్లి స్టీఫెన్ (3/37) విజృంభించడంతో విజయ్‌హజారె ట్రోఫీలో ఆంధ్ర రెండు ఓటముల తర్వాత తొలి విజయాన్ని అందుకుంది. శనివారం జరిగిన గ్రూప్-'ఎ' మ్యాచ్‌లో ఆంధ్ర 2 వికెట్ల తేడాతో జమ్ము కశ్మీర్‌ను ఓడించింది. మొదట జమ్ము 48.2 ఓవర్లలో 208 పరుగులకే ఆలౌటైంది. గిరినాథ్, స్టీఫెన్‌తో పాటు హరిశంకర్‌రెడ్డి (2/25) రాణించాడు. 99 పరుగులకే కశ్మీర్ 9 వికెట్లు కోల్పోగా.. రామ్ దయాళ్ (116 నాటౌట్; 100 బంతుల్లో 13×4, 4×6) అజేయ సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. నజీర్ (27)తో కలిసి చివరి వికెట్‌కు అతడు 109 పరుగులు జత చేయడం విశేషం. ఛేదనలో ఆంధ్ర 106/4తో తడబడింది. ఈ స్థితిలో రికీ భుయ్ (56), అంబటి రాయుడు (39) ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. రికీ ఔటైనా.. తహస్వి (16), గిరినాథ్ (19 నాటౌట్)తో కలిసి రాయుడు మ్యాచ్‌ను చివరిదాకా తీసుకొచ్చాడు. రాయుడు వెనుదిరిగినా స్టీఫెన్ (7 నాటౌట్) తోడుగా గిరినాథ్ జట్టుకు విజయాన్ని అందించాడు. ఆంధ్ర 49 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

చాంపియన్

- నేటి నుంచే ప్రపంచ బ్యాడ్మింటన్
- రెండో టైటిల్‌పై సింధు గురి

మధ్యాహ్నం 1.30 నుంచి

కొడుతుందా మళ్లీ



వెల్వా (స్పెయిన్)

ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత ప్రపంచ ఛాంపియన్ కావాలన్న కలను 2019లో నెరవేర్చుకున్న భారత స్టార్ షట్లర్ పి.వి. సింధు.. రెండో ప్రపంచ టైటిల్ కోసం బరిలోకి దిగుతోంది. ఆదివారం ఆరంభం కానున్న బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో సింధు మహిళల సింగిల్స్ ఫేవరెట్లలో ఒకరిగా అడుగు పెడుతోంది. ఈ ఏడాది ఒక్క టైటిలూ గెలవకపోయినప్పటికీ.. సింధు మంచి లయలోనే ఉంది. వరుసగా ఫ్రెంచ్ ఓపెన్, ఇండొనేసియా మాస్టర్స్, ఇండొనేసియా ఓపెన్ టర్నీలో సెమీస్ చేరడమే కాదు.. ఇటీవలే ప్రపంచ టూర్ ఫైనల్స్‌లో రన్నరప్‌గానూ నిలిచింది. ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్ సాధించి ఈ ఏడాదికి ఘనమైన ముగింపును ఇవ్వాలని సింధు ఆశిస్తోంది. మూడుసార్లు ఛాంపియన్ కరోలినా మారిన్, 2017 విజేత నవోమి ఒకుహర టోర్నీకి దూరం కావడం సింధుకు కలిసొచ్చేదే. తొలి రౌండ్లో సింధుకు బై లభించగా.. రెండో రౌండ్లో మార్టినా రెపిస్కా (స్లొవేకియా)తో తలపడనుంది. ఆ మ్యాచ్‌లో గెలిస్తే తొమ్మిదో సీడ్ చొచువాంగ్ (థాయ్‌లాండ్).. క్వార్టర్స్‌లో సింధుకు ఎదురు పడొచ్చు. చివరగా ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ చొచువాంగ్ చేతిలో ఓడిన నేపథ్యంలో సింధుకు ఈ మ్యాచ్ సవాలే. ఈ అడ్డంకిని దాటితే ఆమెకు క్వార్టర్స్‌లో తై జు యింగ్ ఎదురు పడొచ్చు. ఒలింపిక్స్ సెమీస్‌లో సింధు ఈ తైవాన్ క్రీడాకారిణి చేతిలోనే సెమీస్‌లో ఓడిన సంగతి తెలిసిందే. ఆమెను ఓడిస్తే సింధు టైటిల్‌కు చేరువైనట్లే. మరో స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ గాయం కారణంగా ఈ టోర్నీకి దూరమైంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆడటం మొదలుపెట్టాక ఈ టోర్నీకి సైనా దూరం కావడం ఇదే తొలిసారి. పురుషుల సింగిల్స్‌లో 12వ సీడ్ కిదాంబి శ్రీకాంత్.. తొలి రౌండ్లో పాబ్లో అబియన్ (స్పెయిన్)ను ఢీకొంటాడు. సాయిప్రణీత్.. డచ్ ఆటగాడు మార్క్ కాల్జోతో, హెచ్.ఎస్.ప్రణయ్.. లాంగ్ ఆంగస్‌తో తొలి మ్యాచ్‌లు ఆడతారు. ఆదివారం శ్రీకాంత్, సాయిప్రణీత్ తొలి రౌండ్ మ్యాచ్‌లు ఆడనున్నారు. లక్ష్యసేన్‌కు తొలి రౌండ్లో బై లభించింది. అగ్రశ్రేణి ఆటగాడు కెంటో మొమొట టోర్నీకి దూరం కావడం శ్రీకాంత్, ప్రణీత్‌లకు కలిసొచ్చేదే. వీళ్లు పోరాడితే పతకం సాధించడం కష్టమేమీ కాదు. మహిళల డబుల్స్ తొలి రౌండ్లో సిక్కిరెడ్డి-అశ్విని పొన్నప్ప.. లియు జువాన్-జియా యు టింగ్‌లను ఢీకొంటారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజు-చిరాగ్ శెట్టిలకు తొలి రౌండ్లో బై వచ్చింది. మను అత్రి, సుమీత్ రెడ్డి జోడీ పోటీల మొదటి రోజు అదృష్టం పరీక్షించుకోనుంది. మహిళల డబుల్స్‌లో పూజ, సంజన సంతోష్ బరిలో ఉన్నారు. స్టార్ స్పోర్ట్స్ మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.

లైయన్

ఇంగ్లాండ్ చిత్తు. మొదటి రోజు బొక్క బోర్లా పడ్డా రెండో ఇన్నింగ్స్‌లో తేరుకుని, పోటీ ఇచ్చేలా కనిపించిన ఇంగ్లాండ్.. మళ్లీ తేలిపోయింది. బలమైన స్థితి నుంచి కుప్పకూలింది. లైయన్ విజృంభించిన వేళ.. యాషెస్ తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. లైయన్ కెరీర్‌లో 400వ వికెట్‌ను చేజిక్కించుకోవడం నాలుగో రోజు ఆటలో విశేషం.

ఇంగ్లాండ్ చిత్తు

విజృంభించిన లైయన్

తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఘనవిజయం

బ్రిస్బేన్

యాషెస్ సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా ఘనంగా బోణీ కొట్టింది. తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ మొదటి టెస్టులో 9 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసింది. మ్యాచ్‌లో పుంజుకున్నట్లే కనిపించిన ఇంగ్లాండ్ నాలుగో రోజు మళ్లీ తడబడింది. ఓవర్‌నైట్ స్కోరు 220/2తో శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లాండ్.. లైయన్ (4/91), గ్రీన్ (2/23), కమిన్స్ (2/51) ధాటికి 297 పరుగులకే ఆలౌటైంది. 20 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆసీస్ ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. హారిస్ (9), లబుషేన్ (0) అజేయంగా నిలిచారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 147కే ఆలౌట్ కాగా.. ఆస్ట్రేలియా 425 పరుగులు చేసి 278 పరుగుల భారీ ఆధిక్యం సంపాదించింది. ట్రావిస్ హెడ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ విజయంతో అయిదు టెస్టుల సిరీస్‌లో ఆస్ట్రేలియా 1-0 ఆధిక్యం సంపాదించింది. రెండో టెస్టు (డే/నైట్) గురువారం అడిలైడ్‌లో ఆరంభమవుతుంది.

స్టోక్స్

టప టప..: 220/2.. మూడో రోజు ఆట ఆఖరికి ఇంగ్లాండ్ స్కోరు. తొలి ఇన్నింగ్స్ పేలవ ప్రదర్శన నుంచి బయటపడుతూ బలమైన స్థితిలో నిలిచిన ఆ జట్టు ఏకపక్షం అనుకున్న మ్యాచ్‌ను కాస్త ఆసక్తికరంగా మార్చింది. కానీ నాలుగో రోజు అదే ప్రదర్శనను కొనసాగించలేకపోయింది. ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి తడబడ్డ ఆ జట్టు చకచకా మిగతా ఎనిమిది వికెట్లు చేజార్చుకుంది. ఇంగ్లాండ్‌లో ఆశలు రేపిన ఓవర్‌నైట్ బ్యాట్స్‌మెన్ మలన్ (82), రూట్ (89) కొద్దిసేపు కూడా నిలవలేకపోయారు. మలన్‌ను ఔట్ చేయడం ద్వారా ఆఫ్ స్పిన్నర్ లైయన్.. ఆ జట్టును తొలి దెబ్బతీశాడు. మలన్ నిష్క్రమణతో 162 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. 34 ఏళ్ల లైయన్‌కు అది 400వ టెస్టు వికెట్. దీంతో అతడు వార్న్ (709), మెక్‌గ్రాత్ (563) తర్వాత నాలుగొందల వికెట్ల మైలురాయిని అందుకున్న మూడో ఆసీస్ బౌలర్‌గా ఘనత సాధించాడు. మొత్తంగా అంతర్జాతీయ క్రికెట్లో 400 వికెట్ల క్లబ్‌లో చేరిన 17వ బౌలర్‌గా లైయన్ (403) నిలిచాడు. మలన్ ఔటైన కాసేపటికే రూట్ కూడా వెనుదిరిగాడు. ఓవర్‌నైట్ వ్యక్తిగత స్కోరుకు కేవలం మూడు పరుగులే జోడించిన అతడు.. గ్రీన్ బౌలింగ్‌లో వికెట్ల వెనక చిక్కాడు. తర్వాతి ఓవర్లోనే ఒలీ పోప్ (4)ను లైయన్ వెనక్కి పంపడంతో ఇంగ్లాండ్ 234/5తో నిలిచింది. స్టోక్స్ (14), బట్లర్ (23) వికెట్ల పతనాన్ని ఆపడానికి ప్రయత్నించారు కానీ.. ఎక్కువసేపు నిలవలేకపోయారు. ఆస్ట్రేలియా కొత్త బంతి తీసుకోవడంతో వీరి కథ ముగిసింది. స్టోక్స్‌ను కమిన్స్ ఔట్ చేయగా.. బట్లర్‌ను హేజిల్‌వుడ్ పెవిలియన్ చేర్చాడు. టెయిలెండర్లు పెద్దగా ప్రతిఘటించలేదు. ఇంగ్లాండ్ 31 పరుగుల వ్యవధిలో చివరి అయిదు వికెట్లు చేజార్చుకుంది. 2010-2011 యాషెస్ సిరీస్ గెలిచిన తర్వాత ఆస్ట్రేలియాలో ఇంగ్లాండ్ ఒక్క టెస్టు మ్యాచ్ కూడా గెలవలేదు.

ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్: 147; ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 425

ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్: హమీద్ (సి) కేరీ (బి) స్టార్క్ 27; బర్న్స్ (సి) కేరీ (బి) కమిన్స్ 13; మలన్ (సి) లబుషేన్ (బి) లైయన్ 82; రూట్ (సి) కేరీ (బి) గ్రీన్ 89; స్టోక్స్ (సి) గ్రీన్ (బి) కమిన్స్ 14; ఒలీ పోప్ (సి) స్మిత్ (బి) లైయన్ 4; బట్లర్ (సి) కేరీ (బి) హేజిల్‌వుడ్ 23; వోక్స్ (సి) కేరీ (బి) గ్రీన్ 16; రాబిన్సన్ (సి) హెడ్ (బి) లైయన్ 8; వుడ్ (బి) లైయన్ 6; లీచ్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 15 **మొత్తం:** (103 ఓవర్లతో ఆలౌట్) **297;** **వికెట్ల పతనం:** 1-23, 2-61, 3-223, 4-229, 5-234, 6-266, 7-268, 8-286, 9-296; **బౌలింగ్:** స్టార్క్ 20-3-77-1; హేజిల్‌వుడ్ 14-6-32-1; కమిన్స్ 20-6-51-2; లైయన్ 34-5-91-4; గ్రీన్ 12-3-23-2; లబుషేన్ 3-0-14-0

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: కేరీ (సి) బట్లర్ (బి) రాబిన్సన్ 9; హారిస్ నాటౌట్ 9; లబుషేన్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 2 **మొత్తం:** (5.1 ఓవర్లలో) **20/1;** **వికెట్ల పతనం:** 1-16; **బౌలింగ్:** రాబిన్సన్ 3-0-13-1; వోక్స్ 2-0-3-0; వుడ్ 0.1-0-4-0

ఇంగ్లాండ్‌కు జరిమానా

దుబాయ్: మొదటి యాషెస్ టెస్టులో స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసినందుకు ఇంగ్లాండ్ జరిమానాకు గురైంది. ఆ జట్టు ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 100 శాతం కోత పడింది. అలాగే ఇంగ్లాండ్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లలో అయిదు పాయింట్లు కోత పెట్టారు. ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందుకు ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్‌కు మ్యాచ్ ఫీజులో 15 శాతాన్ని జరిమానాగా విధించారు.

భారత్ విజయం విలువ పెరిగింది

సునీల్ గావస్కర్



గబ్బా మళ్లీ ఆస్ట్రేలియన్ల కంచుకోటలా మారింది. యాషెస్ తొలి టెస్టులో ఆ జట్టు ఇంగ్లాండ్‌ను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. మూడున్నర రోజుల్లో ఆ జట్టు సాధించిన ఘనవిజయం.. ఇదే వేదికలో ఈ ఏడాది ఆరంభంలో భారత్ సాధించిన గెలుపు విలువను మరింత పెంచింది. ఆ మ్యాచ్‌లో భారత్ 329 పరుగుల కఠిన లక్ష్యాన్ని ఇంకా వికెట్లు, ఓవర్లు, సమయం మిగిలుండగానే సులువుగా ఛేదించింది. ఈ సిరీస్ విజయాన్ని భారత క్రికెట్ అభిమానులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. భారత క్రికెట్ చరిత్రలో అది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ప్రత్యేక అధ్యాయం.

ఇప్పుడిక భారత్ దక్షిణాఫ్రికా పర్యటనకు సిద్ధమవుతోంది. అక్కడ ఇప్పటిదాకా టీమ్‌ఇండియా సిరీస్ గెలవలేదు. 2011లో ధోని నాయకత్వంలో ఆడినపుడు డ్రా చేయడాన్ని మినహాయిస్తే ప్రతిసారీ సిరీస్‌ను కోల్పోయింది. దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఇప్పుడు చాలా బలహీనంగా మారిన నేపథ్యంలో ఈసారి భారత్ సిరీస్ గెలవడానికి మంచి అవకాశాలున్నాయి. టీమ్‌ఇండియా ప్రధాన బౌలర్లకు చాలినంత విశ్రాంతి లభించింది. వాళ్లు తాజాగా ఉన్నారు. సిరీస్ ఆరంభానికి ముందు మూడు రోజుల మ్యాచ్ ఒకటి ఉంటే బాగుండేది. కానీ కొవిడ్ కొత్త వేరియెంట్ ప్రభావం వల్ల ఇందుకు అవకాశం లేకపోయింది. బ్యాటింగ్‌కు అనుకూలమైన సెంచూరియన్‌లో తొలి టెస్టు ఆడబోతుండటం భారత్‌కు కలిసొచ్చే విషయం. జొహానెస్‌బర్గ్, కేప్‌టౌన్‌ల్లో బౌన్సీ పిచ్‌లపై ఆడే ముందు ఇక్కడ బ్యాట్స్‌మెన్ లయ అందుకోవడానికి అవకాశముంటుంది. అయితే దక్షిణాఫ్రికా బౌలింగ్ దళాన్ని ఎదుర్కోవడం మాత్రం అంత తేలిక కాదు.

ఇక మళ్లీ యాషెస్ విషయానికొస్తే.. తొలి టెస్టుకు అండర్సన్, బ్రాడ్‌లిద్దరినీ దూరం పెట్టడం ఇంగ్లాండ్ చేసిన పెద్ద తప్పు. వయసు మీద పడ్డ ఈ ఇద్దరూ వరుసగా రెండు టెస్టులు ఆడలేరని విశ్రాంతినిచ్చినట్లున్నారు. గత పర్యాయం గులాబీ బంతితో అండర్సన్ విజృంభించిన నేపథ్యంలో అడిలైడ్‌లో తర్వాత జరగబోయే డేనైట్ టెస్టుకు అతణ్ని తాజాగా ఉంచడం కోసం విశ్రాంతినిచ్చారంటే అర్థం చేసుకోవచ్చు. కానీ బ్రాడ్‌ను ఎందుకు పక్కన పెట్టినట్లు. 2019 యాషెస్‌లో అతను.. వార్నర్‌ను ముప్పుతిప్పలు పెట్టాడు. తొలి టెస్టులో బ్రాడ్ ఉంటే.. వార్నర్ ఆటలు సాగేవి కావేమో. క్రీజులో కుదురుకుంటే అతనెంత ప్రమాదకారో అందరికీ తెలిసిందే. గబ్బాలో విలువైన 94 పరుగులు సాధించడమే కాక, లబుషేన్‌తో కీలక భాగస్వామ్యం నెలకొల్పి ఇన్నింగ్స్‌కు స్థిరత్వం తెచ్చాడు. అయితే స్టోక్స్ బంతి పక్కటెముకలకు బలంగా తాకడంతో రెండో టెస్టుకు వార్నర్ అందుబాటులో ఉండట్లేదు. గబ్బాలో స్టోక్స్ వేసిన చాలా నోబాల్స్‌ను సాంకేతికత గుర్తించలేదు. ఈ మ్యాచ్‌లో స్నికో మీటర్ వైఫల్యాన్ని కూడా చూశాం. ఇలాంటివే భారత్‌లో జరిగి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో ఒకసారి ఊహించుకోండి. స్వయంగా భారతీయులే బీసీసీఐ మీద విరుచుకుపడిపోయే వారు. క్రికెట్ మీద రాతలు రాస్తూ బతికేవాళ్లే ఈ పని అందరికంటే ముందు చేస్తారు. మనకు అన్నం పెట్టే చేతినే తినేయడం లాంటిదే ఇది.

హామిల్టన్ × వెర్‌స్టాపెన్

నేడే చివరి ఎఫ్-1 రేసు

అబుదాబి: ఈ ఏడాది ఫార్ములావన్-1 ఆఖరి ఘట్టానికి చేరింది. డ్రైవర్ రేసులో సమఉజ్జీలుగా ఉన్న లూయిస్ హామిల్టన్ (మెర్సిడెజ్, 369.5 పాయింట్లు), వెర్‌స్టాపెన్ (రెడ్ బుల్, 369.5) మధ్య ఫైనల్ రేసుకు రంగం సిద్ధమైంది. ఆదివారం జరిగే ఈ సీజన్లో చివరిదైన అబుదాబి గ్రాండ్‌ప్రి ఆఖరి సమరంలో ఎవరు గెలిస్తే వారికే ఛాంపియన్‌షిప్ దక్కనుంది. అబుదాబి గ్రాండ్‌ప్రి క్వాలిఫయింగ్‌లో ఏడు సార్లు ఛాంపియన్ హామిల్టన్‌ను వెనక్కి నెట్టి పోల్ పొజిషన్‌ను చేజిక్కించుకున్న వెర్‌స్టాపెన్.. తుది రేసులో ఆ జోరు కొనసాగిస్తాడా అనేది ఆసక్తికరం. శనివారం జరిగిన క్వాలిఫయింగ్‌లో వెర్‌స్టాపెన్ 1 నిమిషం 22.109 సెకన్లలో అగ్రస్థానంలో నిలవగా హామిల్టన్ (1 నిమిషం 22.480 సెకన్లు) రెండో స్థానానికి పరిమితమయ్యాడు.

జెహాన్ ఖాతాలో మరో టైటిల్

అబుదాబి: భారత యువ రేసర్ జెహాన్ దారువాలా ఖాతాలో మరో టైటిల్ చేరింది. శనివారం జరిగిన అబుదాబి ఫార్ములా-2 రేసులో దారువాలా విజేతగా నిలిచాడు. కార్లిన్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న జెహాన్.. 23 ల్యాప్‌ల రేసులో ఆరంభం నుంచే అగ్రస్థానంలో దూసుకెళ్లాడు. అయితే బ్రెజిల్ రేసర్ ఫెలిప్ డ్రాగోవిచ్ నుంచి గట్టిపోటీ ఎదుర్కొన్న అతడు తడబడినట్లు కనిపించినా.. చివర్లో వుంజుకుని విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ సీజన్లో దారువాలాకు ఇది రెండో టైటిల్.. మొత్తం మీద మూడోది. గతేడాది బహ్రెయిన్‌లో గెలిచిన 23 ఏళ్ల ఈ ముంబయి రేసర్... ఈ ఏడాది ఆరంభంలో మోంజా రేసులో విజయాన్ని సొంతం చేసుకున్నాడు.

మాకింకా ఆశలున్నాయి: ఐసీసీ

దిల్లీ: 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్ క్రీడల కోసం ప్రాథమికంగా ఎంపిక చేసిన 28 ఆటల జాబితా నుంచి ప్రస్తుతానికి క్రికెట్‌ను తొలగించినా.. భవిష్యత్‌లో చేరుస్తారని భావిస్తున్నట్లు ఐసీసీ తెలిపింది. ఒలింపిక్ ఆతిథ్య నగరం లాస్‌ఏంజెలెస్‌కు 2023లో కొన్ని అదనపు ఆటలను ప్రతిపాదించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో క్రికెట్‌ను కూడా ఎంచుకునే అవకాశం ఉంటుందని ఐసీసీ ఆశాభావం వ్యక్తం చేసింది. "ఆతిథ్య నగరానికి 2023లో అదనపు ఆటలను ప్రతిపాదించే అవకాశం ఈ ఆటలో జాబితాలో క్రికెట్ కూడా ఉంటుందని ఆశిస్తున్నాం" అని ఐసీసీ బోర్డు సభ్యుడు అన్నాడు. "క్రికెట్‌కు ప్రపంచవ్యాప్తంగా వంద కోట్ల మందికి పైగా అభిమానులు ఉన్నారు. వీరిలో 90 శాతం మంది ఈ ఆటను ఒలింపిక్స్‌లో చూడాలని కోరుకుంటున్నారు. మిగిలిన ప్రధాన ఆటలతో పోటీపడి చోటు దక్కించుకోవడం అంత సులభం కాదని తెలుసు. కానీ మాకింకా ఆశలున్నాయ్" అని ఐసీసీ తెలిపింది. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చేందుకు ఈ ఆగస్టు నుంచే ఐసీసీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ ప్రక్రియ కోసం ఒలింపిక్ వర్కింగ్ గ్రూప్‌ను కూడా తయారు చేసింది. 2028 ఒలింపిక్స్‌కు ప్రాథమికంగా ఎంపిక చేసిన క్రీడల జాబితా నుంచి బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, ఆధునిక పెంటాథ్లాన్‌లను కూడా తొలగించిన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ.. అవసరమైన మార్పులు చేసుకోవడానికి ఈ క్రీడలకు 2023 వరకు గడువు ఇచ్చింది. 2024 ఒలింపిక్స్‌లో ఆడే ఆటల జాబితాలో బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్, కరాటె, స్కేట్ బోర్డింగ్, స్పోర్ట్ క్లైంబింగ్, సర్ఫింగ్‌తో పాటు బ్రేక్ డ్యాన్సింగ్‌ను కూడా చేర్చారు. ఆతిథ్య నగరాలు తమకు ఇష్టమైన ఆటలను ప్రతిపాదించే అంశాన్ని.. అజెండా-2020 సంస్కరణల్లో భాగంగా చేర్చారు.

(c) eenadu

ఒమిక్రాన్‌తో రీఇన్‌ఫెక్షన్ ముప్పు

- ఇతర వేరియంట్లతో పోలిస్తే మూడు రెట్లు అధికం: శాస్త్రవేత్తలు

జొహెన్నెస్‌బర్గ్: కరోనా వైరస్‌లో కొత్తగా వచ్చిన ఒమిక్రాన్ వేరియంట్ గురించి మెరుగ్గా అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. ఇది తొలి సారిగా వెలుగు చూసిన దక్షిణాఫ్రికాలో ఇప్పుడు కొవిడ్-19 కేసులు గణనీయంగా పెరిగాయి. కరోనా నాలుగో ఉద్ధృతి కూడా మొదలైంది. ఈ వేరియంట్‌తో రీఇన్‌ఫెక్షన్ల ముప్పు ఎక్కువని ఇక్కడి శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడైంది. మునుపటి ఇన్‌ఫెక్షన్ కారణంగా వెలువడిన రోగ నిరోధక శక్తిని ఏమార్చే శక్తి ఒమిక్రాన్‌కు ఉందని వారు పేర్కొన్నారు.

ఎంత భిన్నం?

సాధారణంగా కొవిడ్ పాజిటివ్‌గా తేలిన మూడు నెలల తర్వాత మరోసారి కరోనా బారినపడితే దాన్ని రీఇన్‌ఫెక్షన్‌గా చెబుతున్నారు. కరోనాలోని బీటా, డెల్టా వేరియంట్లతో పోలిస్తే ఒమిక్రాన్ వల్ల ఈ ముప్పు కనీసం మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు తేల్చారు. కరోనాలో మొదట వచ్చిన వేరియంట్‌తో పోలిస్తే.. బీటా, డెల్టా రకాలకు అలాంటి లక్షణం ఉన్నట్లు విస్తృత ఆధారాలేమీ లేవు.

అంచనాలు తప్పాచ్చు

ఈ పరిశోధన ఫలితాలు.. ఒమిక్రాన్ ఉద్ధృతి ఎక్కువగా ఉన్న దేశాల్లో ప్రజారోగ్య ప్రణాళికలపై పెను ప్రభావం చూపనున్నాయి. ఈ వేరియంట్ మొదట వెలుగు చూసిన దక్షిణాఫ్రికాలో ఈ ఏడాది మే నెలలో కొవిడ్ మూడో ఉద్ధృతి వచ్చింది. దానికి కొద్దికాలం ముందు రక్తదాతలపై నిర్వహించిన అధ్యయనంలో.. సగం మందికి అప్పటికే ఇన్‌ఫెక్షన్ వచ్చినట్లు తేలింది. ఆగస్టు చివరి నాటికి 60 శాతం మంది కొవిడ్ బారినపడినట్లు మరో పరిశోధనలో వెల్లడైంది. చాలా మందికి అప్పటికే కరోనా సోకడం, పెద్దల్లో దాదాపు 40 శాతం మందికి టీకాలు వేయడం వంటి కారణాల వల్ల దేశంలో నాలుగో ఉద్ధృతి స్వల్పస్థాయిలోనే ఉండొచ్చని మొదట్లో భావించారు. సహజసిద్ధ రోగనిరోధక శక్తిని ఏమార్చేలా వైరస్ ఉత్పరివర్తన చెందితే ఈ అంచనాలన్నీ తప్పుతాయని శాస్త్రవేత్తలు తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో..

తీవ్ర అనారోగ్యం నుంచి రక్షణ

గతంలో కొవిడ్ నుంచి కోలుకున్నవారు మరోసారి ఆ ఇన్‌ఫెక్షన్ బారినపడితే అది తీవ్రస్థాయి వ్యాధికి చేరే అవకాశం సహజంగానే తక్కువ. అయితే ఒమిక్రాన్‌తో రీఇన్‌ఫెక్షన్ ముప్పు అధికంగా ఉంటుందని భావిస్తున్న నేపథ్యంలో తీవ్ర స్థాయి వ్యాధి నుంచి కలిగే రక్షణ కూడా తగ్గిపోతుందా అన్నది కీలకంగా మారింది. టీకాలు పొంది, గతంలో ఒకసారి కొవిడ్ బారినపడినవారిలోని రోగనిరోధక సామర్థ్యాన్ని కూడా ఒమిక్రాన్ తప్పించుకుంటుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. మరోవైపు టి-కణ ఆధారిత రోగనిరోధక శక్తిపై జరిపిన పరిశోధనల్లో.. తీవ్ర వ్యాధి, మరణం ముప్పు నుంచి రక్షణ కొనసాగుతుందని ప్రాథమికంగా వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఇతర వేరియంట్ల వల్ల తలెత్తే తీవ్ర ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షణ కల్పిస్తున్నట్లే.. ఒమిక్రాన్ విషయంలోనూ టీకాలు పనిచేస్తాయని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. మునుపటి సహజసిద్ధ రోగనిరోధక శక్తి స్థాయి ఆధారంగా భవిష్యత్ ఉద్ధృతులపై లెక్కలు కట్టడం కష్టమన్నారు. ఒమిక్రాన్ విషయంలో ఇదే జరిగింది.

మారడోనా చేతి గడియారం అస్సాంలో స్వాధీనం

చోరీచేసిన నిందితుడి అరెస్టు

ఈనాడు, గువాహటి: సాకర్ మాంత్రికుడు దీగో మారడోనా వినియోగించిన ఖరీదైన చేతి గడియారాన్ని దుబాయిలో చోరీ చేసిన వ్యక్తి అస్సాంలో పోలీసులకు చిక్కాడు. దుబాయి సెంట్రల్ ఏజెన్సీ ఇచ్చిన సమాచారంతో అస్సాంలోని శివసాగర్ పోలీసులు శనివారం తెల్లవారుజామున వజీద్ హుస్సేన్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు డీజీపీ భాస్కరజ్యోతి మహంత ప్రకటించారు. యుబ్లో కంపెనీ మారడోనా సంతకంతో రూపొందించిన లిమిటెడ్ ఎడిషన్ చేతి గడియారంతోపాటు మరికొన్ని వస్తువుల చోరీ కేసులో హుస్సేన్ నిందితుడు. శివసాగర్‌లో అతని ఇంట్లోనే అరెస్ట్ చేసి చేతి గడియారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ చెప్పారు. గత ఏడాది మృతి చెందిన మారడోనా వస్తువులు మరికొన్నింటితో కలిపి ఈ చేతి గడియారాన్ని కూడా దుబాయిలో భద్రపరిచారు. ఆ వస్తువుల చోరీ కేసులో వజీద్ పాత్రపై అక్కడి పోలీసులు ఇచ్చిన సమాచారంతో అరెస్ట్ చేసిన అస్సాం పోలీసులు ఇతర వస్తువుల వివరాలకోసం అతడిని విచారిస్తున్నారు.

ఉద్యమ రైతులకు ఘన స్వాగతం

- 'విజయ్ దివస్'ను పాటిస్తూ స్వస్థలాలకు పయనం

చండీగఢ్, దిల్లీ: వ్యవసాయ చట్టాల రద్దుపై సుదీర్ఘ పోరాటం జరిపి విజయంతో తిరిగి వచ్చిన రైతులకు పంజాబ్ పొలిమేరల్లో ఘనస్వాగతం లభించింది. దిల్లీ సరిహద్దుల్లోని సింఘు, టిక్రి, గాజీపుర్ సరిహద్దుల నుంచి స్వస్థలాలకు పయనమవడాన్ని రైతులు శనివారం 'విజయ్ దివస్' యాత్రగా జరుపుకొన్నారు. ట్రాక్టర్లను అందంగా అలంకరించి ఊరేగింపుగా బయలుదేరారు. దీంతో దిల్లీ-కర్నాల్-అంబాలా; దిల్లీ-హిస్సార్ జాతీయ రహదారులు రద్దీగా మారి పలు సందర్భాల్లో ట్రాఫిక్ జాం ఏర్పడింది. వివిధ గ్రామాల్లో వారికి పూల దండలు వేసి స్వాగతం పలికారు. టోల్ గేట్ల సమీపంలో లంగర్లు ఏర్పాటు చేసి భోజన సదుపాయం కల్పించారు. తొలుత రైతులు దిల్లీ సరిహద్దుల వద్ద స్థానికులకు సాదరంగా వీడ్కోలు చెప్పారు. ప్రార్థనలు, పూజలు చేసి తిరుగుయాత్రను ప్రారంభించారు. గాజీపుర్ శిబిరం నుంచి ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రైతులు బయలుదేరారు. ఏడాది కాలంలో చాలామందితో స్నేహం

సింఘు సరిహద్దు నుంచి తరలిపోతున్న రైతులు

కుదిరిందని, దీన్ని కొనసాగిస్తామని పలువురు తెలిపారు. ఈ ఉద్యమం ద్వారా చాలా పాఠాలు నేర్చుకున్నానని బిజ్నోర్‌కు చెందిన యశ్ చౌదరి అనే 12వ తరగతి విద్యార్థి చెప్పాడు. ఉద్యమంలో పాల్గొన్నంత మాత్రాన తన చదువులకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని, బోర్డు పరీక్షలు రాస్తానని తెలిపాడు. పంజాబ్-హరియాణా రైతుల మధ్య సోదరభావం పెరిగిందని, ఇది మంచి పరిణామమని బాబూరాం తోమర్ అనే మరో రైతు అభిప్రాయపడ్డారు. రైతులు వెళ్లిపోవడంతో దిల్లీ సరిహద్దుల్లో నివసించే పేద పిల్లలు కాస్త బాధపడ్డారు.

గాజీపుర్ సరిహద్దు వద్ద రాకేశ్ టికాయిత్‌కు తిలకం దిద్దుతున్న మహిళా రైతులు

ఈ భారత్

యాప్ స్టోర్‌ & గూగుల్ ప్లే లాంటి వాటిలో డౌన్‌లోడ్ చేసుకోండి

డ్డారు. ఇంతకాలం మూడు పూటలా మంచి భోజనం పెట్టారని, ఇప్పుడు ఆ సౌకర్యం ఉండదని 13 ఏళ్ల ఆర్యన్ చెప్పాడు. మొత్తం గుడారాలను పూర్తిగా తొలగించడం ఈ నెల 15 నాటికి పూర్తవుతుందని రైతు నాయకుడు రాకేశ్ టికాయిత్ చెప్పారు. రైతులందరికీ వీడ్కోలు చెప్పిన తరువాతనే తాను ఇంటికి వెళ్తానని అన్నారు.

ప్రమాదంలో ఇద్దరి మృతి

హిసార్ సమీపంలో రైతులు ప్రయాణిస్తున్న ట్రాక్టరును లారీ ఢీకొనడంతో ఇద్దరు మరణించారు. వారిని పంజాబ్‌లోని ముక్త్‌సర్ జిల్లాకు చెందిన రైతులుగా గుర్తించారు.

ప్రమాదంలో ఇంటర్నెట్

- గేమింగ్ సాఫ్ట్‌వేర్‌లో హానికర బగ్ • ఇప్పటికే పలు సర్వర్లకు వ్యాప్తి?
- ప్రభుత్వాల, సంస్థల డేటా, అంతర్గత నెట్‌వర్క్‌లకు తీవ్ర ముప్పు

బోస్టన్: ప్రపంచానికి మరో సంక్లిష్ట సవాలు ఎదురైంది! ప్రభుత్వాలు, సంస్థల అంతర్గత నెట్‌వర్కుల్లోకి దుండగులు సులభంగా చొచ్చుకెళ్లి... డేటాను తస్కరించేందుకు వీలు కల్పించే కొత్త సాఫ్ట్‌వేర్ బగ్ పుట్టుకొచ్చింది. దీని పేరు 'లాగ్4 షెల్'. చాపకింద నీరులా విస్తరించిన ఈ సమస్య గురువారం వెలుగుచూసింది. గంటల వ్యవధిలోనే ప్రపంచవ్యాప్తంగా అలజడి రేపింది. గత దశాబ్దకాలంలో తలెత్తిన అత్యంత ప్రమాదకర బగ్‌గా నిపుణులు దీన్ని భావిస్తున్నారు.

ఏమిటిది?

ఇంటర్నెట్‌లో యాప్‌లు, సర్వీసులు నిరంతరాయంగా పనిచేయడానికి... వాటి యాజమాన్య నెట్‌వర్క్‌ల సెక్యూరిటీ వ్యవస్థలు లాగిన్ లైబ్రరీలను వినియోగిస్తుంటాయి. ఇలాంటి వాటిలో 'లాగ్4జే'కు మంచి పేరుంది. ఇది ఓపెన్ సోర్స్ కావడంతో ప్రపంచ వ్యాప్తంగా చాలాసంస్థలు ఈ లాగిన్ లైబ్రరీని వినియోగిస్తున్నాయి. అయితే, దీనిసాఫ్ట్‌వేర్‌లో ఇటీవల ఓ భారీ లోపం తలెత్తింది. ఫలితంగా ఎవరైనా ఇతర నెట్‌వర్కుల్లోకి పాస్‌వర్డ్ లేకుండానే చొరబడేందుకు ఆస్కారం లభించింది! ఈ బగ్ అక్కడితో ఆగకుండా చిన్నారులు ఎక్కువగా వినియోగించే ఆన్‌లైన్ గేమింగ్ సాఫ్ట్‌వేర్ టూల్ 'మైన్‌క్రాఫ్ట్'లోనూ కనిపించింది. మరిన్ని సర్వర్లకూ ఇది వ్యాపించి ఉండొచ్చని, నష్టతీవ్రత ఏ స్థాయిలో ఉంటుందో అంచనా చిక్కడం లేదని నిపుణులు చెప్పారు.

ఎలాంటి ముప్పు ఉంటుంది?

క్లౌడ్ సర్వర్లను ఉపయోగించే ప్రభుత్వ, వాణిజ్య సంస్థల సాఫ్ట్‌వేర్ యుటిలిటీలు 'లాగ్4 షెల్' ప్రభావానికి గురైనట్లు ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ క్రౌడ్‌స్ట్రైక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అడమ్ మేయర్స్ శనివారం వెల్లడించారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే... ఈ బగ్ సాయంతో నేరస్థులు, గూఢచారులు అంతర్గత నెట్‌వర్కుల్లోకి సులభంగా ప్రవేశించే ముప్పు ఉంటుందని తెలిపారు. అత్యంత కీలక డేటాను వారు తస్కరించేందుకూ, మార్పులు చేసేందుకూ, మాల్‌వేర్‌ను ప్రవేశ పెట్టేందుకూ ఈ బగ్ తావిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కమాటలో చెప్పాలంటే... "ఇంటర్నెట్ ప్రస్తుతం మంటల్లో చిక్కుకొంది" అని మేయర్స్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే లక్షల సర్వర్లలో ఈ బగ్ లోడ్ అయిందని, ఏ స్థాయిలో ప్రమాదం వాటిల్లిందన్నది తెలియడానికి మరిన్నిరోజులు పట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. గత దశాబ్దకాలంలో, ఆధునిక కంప్యూటింగ్ చరిత్రలో సంభవించిన అత్యంత ప్రమాదకరమైన, భారీ సాంకేతిక లోపం ఇదే కావచ్చని మరో సైబర్ సెక్యూరిటీ సంస్థ టెనబుల్ సీఈవో అమిత్ యోరన్ పేర్కొన్నారు.

అప్రమత్తమైన మైక్రోసాఫ్ట్...

వెబ్‌సైట్, వెబ్ సర్వీసులను నిర్వహించే ఓపెన్ సోర్స్ 'అపాచీ సాఫ్ట్‌వేర్'లో ఈ బగ్ ఉందంటూ చైనా సాంకేతిక దిగ్గజ సంస్థ అలీబాబా గత నవంబరులోనే అప్రమత్తం చేసింది. కానీ, అప్పటికే ఇది చాలా నెట్‌వర్క్‌ల్లో చొరబడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆన్‌లైన్ గేమింగ్ వేదిక 'మైన్‌క్రాఫ్ట్'లో లాగ్4షెల్ సంకేతాలు వెలుగుచూశాయి. దీంతో దాని యాజమాన్య సంస్థ మైక్రోసాఫ్ట్ అప్రమత్తమై, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను విడుదల చేసింది. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా బగ్ నుంచి రక్షణ పొందవచ్చని ఆ సంస్థ తెలిపింది. ఆపిల్, అమెజాన్, ట్విటర్, క్లౌడ్‌ఫ్లేర్ వంటి సంస్థల సర్వర్లకూ 'లాగ్4షెల్' వ్యాపించి ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ బగ్ తమ సర్వర్లలో చొరబడినట్లు ఇప్పటివరకూ ఎలాంటి సంకేతాలూ లేవని క్లౌడ్‌ఫ్లేర్ వెల్లడించింది. మిగతా దిగ్గజ సంస్థలు మాత్రం ఇంకా దీనిపై స్పందించలేదు!

గంగమ్మ ఒడికి రావత్ దంపతుల అస్థికలు

దేహ్రాదూన్: భారత త్రిదళాధిపతి బిపిన్ రావత్, ఆయన భార్య మధులిక అస్థికలను వారి కుమార్తెలు తరిణి, కృతిక శనివారం హరిద్వార్ వద్ద గంగా నదిలో కలిపారు. అంతకుముందు దిల్లీలోని బ్రార్ స్క్వేర్ వాటిక నుంచి చితాభస్మాన్ని సేకరించి నేరుగా హరిద్వార్‌కు చేరుకున్నారు. సంప్రదాయ పద్ధతుల్లో కార్యక్రమాలు నిర్వహించి అస్థికలను గంగానదిలో కలిపారు.

బిపిన్ రావత్ దంపతుల అస్థికలను గంగా నదిలో నిమజ్జనం చేస్తున్న వారి కుమార్తె

రావత్ మృతిపై అనుచిత వ్యాఖ్యలు.. ఇద్దరి అరెస్టు

భండ్యా, భరూచ్: బిపిన్ రావత్, ఆయన భార్య మధులిక, మరో 11 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. దుర్గేశ్ వాన్కేలే అనే వ్యక్తి సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌లో అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారంటూ మధ్యప్రదేశ్ పోలీసులకు ఫిర్యాదు అందింది. నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్‌లో వచ్చిన మరో ఫిర్యాదుపైనా పోలీసులు స్పందించి ఫిరోజ్ దివాన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. రావత్ మృతికి నివాళులర్పిస్తూ ఓ వ్యక్తి ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టగా దానిపై దివాన్ స్పందిస్తూ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని పోలీసులు తెలిపారు.

అన్ని మృత దేహాలూ గుర్తింపు

హెలికాప్టర్ ప్రమాదంలో అమరులైన సైనికులందరి మృత దేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యిందని అధికారులు తెలిపారు. శనివారం గుర్తించిన 10 మందిలో...ఆరుగురి భౌతిక కాయాలను బంధువులకు అప్పగించారు. మిగిలిన నలుగురి పార్థివదేహాలను ఆదివారం బంధువులకు అందజేస్తారు. శనివారం తొలుత గుర్తించిన ఆరుగురిలో జూనియర్ వారెంట్ ఆఫీసర్లు ప్రదీప్, రాణా ప్రతాప్ దాస్; వింగ్ కమాండర్ పి.ఎస్.చౌహాన్, స్క్వాడ్రన్ లీడర్ కె.సింగ్, లాన్స్‌నాయక్‌లు బి.సాయితేజ, వివేక్‌కుమార్ ఉన్నారు. వీరిలో సాయితేజ మినహా అయిదుగురి మృతదేహాలకు అంత్యక్రియలు జరిగాయని ఉన్నతాధికారులు తెలిపారు. శనివారం సాయంత్రం లెఫ్టినెంట్ కర్నల్ హర్‌జిందర్ సింగ్, హవల్దార్ సత్పాల్, నాయక్ గురుసేవక్ సింగ్, నాయక్ జితేందర్‌కుమార్‌ల భౌతిక కాయాలను గుర్తించారు.

ఆ జిల్లాల్లో రాత్రి కర్ఫ్యూలు..

- 10% పాజిటివిటీ రేటు ఉన్నచోట్ల కఠిన ఆంక్షలు
- రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

దిల్లీ: దేశంలోని పలు జిల్లాల్లో కరోనా వైరస్ పాజిటివిటీ రేటు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో కేంద్రం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను అప్రమత్తం చేసింది. కొవిడ్ పరిస్థితిపై కట్టుదిట్టమైన నిఘా ఉంచి జిల్లాస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించింది. పాజిటివిటీ రేటు 10% దాటినా.. 60 శాతానికి పైగా ఆసుపత్రి పడకలు నిండినా.. అలాంటి జిల్లాల్లో రాత్రిపూట కర్ఫ్యూ సహా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. ఇలాంటి చోట్ల ప్రజలు గుమిగూడకుండా చూడటం; రాజకీయ, సామాజిక, వినోద, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిషేధించడం; పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాల్లో జన సమూహాన్ని తగ్గించడం తదితర చర్యలు చేపట్టాలని తెలిపింది. ఈమేరకు కేంద్ర, వైద్య ఆరోగ్య శాఖ రాజేశ్ భూషణ్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు లేఖ రాశారు. కేరళ, సిక్కిం, మిజోరం రాష్ట్రాల్లోని 8 జిల్లాల్లో 10 శాతానికి మించి.. అలాగే పశ్చిమబెంగాల్, కేరళ సహా వివిధ రాష్ట్రాల్లోని 19 జిల్లాల్లో 5-10 శాతం మధ్య పాజిటివిటీ రేటు నమోదవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ 27 జిల్లాల్లో కరోనా వ్యాప్తిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. మరింత అప్రమత్తంగా పరిస్థితిని సమీక్షించాలని కోరారు. ఏ జిల్లాలోనైనా కేసులు, పాజిటివిటీ రేటు పెరుగుతున్నట్లయితే కఠినమైన కంటెయిన్‌మెంట్ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పరీక్షలు పెంచడం, క్రియాశీలక కేసులను గుర్తించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. అన్నిచోట్ల కొవిడ్ నిబంధనలు పాటించేలా చూడాలని స్పష్టం చేశారు.

ప్రకృతి సేద్యానికి మళ్లుదాం: మోదీ

బల్‌రాంపుర్: ప్రకృతి సేద్యాన్ని చేపట్టేందుకు రైతులంతా ముందుకు రావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దానివల్ల మెరుగైన దిగుబడి రావడమే కాకుండా నీరు ఆదా అవుతుందని చెప్పారు. దీనిపై ఈ నెల 16న నిర్వహించబోతున్న భారీ కార్యక్రమాన్ని టీవీ, లేదా కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా వీక్షించి లబ్ధి పొందాలని కోరారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బల్‌రాంపుర్‌లో 14 లక్షల హెక్టార్లకు సాగునీరు అందించే సరయూ నది జాతీయ ప్రాజెక్టును శనివారం ఆయన ప్రారంభించి, సభలో ప్రసంగించారు. 'మేం చేసిన పనుల్ని యూపీలో కొంతమంది విమర్శిస్తుంటారు. తామెప్పుడో చేసినవాటినే భాజపా ఇప్పుడు గొప్పగా చెప్పుకొంటోందంటూ ఎద్దేవా చేస్తారు. రిబ్బన్లు కత్తిరించడమే కొందరికి ముఖ్యం. మాకు పనులు సకాలంలో పూర్తి చేయడం ముఖ్యం" అని అన్నారు. త్రిదళాధిపతి బిపిన్ రావత్ మృతి మన దేశానికి తీరని నష్టమని ప్రధాని తన ప్రసంగంలో చెప్పారు.

జపాన్ గేమింగ్ దిగ్గజం మాసయూకి ఉమురా అస్తమయం

టోక్యో: జపాన్ హోమ్ కంప్యూటర్ గేమ్ దిగ్గజం మాసయూకి ఉమురా (78) కన్నుమూశారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది గేమింగ్ ప్రియులకు తీరని లోటు మిగిల్చి వెళ్లిపోయారు. ఉమురా సోమవారం మరణించిన విషయాన్ని క్యోటోలోని రిట్సుమైకాన్ విశ్వవిద్యాలయం శనివారం వెల్లడించింది. 1943లో టోక్యోలో జన్మించిన ఉమురా... ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్‌ను అభ్యసించారు. అనంతరం 1971లో నింటెండో ఎలక్ట్రానిక్, గేమింగ్ సంస్థలో చేరారు. ఆయన చేరికతో

ఆ సంస్థ దశ మారిపోయింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక విజయాలను నమోదు చేసింది. 1981లో ఉమురా నేతృత్వంలో డాంకీ కాంగ్ వంటి గేమ్స్ ఆడేందుకు తయారు చేసిన హోమ్ కన్సోల్ యూనిట్లు అమెరికా తదితర దేశాల్లో లక్షల సంఖ్యలో అమ్ముడుపోయాయి. 1983లో తీసుకొచ్చిన 'ఫమికామ్ గేమ్ సిస్టమ్' అప్పట్లో జపాన్ మార్కెట్లను కుదిపేసింది.

దేశం అప్పు రూ.1,35,86,975 కోట్లు

70 ఏళ్ల క్రితం రూ. 2,565 కోట్లు

ఈనాడు, దిల్లీ: భారతదేశ అప్పు గత 70 ఏళ్లలో 5.29 లక్షల శాతం పెరిగింది. 1950-51లో దేశం నికర అప్పు రూ. 2,565.40 కోట్లు ఉండగా, 2021-22 నాటికి అది రూ. 1,35,86,975.52 కోట్లకు చేరింది. సామాజిక కార్యకర్త ఇనగంటి రవికుమార్ సహా చట్టం కింద అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమాధానం ఇచ్చింది. 2014-15 నాటికి దేశ నికర అప్పు రూ. 62,42,220.92 కోట్లు ఉండగా, 2021-22 బడ్జెట్ నాటికి అది రూ. 1,35,86,975.52 కోట్లకు చేరింది. ఏడేళ్లలో 117% పెరిగింది. 64 ఏళ్లలో దేశం రుణం రూ. 62.42 లక్షల కోట్ల మేర ఉండగా, గత ఏడేళ్లలోనే కొత్తగా రూ. 73,44,754 కోట్ల అప్పు చేసినట్లు ఈ సమాచారం ద్వారా వెల్లడైంది. 1950-51లో దేశ అంతర్గత రుణం రూ. 2,022.30 కోట్లు, విదేశీ రుణం రూ. 32.03 కోట్లమేర ఉండగా, 2021-22 నాటికి అంతర్గత రుణం రూ. 1,13,57,415 కోట్లు, విదేశీ రుణం రూ. 4,27,925.24 కోట్లకు ఎగబాకింది. ఏడు దశాబ్దాల క్రితం చముురు మార్కెటింగ్ కంపెనీలు, ఎరువుల కంపెనీలు, ఎఫ్‌సీఐకి రాయితీ కింద చెల్లించాల్సిన బకాయిలు ఏమీ లేవు. ఇప్పుడు ఆ రాయితీల భారం రూ. 1,62,827.90 కోట్లకు చేరింది.

సెలవుల కోసం నీళ్లలో పురుగుల మందు కలిపి..

ఒడిశాలో విద్యార్థి దుశ్చర్య

ఈ భారత్

యాప్ స్టోర్‌ & గూగుల్ ప్లే లాంటి వాటిలో డౌన్‌లోడ్ చేసుకోండి

పాఠశాలకు ఎలాగైనా సెలవులు కావాలని కోరుకున్న విద్యార్థి.. అందుకోసం మంచి నీటిలో ఏకంగా పురుగుల మందు కలిపాడు. దీంతో 20మంది ఆసుపత్రి పాలయ్యారు. ఒడిశాలోని బరగఢ్ జిల్లా భట్లీ బ్లాక్‌లోని కామ్‌గావ్ ఉన్నత పాఠశాలకు చెందిన ఓ విద్యార్థి ఇటీవల స్వగ్రామం నువాపల్లికి వెళ్లి డిసెంబర్ 6న పాఠశాలకు తిరిగి వచ్చాడు. మరోవైపు, డిసెంబర్ 19 నుంచి ఒడిశాలో లాక్‌డౌన్ విధిస్తారంటూ సామాజిక మాధ్యమాల్లో ఓ వార్త చక్కర్లు కొట్టింది. దీన్ని నమ్మిన ఆ విద్యార్థి ఇంటికి వెళ్లొచ్చని సంబరపడ్డాడు. లాక్‌డౌన్ లేదని, సెలవులు రావని తెలుసుకుని కలవరం చెందాడు. అయినప్పటికీ పాఠశాలను మూసేసేలా చేస్తానని స్నేహితుల వద్ద చెబుతుండేవాడు. ఈ క్రమంలో.. డిసెంబర్ 8న అతను పురుగుల మందు కలిపిన నీరు నింపిన సీసాలను వసతిగృహంలోని తన స్నేహితులకు అందించాడు. ఆ నీరు తాగిన 11, 12 తరగతులకు చెందిన 20 మంది అస్వస్థతకు గురయ్యారు. నీరు వాసన రావడంతో చాలా మంది మధ్యలోనే తాగడం ఆపేశారు. దీంతో ఘోరం తప్పినట్లైంది.

ట్యాంకు విధ్వంసక క్షిపణి పరీక్ష దిగ్విజయం

అభివృద్ధి చేసిన హైదరాబాద్ ఆర్‌సీఐ

దిల్లీ: సురక్షిత దూరంలో ఉంటూ శత్రు ట్యాంకులను ధ్వంసం చేసేందుకు ఉపయోగపడే స్వదేశీ క్షిపణి (శాంట్)ని భారత్ సిద్ధం చేసింది. శనివారం దీన్ని విజయవంతంగా పరీక్షించి చూసింది. రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో ఈ ప్రయోగం జరిగింది. దీన్ని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో), వైమానిక దళం సంయుక్తంగా నిర్వహించాయి. శాంట్‌ను హెలికాప్టర్ నుంచి ప్రయోగిస్తారు. దాదాపు 10 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఇది ఛేదించగలదు. తాజా ప్రయోగంలో క్షిపణిని విడుదల చేసే యంత్రాంగం; అధునాతన మార్గనిర్దేశ, గమన పరిశీలన అల్గోరిథమ్‌లు, ఏవియానిక్స్, ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్‌వేర్ వంటివి సంతృప్తికరంగా పనిచేశాయని రక్షణ శాఖ తెలిపింది. ఈ అస్త్రంలో ఆధునిక ఎంఎండబ్ల్యూ సీకర్ ఉంది. తాజా ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించిన బృందానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, డీఆర్‌డీవో అధిపతి జి.సతీశ్ రెడ్డి అభినందనలు తెలిపారు. శాంట్ క్షిపణిని హైదరాబాద్‌లోని 'రీసెర్చ్ సెంటర్ ఇమారత్' (ఆర్‌సీఐ) అభివృద్ధి చేసింది. డీఆర్‌డీవోలోని ఇతర ల్యాబ్‌లు, పరిశ్రమలు తోడ్పాటు అందించాయి. తాజా ప్రయోగాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ జె.వి.ప్రసాద్ పర్యవేక్షించారు.

బూస్టర్ డోసులు ఇస్తే వృద్ధులకు మేలే

'ఒమిక్రాన్' నిరోధంపై డాక్టర్ గగన్‌దీప్ కాంగ్ సూచనలు

ఈ భారత్

యాప్ స్టోర్‌ & గూగుల్ ప్లే లాంటి వాటిలో డౌన్‌లోడ్ చేసుకోండి

చెన్నై: కరోనా వైరస్ మార్పులు చెందుతూ 'ఒమిక్రాన్' తరహా మహమ్మారిగా ఎదిగింది. దాంతో ప్రభుత్వం అప్రమత్తమయి ముందు జాగ్రత్త చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ వైరాలజిస్ట్, వెల్లూరులోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ గగన్‌దీప్ కాంగ్‌ను 'ఈటీవీ భారత్' పలు అంశాలపై సంప్రదించింది. ప్రయాణాలపై నిషేధం విధించడం కన్నా, పరీక్షలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. వృద్ధులు, ఇతరత్రా వ్యాధులు ఉన్నవారికి మూడో విడత కింద బూస్టర్ డోసు ఇవ్వాల్సి ఉంటుందని సూచించారు.

? ఒమిక్రాన్ తరహా వైరస్‌కు ప్రస్తుతం ఉన్న టీకాలు స

పుష్కరం దాటినా..

కాస్మొటిక్ ఛార్జీలు పెరగలేదు

- నాలుగేళ్ల క్రితం చేసిన ప్రతిపాదనలూ బుట్టదాఖలు
- నెలకు బాలికలకు రూ.75, బాలురకు రూ.50 మాత్రమే చెల్లింపు
- ఇబ్బందులెదుర్కొంటున్న గురుకుల, వసతిగృహ విద్యార్థులు

కటి.. రెండు.. మూడు ఏళ్ల కాదు ఏకంగా 13 సంవత్సరాల నుంచి గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు ఇచ్చే సౌందర్య రుసుం(కాస్మొటిక్ ఛార్జీలు)లను పెంచకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలంటూ చేసిన ప్రతిపాదనలు నాలుగేళ్లుగా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం బాలికలు నెలకు రూ.75, బాలురు రూ.50తో సర్దుకోవాల్సి వస్తోంది. విద్యార్థులు ప్రతిరోజూ స్నానం చేసి, జుట్టుకు నూనె రాసుకుని, తల దువ్వుకుని, ఉతికిన దుస్తులు వేసుకుని పరిశుభ్రంగా పాఠశాలకు రావాలని టీచర్లు సూచిస్తారు. అయితే ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న నగదుతో స్నానం సబ్బులు, దుస్తుల సోపులు, టూత్ పేస్టు కొనలేని పరిస్థితి ఉంది. ఇక కొబ్బరి నూనె, టాల్కం పౌడరు, షాంపూ, శానిటరీ నాప్కిన్లు (ఆడపిల్లలకు), ప్రతి నెల క్షవరం(బాలురకు) వంటి వాటి ఖర్చులకు డబ్బులు సరిపోవడంలేదు. ఈ నేపథ్యంలో నెలసరి సమయంలో శానిటరీ నాప్కిన్లు కొనలేక బాలికలు ఆ మూడు రోజులు తరగతులకు హాజరుకాలేకపోతున్నారు.

చివరిగా 2008లో..

సౌందర్య ఛార్జీలను చివరగా ఉమ్మడి రాష్ట్రంలో 2008 మార్చిలో పెంచారు. ఓవైపు ధరలు పెరిగినా అప్పటి నుంచి వీటిని సవరించలేదు. నాలుగేళ్ల క్రితం పెరిగిన ధరలకు అనుగుణంగా గురుకులాలు, వసతిగృహాల్లో 5-7 తరగతుల బాలికలకు నెలకు రూ.125, 8-10 తరగతుల బాలికలకు నెలకు రూ.200 ఇవ్వాలని, 5-7 తరగతుల బాలురకు నెలకు రూ.100, 8-10 తరగతుల విద్యార్థులకు నెలకు రూ.150 ఇవ్వాలని ఎస్సీ సంక్షేమశాఖ నాలుగేళ్ల క్రితం రెండు సార్లు ప్రతిపాదనలు పంపినా.. నేటికీ ఆమోదం లభించలేదు. కరోనా తరువాత పెరిగిన ధరల నేపథ్యంలో గత ప్రతిపాదిత ఛార్జీలూ పిల్లలకు సరిపోయేలా కనిపించడం లేదు.

కిట్లు ఇస్తామని చెప్పినా...

గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు విద్యాసంవత్సరం ప్రారంభంలోనే కాస్మొటిక్ ఛార్జీలకు బదులుగా కిట్లు అందించాలని గతంలో మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనా అమల్లోకి రాలేదు. ప్రస్తుత ధరల మేరకు విద్యార్థినులకు నెలకు కనీసం రూ.350-400, బాలురకు నెలకు రూ.200-240 వరకు కనీస ఖర్చులు ఉంటాయని సంక్షేమ వర్గాలు భావిస్తున్నాయి.

- ఈనాడు, హైదరాబాద్

స్వల్ప ఖర్చుతో..

విటమిన్-డి నిర్ధారణ పరీక్ష

అభివృద్ధి చేసిన ఓయూ ఆచార్యుడు

ఆచార్యులు అన్‌రెన్ హు, మురళీధర్‌రెడ్డి

తక్కువ సమయం.. స్వల్ప ఖర్చుతోనే విటమిన్-డి స్థాయిలు గుర్తించే సరికొత్త విధానాన్ని (ర్యాపిడ్ సెన్సిటివ్ అడ్వాన్స్‌డ్ మాస్ స్పెక్ట్రోమెట్రి మెథడ్ ఫర్ ఎవాల్యుయేషన్) ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆచార్యులు కనుగొన్నారు. రసాయన శాస్త్ర ఆచార్యుడు డా.పి.మురళీధర్‌రెడ్డి నేతృత్వంలో దీన్ని రూపొందించారు. దీనికి తైవాన్‌కు చెందిన సుచీ మెడికల్ యూనివర్సిటీ ఆచార్యుడు ప్రొ. అన్‌రెన్ హు సహకారం అందించారు. విటమిన్-డి లోపంతో ఎముకల సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. కొవిడ్ సోకి ఐసీయూ దశకు చేరిన రోగుల్లో విటమిన్-డి తక్కువ ఉన్నట్లు వైద్య నిపుణులు గుర్తించారు. ప్రస్తుతం దీని స్థాయిలను గుర్తించేందుకు 'కెమిల్యూమ్ని సెంట్ ఇమ్యునో అస్సే' పరీక్ష అందుబాటులో ఉంది. దీనికి ప్రైవేటు ప్రయోగశాలల్లో రూ.500 నుంచి రూ.800 వరకు వసూలు చేస్తున్నారు. ఫలితాలు వచ్చేందుకు 35 నిమిషాలకుపైగా పడుతుంది. కొత్త విధానంలో 9 నిమిషాల్లోనే ఫలితం రాబట్టవచ్చు. కేవలం రూ.50 ఖర్చు అవుతుంది. ప్రయోగాత్మకంగా నిరూపితమైన ఈ విధానం ప్రజలకు అందుబాటులోకి రావడానికి మరికొంతకాలం పట్టనుంది.

- ఈనాడు, హైదరాబాద్

ఆర్ఆర్ఆర్ భూసేకరణకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

వివిధ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వద్ద మార్గంలో మార్పులు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించటంతో 157 కిలోమీటర్ల మేర ఉత్తర భాగం రహదారి నిర్మాణానికి మార్గం సుగమమైంది. మూడేళ్లలో నిర్మాణ పనులు ప్రారంభం అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణ భాగంలో మార్గం ఖరారు చేసేందుకు అధ్యయనానికి అనుమతి లభించాల్సి ఉంది. చౌటుప్పల్- చేవెళ్ల-శంకర్‌పల్లి-ఆమనగల్-సంగారెడ్డి మీదుగా 181 కిలోమీటర్ల మార్గానికి జాతీయ రహదారి హోదా లభించాల్సి ఉంది. త్వరలో కేంద్రం నుంచి అనుమతి లభిస్తుందన్న ఆశాభావంతో అధికారులున్నారు.

భూ సేకరణకు ప్రత్యేక విభాగాలు

తొలిదశ నిర్మాణానికి వీలుగా భూ సేకరణకు కేంద్రం అనుమతించిన నేపథ్యంలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. రహదారి మార్గం వెళ్లే ప్రాంతాల్లోని ఒక్కో జిల్లాను ఒక్కో యూనిట్‌గా తీసుకోవాలా? లేక నిర్ధారిత కిలోమీటర్లకు ఒక యూనిట్‌ను ఏర్పాటు చేయాలా? అన్న అంశంపై అధికారులు యోచిస్తున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాల మీదుగా ప్రాంతీయ రింగు రోడ్డు నిర్మాణం జరగనుంది. సుమారు నాలుగు వేల ఎకరాల వరకు భూమిని సేకరించాలని అంచనా. 3,600 కిలోమీటర్ల రహదారి నిర్మాణం కోసం, మిగిలిన నాలుగు వందల కిలోమీటర్లు వివిధ ప్రాంతాల్లో జంక్షన్ల అభివృద్ధి అవసరమవుతుందన్నది అంచనాగా ఉంది. భూ సేకరణ విభాగం ఏర్పాటు తరవాత ఈ మార్గంలో భూమి కోల్పోయిన వారికి ఎంత మొత్తంలో నష్ట పరిహారం చెల్లించాలన్నది ఆయా జిల్లాల రెవిన్యూ అధికారులతో సంప్రదింపులు నిర్వహించిన తరవాత ఖరారు చేస్తారని ఉన్నతాధికారి ఒకరు 'ఈనాడు'తో చెప్పారు. భూ సేకరణకు అయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సమానంగా భరించాలని ఇప్పటికే నిర్ణయించాయి. భూ సేకరణ వ్యవహారాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది.

కేంద్ర పర్యవేక్షణలో రహదారి నిర్మాణం

భూ సేకరణను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. రహదారి నిర్మాణ వ్యవహారాలను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తుంది. భూ సేకరణ వ్యవహారాలు కొలిక్కివచ్చిన తరవాత నిర్మాణ పనుల కోసం కేంద్రం టెండర్లు ఆహ్వానిస్తుంది. గతంలో భూ సేకరణ పనులతో పాటుగా గుత్తేదారు ఎంపిక ప్రక్రియను చేపట్టేది. భూ సేకరణపై ఎవరైనా కోర్టును ఆశ్రయిస్తే ఆ వ్యవహారంలో అనూహ్య జాప్యం జరిగేది. అందువల్ల భూ సేకరణ ప్రక్రియ పూర్తయిన తరవాత గుత్తేదారులను ఎంపిక చేసి నిర్ణీత వ్యవధిలోగా నిర్మాణ పనులు పూర్తి చేయించే విధానాన్ని కేంద్రం ఆరేడేళ్లుగా అమలు చేస్తోంది.

మెదక్ జిల్లా బొగూడభూపతిపూర్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న షర్మిల

నాడు మమతకు మద్దతు ఇవ్వాల్సింది

- అలా చేయకపోవడం వల్లే కాంగ్రెస్‌కు ఆమె వ్యతిరేకం
- రానున్న రోజుల్లో మాతో కలిసి పనిచేస్తారని ఆశిస్తున్నా
- 'ఛేంజ్ మేకర్స్' కార్యక్రమంలో ఎంపీ శశిథరూర్

ఈనాడు, సంగారెడ్డి, జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: మమతా బెనర్జీకి గతంలో కాంగ్రెస్ మద్దతుగా నిలవకుండా తెలివితక్కువ పనిచేసిందని కాంగ్రెస్ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్ అన్నారు. అందుకే ఆమె ఇప్పుడు కాంగ్రెస్ వ్యతిరేక వైఖరితో ఉన్నారని తాను భావిస్తున్నానన్నారు. భవిష్యత్తులో ఆమె కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ఛేంజ్ మేకర్స్' పేరిట శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనేక విషయాలపై అభిప్రాయాలను వెల్లడించారు. దేశంలో విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తాను గతంలో ఎన్నో వ్యాసాలు రాశానన్నారు. వాటికి ఇప్పటికీ కట్టుబడి ఉంటానన్నారు. అప్పటి కాంగ్రెస్, ఇప్పటి కాంగ్రెస్ వేర్వేరని పేర్కొన్నారు. మోదీ పాలనలో చాలా వైఫల్యాలున్నాయన్నారు.

■ రాజ్యాంగంలో సవరణ చేసే అవకాశం మీకు ఇస్తే ఏం చేస్తారంటూ ఒక విద్యార్థిని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ చైనా ప్రజాస్వామ్య దేశం కాకపోయినా అక్కడ పంచాయతీ అధ్యక్షుడు కూడా తన పరిధిలో నిర్ణయాలను పూర్తి స్వేచ్ఛతో తీసుకునే వీలుంది. మన దేశంలోనూ అలాంటి వ్యవస్థ అందుబాటులోకి వచ్చేలా నేను నిర్ణయం తీసుకుంటా'నంటూ బదులిచ్చారు.

■ ఇటీవల మహిళా ఎంపీలతో కలిసి ఆయన దిగిన ఫొటోను ట్వీట్ చేసిన అంశంపై ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా వ్యవహరించిన నిధి రాజ్దాన్ అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. పురుష ఎంపీలతో ఫొటో దిగి.. ఇలాగే ట్వీట్ చేయగలరా అని ఆమె అడగ్గా... తాను గేను కాదన్నారు.

'ప్రైడ్ ప్రిజ్యుడైస్ అండ్ పండిట్రీ' పుస్తకావిష్కరణ

శశిథరూర్ రచించిన 'ప్రైడ్ ప్రిజ్యుడైస్ అండ్ పండిట్రీ' పుస్తకాన్ని హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో ప్రభా ఖైతాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. తర్వాత పుస్తకం అంబేడ్కర్‌పై తీసుకువస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభా ఖైతాన్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆనందిత చటర్జీతో పాటు అంజుం బాబుఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో చిత్రప్రదర్శనను తిలకిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

రాష్ట్రంలో పర్యాటక సర్క్యూట్లు

మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఈనాడు, హైదరాబాద్-రవీంద్రభారతి, న్యూస్‌టుడే: ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అద్భుత కట్టడాలు, ఆలయాలు, పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఇక్కడి పర్యాటక ప్రదేశాలను ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర, మధ్య పర్యాటక సర్క్యూట్లుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మేడారం, జోడేఘాట్, సోమశిల-నల్లమల అటవీ ప్రాంతాల్లోని అందమైన ప్రదేశాలతో డాక్యుమెంటరీ దర్శకుడు దూలం సత్యనారాయణ రూపొందించిన ప్రచార వీడియోలను మంత్రి శనివారం తన కార్యాలయంలో విడుదల చేశారు. చారిత్రక పరిశోధకుడు యూసుస్ ఫర్హాన్ నల్గొండ జిల్లాలోని దేవరకొండ కోట చరిత్రపై రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు పర్యాటక హోటళ్లు, రెస్టారెంట్లు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో పర్యాటక రెస్టారెంట్లు, హోటళ్లను లీజు పద్ధతిలో ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్ణయించింది. తొలుత ఐదేళ్ల వ్యవధికి ఇవ్వనున్నారు. ఆ తర్వాత మరో ఐదేళ్లు పొడిగించే అవకాశాలు ఉన్నాయి. 5 హరిత హోటళ్లు సహా 16 రెస్టారెంట్లు ఇందులో ఉన్నాయి. వీటి లీజుపై శనివారం ప్రకటన విడుదలైంది. ఆసక్తి వ్యక్తీకరణ బిడ్‌లను వెబ్‌సైట్‌లో సోమవారం అప్‌లోడ్ చేయనున్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ వర్గాలు తెలిపాయి. నాగార్జునసాగర్, కాళేశ్వరం, వికారాబాద్, జన్నారం, చిలుకూరు, పోచంపల్లి, కొండగట్టు వంటి జల, ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లు, వేసైడ్ ఎమినిటీస్, ఫుడ్‌కోర్టుల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించనుంది. లీజుకు తీసుకున్నాక గదుల అద్దె, ఆహార పదార్థాల ధరల నిర్ణయించుకునే అవకాశాన్ని వారికే ఇస్తోంది.

లీజుకు ఇచ్చే హరిత రెస్టారెంట్లు: నాగార్జునసాగర్ విజయ్‌విహార్, వికారాబాద్, జన్నారం, కొండగట్టు, కాళేశ్వరం, అలంపూర్, గద్వాల, కోయలకొండ, శ్రీరంగాపురం, వైరా, కామారెడ్డి, జహీరాబాద్, మల్లేపల్లి, కోమటిచెరువు, సంగారెడ్డి శిల్పారామం, కరీంనగర్

హరిత హోటళ్లు: నాగార్జునసాగర్ (బుద్ధవనం) ఫుడ్‌కోర్ట్, గదులతో సహా. . చిలుకూరు, కొత్తకొండ రెస్టారెంట్, హోటల్.. పోచంపల్లి, నాచారం రెస్టారెంట్, హోటల్.

కలెక్టర్లకు నిషేధిత భూముల జాబితాలు

- సుమోటోగా పరిష్కరించేందుకు చర్యలు
- దస్త్రాల ఆధారంగా జాబితాలు సిద్ధం

ఈనాడు, హైదరాబాద్: నిషేధిత భూముల జాబితా(22ఎ)లో చేరిన పట్టా భూములను తొలగించే ప్రక్రియలో తొలిదశ కొలిక్కి చేరుకుంది. రైతులెవ్వరూ దరఖాస్తు చేసుకోకున్నా రెవెన్యూ అధికారులు నిషేధిత భూముల సర్వే నంబర్లను పరిశీలించి పట్టా భూములున్న రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో క్షేత్రస్థాయిలో అన్ని జిల్లాల్లో తహసీల్దార్లు కసరత్తు పూర్తి చేశారు. ధరణి సమస్యల్లో ఎక్కువభాగం ఇలాంటి దరఖాస్తులు వస్తున్నాయి. మంత్రివర్గ ఉపసంఘం కూడా తొలుత వీటిని పరిష్కరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. దీన్ని సుమోటోగా తీసుకుని అర్హులైన రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని గత నెలాఖరున జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ల లాగిన్‌కు జాబితాలు

నిషేధిత జాబితాలపై తహసీల్దార్లు పరిశీలన చేపట్టారు. ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లను పరిశీలించి వాటిలో ప్రైవేటు భూములుంటే వాటి వివరాలను ప్రత్యేకంగా(ఎక్సెల్ షీట్‌లో) నమోదు చేశారు. ప్రభుత్వానికి సంబంధించి ఏరకమైన భూమి ఉంది, దానిలో పట్టా భూమి ఉన్న రైతులు ఎవరు, 1954 ఖాస్రా పహాణీ, చేసాల పహాణీలలో నమోదైన వివరాలు ఏమిటనేది రికార్డు చేశారు. భూమి స్వభావాన్ని నమోదు చేసి కలెక్టర్లకు జాబితాలను పంపారు. ఈ సమాచారాన్ని అదనపు కలెక్టర్లు(రెవెన్యూ) పరిశీలన చేపట్టి.. నిషేధిత భూముల జాబితా నుంచి తహసీల్దార్ల నివేదికను అనుసరించి పట్టా భూములను తొలగించనున్నారు.

క్షేత్రస్థాయి పరిశీలన చేస్తేనే...

నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూముల తొలగింపు ప్రక్రియ కొందరు రైతులకు మేలు చేకూర్చనుది. మరోవైపు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లకుండా దస్త్రాల ఆధారంగానే చాలా జిల్లాల్లో ఈ ప్రక్రియను పూర్తిచేయడం భవిష్యత్తులో కొంత ఇబ్బందికరంగా మారే అవకాశాలు ఉన్నాయని కొందరు విశ్రాంత రెవెన్యూ అధికారులు అభిప్రాయపడుతున్నారు. సర్వే నంబరు ఉప డివిజన్ చేయడం, భూమి హద్దులు గుర్తించడం, ప్రభుత్వ భూమి ఎటువైపు, ఎవరి భూభాగంలో ఉందనేది గుర్తించి స్పష్టత ఇవ్వకపోతే ముమ్ముందు ఆ భూమిలోని యజమానులు ఇబ్బంది పడే అవకాశాలున్నాయని అంటున్నారు. ప్రాజెక్టులు, కాల్వలకు భూసేకరణ చేసిన ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో ఇలాంటి పరిస్థితులు ఉండొచ్చని సూచిస్తున్నారు. ప్రభుత్వం ఇలాంటి పరిస్థితులున్న చోట తప్పనిసరిగా క్షేత్రస్థాయి పరిశీలన, సర్వే చేస్తే మేలని చెబుతున్నారు.

ఆ భూముల మాటేమిటి!

ప్రభుత్వం పేదలకు, మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ బాధితులకు గతంలో ఎసైన్డ్ చేసిన భూములను కూడా నిషేధిత జాబితాలో చూపుతున్నారు. వాస్తవానికి భూములు ఎసైన్డ్ చేసే సమయంలో పట్టా కండీషన్స్ పేరుతో 16 నిబంధనలను విధిస్తారు. వాటిలో అమ్మకూడదనే నిబంధనా ఉంటుంది. కొన్ని భూముల నిబంధనల్లో ఇది పేర్కొనరు. ఇలాంటి భూములపై లబ్ధిదారులకు పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు వస్తాయి. 1958కి ముందు ప్రభుత్వం ఎసైన్డ్ చేసిన చాలా భూములకు ఈ నిబంధనలేదు. ఇప్పుడు రెవెన్యూశాఖ సుమోటోగా పరిష్కారం చూపుతున్న జాబితాలో ఇలాంటి భూములకు స్పష్టత ఇస్తుందా, లేదా అనే సందిగ్ధంలో లబ్ధిదారులు ఉన్నారు.

తెలంగాణపై కక్ష కట్టిన భాజపా

బాల్క సుమన్

- అదానీ కోసమే బొగ్గు గనుల వేలం
- కేంద్రంపై తెరాస ధ్వజం

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణకు బొగ్గు దక్కకుండా చేసి విద్యుత్ రంగాన్ని దెబ్బ తీయాలని భాజపా కుట్ర పన్నుతోందని, ప్రధాని నరేంద్ర మోదీకి సన్నిహితులైన అదానీకి కట్టబెట్టేందుకే లాభాల్లో ఉన్న సింగరేణి బొగ్గు గనులను వేలం వేస్తున్నారని తెరాస నేతలు ధ్వజమెత్తారు. కీలకమైన 4 బొగ్గు బ్లాకుల వేలాన్ని ఆపాలని సింగరేణి కార్మికులు 3 రోజులుగా సమ్మె చేసినా. భాజపా నేతల్లో ఉలుకూ పలుకూ లేదన్నారు. ప్రధానితో కిషన్‌రెడ్డి, సంజయ్‌లు ఎందుకు మాట్లాడటం లేదని వారు ప్రశ్నించారు. శనివారం తెరాస శాసనసభా పక్ష కార్యాలయంలో పభుత్వ విప్ బాల్క సుమన్, ప్రభుత్వరంగ సంస్థల శాసనసభాకమిటీ ఛైర్మన్ ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశంలు విలేకరులతో మాట్లాడారు. గుజరాత్, ఒడిశా, ఝార్ఖండ్‌లలో వేలాన్ని ఆపి.. వాళ్లకే అప్పగించిన కేంద్రం... తెలంగాణలోని సింగరేణి బ్లాకులకు వేలం వద్దని యాజమాన్యం ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినా, స్వయంగా సీఎం కేసీఆర్ లేఖ రాసినా స్పందించడం లేదని ఆరోపించారు. తెలంగాణపై కేంద్రం కక్ష పెంచుకుందని, రైతులను మోసం చేసిందని దుయ్యబట్టారు. ఇప్పుడు సింగరేణి కార్మికులపై వారి దృష్టి పడిందని చెప్పారు. వారి వెంటే తెరాస ఉంటుందని స్పష్టం చేశారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి: కవిత

మాదిగల చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కవిత, పిడమర్తి రవి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండు న్యాయమైందని తెరాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. మాదిగలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. తెలంగాణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మాదిగ జేఏసీ, దాని అనుబంధ సంఘాలు ఈ నెల 13, 14 తేదీల్లో తలపెట్టిన 'చలో దిల్లీ' గోడ పత్రికను శనివారం కవిత హైదరాబాద్‌లోని తమ నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి మాట్లాడుతూ, రాష్ట్రంలో పెరిగిన మాదిగ జనాభాకు అనుగుణంగా 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండు చేశారు. ఎస్సీ వర్గీకరణ, మాదిగ రిజర్వేషన్ల సాధనపై కేంద్రం కళ్లు తెరిపించేందుకే చలో దిల్లీ యాత్రను తలపెట్టామన్నారు. సమావేశంలో బీసీ జనసభ రాష్ట్రాధ్యక్షుడు రాజారామ్ యాదవ్, తెలంగాణ మాదిగ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్, మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు జెర్రిపోతుల సాయన్న పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలందాలి: తమిళిసై

ఈనాడు, హైదరాబాద్: పేదలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గవర్నర్ తమిళిసై అన్నారు. దిల్లీకి చెందిన సమీకృత ఆరోగ్య సంక్షేమ మండలి శనివారం ఆయుష్మాన్ భారత్, డిజిటల్ ఆరోగ్య మిషన్ అంశంపై నిర్వహించిన దృశ్యమాధ్యమ సదస్సులో ఆమె ప్రసంగించారు. ఆయుష్మాన్ భారత్ పథకం పేదలకు ఎంతో లబ్ధి చేకూరుస్తోందని, దీనిద్వారా వారికి అత్యుత్తమ వైద్యసేవలందుతున్నాయని తెలిపారు.

భాజపాకు ఒక్క అవకాశం ఇవ్వాలి: బండి సంజయ్

ఈనాడు, హైదరాబాద్: డబ్బుతో ఓట్లు కొనాలనుకుంటున్న కేసీఆర్ తీరు హుజూరాబాద్‌లో ఓటమి తర్వాత కూడా మారట్లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆక్షేపించారు. భాజపాకు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. వానాకాలం పంట కొనకుండా రైతుల్ని సీఎం గోస పెడుతున్నారని విమర్శించారు. కల్వకుర్తి నియోజకవర్గంఆమన్‌గల్ మండలం మంగళ్‌పల్లి సర్పంచి నర్సింహారెడ్డితో పాటు తెరాస, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సంజయ్ సమక్షంలో భాజపాలో శనివారం చేరారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు టి.ఆచారితో కలిసి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక, డ్రగ్స్ మాఫియాతో పాటు వైన్ మాఫియా కూడా మొదలైందని ఆరోపించారు. మెదక్ జిల్లాలో రైతు చనిపోవడం దారుణమని, కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులు చనిపోతున్నారని మండిపడ్డారు.

- మేధ్చల్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు సంజయ్‌ను కలిశారు. కొత్త జిల్లాలకు ఉపాధ్యాయుల కేటాయింపులో స్థానిక, స్థానికేతర నిబంధనను ప్రభుత్వం పాటించట్లేదని చెప్పారు. అన్యాయాన్ని సరిదిద్దాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

అమరవీరుల స్తూపం నిర్మాణంలో అవినీతి

- విచారణ కమిటీ వేయాలని రేవంత్‌రెడ్డి డిమాండ్

గాంధీభవన్, న్యూస్‌టుడే: ప్రపంచం ఆశ్చర్యపోయేలా కడతామని సీఎం కేసీఆర్ గొప్పగా చెప్పిన అమరవీరుల స్మారక స్తూపం నిర్మాణంలో అవినీతి జరిగిందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. విచారణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సచివాలయం ఎదుట నిర్మాణంలో ఉన్న స్తూపం పనులను పార్టీ నేతలతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. 'ప్రభుత్వం అమరవీరుల స్తూపానికి 2018లో రూ.63.75కోట్లకు టెండర్లు పిలిచింది. నాలుగున్నరేళ్లైనా అసంపూర్తిగానే ఉంది. అంచనా వ్యయాన్ని ఆరేడు నెలల కోసారి మార్చుతూ రూ.177 కోట్లకు పెంచారు. కొత్త సచివాలయం పనులను దసరాలోగా పూర్తి చేయాలని ఆదేశించిన సీఎం.. దాని ఎదురుగా నిర్మాణంలో ఉన్న అమరవీరుల స్తూపం పనులను ఎందుకు తనిఖీ చేయలేదో చెప్పాలి" అని అన్నారు.

■ దేశంలో విద్య, వైద్య రంగాలలో అభివృద్ధి కోసం క్రిస్టియన్ మిషనరీలు చేస్తున్న కృషి అభినందనీయమని రేవంత్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో శనివారం కేక్ కోసి క్రిస్‌మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గీతారెడ్డి, జీవన్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్‌అలీ, పొన్నం ప్రభాకర్, అనిల్ థామస్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద రేవంత్‌రెడ్డి, దాసోజు శ్రవణ్, అనిల్ తదితరులు

సభ్యత్వ నమోదుపై పార్లమెంటు నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులు

పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదుపై లోక్‌సభ సమావేశాల తర్వాత రేవంత్‌రెడ్డి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పర్యటిస్తారని పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గాలకు సీనియర్ నాయకులను ఇన్‌చార్జులుగా నియమించామన్నారు. రాష్ట్రంలోలో రైతుల ఆందోళనలు, ఆత్మహత్యలు చూసి తెరాస, బాజపా నేతలు సిగ్గుపడాలని పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి అన్నారు.

ఎస్సీ వర్గీకరణపై వైఖరి తేల్చండి

మాదిగ హక్కుల దండోరా డిమాండ్

ఈనాడు, దిల్లీ: ఎస్సీ వర్గీకరణపై రాజకీయ పార్టీలు తమ వైఖరి స్పష్టంచేయాలని మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) వ్యవస్థాపక అధ్యక్షుడు యాతకుల భాస్కర్ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణపై జాప్యాన్ని నిరసిస్తూ ఎంహెచ్‌డీ

ఒమిక్రాన్ నుంచి

కోలుకున్న ఏడాదిన్నర చిన్నారి

పుణే/ముంబయి: మహారాష్ట్రలో కొవిడ్ కొత్త వేరియంట్ ఒమిక్రాన్ వేరియంట్ బారిన పడిన ఏడాదిన్నర చిన్నారి కోలుకుంది. పుణే జిల్లా పింప్రీ చించ్వాడ్ ప్రాంతానికి చెందిన ఈ బాలికను ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. ఇదే ప్రాంతంలో ఒమిక్రాన్ బారిన పడిన మూడేళ్ల బాలుడిలోనూ లక్షణాలేమీ కనిపించలేదని వైద్య, ఆరోగ్య అధికారులు శనివారం తెలిపారు. ఈ ప్రాంతంలో కొత్త వేరియంట్ కేసులు 6 బయట పడగా ఏడాదిన్నర చిన్నారి సహా నలుగురు కోలుకోవడంతో, వారిని డిశ్చార్జి చేసినట్లు సంబంధిత అధికారి ఒకరు తెలిపారు.

ముంబయిలో నిషేధాజ్ఞలు..

దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలో ఒమిక్రాన్ కేసులు నమోదైన నేపథ్యంలో ముంబయిలో శని, ఆదివారాల్లో నిషేధాజ్ఞలు (144వ సెక్షన్) విధించారు. ఇంతవరకు రాష్ట్రంలో 17 ఒమిక్రాన్ కేసులు బయటపడిన సంగతి తెలిసిందే. దీంతో ఈ వేరియంట్ వ్యాప్తిని అరికట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ముంబయిలో ర్యాలీలు, ప్రదర్శనలు, ఉత్సవాలు వంటివాటిని నిషేధించారు. అధిక సంఖ్యలో ప్రజలు ఒకచోట గుమిగూడరాదని ముంబయి పోలీసులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

దిల్లీలో రెండో కేసు..

దిల్లీలో శనివారం రెండో ఒమిక్రాన్ కేసు బయట పడింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వేల్లో పర్యటించిన 35 ఏళ్ల వ్యక్తికి ఈ వేరియంట్ నిర్ధారణ అయినట్లు అధికారులు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ బాధితుడికి నీరసం మినహా ఎలాంటి లక్షణాలు లేవని చెప్పారు. దిల్లీలో ఇటీవల తొలి కేసు నమోదైన సంగతి తెలిసిందే.

మరణించిన వ్యక్తికి రెండో డోసు టీకా

- **మధ్యప్రదేశ్‌లో ఘటన**

ఏడు నెలల క్రితం మరణించిన వ్యక్తికి వైద్య సిబ్బంది కొవిడ్-19 టీకా రెండో డోసు వేశారు. టీకా ధ్రువీకరణపత్రం డౌన్‌లోడ్ చేసుకోవాలని సందేశం కూడా వచ్చింది. మధ్యప్రదేశ్‌లో రాజ్‌గఢ్ జిల్లా బియోరాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ప్రాంతానికి చెందిన పురుషోత్తం శక్యవార్(78) అనే వృద్ధుడు ఈ ఏడాది మే నెలలో మరణించారు. ఆయన పేరుతో ఉన్న మొబైల్‌కు కొవిన్ నుంచి డిసెంబర్ 9వ తేదీన టీకా రెండో డోసు తీసుకున్నట్లు, టీకా ధ్రువీకరణపత్రం డౌన్‌లోడ్ చేసుకోవాలని సందేశం వచ్చింది. ఈ విషయమై వృద్ధుడి కుమారుడు ఫూల్ సింగ్ శక్యవార్ మాట్లాడుతూ.. "డిసెంబర్ 9వ తేదీన మొబైల్‌కు సందేశం వచ్చింది. టీకా ధ్రువీకరణపత్రాన్ని నైతం డౌన్‌లోడ్ చేశాం. మా నాన్న గత ఏప్రిల్ 8న టీకా తొలి డోసు తీసుకున్నారు. ఇండోర్‌లో చికిత్స పొందుతూ మే 24న మరణించారు" అని తెలిపారు. కంప్యూటర్‌లో తలెత్తిన లోపం కారణంగా అలాంటి సందేశం వెళ్లి ఉండొచ్చని జిల్లా టీకా పంపిణీ అధికారి డాక్టర్ పీఎల్ భగోరియా పేర్కొన్నారు.

ఈ భారత్ యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

559 రోజుల కనిష్ఠానికి క్రియాశీలక కేసులు..

దిల్లీ: దేశంలో కొవిడ్ క్రియాశీలక కేసుల సంఖ్య శనివారం 559 రోజుల కనిష్ఠానికి తగ్గింది. గత 24 గంటల్లో (ఉదయం 8 గంటల వరకు) 7,992 కొత్త కేసులు బయటపడగా.. 393 మరణాలు నమోదయ్యాయి. మొత్తం కేసుల సంఖ్య 3,46,82,736కి చేరింది. మహమ్మారి బారిన పడి ఇంతవరకు 4,75,128 మంది ప్రాణాలు కోల్పోయారు. 3,41,14,331 మంది కొవిడ్‌ను జయించారు. క్రియాశీలక కేసుల సంఖ్య 93,277 (0.27%)కి తగ్గింది. దేశవ్యాప్తంగా శుక్రవారం 12,50,672 కొవిడ్ నిర్ధారణ పరీక్షలు జరిపారు. రోజువారీ పాజిటివిటీ రేటు 0.64% నమోదైంది.

అస్సాంలోని నాగోన్ జిల్లా కలియాబోర్ వద్ద రైలు ఢీకొని మృత్యువాతపడిన గజరాజుకు పూజలు చేస్తున్న స్థానికులు

పరువు కాపాడుకో.. ఫొటోలు ముద్రించుకో

- **ఇదే భాజపా నినాదం: రాహుల్ గాంధీ**

దిల్లీ: 'బేటీ బచావో-బేటీ పఢావో' పథకాన్ని భారతీయ జనతా పార్టీ 'పరువు కాపాడుకో.. ఫొటోలు ముద్రించుకో' కార్యక్రమంగా మార్చేసిందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఇదే భాజపా నినాదమంటూ శనివారం ట్వీట్ చేశారు. 'బేటీ బచావో-బేటీ పఢావో' నిధుల్లో దాదాపు 80 శాతం ప్రకటనలకే ప్రభుత్వం ఖర్చు చేస్తోందంటూ పార్లమెంటరీ స్థాయి సంఘం సమర్పించిన నివేదికపై వెలువడిన ఓ పత్రికా కథనాన్ని తన ట్వీట్‌కు రాహుల్ జోడించారు. ప్రచార వ్యయాన్ని తగ్గించుకొని బాలికల విద్య, వైద్యంపై ఖర్చు చేయాలని నివేదికలో పార్లమెంటరీ కమిటీ సూచించింది.

అఫ్గాన్‌కు భారత్ మానవతా సాయం

- **1.6 మెట్రిక్ టన్నుల ఔషధాల సరఫరా**

దిల్లీ: అఫ్గానిస్థాన్‌ను తాలిబన్లు ఆక్రమించుకున్నా... భారత్ మాత్రం తన మానవతా సాయాన్ని ఆపలేదు. ఇప్పటికే భారీగా గోధుమలను ఆ దేశానికి పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించింది. శనివారం ఔషధాలను కూడా పెద్ద సంఖ్యలో అఫ్గాన్‌కు సరఫరా చేసింది. శుక్రవారం అఫ్గాన్ నుంచి భారత్‌కు 104 మంది ప్రయాణికులను తీసుకువచ్చిన విమానంలోనే 1.6 మెట్రిక్ టన్నుల ఔషధాలను పంపింది. వీటిని కాబుల్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌ఓ) ప్రతినిధులకు భారత్ అప్పగించనుంది. వారు అక్కడే ఉన్న ఇందిరాగాంధీ పిల్లల ఆసుపత్రిలోని రోగులకు ఈ ఔషధాలను పంపిణీ చేయనున్నారు. ఈ సాయాన్ని భారత ప్రజల కానుకగా.. అఫ్గాన్ రాయబారి ఫరీద్ అఛివర్దిన్చారు.

వైట్‌హౌస్ కీలక బాధ్యతల్లో ఇండో-అమెరికన్ 'గే' రాఘవన్

వాషింగ్టన్: ఇండో-అమెరికన్ రాజకీయ సలహాదారు గౌతం రాఘవన్ (40) అమెరికా అధ్యక్ష భవనం కీలక బాధ్యతల్లో నియమితులయ్యారు. శ్వేత భవనంలోని అధ్యక్షుడి వ్యక్తిగత కార్యాలయం (పీపీవో) కొత్త డైరెక్టరుగా ఈయనను నియమిస్తూ అధ్యక్షుడు జో బైడెన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్ష భవనంలో పనిచేసే సిబ్బంది నియామకాలు, పనితీరు పరిశీలనలో పీపీవో ముఖ్య భూమిక నిర్వహిస్తుంది. ఇప్పటిదాకా ఈ పేపీలో చీఫ్‌గా ఉన్న కేథీ రసెల్‌ను యునిసెఫ్‌కు తదుపరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా నియమించనున్నట్లు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రకటించిన నేపథ్యంలో అధ్యక్షుడు బైడెన్ ఈ నిర్ణయం తీసుకొన్నారు. పీపీవో డిప్యూటీ డైరెక్టరుగా కొనసాగుతున్న గౌతం రాఘవన్ అదే విభాగంలో ఇపుడు కీలక పదవీ బాధ్యతలు చేపడతారు. స్వలింగ సంపర్కుడైన (గే) రాఘవన్ భారతదేశంలో పుట్టి, అమెరికాలోని సియాటిల్‌లో పెరిగారు. స్టాన్‌ఫర్డ్ నుంచి పట్టభద్రుడయ్యారు.

ఐఎంవో కౌన్సిల్‌కు తిరిగి ఎన్నికైన భారత్

లండన్: అంతర్జాతీయ సముద్ర సంస్థ (ఐఎంవో) కౌన్సిల్‌కు భారత్ తిరిగి ఎన్నికైంది. లండన్‌లోని సంస్థ అసెంబ్లీలో శుక్రవారం ఈ ఎన్నిక జరిగింది. 2022-23 వరకు రెండేళ్లపాటు ఈ సభ్యత్వం కొనసాగుతుంది. అంతర్జాతీయంగా సముద్ర వ్యాపారంలో ప్రముఖంగా ఉన్న 10 దేశాల కేటగిరీలో భారత్ ఎన్నికైంది. ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ది నెదర్లాండ్స్, స్పెయిన్, స్వీడన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. 32వ కౌన్సిల్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో వచ్చే బుధవారం ఐఎంవో 126వ భేటీ లాంఛనప్రాయంగా జరగనుంది. ఇదే సమావేశంలో కొత్త కౌన్సిల్ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక కూడా ఉంటుంది. ఈ కౌన్సిల్‌లో 175 సభ్య దేశాలు, మరో మూడు అనుబంధ దేశాలు ఉన్నాయి. చైనా, గ్రీస్, ఇటలీ, జపాన్, నార్వే, పనామా, ది రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ది రష్యన్ ఫెడరేషన్, బ్రిటన్, అమెరికా దేశాలు అంతర్జాతీయ షిప్పింగ్ సర్వీసుల కోటాలో కౌన్సిల్‌కు ఎన్నికయ్యాయి.

గ్లైఫోసేట్‌పై సంపూర్ణ నిషేధం

- **స్వదేశీ జాగరణ్ మంచ్ డిమాండ్**

ఈనాడు, దిల్లీ: కలుపు మందైన గ్లైఫోసేట్‌పై సంపూర్ణ నిషేధం విధించాలని స్వదేశీ జాగరణ్ మంచ్ (ఎస్‌జేఎం) డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌కు శనివారం 2,01,609 సంతకాలతో కూడిన వినతిపత్రం సమర్పించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధన సంస్థ (ఐఏఆర్‌సీ) ఇప్పటికే గ్లైఫోసేట్ క్యాన్సర్ కారకం అని ప్రకటించింది. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం ఈ కలుపు మందు కారణంగా ఉత్పన్నమయ్యే చెడు ప్రభావాలను జులై 2020లో అంగీకరించింది. ఈ మేరకు చెదల నియంత్రణ నిర్వాహకులు తప్ప మరెవరూ ఈ కలుపు మందును ఉపయోగించరాదని స్పష్టంచేసింది. ఈ పెచ్చరిక అంతగా ప్రభావం చూపలేకపోయిందని ఎస్‌జేఎం పేర్కొంది. "తేయాకు తోటలు, పంటేతర ప్రాంతాల్లో తప్ప గ్లైఫోసేట్ వినియోగంపై ప్రస్తుతం నియంత్రణ ఉన్నప్పటికీ.. ఒక రకమైన పత్తి పంట కోసం విరివిగా వాడుతున్నారు. జెనెటిక్ ఇంజినీరింగ్ అప్రైజల్ కమిటీ, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మందు అక్రమ వినియోగాన్ని సమర్థంగా అడ్డుకోలేకపోతున్నాయి" అని ఎస్‌జేఎం సహ కన్వీనర్ డాక్టర్ అశ్వనీ మహాజన్ తెలిపారు.

రావత్‌ను ఆదర్శంగా తీసుకోండి

- **భారత సైనిక అకాడమీ విద్యార్థులకు రాష్ట్రపతి కోవింద్ పిలుపు**

దేహ్రాదూన్: దివంగత త్రిదళాధిపతి జనరల్ బిపిన్ రావత్‌ను ఆదర్శంగా తీసుకోవాలని దేహ్రాదూన్‌లోని భారత సైనిక అకాడమీ (ఐఎంఏ) విద్యార్థులకు రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ పిలుపునిచ్చారు. రావత్ అసాధారణ సైనిక నేత అని, ఆయన హఠాన్మరణం సృష్టించిన శూన్యత ఎప్పటికీ పూడ్చలేనిదన్నారు. ఆయన అకాల మరణం మిగిల్చిన దిగ్భ్రాంతి నుంచి దేశం ఇంకా కోలుకోలేదన్నారు. ఐఎంఏలో కోర్సు పూర్తిచేసుకున్న విద్యార్థుల పాసింగ్‌అవుట్ పరేడ్ శనివారం అత్యంత సాదాసీదాగా జరిగింది. కోర్సు సమీక్షాధికారి హోదాలో రాష్ట్రపతి కోవింద్ దీనికి హాజరయ్యారు. దుర్ఘటన జరిగి ఉండకపోతే రావత్ కూడా ఎంతో ఆనందంగా, గర్వంగా ఈ పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొని ఉండేవారని ఆయన అన్నారు. "స్థానికంగా, ప్రపంచ వ్యాప్తంగా భద్రత సవాళ్లు అత్యంత సంక్లిష్టంగా ఉన్నాయి. అధికారులుగా నియమితులైన జెంటిల్మెన్ క్యాడెట్లకు శారీరక, మానసిక దృఢత్వం మాత్రమే ఉంటే సరిపోదు. సైనిక నాయకులుగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వ్యూహాత్మక మనస్తత్వాన్ని, సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాలి" అని కోవింద్ అన్నారు. ఐఎంఏ పూర్వ విద్యార్థి అయిన రావత్.. అకాడమీలో అన్ని విషయాల్లో అత్యంత ప్రతిభ కనబరిచే క్యాడెట్లకు ఇచ్చే 'స్వార్డ్-ఆఫ్-ఆనర్' అందుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. భారత్ నుంచి 319 మంది, మిత్రదేశాలకు చెందిన మరో 68 మంది జెంటిల్మెన్ క్యాడెట్లు ఐఎంఏ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. వీరంతా తమ దేశాల సైన్యంలో అధికారులుగా నియమితులయ్యారు. ఈ బ్యాచ్‌కు సంబంధించి ఉత్తర్ ప్రదేశ్ నుంచి అత్యధికంగా 45 మంది క్యాడెట్లు సైన్యంలో అధికారులుగా నియమితులు కాగా... చిన్న రాష్ట్రమైనా, 43 మంది క్యాడెట్లతో ఉత్తరాఖండ్ రెండో స్థానంలో ఉండటం విశేషం.

పినాక-ఈఆర్ ప్రయోగాలు విజయవంతం

ఈనాడు, జైపుర్: స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 'పినాక' రాకెట్ వ్యవస్థకు సంబంధించిన మెరుగైన వెర్షన్ (పినాక-ఈఆర్)ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో గత మూడు రోజుల్లో ఈ ప్రయోగాలు జరిగినట్లు శనివారం ఓ అధికార ప్రకటన పేర్కొంది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) అందించిన సాంకేతిక పరిజ్ఞానంతో ఓ ప్రైవేటు సంస్థ ఈ వ్యవస్థలను ఉత్పత్తి చేసింది. వీటి పనితీరును పరీక్షించేందుకు డీఆర్‌డీవో, సైన్యం తాజా ప్రయోగాలను చేపట్టాయి. ప్రయోగ లక్ష్యాలు నెరవేరాయని రక్షణశాఖ తెలిపింది. విభిన్న లక్షిత దూరాల్లో, వివిధరకాల వార్‌హెడ్ సామర్థ్యాలతో వీటిని ప్రయోగించినట్లు వివరించింది.

పినాక ఎంకే-1 రాకెట్ వ్యవస్థ.. దాదాపు 40 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. పినాక-2 60 కిలోమీటర్ల దూసుకెళ్లగలదు. పినాక-ఈఆర్ పరిధి ఎంతన్నది ఇంకా వెల్లడి కాలేదు. తాజా పరీక్షల్లో మొత్తం 24 రాకెట్లను పరీక్షించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రయోగాలు విజయవంతం కావడంతో తాజా రాకెట్ వ్యవస్థలను విస్తృత స్థాయిలో ఉత్పత్తి చేయడానికి మార్గం సుగమమైందని చెప్పారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన 'ప్రాక్సిమిటీ ఫ్యూజ్'లనూ తాజా పరీక్షల్లో పరీక్షించారు.

రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో పినాక-ఈఆర్ మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్ ప్రయోగం

కరోనా సాయం కోసం ఉద్యోగం పోయిందని నాటకం

- **16 నెలలు జైలుశిక్ష విధించిన న్యాయస్థానం**

సింగపూర్: కరోనా సమయంలో ఉద్యోగం పోయిందని నకిలీ ధ్రువపత్రం సమర్పించి ప్రభుత్వం నుంచి నిధులు కాజేసేందుకు ప్రయత్నించిన భారత సంతతి మహిళకు సింగపూర్ న్యాయస్థానం 16 నెలల జైలుశిక్ష విధించింది. రాజగోపాల్ మాలిని (48) సింగపూర్‌లోని ఓ సంస్థలో విధులు నిర్వహిస్తున్నారు. ఆమె గత ఏడాది కొవిడ్-19 సహాయ నిధి పొందేందుకు సంస్థ.. తనను ఉద్యోగం నుంచి తొలగించినట్లు నకిలీ లేఖ సృష్టించారు. ప్రభుత్వానికి సమర్పించారు. విషయాన్ని గ్రహించిన సంస్థ.. ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. దీంతో పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేశారంటూ జిల్లా జడ్జి మార్విన్ బే.. ఆమెకు 16 నెలల జైలు శిక్ష విధించారు. మాలిని.. తాను పనిచేస్తున్న సంస్థ నిధులనూ దుర్వినియోగపరిచారు.

నీళ్లలో ముంచి.. కన్నబిడ్డనే చంపేసిన తల్లి

కొట్టాయం: వారం రోజుల క్రితం పుట్టిన మగబిడ్డను.. నీళ్ల బకెట్‌లో ముంచి కన్నతల్లే చంపేసిన అమానవీయ ఘటన కేరళలోని కొట్టాయంలో వెలుగుచూసింది. ఇడక్కున్నమ్ ముక్కులి ప్రాంతంలో నివాసముంటున్న నిశా, సురేశ్ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. గత శనివారం (ఈ నెల 4న) మరో మగ బిడ్డకు జన్మనిచ్చింది నిశా. ఈ క్రమంలోనే ఆమెకు భయం పట్టుకుంది. సమాజంలో నవ్వులపాలు అవుతానని, అవమానానికి గురవుతానని భావించింది. దీనికి కుటుంబ ఆర్థిక కష్టాలు తోడయ్యాయి. అంతమంది బిడ్డలను పెంచడం కష్టమని భావించిన ఆమె.. చివరకు పసికందును నీళ్ల బకెట్‌లో ముంచి, ఊపిరాడనివ్వకుండా చేసి చంపేసింది. పసికందు మరణ వార్త తెలుసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో తల్లిని విచారించారు. స్నానం కోసం బకెట్‌లో నీళ్లు పెడితే, ప్రమాదవశాత్తు అందులో పడి బిడ్డ మరణించాడని నిశా చెప్పింది. కానీ అసలు విషయం శవపరీక్షలో బయటపడింది. ఆ తర్వాత నిశా తన నేరాన్ని అంగీకరించింది. తానే బకెట్‌లో పసికందును పడేసినట్లు ఒప్పుకుంది.

ఈ భారత్ యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

సికిల్ సెల్ దంపతులు పిల్లల్ని కనొద్దు

- **మధ్యప్రదేశ్ గవర్నర్ వివాదాస్పద వ్యాఖ్యలు**

భోపాల్: సికిల్ సెల్ (రక్తకణాల ఆకారం మారడం) సమస్యతో బాధపడే దంపతులకు సంతానం వద్దని, ఈ వ్యాధికి అబార్షనే నివారణ అని మధ్యప్రదేశ్ గవర్నర్ మంగూభాయ్ పటేల్ శనివారం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మానవ హక్కుల సంఘం కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. "సికిల్ సెల్ వ్యాధితో బాధపడే పురుషుడు, స్త్రీ ఒకరినొకరు వివాహం చేసుకోరాదు. ఒకవేళ వారు పెళ్లి చేసుకుంటే.. వారి సంతానానికి ఈ వ్యాధి వస్తుంది. అలాంటి పరిస్థితుల్లో పిల్లల ఆయుష్షు తక్కువగా ఉంటుంది. ఒకవేళ మీరు సికిల్ సెల్‌తో బాధపడుతుంటే, మీరు గర్భంతో ఉన్నట్లైతే.. దీనికి అబార్షన్ చేయించుకోవడం ఒకటే నివారణ. సంతానాన్ని కనొద్దు" అని గవర్నర్ వ్యాఖ్యానించారు.

మోదీ పాలనలో హిందూ సంస్థలకు పూర్వవైభవం: అమిత్ షా

అహ్మదాబాద్: హిందూ ధార్మిక సంస్థలు ఏళ్ల తరబడి అవమానానికి గురయ్యాయని, ప్రధాని మోదీ పాలనలోనే వాటికి పూర్వవైభవం వస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. వాటి పునరుద్ధరణకు ప్రభుత్వం నిర్బంధంతో ప్రయత్నిస్తోందని చెప్పారు. గతంలో గుడులకు వెళ్లడానికి సిగ్గుపడే వారని ఇప్పుడు తరం మారిందని అన్నారు. ఇక్కడ కాద్వా పాటీదార్ కులదేవత 'మా ఉమియా' దేవాలయం ఉమియాధామ్‌కు శంకుస్థాపన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రూ.1,500 కోట్ల వ్యయంతో ఆలయంతో పాటు, యువతకు శిక్షణ నిమిత్తం 13 అంతస్తుల భవనాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పాత దేవాలయాల పునరుద్ధరణలో భాగంగా ఈ నెల 13న వారణాసిలో కాశీ విశ్వనాథ నడవా ప్రాజెక్టును ప్రధాని ప్రారంభిస్తారని తెలిపారు. మీర్జాపుర్‌లో వింధ్యాంచల్ నడవా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని చెప్పారు. దేవాలయాలు కేవలం మత సంస్థలు కావని, సమాజ సేవ కేంద్రాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి భూపేంద్ర పటేల్, గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తదితరులు పాల్గొన్నారు.

'భద్రతాదళాల కాల్పులపై పార్లమెంట్‌లో అబద్ధాలు'

- **నాగా ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలంటూ ప్రదర్శనలు**

కోహిమా: నాగాలాండ్‌లోని మోన్ జిల్లాలో గత వారం భద్రతాదళాలు జరిపిన కాల్పులను నిరసిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కాల్పులు, తదనంతర హింసాకాండలో 14 మంది పౌరులు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై పార్లమెంట్‌లో హోంమంత్రి అమిత్ షా అబద్ధం చెప్పారని, ఇందుకు క్షమాపణ చెప్పాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. షా దిష్టిబొమ్మను దహనం చేశారు. సాయుధ దళాల ప్రత్యేక చట్టాన్ని (ఏఎఫ్‌ఎస్‌పీఏ) ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనిలో పనికి వెళ్లి ఓ వాహనంలో తిరిగొస్తున్న ఓటింగ్ గ్రామానికి చెందిన కార్మికులను తీవ్రవాదులుగా భావించి భద్రతా బలగాలు ఈ నెల ఐదో తేదీన కాల్పులు జరిపాయి. ఈ ఘటనపై పార్లమెంట్‌లో అమిత్ షా మాట్లాడుతూ.. సైనికులు వాహనాన్ని ఆపారని.. అయినా ఆగలేదని పేర్కొన్నారు. దీనిపై నాగా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. "మాకు న్యాయం కావాలి. సానుభూతి కాదు. వాస్తవాలను వక్రీకరించడం దురదృష్టకరం. పార్లమెంట్‌లో హోంమంత్రి తప్పుడు ప్రకటన ఇచ్చారు. వెంటనే దాన్ని ఉపసంహరించుకోవాలి. క్షమాపణ చెప్పాలి" అని కొన్యాక్ యూనియన్ ప్రతినిధి హోనాంగ్ కొన్యాక్ తెలిపారు.

బీఎస్‌ఎఫ్ పరిధి పెంపుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన పంజాబ్..

దిల్లీ: సరిహద్దు భద్రత దళం (బీఎస్‌ఎఫ్) పరిధిని విస్తరిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అస్సాం, పశ్చిమబెంగాల్, పంజాబ్‌లలో సోదాలు, జప్తు, అరెస్టులు చేసేందుకుగాను అంతర్జాతీయ సరిహద్దు నుంచి 50 కి.మీ.ల మేర బీఎస్‌ఎఫ్ పరిధిని విస్తరిస్తూ కేంద్రం అక్టోబరులో నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇది గతంలో నిర్దేశించిన పరిధి (15 కి.మీ.లు) కంటే అధికం. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో తాజాగా వ్యాజ్యం దాఖలు చేసింది. కేంద్రం నిర్ణయం వల్ల రాష్ట్రాలకు చెందిన రాజ్యాంగపరమైన పరిధిలోకి బీఎస్‌ఎఫ్ చొరబడుతుందని వ్యాజ్యంలో పేర్కొంది.

ఒక్కరోజులో 29 లక్షల కేసులకు పరిష్కారం

- **జాతీయ లోక్ అదాలత్‌లో రూ.4,431 కోట్ల ఆస్తుల సర్దుబాటు**

దిల్లీ: న్యాయవ్యవస్థపై ఒత్తిడి తగ్గించే కార్యక్రమంలో భాగంగా దేశంలోని మొత్తం 35 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 29 లక్షలకు పైగా కేసులు పరిష్కారమయ్యాయి. భారీస్థాయిలో రూ.4,431 కోట్ల ఆస్తులు సర్దుబాటు చేశారు. జాతీయ న్యాయసేవల సాధికార సంస్థ (నల్సా) ఈ ఏడాది ఏర్పాటుచేసిన న్యాయ శిబిరాల్లో ఇది నాలుగవది. ఆయా రాష్ట్రాల్లో స్థానిక హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు ఈ శిబిరాలను ప్రారంభించి పర్యవేక్షించారు. పలుచోట్ల హైకోర్టు న్యాయమూర్తులు తమకు కేటాయించిన జిల్లాల్లో శిబిరాల నిర్వహణను పరిశీలించారు. పంజాబ్ రాష్ట్రంలో 1,38,000 కేసులు, హరియాణాలో 49,324 కేసులను పరిష్కరించారు.

చైనా దూకుడుకు కళ్లెం వేస్తాం

- **ఇందుకు ఆసియా దేశాలతో కలిసి పనిచేస్తాం**
- **ఉక్రెయిన్ పట్ల రష్యాది దుష్టవైఖరి**
- **జి-7 దేశాల సదస్సులో బ్రిటన్ ఉద్ఘాటన**

లివర్ పూల్: ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా బల ప్రదర్శన, ఆ దేశం అనుసరిస్తున్న దూకుడు వైఖరిపై జి-7 దేశాల సమావేశంలో వాడిగావేడిగా చర్చ జరుగుతోంది. డ్రాగన్‌ను నిలువరిస్తామని, ఇందుకు ఆసియా దేశాలతో కలిసి పనిచేస్తామని బ్రిటన్ విస్పష్టం చేసింది. లివర్ పూల్‌లో శుక్రవారం నుంచి జరుగుతున్న ఈ మూడు రోజుల సమావేశాన్ని 'అంతర్జాతీయ దురాక్రమణదారులకు వ్యతిరేకంగా ఐక్యత ప్రదర్శన'గా బ్రిటన్ విదేశాంగమంత్రి లిజ్ ట్రస్ అభివర్ణించారు. ఓవైపు చైనా, ఇరాన్‌లతో ఉద్రిక్తతలు పెరుగుతుంటే, మరోవైపు ఉక్రెయిన్ పట్ల రష్యా దుష్ట వైఖరిని అనుసరిస్తోందని ఆమె మండిపడ్డారు. కూటమి సభ్య దేశాలైన బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, కెనడా, జపాన్ విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు.

రష్యాపై ఆధారపడొద్దు

ఉక్రెయిన్ సరిహద్దుల్లో రష్యా సైనిక, ఆయుధ మోహరింపులు పెరుగుతున్న నేపథ్యంలో- స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య దేశాలు రష్యన్ సహజవాయువు, నిధులపై ఆధారపడటం తగ్గించుకోవాలని, తద్వారా తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని బ్రిటన్ పిలుపునిచ్చింది. రష్యా నుంచి జర్మనీకి సహజ వాయువును రవాణా చేయడానికి ఉద్దేశించిన నార్డ్ స్ట్రీమ్-2 గ్యాస్ పైపులైను ప్రాజెక్టును దృష్టిలో ఉంచుకుని ట్రస్ ఈ వ్యాఖ్యలు చేశారు. సహజ వాయువు కోసం ప్రజాస్వామ్య దేశాలు రష్యా మీద ఆధారపడాల్సిన అవసరం లేకుండా ప్రత్యామ్నాయాలను కనుగొనేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. కాగా, నార్డ్ స్ట్రీమ్-2 పైపులైన్‌ను వ్యతిరేకిస్తున్న జర్మన్ గ్రీన్‌పార్టీ నాయకురాలు ఎనలీనా బేయర్ బాక్... విదేశాంగ మంత్రి హోదాలో సమావేశానికి హాజరయ్యారు. మెర్కెల్ నిష్క్రమణ అనంతరం జర్మనీలో గ్రీన్ పార్టీతో కూడిన సంకీర్ణ ప్రభుత్వం కొలువుదీరిన సంగతి తెలిసిందే. రష్యన్ సహజవాయువు బ్రిటన్‌కు అవసరంలేదు కాబట్టే ఆ దేశం నార్డ్‌స్ట్రీమ్‌ను గట్టిగా వ్యతిరేకిస్తోందన్న ఆరోపణలున్నాయి. అయితే, లండన్ ఆర్థిక, స్థిరాస్తి మార్కెట్లలో రష్యన్ నిధులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. దీంతో విదేశాల నుంచి వచ్చే అక్రమ ధనానికి లండన్ అడ్డాగా మారిందన్న విమర్శలు మాత్రం తప్పట్లేదు. రష్యా గనుక ఉక్రెయిన్‌పై దాడిచేస్తే తీవ్ర ఆర్థిక ఆంక్షలు విధిస్తామని అమెరికా, నాటో దేశాలు ఇప్పటికే హెచ్చరించాయి. ఉక్రెయిన్‌పై దాడిచేసే ఉద్దేశ

సెంటు లేదు పాలం... రూ.కోటి లాభం!

ఆదర్శం... దివ్యాంగ రైతు మునీర్ వ్యవసాయం

30 ఎకరాల కౌలు భూమిలో టమాటా సాగు

మునీర్ దివ్యాంగుడు... వ్యవసాయం అంటే ఎంతో ఇష్టం... పైగా సేంద్రియ విధానంపై ఎంతో నమ్మకం... తనకు ఒక్క సెంటు సొంత పొలం లేదు... అయితేనేం కౌలుకు తీసుకుని... టమాటా సాగు చేస్తూ కళ్లు చెదిరే లాభాలను గడిస్తున్నారు. తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

బొగ్గు మునీర్.. చిత్తూరు జిల్లా ములకలచెరువు గ్రామ వాసి. సోంపల్లె పంచాయతీ గూడుపల్లె క్రాస్‌లో ఏడాదికి ఎకరానికి రూ.20 వేల చొప్పున 30 ఎకరాలు కౌలుకు తీసుకున్నారు. ఐదేళ్లుగా టమాటా, దోస సాగు చేస్తున్నారు. సేంద్రియ ఎరువులు (కోళ్ల ఎరువు, ఆర్గానిక్) వాడటంతో పంట ఆరడుగులు ఎత్తు పెరగడంతో పాటు అత్యధిక దిగుబడి ఇస్తోంది. పండించిన సరకును మార్కెట్ కంటే అత్యధిక ధరకు విక్రయిస్తున్నారు. కాయ నాణ్యత చూసి వ్యాపారులు పొలంలోనే కొనుగోలు చేయడం విశేషం.

సేంద్రియ ఎరువులతో సాగు చేసిన తోటలో మునీర్

ఇతర ప్రాంతాలకు ఎగుమతులు

మునీర్ పండించిన టమాటాలు 10 రోజులకు పైగా నిల్వ ఉంటున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు... కోల్‌కతా, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులకు ఎగుమతి చేస్తున్నారు. ఇటీవల వర్షాలు కురిసినప్పుడు పొలంలో వరద నీరు నిలవ ఉండకుండా ఎప్పటికప్పుడు కాలువలు తీసి బయటకు పంపించారు. 30 కిలోల బాక్సు ధర రూ.1,000 నుంచి రూ.2,500 వరకు పలికింది. ఈ ఏడాది కౌలు సహా... సాగుకు రూ.50 లక్షలు ఖర్చు చేస్తే రూ.1.50 కోట్ల ఆదాయం వచ్చింది. నిత్యం సుమారు 50 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వారందరికీ భోజనంతో పాటు అన్ని సౌకర్యాలనూ కల్పిస్తున్నారు. ఇతర రైతులు సాగు చేసిన పంటకు ఊజీ తెగుళ్లు, కాయ పగుళ్లు వచ్చినా మునీర్ పంటకు ఎలాంటి సమస్యా తలెత్తకపోవడం విశేషం. పొలాన్ని బాగా దుక్కిదున్ని సేంద్రియ ఎరువులు వాడి, తెగుళ్లు సోకకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకునేసరికి... అత్యధిక దిగుబడి వచ్చిందని, నాణ్యత ఎక్కువగా ఉండటంతో అధిక ధర పలుకుతోందని మునీర్ చెప్పారు.

- న్యూస్‌టుడే, ములకలచెరువు గ్రామీణ, ములకలచెరువు

ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిజస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో భ్రమరాంబ

దుర్గమ్మను దర్శించుకున్న ఏపీ హైకోర్టు సీజే దంపతులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్ర దంపతులు శనివారం దర్శించుకున్నారు. వేదపండితులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆశీర్వచనం అందించారు. దేవస్థానం ఈవో భ్రమరాంబ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు.

పంచ హారతులు తిలకించిన జస్టిస్ సురేష్‌రెడ్డి

దుర్గమ్మకు నిత్యం సమర్పించే పంచ హారతులను ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేష్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం తిలకించారు. అమ్మవారిని దర్శించుకున్నారు.

బడి ప్రాంగణాల్లోని సచివాలయాలు, ఆర్బీసీలను ఖాళీ చేయించాం

ఏపీ హైకోర్టుకు నివేదించిన ప్రభుత్వం

ఈనాడు, అమరావతి: ఏపీ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 1284 గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీసీ), ఆరోగ్య కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు గుర్తించామని, వాటిని ఈ ఏడాది సెప్టెంబరులో ఖాళీ చేయించామని ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. పంచాయతీరాజ్ కమిషనర్ గిరిజా శంకర్ ఈ మేరకు మెమో దాఖలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అసౌకర్యం కలిగేలా గ్రామ సచివాలయాలు నిర్వహించడంపై దాఖలైన పలు వ్యాజ్యాల్లో విచారణ జరిపిన హైకోర్టు.. వాటిని తక్షణం తొలగించాలని 2020 జూన్‌లో ఆదేశాలిచ్చింది. ఆ ఆదేశాలను అమలు చేయకపోవడంతో పలువురు ఉన్నతాధికారులపై సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసింది. న్యాయస్థానం ఆదేశించాక సచివాలయాలు తొలగింపునకు ఎప్పుడు చర్యలు తీసుకున్నారు? ఎన్ని ఖాళీ చేయించారు తదితర వివరాలను కోర్టు ముందు ఉంచాలని న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కోర్టులో మెమో దాఖలు చేసింది.

ఒక్కరోజే 22,805 కేసుల పరిష్కారం

ఏపీలో లోక్ అదాలత్‌కు భారీ స్పందన

ఈనాడు, అమరావతి: ఏపీలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లకు మంచి స్పందన లభించింది. ఒక్కరోజే 22,805కిపైగా కేసులు పరిష్కారమయ్యాయి. రూ.33.60 కోట్ల పరిహారం అందజేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్ర మార్గదర్శకాల్లో రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాల్లో శనివారం 353 లోక్ అదాలత్ బెంచులను నిర్వహించారు. పలు కేసుల్ని ఇరువర్గాల మధ్య సామరస్య పూర్వకంగా పరిష్కరించారు.

ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉద్యోగుల మెడపై కత్తి

ఈనాడు, అమరావతి: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థలో 500 మందికిపైగా ఉద్యోగులను తొలగించేందుకు కసరత్తు కొనసాగుతోంది. ఈ సంస్థకు ఇప్పటి వరకు మానవ వనరుల విధానం (హెచ్‌ఆర్ పాలసీ) లేదు. కార్యక్రమాల అవసరాలు, సిఫార్సులకు అనుగుణంగానే నియామకాలు చేపడుతూ వచ్చారు. ఉద్యోగుల సంఖ్య, వేతనాల భారం పెరిగిందని పేర్కొంటూ ఇప్పుడు మానవ వనరుల విధానాన్ని రూపొందించారు. ఏ స్థాయిలో ఎందరు అధికారులు, సిబ్బంది ఉండాలి? ఏఏ విభాగాలు ఉండాలనే దానిపై హెచ్‌ఆర్ పాలసీ తీసుకొచ్చారు. దీని ప్రకారం సుమారు 525 మంది ఉద్యోగులు అధికంగా ఉన్నట్లు లెక్క తేల్చారు. ఉద్యోగులు, హెచ్‌ఆర్ పాలసీ ఆమోదం కోసం దస్త్రాన్ని ప్రభుత్వానికి పంపారు. సంస్థలో పని చేస్తున్న వారిలో రూ.40వేలకు పైగా వేతనాలు పొందుతున్న వారికి నవంబరు నెల జీతం నిలిపివేశారు. ప్రతినెలా వీరికి సంస్థ నిధుల నుంచి 5వ తేదీలోపే చెల్లించేవారు. ఈసారి సీఎఫ్‌ఎంఎస్ నుంచి చెల్లించాలని జాబితా పంపించగా... ఆర్థికశాఖ వీటిని తిరస్కరించింది.

పరిశ్రమలో క్లోరిన్ లీకై యజమాని మృతి

- 13 మందికి అస్వస్థత
- తమిళనాడులో ఘటన

ఈనాడు-చెన్నై: తమిళనాడులోని ఈరోడ్ జిల్లా చిత్తోడ్ సమీపంలోని రాయర్‌పాళయంలో ఉన్న ఓ పరిశ్రమలో శనివారం మధ్యాహ్నం క్లోరిన్ వాయువు లీకవడంతో పరిశ్రమ యజమాని మృతిచెందారు. మరో 13 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిని ఈరోడ్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శ్రీధర్ కెమికల్ కంపెనీలో యజమాని దామోదరన్‌తో సహా 14మంది బ్లీచింగ్ పౌడర్ తయారీలో నిమగ్నమయ్యారు. ఆ సమయంలో క్లోరిన్ వాయువు సరఫరా అవుతున్న పైపులైన్ లీకయింది. దాన్ని సరిచేసే క్రమంలో యజమాని ఎక్కువ వాయువును పీల్చి అక్కడికక్కడే మృతిచెందారు. వాయువు వ్యాపించడంతో 13మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. పోలీసులు, అగ్నిమాపక, రెస్క్యూ సిబ్బంది గ్యాస్ లీకేజీని నియంత్రించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శబరిమలకు మరో ప్రత్యేక రైలు

ఈనాడు, హైదరాబాద్: శబరిమల భక్తులకు మరో ప్రత్యేక రైలు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ (నాంపల్లి) స్టేషన్ నుంచి ఈ నెల 21న బయల్దేరే ఈ రైలు (నం.07117) సికింద్రాబాద్, భువనగిరి, కాజీపేట, విజయవాడ, ఒంగోలు, రేణిగుంట, కోయంబత్తూరు, ఎర్నాకుళం మీదుగా కొల్లం చేరుకుంటుంది. తిరిగి 23న కొల్లం నుంచి బయల్దేరే రైలు (నం.07118) హైదరాబాద్‌కు వస్తుంది. హైదరాబాద్- మహారాష్ట్రలోని హడప్సర్ మధ్య తిరిగే రైళ్ల(నం.17014, 17013)ను మహారాష్ట్రలో కుర్దువాడికే పరిమితం చేస్తున్నట్లు ద.మ.రైల్వే తెలిపింది. 14, 15, 17-22 వరకు ఈ మార్పు ఉంటుందని పేర్కొంది.

పంటల మద్దతు ధరల చట్టం చేయాల్సిందే

ఏపీ రైతు సంఘాల నాయకులు

విజయవాడ, న్యూస్‌టుడే: కేంద్రం పంటలకు కనీస మద్దతు ధరల చట్టం తీసుకురాకపోయినా, విద్యుత్తు సవరణ బిల్లు-2020ను రద్దు చేయకపోయినా జనవరి 15వ తేదీ తర్వాత ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. వ్యవసాయ చట్టాల రద్దు కోసం దిల్లీలో విరమించిన ఉద్యమం తాత్కాలికమేనని అభిప్రాయపడ్డారు. రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో రైతు పోరాట విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కమిటీ రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడారు. సాగు చట్టాల రద్దు ఎన్నికల ఎత్తుగడ అయితే మళ్లీ పోరాటం చేస్తామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ.. రైతుల పోరాటం స్ఫూర్తితో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణపై పోరాడాలన్నారు.

పార్టీకి ద్రోహం చేస్తే ఉపేక్షించం

- నెల్లూరులో తెదేపా డివిజన్ కమిటీల రద్దు
- తెదేపా అధినేత చంద్రబాబు నిర్ణయం



ఈనాడు, అమరావతి: ప్రత్యర్థి పార్టీ వారితో కుమ్మక్కై.. పార్టీకి ద్రోహం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని తెదేపా అధినేత చంద్రబాబు హెచ్చరించారు. శనివారం మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఎన్నికలపై ఆయన సమీక్షించారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి, ఓటమికి కారణమయ్యారన్న నాయకులపై చంద్రబాబు నిప్పులు చెరిగారు. నెల్లూరులోని అన్ని డివిజన్ కమిటీలను రద్దు చేశారు. నగర పాలక సంస్థ ఎన్నికల్లో కోవర్టులుగా పని చేశారంటూ గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలూరి రంగారావులను సస్పెండు చేస్తున్నట్లు అక్కడికక్కడే ప్రకటించారు. పూర్తి స్థాయి నివేదికల తర్వాత మరి కొందరిపై చర్యలుంటాయని హెచ్చరించారు. 'వైకాపా దౌర్జన్యాలకు భయపడి కొందరు, లాలూచీ పడి మరికొందరు కుమ్మక్కు రాజకీయాలు చేయడంతో పార్టీ ఘోరంగా ఓడిపోవాల్సి వచ్చింది. అధికార పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నా.. దాన్ని ఓట్లుగా మలచుకోవడంలో నెల్లూరు నాయకులు విఫలమయ్యారు. ఎన్నికలు జరుగుతాయని తెలిసీ నగర బాధ్యులు నిర్లిప్తంగా వ్యవహరించారు. బూత్ కమిటీలు వేయలేదు. కనీసం ఓటరు జాబితాలనూ పరిశీలించలేదు. ఇదంతా మీ వైఫల్యం కాదా?' అని ప్రశ్నించారు.

ఏపీ పరిస్థితులను 'అఖండ'లో చూపించారు

ఏపీలో పరిస్థితులు ఎలా ఉన్నాయనేది అఖండ సినిమాలో చూపించారని తెదేపా అధినేత చంద్రబాబు చెప్పారు. అఖండ సినిమాను చూశానని, రాష్ట్రంలో ఇప్పుడు ఏం జరుగుతుందో ఆ సినిమాలో చూపించారనీ వెల్లడించారు. సినిమా బాగుందని ప్రశంసించారు.

తప్పుడు నివేదికను ఎన్జీటీ ఎలా అంగీకరించింది?

- 'ప్రజల కోసం శాస్త్రవేత్తల బృందం' ప్రతినిధి డా.కె.బాబురావు

ఈనాడు, అమరావతి: నెల్లూరు జిల్లాలోని వెంకట నారాయణ యాక్టివ్ ఇన్‌గ్రీడియెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారంలో ఈ ఏడాది మే 11న చోటుచేసుకున్న ప్రమాదంలో థయోనిల్ క్లోరైడ్ పీల్చటం వల్లే ముగ్గురు కార్మికులు మరణించారంటూ విచారణ కమిటీ ఇచ్చిన తప్పుడు నివేదికను జాతీయ హరిత ట్రైబ్యునల్ ఎలా అంగీకరించింది? అని 'ప్రజల కోసం శాస్త్రవేత్తల బృందం' ప్రతినిధి డా.కె.బాబురావు ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా విచారణ కమిటీ ఎలా నిర్ధారించిందో సమాధానం చెప్పాలని డిమాండు చేశారు. పోస్టుమార్టం నివేదికలో మరణానికి కారణాన్ని ఎందుకు తెలియజేయలేదన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ కంపెనీ ఏళ్లుగా పర్యావరణ నియమాలు ఉల్లంఘిస్తోందని, అయినా నియంత్రణ సంస్థలు ఉపేక్షిస్తున్నాయన్నారు.

వైద్య విద్య ప్రవేశాలపై ప్రతిష్టంభన!

ఈనాడు, అమరావతి: దేశవ్యాప్తంగా వైద్య విద్య ప్రవేశాలపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. కొవిడ్ ప్రభావం తగ్గినందున ఈసారైనా సకాలంలో ప్రవేశాలు జరుగుతాయనుకున్న విద్యార్థులకు నిరాశే ఎదురవుతోంది. ముఖ్యంగా పీజీ వైద్య విద్యలో ప్రవేశాలు ప్రారంభం కానందున బోధనాసుపత్రుల్లో రోగుల వైద్య సేవలపైన ప్రభావం చూపిస్తోంది. జాతీయ కోటా పీజీ, యూజీ వైద్య సీట్ల భర్తీలో ఓబీసీ, ఆర్థికంగా వెనుకబడినవర్గాల వారికి (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ అమలుపై సుప్రీంకోర్టులో విచారణ పెండింగులో ఉన్నందువల్ల ఈ పరిస్థితి నెలకొంది. దీంతో మెరిట్ విద్యార్థులు నెలల తరబడి ఇళ్లకే పరిమితమయ్యారు. నీట్‌లో వచ్చిన ర్యాంకుకు సీటు వస్తుందో.. రాదో.. అని ఉత్కంఠతో మరికొంత మంది ఎదురు చూస్తున్నారు.

ఈ విద్యా సంవత్సరం (2021-22) నుంచి వైద్య విద్య (ఎంబీబీఎస్/ఎండీ/ఎంఎస్/డిప్లొమా/ఎండీఎస్) ప్రవేశాల్లో భాగంగా.. జాతీయ కోటాలో ఓబీసీ- 27%, ఈడబ్ల్యూఎస్ కోటాలో 10% చొప్పున సీట్లు భర్తీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఆ వర్గాలకు జాతీయ కోటాలో ప్రత్యేకంగా సీట్లు కేటాయించడం వల్ల జనరల్ కోటాలో విద్యార్థులు మైనార్టీలుగా మిగిలిపోతారని పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై తదుపరి విచారణ వచ్చేనెల 6న జరగనుంది. అప్పుడైనా స్పష్టత వస్తుందా? లేదా? అన్న దానిపై ముఖ్యంగా పీజీ విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది.

సాధారణంగా ఈ ఏడాది మార్చి నాటికే ప్రవేశాలు పూర్తికావాల్సిన పీజీ వైద్య విద్యలో ఇప్పటివరకు ఆ ప్రక్రియే ప్రారంభం కాలేదు. ఏటా ఆగస్టు నాటికి ప్రవేశాలు పూర్తికావాల్సిన ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో ఇప్పటివరకు దరఖాస్తులే స్వీకరించలేదు.

ఎవరు ఏమన్నారు

ప్రతి ఇంటికి నెలకు రూ.5 వేలు ఇస్తాం

గోవాలో మా పార్టీని గెలిపిస్తే మహిళల ఆర్థిక సాధికారతకు దోహదం చేసే 'గృహలక్ష్మి కార్డ్' పథకాన్ని ప్రవేశపెడతాం. దీని కింద ప్రతి కుటుంబానికి కనీస ఆదాయ మద్దతు కింద నెలకు రూ.5 వేలు, సంవత్సరానికి రూ.60 వేలు అందిస్తాం.

– మమతా బెనర్జీ

ఇంకెంతమందిని నిర్బంధిస్తారు

దేశద్రోహ చట్టం రద్దు ప్రతిపాదనేదీ కేంద్ర హోం శాఖ పరిశీలనలో లేదని న్యాయ శాఖ మంత్రి ప్రకటించారు. అయితే ఆ చట్టం కింద హోం శాఖ ఇంకెంత మంది అమాయకుల్ని నిర్బంధించనుందో మాత్రం చెప్పలేదు. పైగా ఈ చట్టంపై సుప్రీంకోర్టు ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయలేదని సెలవిచ్చారు. కోర్టు కార్యకలాపాలపై పత్రికలిచ్చే కథనాలను తాను చదవనని మాత్రం మంత్రి చెప్పలేదు.

– పి.చిదంబరం

ప్రతీది శాస్త్రీయం కాదు

ఈ అనిశ్చితి యుగంలో ప్రతి అంశంలోనూ ఇది శాస్త్రీయమా, శాస్త్రీయం కాదా అని మనం వింటూనే ఉంటాం. విషయాన్ని రూఢీ చేసుకొనే క్రమంలో ఇలాంటి ప్రయత్నాలు సహజమే. మనకు అర్థం కాని విషయం ఏమిటంటే.. ఆ ప్రమాణం ప్రకారం చూస్తే సైన్స్ కూడా ఒక్కోసారి సైన్స్ కాదు.

– కౌశిక్ బసు

రైతు పోరాటం ఆగదు

రైతులు, కార్మికులందరి త్యాగాలను గెలిపిస్తూ దిల్లీ సరిహద్దుల నుంచి రైతులు, కూలీలు తిరిగి ఇళ్లకు వెళ్తున్నారు. వారి పోరాటం ఇకపై దేశమంతటా విస్తరిస్తుంది. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర దక్కేవరకు ఈ పోరాటం ఆగదు.

– మేధా పాట్కర్

చెడ్డీ గ్యాంగ్ ఎక్కడ?

- తొలి చోరీ వెలుగుచూసి 12 రోజులపైనే..
- గాలిస్తున్న పోలీసు బృందాలు
- ఏపీ సీఎం నివాసం సమీపంలోని విల్లాల్లోనూ కొల్లగొట్టే యత్నం

ఈనాడు, అమరావతి: విజయవాడ చుట్టూ ఉన్న అపార్టుమెంట్లు, విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలే లక్ష్యంగా దొంగతనాలకు తెగబడుతున్న చెడ్డీ గ్యాంగు.. పోలీసులకు సవాలు విసురుతోంది. ఈ ప్రాంతంలో తొలి చోరీ జరిగి 12 రోజులు దాటింది. తర్వాతా ఈ ముఠా వరుసగా నాలుగు నేరాలకు పాల్పడింది. విజయవాడ చుట్టూ 30-40 కిలోమీటర్ల పరిధిలోనే చోరీలు, చోరీ యత్నాలు చేస్తోంది. పోలీసులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఓ బృందాన్ని గుజరాత్‌లోని దాహోద్‌కు పంపించారు. మరికొన్ని బృందాలు విజయవాడ చుట్టుపక్కల గాలిస్తున్నాయి. గత నెల 29వ తేదీ అర్ధరాత్రి తర్వాత విజయవాడ పాల ఫ్యాక్టరీ సమీపంలోని ఓ అపార్టుమెంట్లో ఈ ముఠా చోరీకి తెగబడింది. ఆ వెంటనే అప్రమత్తమై చర్యలు తీసుకుంటే ఆ తర్వాత ఘటనలకు ఆస్కారం ఉండేది కాదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిమా కొరవడటం, గస్తీ లోపం, సమన్వయ లేమి వంటి వైఫల్యాలే దీనికి కారణమని పలువురు ఆరోపిస్తున్నారు.

అప్పుడే స్పందించి ఉంటే..

- అపార్టుమెంట్లో చోరీ చేసింది చెడ్డీ గ్యాంగు అనే అనుమానాన్ని పోలీసులు కొట్టిపారేశారు. ఈ నెల ఒకటో తేదీ అర్ధరాత్రి తర్వాత విజయవాడ కమిషనరేట్ పరిధిలోని గుంటుపల్లిలో ఓ అపార్టుమెంటులోకి ఈ గ్యాంగు చొరబడింది. ఓ ఇంటి తలుపు పగలగొట్టేందుకు ప్రయత్నిస్తుండగా... ఇంట్లో వారికి మెలకువ వచ్చి కేకలు వేయటంతో అక్కడి నుంచి పరారైంది. అక్కడ సీసీ కెమెరాల్లోని దృశ్యాల ఆధారంగా చెడ్డీ గ్యాంగు అని అనుమానించినా స్థానిక ముఠాలేమోనన్న కోణంలోనే చూశారు.
- ఈ నెల మూడో తేదీ అర్ధరాత్రి తర్వాత ఏపీ ముఖ్యమంత్రి జగన్ నివాసానికి అత్యంత సమీపంలో నవోదయ కాలనీలోని రెయిన్‌బో విల్లాస్‌లోకి చొరబడింది. చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, తణుకు ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరరావుతో పాటు ఓ వ్యాపారికి సంబంధించిన విల్లాల తలుపులు పగులగొట్టి లోపలికి చొరబడింది. అక్కడ ఏమీ లభించక వెనుదిరిగింది. అంతకుముందు కుంచనపల్లిలోని ఓ అపార్టుమెంటులో చోరీ చేసింది. ఈ ఘటనల తర్వాత అక్కడ సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైన దృశ్యాల ఆధారంగా ఇది చెడ్డీ గ్యాంగు పనేనని నిర్ధారణకు వచ్చారు.

వారిని గుర్తించేలోపే ఈ నెల ఆరో తేదీ అర్ధరాత్రి తర్వాత విజయవాడ శివారు పోరంకిలోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో రెండు ఇళ్లలో ఈ ముఠా దొంగతనాలకు తెగబడింది.

- పాల ఫ్యాక్టరీ సమీపంలోను, గుంటుపల్లి ఘటనల తర్వాత వెంటనే పోలీసులు అప్రమత్తమై.. విజయవాడ, గుంటూరు, కృష్ణాలో అణువణువూ జల్లెడ పట్టి, రాత్రిపూట నిఘా ముమ్మరం చేసి ఉంటే ఆ తర్వాతి ఘటనలు జరిగేవి కావన్న వాదనలు వినిపిస్తున్నాయి. వారిని పట్టుకోవడంపై పోలీసులు పూర్తిస్థాయిలో శ్రద్ధ పెట్టలేకపోయారన్న విమర్శలు వస్తున్నాయి.

సీసీ కెమెరాల్లో రికార్డు అయిన అనుమానితుల చిత్రం

30 కిలోమీటర్ల పరిధిలోనే ఉంటున్నా..

గుంటుపల్లి, తాడేపల్లి, కుంచనపల్లి, పోరంకి ఇవన్నీ విజయవాడ శివారు ప్రాంతాలే. మొత్తం పరిధి 30 కిలోమీటర్ల లోపే ఉంటుంది. చెడ్డీ గ్యాంగుగా అనుమానిస్తున్న ముఠా పది రోజులుగా ఈ 30 కిలోమీటర్ల పరిధిలోనే మకాం వేసి వరుస దొంగతనాలకు పాల్పడుతుంటే పట్టుకోలేకపోవటం ఏంటనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ముఠా అపార్టుమెంట్ల లోపలికి చొరబడి చోరీకి యత్నిస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో దొరకడం, విస్తృతంగా ప్రచారం కావడంతో అవి చూస్తున్న గేటెడ్ కమ్యూనిటీ వాసుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.

17న తిరుపతిలో సభ నిర్వహిస్తాం

- ఏపీలో అఖిలపక్ష సమావేశం

ఈనాడు డిజిటల్, తిరుపతి - న్యూస్‌టుడే: తిరుపతిలో ఈనెల 17న జరపతలపెట్టిన సభకు రాజకీయ కారణాలతో అనుమతి ఇవ్వలేదని, తాము మాత్రం ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించి తీరుతామని అమరావతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. శనివారం తిరుపతిలో నిర్వహించిన సమావేశానికి సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్, జనసేన పీఏసీ సభ్యుడు పసుపులేటి హరిప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఆర్‌పీఐ నాయకుడు అంజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... అమరావతి రాజధాని కోసం 700 రోజులపాటు ఉద్యమం సాగించడంతోపాటు వందలాది కిలోమీటర్ల పాదయాత్రగా వస్తున్న రైతులకు తిరుపతిలో సభ నిర్వహించుకుని, తమ వాదనలు వినిపించుకునే హక్కు ఉందన్నారు. సభకు పోలీసుశాఖ అనుమతించకపోవడాన్ని ఆక్షేపించారు. ఎన్ని ఆటంకాలు కలిగించినా అమరావతి ఐకాస నిర్వహించే సభకు తమవంతు సహకారం అందిస్తామని స్పష్టంచేశారు. ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా అమరావతికి మద్దతుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తామని ప్రకటించారు.

మాట్లాడుతున్న సీపీఐ ఏపీ కార్యదర్శి రామకృష్ణ

పాదయాత్రకు మహారాష్ట్ర రైతుల సంఘీభావం..

రాజధానిగా అమరావతినే కొనసాగించాలని రైతులు నిర్వహిస్తున్న మహాపాదయాత్రకు మహారాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున రైతు సంఘాల నేతలు తరలివచ్చి సంఘీభావం తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలన్న ఆశయంతో భూములిచ్చిన రైతులు పోరాటాలకు దిగాల్సిన దుస్థితి ఏర్పడటం సరికాదన్నారు.

అమరావతిపై జగన్‌ది రాద్ధాంతం..

దేశంలో నరేంద్ర మోదీ నిరంకుశ పాలన సాగిస్తున్నారని, ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు నమోదు చేస్తున్నారని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా ఆరోపించారు. శనివారం తిరుపతిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులను మాట్లాడనీయకుండా ఉక్కుపాదం మోపి ప్రజాస్వామ్యానికి పాతర వేస్తున్నారని విమర్శించారు. ఈ నెల 24న సీపీఐ జాతీయ మహాసభలు విజయవాడలో జరగనున్నాయని చెప్పారు. అమరావతి విషయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు.

ఎస్సీల భూముల్లో ప్రైవేటు వ్యక్తుల సర్వే

కడప జిల్లా ప్రజాప్రతినిధి సోదరుడినంటూ హల్‌చల్

వీఎన్‌పాలెం(చేబ్రోలు), న్యూస్‌టుడే: ఎస్సీలకు కేటాయించిన భూముల్లో కొందరు ప్రైవేటు వ్యక్తులు సర్వే నిమిత్తం కొలతలు వేయడంపై కలకలం రేగింది. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వీరనాయకునిపాలెం గ్రామానికి చెందిన 60 మంది ఎస్సీలకు పంటల సాగు నిమిత్తం ఒక్కొక్కరికి సుమారు 47 సెంట్ల చొప్పున అసైన్డ్ భూమికి 1993లో అప్పటి ఆర్డీవో పట్టాలు అందజేశారు. అప్పటి నుంచి కొందరు కూరగాయలు పండిస్తుండగా, మరికొందరు ఖాళీగా వదిలేశారు. ఇక్కడ భూమి పొరల్లో ఉండే ఎర్రటి గ్రావెల్ మట్టికి డిమాండ్ ఉండడంతో అక్రమార్కులు కళ్లు పడ్డాయి. ఈ నేపథ్యంలో శనివారం కడప జిల్లాలోని ఓ ప్రజాప్రతినిధి సోదరుడిని అంటూ ఓ వ్యక్తి అక్కడకు వచ్చాడు. ఇక్కడ మట్టిని తవ్వుకునేందుకు అధికారులు అనుమతులు అందజేశారని చెబుతూ కొలతలు వేసేందుకు మనుషులను తీసుకువచ్చారు. ఈ స్థలం తమదని, పట్టాలు ఉన్నాయని లబ్ధిదారులు సరస్వతి, మంగయ్యలు చెప్పినా వినకుండా సర్వే చేసుకుని వెళ్లిపోయారు. దీనిపై బాధితులు తహసీల్దార్ మహబూబ్ సుభానికి ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ విచారించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మంటల్లో కాలిపోతున్న

ఆ ఇద్దరి స్నేహమే...

'ఆర్.ఆర్.ఆర్'

'బాహుబలి' తర్వాత దర్శకధీరుడు రాజమౌళి తీసే సినిమానే ఓ ప్రత్యేకం అనుకుంటే... అందులో ఇద్దరు అగ్ర కథానాయకులు కలిసి నటించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. ఈసారి రాజమౌళి నుంచి ఎలాంటి సినిమా వస్తుంది? దాని స్థాయి ఎలా ఉంటుంది? ఇలా ఎన్నో ప్రశ్నలతో ఆత్రుతగా ఎదురు చూశారు సగటు సినీ ప్రేమికుడు. ఆ ప్రశ్నలకి సమాధానం ఎలా ఉండనుందో 'ఆర్.ఆర్.ఆర్' ట్రైలర్‌తో మచ్చుకు రుచి చూపించారు రాజమౌళి. అటు ఉత్తరాది నుంచి ఇటు దక్షిణాది వరకు 'ఆర్.ఆర్.ఆర్' హంగామా కనిపిస్తోంది. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్‌చరణ్ నటించిన ఈ చిత్రం జనవరి 7న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో చిత్రబృందం విలేకర్లతో ముచ్చటించింది. బాలీవుడ్ నటి అలియా భట్ తెలుగు నాలుగు మాటలు మాట్లాడి అందర్నీ ఆకట్టుకుంది. నిర్మాత డీవీవీ దానయ్య పాల్గొన్నారు.

ఇద్దరిపై అదే తొలి సన్నివేశం

"తారక్... చరణ్ ఇద్దరినీ కలిపి తీసిన తొలి సన్నివేశం బైక్‌పై వస్తున్నప్పటిది. ఆ సన్నివేశంలో వాళ్లు మాట్లాడుకున్న తీరు, సంభాషణలు చెప్పుకొన్న తీరు చూసి.... వీళ్ళిద్దరి మధ్య స్నేహం బలంగా పండుతుందని అర్థమైంది. ఇది దేశభక్తి సినిమా కాదు. స్నేహం మీద ఆధారపడిన సినిమా. ఈ కథా సందర్భం, ఎంచుకున్న పాత్రల వల్ల అంతర్లీనంగా దేశభక్తి భాగమైంది. చిత్రాన్ని ఐదు భాషల్లో తీశాం. మిగతా భాషల్లో వాళ్లు డబ్ చేస్తున్నారు. మన హీరోలు తెలుగు, తమిళం, కన్నడ, హిందీల్లో డబ్బింగ్ చెప్పారు".

● "స్టార్ విలువ నాకు తెలుసు. స్టార్స్‌ని వాళ్ల అభిమానులకి, ప్రేక్షకులకు బాగా చూపించడంతోనే నేను ఈ స్థాయికి వచ్చా. అయితే ఎంత పెద్ద స్టార్ అయినా సరే, వాళ్లు ఉత్సాహంగా థియేటర్‌కి రప్పించడం వరకే. ఒక్కసారి థియేటర్‌లోకి ప్రేక్షకుడు వచ్చాక నడిపించేది ఆ కథే అని నమ్ముతా. పాత్రలు రాసుకున్న తర్వాత ఈ సినిమాకి ప్రేక్షకుల్ని థియేటర్లకి రప్పించడానికి యంగ్ టైగర్, మెగా పవర్‌స్టార్ కావాలి... పాత్రల్ని పండించడానికి ఎన్టీఆర్, రామ్‌చరణ్ కావాలనుకున్నా. నా కథని ప్రేక్షకులకు చెప్పడానికి నాకు నటులు కావాలి. తెరపై ఆ ఇద్దరి నటుల మధ్య స్నేహాన్ని చూపించగలిగితే ఆ స్నేహానికి ప్రేక్షకులు స్పందిస్తారని నమ్మా".

● "ఆలోచనల కోసం నేను మథనపడను. కోకొల్లలుగా బుర్రలో తిరుగుతుంటాయి. మనసులో అనుకున్నదాన్ని తెరపైకి తీసుకురావడానికి నేను మథనపడతాను, భయపడతాను. ఆ క్రమంలో నా సాంకేతిక బృందాన్ని భయపెడతాను, నా నటుల్ని ఒత్తిడికి గురిచేస్తాను. అదృష్టవశాత్తూ నాకు అద్భుతమైన నటులు, సాంకేతిక బృందం ఉంది. చిన్నప్పుడు చదువుకున్న విషయాలు నాపై విపరీతమైన ప్రభావం చూపుతుంటాయి. అమరచిత్ర కథలు, బొమ్మరిల్లు, ఇంద్రజాల కామిక్స్, చందమామ, బాల మిత్ర, బుజ్జాయి, బాలజ్యోతి... ఇలా అన్నీ చదివేశా. ఆ తర్వాత యండమూరి, మల్లాది, యద్ధనపూడి నవలలు చదివడం అలవాటైంది. నాలో సృజనకి నేను చదివిన పుస్తకాలే కారణం".

● "చరిత్రకి సంబంధించిన సంఘటనలు కానీ, చరిత్రలో జరిగిన విషయాలు కానీ ఏవీ ఇందులో లేవు. ఈ కథ పూర్తిగా కల్పితం. అల్లూరి సీతారామరాజు, కొమరం భీం కనిపించని ఆ మూడు నాలుగేళ్లలో వాళ్ల మధ్య ఏదైనా బంధం మొదలయ్యుంటే అనే ఒక కల్పిత ఆలోచనపై ఈ సినిమాని తీశాను తప్ప చరిత్ర కాదు. పునర్జన్మల ప్రస్తావన ఇందులో లేదు. 95 శాతం కథ దిల్లీలో జరుగుతుంది. అప్పట్లో గోండు సామ్రాజ్యం ఉండేది. అది పతనమై, నైజాం పాలనలో అన్యాయానికి గురయ్యారు. ఆ సమయంలో ఆదిలాబాద్‌లో ఉండే గిరిజనులు ఎలా ఉండేవారు? వాళ్ల మానసిక స్థితి ఎలా ఉంటుంది? వాళ్లకంటూ ఓ కాపరి ఉంటే అతని మానసిక స్థితి ఎలా ఉంటుంది? అతను నగరానికి వస్తే అతని నడక, నడవడిక ఎలా ఉంటుంది? ఆలోచనా సరళి ఎలా ఉంటుందనే విషయంలో ఎక్కువగా కసరత్తులు చేశాం. అలాగే పురాణాలు ఇతిహాసాలు చదువుకున్న వ్యక్తి అల్లూరి సీతారామరాజు. యోగసాధన చేసిన వ్యక్తి ఆయన. ఆ వ్యక్తి ఆలోచనలు ఎలా ఉంటాయి? ఎన్ని కష్టాలొచ్చినా ఎంత స్థితప్రజ్ఞతో మెలుగుతాడు? ఇలా అల్లూరి గురించి కాకుండా... అతని వ్యక్తిత్వం గురించి ఆలోచించి ఈ సినిమాని తెరకెక్కించాం".

● "ఈ సినిమాలో రామ్, భీమ్ రెండు పాత్రలు ఉన్నాయి. ఆ పాత్రలతో నా కథ పండాలంటే... వాళ్ల పట్ల సమానంగా ప్రేక్షకుల్లో సానుభూతి కలగాలి. వాళ్లిద్దరి బాధని సమానంగా ప్రేక్షకులు అనుభవించాలి. నా లెక్కలంతా దానిపైనే. అంతే కానీ ఎన్టీఆర్, చరణ్‌లో ఎవరిని ఎక్కువ తక్కువలు చూపించామనే విషయంలో కాదు. ఆ ఇద్దరినీ ఒకేసారి కూర్చోబెట్టి కలిసి సినిమా చేద్దామని చెప్పా. ఒకరికి తెలియకుండా మరొకరిని ఇంటికి పిలిచి దీని గురించి చెప్పాక వాళ్లు ఆశ్చర్యపోయారు".

– రాజమౌళి, దర్శకుడు



రాజమౌళి, రామ్‌చరణ్, అలియాభట్, ఎన్టీఆర్, డీవీవీ దానయ్య

నాపై దాడి ఆపారా?

ఎన్టీఆర్, రామ్‌చరణ్ స్నేహం వల్ల సినిమాకి మేలు జరగడమే కాదు, సమస్యలు వచ్చాయని సరదాగా వ్యాఖ్యానించారు దర్శకుడు రాజమౌళి. '300 రోజులు ఈ సినిమా చిత్రీకరణ చేస్తే... వీళ్లిద్దరి వల్ల వృథా అయిన రోజులు 20, 25 రోజులు ఉంటాయ'ని రాజమౌళి చెప్పడంతో పక్కనే ఉన్న ఎన్టీఆర్ నవ్వుతూ ఆయన నడుము గిల్లారు. దాంతో సీట్లో నుంచి లేచిన రాజమౌళి మాట్లాడుతూ "ఇద్దరికీ 30 ఏళ్లు పైనే వచ్చాయి. పెళ్ళిళ్లు అయ్యాయి. కోట్ల మంది అభిమానులు ఉన్నారు. సెట్లో మాత్రం 'జక్కన్నా.. చరణ్ గిల్లుతున్నాడు' అని ఎన్టీఆర్ అంటే, చరణ్‌మో అమాయకంగా చూస్తూ 'నేనా... లేదే' లైన్స్ చూసుకుంటున్నా' అంటాడు. ఇలా పది పదిహేను నిమిషాలు వృథా అయిపోతుంద"ని చెప్పారు. దాంతో ఎన్టీఆర్ స్పందిస్తూ "ఆపారా? నాపై దాడిని ఆపారా? మీరు? ఖండించారా?' అని అనడంతో, చరణ్ జోక్యం చేసుకుని 'ఎవరు దాడి చేశారో చెప్పు?' అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు.

"నాకూ, ఎన్టీఆర్‌కీ మధ్య నిజమైన స్నేహం ఉంది. మాది ఎలాంటి స్నేహం అంటే మా గురించి పుకార్లు వచ్చినా, మాకు చిన్న చిన్న విభేదాలు వచ్చినా మా మధ్య బంధం ఎంత గట్టిగా ఉంటుందో చూసుకుంటూ ఉంటాం. అదే నిజమైన స్నేహం. సినిమా తీస్తున్నారని చెప్పి స్నేహంగా నటిస్తూ ఉండలేం. అలాంటి తత్వం నాకు లేదు, తారక్‌కీ లేదు. మా స్నేహాన్ని తెరపైకి తీసుకు రాగలిగాం. కరోనాకి ముందు ఎంతో ఉత్సాహంతో మొదలుపెట్టాం. ఉన్నట్టుండి ఈ కరోనా మహమ్మారి వచ్చినప్పుడు మేమే కాదు, మొత్తం ప్రపంచం బాధకి గురైంది. ఎన్ని కష్టాలు ఎదురైనా మేం ఉత్సాహం కోల్పోకుండా తిరిగి వచ్చి, అదే జోష్‌తో చిత్రీకరణ మొదలు పెట్టాం. అది 'ఆర్.ఆర్.ఆర్' వల్లే సాధ్యమైంది. రాజమౌళి సర్ అద్భుతంగా ఆలోచిస్తారు. ఆయన చెప్పింది చేస్తే, దానికి ఒప్పుకొంటే అదే మాకు వంద మార్కులు. నా పాత్రలో మూడు కోణాలు ఉంటాయి. ఆ మూడింటిలోనూ కావాల్సినంత భావోద్వేగం ఉంటుంది".

రామ్‌చరణ్

"రాజమౌళి కన్న కలలో భాగం కావాలని మేమంతా కష్టపడ్డాం. 'ఆర్.ఆర్.ఆర్' అంటే ఒక నిబద్ధత. నటులుగా మేం నిబద్ధతతో ఉంటే చాలనుకున్నాం. ఈ మూడేళ్ల ప్రయాణంలో మేం 'ఆర్.ఆర్.ఆర్' కోసం కేటాయించిన రోజులు తక్కువే అయినా, దాని గురించి ఆలోచించిన రోజులు ఎక్కువ. కొమురం భీమ్ పాత్రకి కండబలంతోపాటు, గుండెబలం ముఖ్యం. అందుకే ఆ పాత్రని అర్థం చేసుకోవడానికి మానసికంగా చాలా సాయం చేశారు రాజమౌళి. భాషపై పట్టుంది కాబట్టి మలయాళం మినహా మిగతా నాలుగు భాషల్లో డబ్బింగ్ చెప్పా. రాజమౌళి ఎంతో స్ఫూర్తినిస్తూ మాతో ఈ సినిమాని చేయించారు. నేను, చరణ్ 'ఆర్.ఆర్.ఆర్' వల్ల స్నేహితులు కాలేదు. అంతకుముందు నుంచే స్నేహితులం. కరోనా సమయంలో ఎక్కడ ఉన్నావని దర్శకుడు రాజమౌళి అడిగితే చరణ్ దగ్గర ఉన్నానని చెప్పేవాణ్ని. మా ఇళ్లు పక్కపక్కనే కాబట్టి వీలు చిక్కినప్పుడంతా తన దగ్గరికి నేను, నా దగ్గరికి తను రాకపోకలు కొనసాగించేవాళ్లం".

ఎన్టీఆర్

"తొలి రోజు నేను తారక్‌తో కలిసి నటించా. నన్ను చూసిన వెంటనే 'చాలా రోజుల నుంచి చరణ్‌తోనే కలిసి నటిస్తున్నా. నా పక్కన హీరోయిన్ లేదు, టెన్షన్‌గా ఉంది' అన్నారు. ఆ తర్వాత చరణ్‌తో కలిసి నటించా. తను చాలా తక్కువగా మాట్లాడతారు. కానీ వాళ్లిద్దరూ ఒకచోట కలిస్తే పక్కన ఎవరున్నారనేది పట్టించుకోరు. తారక్... చరణ్ ఇద్దరూ సరదాగా ఒకరినొకరు ఆట పట్టించుకుంటారు. వాళ్లిద్దరూ మంచి నటులు. మరోసారి అవకాశం వస్తే రాజమౌళి సర్‌తో కలిసి సినిమా చేస్తా".

అలియాభట్

'ప్రాజెక్ట్ కె' కోసం రంగంలోకి!

ఒక పక్క పాత సినిమాల్ని పూర్తి చేస్తూ... మరోపక్క కొత్త చిత్రాల కోసం రంగంలోకి దిగుతున్నారు అగ్ర కథానాయకుడు ప్రభాస్. 'ఆదిపురుష్'ని పూర్తి చేసిన ఆయన 'ప్రాజెక్ట్ కె' చిత్రీకరణ కోసం సెట్స్‌పైకి అడుగుపెట్టారు. మరోపక్క 'రాధేశ్యామ్' విడుదలకి ముస్తాబవుతున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ కథానాయకుడిగా వైజయంతీ మూవీస్ పతాకంపై తెరకెక్కుతున్న 'ప్రాజెక్ట్ కె' చిత్రీకరణ షురూ అయ్యింది. రామోజీ ఫిల్మ్‌సిటీలో శనివారం నుంచి ప్రభాస్, దీపికా పదుకొణెలపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ కథతో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోంది. కథ రీత్యా ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించేలా తీర్చిదిద్దిన ప్రత్యేకమైన సెట్‌లో చిత్రీకరణ చేస్తున్నారు. ఇందులో ప్రముఖ నటులు అమితాబ్ బచ్చన్ ఓ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆయనపై ఇదివరకే కొన్ని సన్నివేశాల్ని తెరకెక్కించారు. 'మహానటి' తర్వాత నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. అశ్వనీదత్ నిర్మిస్తున్నారు.

ప్రభాస్

దీపిక



అల్లు అర్జున్

పుష్ప జోరు

హక్కులతో ఈ చిత్రం వ్యాపారంలో దూసుకెళ్లింది. విజయవంతమైన అల్లు అర్జున్ - సుకుమార్ కలయికల కావడం, 'అల.. వైకుంఠపురములో' తర్వాత అల్లు అర్జున్ చేసిన చిత్రం కావడంతో సినిమాపై వ్యాపార వర్గాల్లో మంచి క్రేజ్ ఏర్పడింది. అల్లు అర్జున్‌కి తెలుగుతోపాటు, మలయాళంలోనూ మంచి మార్కెట్ ఉండటం సినిమాకి కలిసొచ్చింది. హిందీ, తమిళంలో అల్లు అర్జున్ సినిమా విడుదల కావడం ఇదే తొలిసారి. కరోనాతో సినీ వ్యాపారం మొత్తం ఒడుదొడుకులకి లోనైంది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరల ప్రభావమూ సినిమాల వ్యాపారంపై బలంగానే ఉంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ 'పుష్ప'కి రికార్డు స్థాయిలో ముందస్తు వ్యాపారం జరగడం చిత్రబృందానికి ఉత్సాహాన్నిచ్చింది. 'పుష్ప' రెండు భాగాలుగా రానున్న సంగతి తెలిసిందే. అల్లు అర్జున్, రష్మిక మందన్న జోడీ ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకొస్తుండగా, మలిభాగం ఫిబ్రవరిలో మొదలవుతుంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్... ముత్తంశెట్టి మీడియాతో కలిసి నిర్మిస్తోంది.

అల్లు అర్జున్ క్రేజ్‌లోనే కాదు... విడుదలకి ముందస్తు వ్యాపారంలోనూ తగ్గేదే లే అంటున్నాడు 'పుష్ప'. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం రూ.250 కోట్ల వ్యాపారం చేసి నట్టు పరిశ్రమ వర్గాల లెక్క. అల్లు అర్జున్ చేసిన తొలి పాన్ ఇండియా చిత్రమిది. ఐదు భాషల్లో ప్రదర్శన హక్కులు, డిజిటల్

ది గ్రే మ్యాన్ ఆసక్తికర అవకాశం

ధనుష్

తమిళ కథానాయకుడు ధనుష్ హాలీవుడ్‌లో 'ది గ్రే మ్యాన్' చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రముఖ దర్శకులు రస్సో బ్రదర్స్ తెరకెక్కిస్తున్నారు. రియాన్ గోస్లింగ్, క్రిస్ ఎవాన్స్, అనా డి అర్మాస్, జెస్సికా హెన్విక్ తదితర హాలీవుడ్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇది ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటోంది. ఈ చిత్ర అనుభవాలను ధనుష్ ఇటీవల ఓ జాతీయ మీడియాతో పంచుకున్నారు. "ఇంత గొప్ప సినిమాలో భాగమవుతానని నేనెప్పుడూ ఊహించలేదు. నాకిదొక ఆసక్తికర అవకాశం. ఈ చిత్రంతో నటుడిగా నేనెన్నో కొత్త పాఠాలు నేర్చుకునే అవకాశమొచ్చింది. అందుకే ఈ ప్రయాణం నాకు చాలా నచ్చింది. త్వరలో తిరిగి చిత్రీకరణలో పాల్గొంటా" అన్నారు ధనుష్. ఈ సందర్భంగా ఆయన తన సినీ ప్రయాణం గురించి మాట్లాడుతూ.. "నేనెప్పుడూ అవకాశాల వెంటపడలేదు. నా వద్దకు వచ్చినవి వచ్చినట్లు నిజాయితీగా చేసుకుంటూ వెళ్తున్నాను. ఈ ప్రయాణం ఎక్కడికి దాకా వెళ్తుందన్నది దేవుడిపై ఆధారపడి ఉంది. ఆయన ఏ వైపు నడిపిస్తే ఆ వైపు వెళ్తాన"ని చెప్పుకొచ్చారు. మార్క్ గ్రీనీ రాసిన ఓ నవల ఆధారంగా విభిన్నమైన యాక్షన్ థ్రిల్లర్‌గా 'ది గ్రే మ్యాన్'ను ముస్తాబు చేస్తున్నారు. ఇది త్వరలో ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.

ఇది అందరి గమనం

సుజనారావు దర్శకత్వం వహించిన చిత్రం 'గమనం'. ఇటీవలే విడుదలైంది. ఈ సందర్భంగా చిత్ర బృందం శనివారం విలేకరుల సమావేశం నిర్వహించింది. "చిత్రానికి మంచి స్పందన వస్తోంది. సినిమాలోని పాత్రలు అందర్నీ ప్రతిబింబించేలా ఉండటంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి." అని చిత్రబృందం పేర్కొంది. ప్రియాంక జవాల్కర్, శివ కందుకూరి, శ్రియ, సుజనారావు, జ్ఞానశేఖర్ పాల్గొన్నారు.

శివ పరిచయానికి ముహూర్తం

రణ్‌బీర్ కపూర్

బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో 'బ్రహ్మాస్త్ర' ఒకటి. కరోనా వల్ల చాలా రోజులుగా సెట్స్‌పైనే ఉందీ చిత్రం. ఎట్టకేలకు ఈ డిసెంబర్‌తో చిత్రీకరణ పూర్తి చేసుకుంటుంది. ఎప్పుడెప్పుడా అని ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న సినిమాల్లో ఇదొకటి. రణ్‌బీర్ కపూర్, అమితాబ్ బచ్చన్, డింపుల్ కపాడియా, నాగార్జున తదితర అగ్ర తారలు ఇందులో నటించారు. పాన్ ఇండియా చిత్రంగా డిస్నీ ఇండియాతో కలిసి కరణ్ జోహార్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా ప్రచార సందడికి రంగం సిద్ధమైంది. రణ్‌బీర్ కపూర్ పోషించిన శివ పాత్రకి సంబంధించిన మోషన్ పోస్టర్‌ని ఈ నెల 15న అభిమానుల సమక్షంలో విడుదల చేయాలని నిర్మాత కరణ్‌జోహార్ నిర్ణయించారు. పురాణ గాథతో అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రణ్‌బీర్ సూపర్ హీరో తరహా పాత్రతో సందడి చేయనున్నారని తెలుస్తోంది.

చూపిస్తాం. ఇదొక విశ్వజనీనమైన సినిమా. ఈ కథకు అందరూ కనెక్ట్ అవుతారు. అందుకే దక్షిణాదిలోని అన్ని భాషల్లోనూ విడుదల చేస్తున్నాం. బాలీవుడ్‌లోనూ రీమేక్ అవుతుందన్న నమ్మకం ఉంది. ఆ నమ్మకంతోనే ఇప్పుడు హిందీలో విడుదల చేయడం లేదు".

● "నానిపై ఉన్న నమ్మకంతోనే బడ్జెట్ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. నేను ఆయన్ని నమ్మాను. ఆయన కథని, దర్శకుడ్ని నమ్మారు. అందుకే సినిమా ఇంత బాగా వచ్చింది. ఇందులో ముగ్గురు కథానాయికలు చాలా బాగా చేశారు. దర్శకుడు రాహుల్ మేకింగ్ ప్రేక్షకుల్ని తప్పకుండా థ్రిల్ చేస్తుంది".

● "నేను 12ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాను. 'కృష్ణార్జున యుద్ధం' సినిమా నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నాను. ఆ చిత్ర సమయంలోనే సొంత నిర్మాణ సంస్థ ప్రారంభించాలని అనుకున్నా. తొలి సినిమా నానితోనే చేయాలని రెండున్నరేళ్లు ఎదురు చూశా. ఇప్పుడీ దీంతో నా కోరిక నెరవేరింది. అందుకే ఇది నాకెంతో ప్రత్యేకమైన చిత్రం. నానికి 'జెర్సీ'లా.. నాకు ఈ 'శ్యామ్ సింగరాయ్' గుర్తుండిపోతుంది. సినిమా చూసి అందరూ బాగుంటుందంటారని నమ్మకంగా ఉంది".

వెంకట్ బోయనపల్లి

శ్యామ్ సింగరాయ్ 70వ దశకంలోకి తీసుకెళ్తుంది

"విశ్వజనీనమైన కథతో తెరకెక్కిన చిత్రం 'శ్యామ్ సింగరాయ్'. కచ్చితంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుంద"న్నారు నిర్మాత వెంకట్ బోయనపల్లి. ఆయన నిర్మించిన ఈ సినిమాలో నాని కథానాయకుడిగా నటించారు. రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కించారు. సాయిపల్లవి, కృతి శెట్టి, మడోన్నా సెబాస్టియన్ కథానాయికలు. డిసెంబర్ 24న తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు నిర్మాత వెంకట్.

● "ఈ చిత్రంలో ఓ అద్భుతమైన ప్రేమకథ ఉంది. సినిమా చూస్తే కచ్చితంగా 1970ల కాలం నాటి కోల్‌కతాలోకి వెళ్లినట్లే అనుభూతి చెందుతారు. ఆరోజుల్లో అక్కడి కల్చర్ ఎలా ఉండేదో తెలుస్తుంది. అప్పటి పరిస్థితులు కళ్లకు కట్టినట్లు చూపిస్తాం. ఇదొక విశ్వజనీనమైన సినిమా. ఈ కథకు అందరూ కనెక్ట్ అవుతారు. అందుకే దక్షిణాదిలోని అన్ని భాషల్లోనూ విడుదల చేస్తున్నాం. బాలీవుడ్‌లోనూ రీమేక్ అవుతుందన్న నమ్మకం ఉంది. ఆ నమ్మకంతోనే ఇప్పుడు హిందీలో విడుదల చేయడం లేదు".

● "నానిపై ఉన్న నమ్మకంతోనే బడ్జెట్ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. నేను ఆయన్ని నమ్మాను. ఆయన కథని, దర్శకుడ్ని నమ్మారు. అందుకే సినిమా ఇంత బాగా వచ్చింది. ఇందులో ముగ్గురు కథానాయికలు చాలా బాగా చేశారు. దర్శకుడు రాహుల్ మేకింగ్ ప్రేక్షకుల్ని తప్పకుండా థ్రిల్ చేస్తుంది".

● "నేను 12ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాను. 'కృష్ణార్జున యుద్ధం' సినిమా నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నాను. ఆ చిత్ర సమయంలోనే సొంత నిర్మాణ సంస్థ ప్రారంభించాలని అనుకున్నా. తొలి సినిమా నానితోనే చేయాలని రెండున్నరేళ్లు ఎదురు చూశా. ఇప్పుడీ దీంతో నా కోరిక నెరవేరింది. అందుకే ఇది నాకెంతో ప్రత్యేకమైన చిత్రం. నానికి 'జెర్సీ'లా.. నాకు ఈ 'శ్యామ్ సింగరాయ్' గుర్తుండిపోతుంది. సినిమా చూసి అందరూ బాగుంటుందంటారని నమ్మకంగా ఉంది".

వెంకట్ బోయనపల్లి

సెట్లో చాలా నవ్వులు

ప్రయాణం చాలా బాగుంది. చిత్రీకరణ ఆద్యంతం సరదాగా సాగిపోయింది. సెట్లో అందరం చాలా నవ్వుకున్నాం. సినిమా చూసి ప్రేక్షకులు అంతే నవ్వుతారని ఆశిస్తున్నా. విజయ్.. నెల్సన్‌ల స్టైల్‌లో పూర్తి ఎంటర్‌టైనర్‌గా చిత్రం ఉంటుంది" అంది. ఇక పూజా హెగ్డే నటించిన 'రాధేశ్యామ్' జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 'ఆచార్య' ఫిబ్రవరి 4న విడుదల కానుంది.

పూజా హెగ్డే

చేతిలో

ఉన్న చిత్రాల్ని చకచకా పూర్తి చేస్తూ.. జోరు చూపిస్తోంది నటి పూజా హెగ్డే. ఇప్పటికే తెలుగులో 'రాధేశ్యామ్', 'ఆచార్య'లకు ప్యాకప్ చెప్పిన ఆమె.. తమిళంలో మరో మెగా ప్రాజెక్ట్ పూర్తి చేసింది. ప్రస్తుతం ఆమె తమిళంలో విజయ్ సరసన 'బీస్ట్'లో నటిస్తున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. తుది దశ చిత్రీకరణలో ఉంది. ఇందులో తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూజా తాజాగా పూర్తి చేసింది. ఈ విషయాన్ని చిత్ర బృందం ట్విటర్ వేదికగా తెలియజేసింది. ఈ సందర్భంగా పూజా మాట్లాడుతూ.. "బీస్ట్'తో

సైనికులకి నివాళి

తమిళనాడులో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందిన త్రివిధ దళాధిపతి బిపిన్ రావత్, ఆయన భార్య, ఇతర సైనిక అధికారులకు తెలుగు చిత్ర పరిశ్రమ ఘన నివాళులర్పించింది. హైదరాబాద్‌లోని నిర్మాతల మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైనికుల చిత్ర పటాలకి పూల మాలలు వేసి వారి సేవల్ని, త్యాగాల్ని కొనియాడారు. బాంబే రవి స్వరకల్పనలోని జయహో భారత్.. దేశభక్తి గీతాన్ని అమరవీరులకి అంకితం చేశారు. ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, దర్శకులు అజయ్‌కుమార్, ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ వల్ల భనేనితోపాటు భగీరథ, ఈవీఎన్ చారి, కాట్రగడ్డ సుధాకర్, శివరామ్‌రెడ్డి, బాంబే రవి, ఇంద్రమోహన్, తోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

aha@eenadu.in

ఆహా! .. ఏమి రుచి

ఆదివారం డిసెంబరు 12, 2021

ఈనాడు హైదరాబాద్ 22

ఒక్క తీపి బోలెడు రకాలు!

చక్కెర అనగానే మనకు వైట్, బ్రౌన్ రెండు రకాలే గుర్తుకు వస్తాయి. అయితే ఇవే కాకుండా రకరకాల చక్కెరలుంటాయి. వీటిని వంటల్లోనూ వాడుకోవచ్చు. అవేంటో చూద్దామా...

కొత్త రుచి

ఫ్రూట్ షుగర్... దీని రేణువులు సహజమైన చక్కెర రేణువుల కంటే చిన్నగా ఉంటాయి. అయితే తీపి మాత్రం చక్కెర లానే ఉంటుంది. పుడ్డింగ్‌ల్లో దీని వినియోగం అవసరమవుతుంది.

కేన్ షుగర్.. చెరకు నుంచి తయారుచేసిన చక్కెర ఇది. దీన్ని గ్రాన్యూల్ షుగర్ ఉపయోగించే ఏ వంటకంలోనైనా ఎంచక్కా వాడుకోవచ్చు.

మస్కావడో షుగర్... ఇది చాలా తియ్యగా ఉంటుంది. అలాగే తక్కువ ప్రాసెస్ చేసిన చక్కెరల్లో ఒకటి. దీన్ని పుడ్డింగ్, క్యాండీల తయారీలో వినియోగిస్తారు. దీని సహజ రుచి వల్ల ఆయా వంటకాల టేస్ట్ మరింత పెరుగుతుంది.

పెరల్ షుగర్... దీన్ని నిబ్ షుగర్ అని కూడా పిలుస్తారు. స్ఫటికాలు నొక్కుకుపోయి పెద్ద నిబ్స్‌లా కనిపిస్తాయి. పేస్ట్రీలు, స్వీట్ బన్స్ పై స్ప్రింకిల్ చేయడానికి వాడతారు.

గ్రాన్యులేటెడ్ షుగర్... ఇదీ చాలా సాధారణంగా వాడే చక్కెరే. ఎక్కువగా కేక్స్, కుకీస్, బేకింగ్ పదార్థాల తయారీలో దీన్ని వినియోగిస్తారు. కొలవడం చాలా సులభం.

లిక్విడ్ షుగర్... షుగర్ సిరప్ అని కూడా పిలుస్తారు. చక్కెర, నీళ్లను సమాన పరిమాణాల్లో కలిపి దీన్ని తయారుచేస్తారు. కాక్‌టెయిల్స్, టీ, కాఫీ తయారీలో ఉపయోగిస్తారు.

అల్లరి పిల్లల కోసం అల్పాహారం... శ్రీవారి లంచ్‌బాక్స్‌లోకి మధ్యాహ్న భోజనం... సాయంత్రాలు అతిథులకు స్నాక్స్‌గానూ సిద్ధం... ఇంట్లో నూడుల్స్ ఉంటే అన్నివేళలా ఆకలి పరార్! మమకారం వేసి కొంచెం కారంకారంగా చేసుకోవచ్చు... నోరూరించేలా ఘాటుగానూ ప్రయత్నించొచ్చు... చిన్నాపెద్దా అంతా మెచ్చేలా.. వెరైటీ రుచులు వచ్చేలా.. తయారు చేద్దామిలా!

న్యూడుల్స్...

నూడుల్స్ మంచూరియా...

కావాల్సినవి: నూడుల్స్- ఉల్లిపాయ ముక్కలు- కప్పు చొప్పున, క్యాప్సికమ్ ముక్కలు- అర కప్పు, క్యాబేజీ, క్యారెట్ ముక్కలు- పావు కప్పు చొప్పున, తరిగిన ఉల్లికాడలు- కొన్ని, ఆనియన్స్ ముక్కలు, కార్న్‌ఫ్లోర్- రెండు పెద్ద చెంచాలు, చిన్నగా తరిగిన అల్లం, వెల్లుల్లి రెబ్బలు- పెద్ద చెంచా చొప్పున, పచ్చిమిర్చి- రెండు (చిన్నగా కోసుకోవాలి), టొమాటో, సోయా, చిల్లీ సాస్‌లు, మిరియాల పొడి- పెద్ద చెంచా చొప్పున, ఉప్పు- తగినంత, నూనె- వేయించడానికి సరిపడా.

తయారీ: నూడుల్స్‌ను ఉడికించి పక్కన పెట్టుకోవాలి. గిన్నెలో నూడుల్స్‌తోపాటు సన్నగా తరిగిన క్యాబేజీ, క్యారెట్, స్ప్రింగ్ ఆనియన్స్, మిరియాల పొడి, ఉప్పు వేసి బాగా కలపాలి. కాస్తంత మొక్కజొన్న పిండిని కలిపి ఉండలుగా చేసుకోవాలి. వీటిని కాగుతున్న నూనెలో డీప్ ఫ్రై చేసుకోవాలి. మరో పాయ్యి వెలిగించి పాన్ పెట్టి నూనె వేయాలి. ఇందులో అల్లం, వెల్లుల్లి తరుగు, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, క్యాప్సికమ్ ముక్కలు, సోయాసాస్, చిల్లీసాస్, టొమాటో సాస్, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలపాలి. కార్న్‌ఫ్లోర్ వేసి, నీళ్లు పోసి కాసేపు ఉడికించాలి. దీంట్లో ఇందాక తయారుచేసి, వేయించిన నూడుల్స్ బాల్స్‌ను వేసి రెండు, మూడు నిమిషాలు మగ్గించాలి.

చిల్లీ గార్లిక్

కావాల్సినవి: నూడుల్స్- 300 గ్రా., నువ్వుల నూనె- రెండు పెద్ద చెంచాలు, వెల్లుల్లి తరుగు- చెంచా, ఉల్లిపాయ పెద్దది- ఒకటి (సన్న ముక్కలుగా కోసుకోవాలి), పచ్చిమిర్చి తరుగు- చెంచా, క్యారెట్- ఒకటి (సన్నగా తరగాలి), నిలువుగా, సన్నగా తరిగిన క్యాబేజీ - కప్పు, పసుపు, ఎరుపు, ఆకుపచ్చ క్యాప్సికమ్ ముక్కలు- అర కప్పు చొప్పున, స్ప్రింగ్ ఆనియన్స్- కొన్ని, వెనిగర్- రెండు చెంచాలు, సోయా సాస్- రెండు పెద్ద చెంచాలు, రెడ్, గ్రీన్ చిల్లీసాస్‌లు - పెద్ద చెంచా చొప్పున, మిరియాల పొడి- చెంచా, ఉప్పు- తగినంత, నూనె- సరిపడా.

తయారీ: పాయ్యి వెలిగించి బాండీ పెట్టి తగినన్ని నీళ్లు పోయాలి. ఇవి మరుగుతున్నప్పుడు ఉప్పు జత చేయాలి. ఆ తర్వాత నూడుల్స్ వేసి 90 శాతం ఉడికిన తర్వాత చిల్లుల గిన్నెలో వేసి నీళ్లన్నీ పోయేలా చూడాలి. వీటిపై కాస్తంత నూనె వేస్తే అతుక్కోకుండా ఉంటాయి. పాయ్యి మీద మరో పాన్ పెట్టి నువ్వుల నూనె వేయాలి. అది వేడయ్యాక వెల్లుల్లి తరుగు, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి తరుగు వేసి కాసేపు వేయించాలి. క్యారెట్, క్యాబేజీ, పసుపు, ఆకుపచ్చ, ఎరుపు క్యాప్సికమ్ ముక్కలు వేసి వేయించాలి. ఈ మిశ్రమంలో స్ప్రింగ్ ఆనియన్స్‌ను జత చేయాలి. ఇందులో వెనిగర్, సోయాసాస్, రెడ్, గ్రీన్ చిల్లీసాస్‌లు, పెప్పర్ వేసి బాగా కలపాలి. గ్రీన్ చిల్లీసాస్ అందుబాటులో లేకపోతే రెడ్ చిల్లీసాస్‌ను రెండు చెంచాల వరకు వేసుకోవాలి. సాస్‌ల్లో ఉండే ఉప్పే సరిపోతుంది కాబట్టి అదనంగా ఉప్పు అవసరం రాకపోవచ్చు. చివరగా నూడుల్స్ వేసి అవి విరిగిపోకుండా కలిపి చిన్న మంటపై పదినిమిషాలు మగ్గించాలి. రుచి చూసి ఉప్పు తక్కువైందనిపిస్తే కాస్తంత జత చేస్తే చాలు. ఉల్లికాడలతో గార్నిష్ చేసుకుంటే సరి.

పకోడీ..

కావాల్సినవి: నూడుల్స్- కప్పు, క్యాబేజీ, బీన్స్, క్యారెట్ ముక్కలు- అర కప్పు చొప్పున, ఉల్లిపాయ- ఒకటి, పచ్చిమిర్చి- మూడు (ముక్కలుగా చేసుకోవాలి), అల్లం వెల్లుల్లి ముక్కలు- చెంచా చొప్పున, సోయాసాస్, చిల్లీపేస్ట్- పెద్ద చెంచా చొప్పున, వెనిగర్- చెంచా, చక్కెర- అర చెంచా, బియ్యప్పిండి, శనగపిండి- కప్పు చొప్పున, ఉప్పు- తగినంత, నూనె- వేయించడానికి సరిపడా.

తయారీ: నూడుల్స్ ఉడికించి, ఆ తర్వాత నీటిని వడబోసి చల్లార్చి పెట్టుకోవాలి. మరో గిన్నెలో క్యాబేజీ, బీన్స్, క్యారెట్, ఉల్లిపాయ ముక్కలు, అల్లం వెల్లుల్లి తరుగు వేసుకోవాలి. దీంట్లో సోయాసాస్, చిల్లీపేస్ట్, వెనిగర్, చక్కెర వేసి బాగా కలపాలి. కొద్దిగా ఉప్పు, ఉడికించిన నూడుల్స్ వేసి బాగా కలపాలి. దీంట్లోనే బియ్యప్పిండి, శనగపిండి, కొద్దిగా వేడి నూనె వేసి బజ్జీ పిండిలా కలపాలి. దీన్ని పకోడీల్లా కాగే నూనెలో వేసి వేయించుకోవాలి. వీటిని టొమాటో కెచప్‌తో తింటే సరి.

చికెన్‌తో...

కావాల్సినవి: చికెన్- 500 గ్రా., సోయాసాస్- నాలుగు చెంచాలు, వెనిగర్, టొమాటో కెచప్, రెడ్, గ్రీన్‌చిల్లీ సాస్‌లు- రెండు చెంచాల చొప్పున, ఉప్పు- తగినంత, మిరియాల పొడి- చెంచా, చక్కెర- పావుచెంచా, అల్లం, వెల్లుల్లి తరుగు- అర చెంచా చొప్పున, క్యాప్సికమ్, క్యారెట్, క్యాబేజీ తరుగు- పావుకప్పు చొప్పున, ఉల్లిపాయ- ఒకటి, వెల్లుల్లిఅల్లం ముక్కలు- సగం చెంచా చొప్పున, నూనె- తగినంత.

తయారీ: గిన్నెలో చికెన్, రెండు చెంచాల సోయాసాస్, వెనిగర్, ఉప్పు, మిరియాల పొడి వేసి కలిపి గంట పక్కన పెట్టాలి. పాయ్యిపై పాన్ పెట్టి నూనె వేయాలి. ఇది వేడయ్యాక మారినేట్ చేసిన చికెన్ వేసి పెద్ద మంటపై వేయించాలి. పూర్తిగా ఉడికాక పక్కన పెట్టాలి. నూడుల్స్‌ను ఉడికించి పక్కన పెట్టుకోవాలి. మరో గిన్నెలో సోయా, రెడ్, గ్రీన్ చిల్లీసాస్‌లు, టొమాటో కెచప్, చక్కెర, అల్లంవెల్లుల్లి తరుగు వేసి కలపాలి. పాన్‌లో నూనె వేసి వేడయ్యాక క్యాప్సికమ్, క్యారెట్, క్యాబేజీ తరుగు, ఉప్పు, మిరియాల పొడి వేసి వేయించాలి. మరోసారి పాన్‌లో నూనె వేసి ఉల్లిపాయలు, వెల్లుల్లి, అల్లం తరుగు, పండుమిర్చి ముక్కలు వేయించాలి. ఇందులోనే చికెన్ ముక్కలు, వేయించిన వెజిటేబుల్స్ వేసి కలపాలి. చివరగా సాస్ వేసి మరోసారి కలపాలి. అంతే రుచికరమైన చికెన్ నూడుల్స్ రెడీ.

స్ప్రింగ్ రోల్...

కావాల్సినవి: నూడుల్స్- 200 గ్రా., నూనె- రెండు చెంచాలు, వెల్లుల్లి రెబ్బలు- రెండు, సన్నగా తరిగిన క్యారెట్- కప్పు, ఉల్లికాడల తరుగు- రెండు పెద్ద చెంచాలు, క్యాబేజీ తరుగు- కప్పు, చక్కెర- పావు చెంచా, ఉప్పు- తగినంత, స్ప్రింగ్ రోల్ షీట్స్- అయిదారు, మిరియాల పొడి- అర చెంచా, కార్న్‌ఫ్లోర్- చెంచా, సోయాసాస్- రెండు చెంచాలు, నూనె- వేయించడానికి సరిపడా.

తయారీ: నూడుల్స్‌ను ఉప్పు, నూనె వేసి ఉడికించి పక్కన పెట్టుకోవాలి. పాయ్యి మీద కడాయి పెట్టి నూనె వేసి అది వేడయ్యాక బరకగా చేసుకున్న వెల్లుల్లి రెబ్బలు, ఉల్లికాడల తరుగు వేసి వేయించాలి. ఆ తర్వాత నిలువుగా కోసుకున్న క్యాబేజీ, క్యారెట్ ముక్కలు వేసుకోవాలి. ఇవి కాస్త మెత్తబడే వరకు కలుపుతూనే ఉండాలి. దీంట్లో సోయాసాస్, చక్కెర, ఉప్పు, మిరియాల పొడి వేసి పెద్ద మంటపై బాగా కలపాలి. నూడుల్స్‌ను కడాయిలో వేయాలి. మొక్కజొన్న పిండిలో కాసిన్ని నీళ్లు పోసి ఉండలు లేకుండా పేస్ట్‌లా తయారుచేసుకుని పక్కన పెట్టుకోవాలి. మంటను పెద్దగానే పెట్టి ఈ మిశ్రమం దగ్గర పడేవరకు కలుపుతూనే ఉండాలి. ఆ తర్వాత చల్లార్చిన మిశ్రమాన్ని స్ప్రింగ్‌రోల్ షీట్‌కు ఓ చివర పెట్టాలి. దీన్ని ఎన్వలప్‌లా చేసి చివర్లను మైదాపిండి పేస్ట్‌తో మూసేయాలి. వీటిని వేడి నూనెలో డీప్ ఫ్రై చేసుకోవాలి. లేదంటే 200 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద పదినిమిషాలు అవెన్‌లో బేక్ చేసుకోవచ్చు. ఇలా తయారైన వేడి వెజ్ స్ప్రింగ్ రోల్స్ నూడుల్స్‌ను స్వీట్ చిల్లీ సాస్ లేదా టొమాటో సాస్‌తో తింటే బాగుంటాయి.

మినిట్‌లో మగ్ పిజా!

కావాల్సినవి: ఆల్ పర్పస్ ఫ్లోర్- అర కప్పు, బేకింగ్ పౌడర్- పావు చెంచా, బేకింగ్ సోడా- చిటికెడు, ఉప్పు- చిటికెడు, పాలు- నాలుగు పెద్ద చెంచాలు, ఆలివ్ నూనె, పిజా సాస్- పెద్ద చెంచా చొప్పున, చీజ్ తరుగు- రెండు పెద్ద చెంచాలు, చిల్లీ పెప్పర్- కొద్దిగా, బ్లాక్ ఆలివ్స్- కొన్ని, డ్రై ఒరిగానో- పావు చెంచా.

చిటికెలో..

తయారీ: ఆల్ పర్పస్ ఫ్లోర్, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, ఉప్పు.. ఈ పదార్థాలన్నింటినీ ఒకదాని తర్వాత మరొకటి కప్పులో వేసి కలపాలి. ఆ తర్వాత పాలు పోసి బాగా కలపాలి. పిజా సాస్‌ను కప్పులోని బ్యాటర్‌పై అంతటా పరుచుకునేలా రాయాలి. చీజ్, మిరియాల పొడి, ఆలివ్ నూనె, ఒరిగానో... అన్నింటిని వేసి నిమిషంపాటు 200 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద అవెన్‌లో పెట్టాలి. అంతే రుచికరమైన మగ్ పిజా రెడీ.

బిస్కెట్లు చక్కగా రావాలంటే!

బిస్కెట్లంటే మా పాపకు చాలా ఇష్టం. నేనూ ఇంట్లో అప్పుడప్పుడూ చేస్తూ ఉంటా. అయితే చేసిన ప్రతిసారీ చాలా గట్టిగా వస్తున్నాయి. అవి మృదువుగా రావాలంటే ఏం చేయాలి?

- అను, హైదరాబాద్

బిస్కెట్లు చక్కగా రావాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వీటికి రుచి, చక్కని తయారీకి బటర్ చాలా ముఖ్యం. కాబట్టి నాణ్యమైన వెన్నను మాత్రమే వాడాలి. పిండిని అదేపనిగా చాలాసార్లు రోల్ చేయొద్దు. ఎక్కువసార్లు రోల్ చేస్తే వెన్న కరిగిపోయి అవి పలుచగా వస్తాయి. బిస్కెట్లు చక్కగా పొంగి, మంచిగా రావాలంటే ఒక్కసారి సరిగ్గా రోల్ చేస్తే చాలు. కట్టర్‌తో వాటిని కట్ చేసేటప్పుడు ఒకేసారి పై నుంచి గట్టిగా ఒత్తి కట్ చేయాలి. టర్న్, ట్విస్ట్‌లాంటివి చేసి కట్ చేస్తే వాటి ఆకారం పోతుంది.

బిస్కెట్ తయారీలో గుర్తుంచుకోవాల్సిన మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే... పిండిని సరైన కొలతలో తీసుకోవాలి. ఎక్కువ, తక్కువ తీసుకుంటే రెసిపీ సరిగా రాదు. కాబట్టి కచ్చితమైన కొలతల్లో తీసుకోవాలి. చల్లని బటర్ తీసుకున్నప్పుడు దాన్ని తురుముకోవాలి. బేకింగ్ పౌడర్ తాజాగా ఉండాలి లేకపోతే బిస్కెట్లు పలుచగా, గట్టిగా వస్తాయి. పిండిని కాస్త మెత్తగానే తయారుచేసుకోవాలి. గట్టిగా చేయొద్దు. చల్లటి బటర్ వాడితే బిస్కెట్లు బాగా వస్తాయి.

ప్రశ్న-సమాధానం

బిస్కెట్స్ పైపొర గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చాక మాత్రమే అవెన్ నుంచి బయటకు తీయాలి. పిండి మరీ పొడి పొడిగా కానీ మరీ మెత్తగా కానీ తడపకూడదు. బిస్కెట్స్ గట్టిగా, లావుగా వచ్చాయంటే అందులో వెన్న తగ్గిందని అర్థం. బేకింగ్ పౌడర్ తక్కువైనా, మజ్జిగ తక్కువైనా బిస్కెట్స్ మృదువుగా అవకుండా గట్టిగా వస్తాయి. వీటిని ప్రీ హీటెడ్ అవెన్‌లో బేక్ చేయాలి. కోల్డ్ అవెన్‌లో చేస్తే ఫ్లాట్ బిస్కెట్స్ వస్తాయి. పాలు శాతం తగ్గితే పిండి పొడి పొడిగా మారి బాగా రావు. ఒకవేళ వచ్చినా వెంటనే విరిగిపోతాయి. కాబట్టి సరైన జాగ్రత్తలు తీసుకుంటూ ఈసారి తయారుచేసి చూడండి.

– **శ్రీదేవి,** హోటల్‌మేనేజ్‌మెంట్ నిపుణురాలు

మెదడుకు శక్తి... వాల్‌నట్స్

మెదడు ఆకారాన్ని పోలి ఉండే ఈ డ్రైఫ్రూట్.. నట్స్ అన్నింట్లో కల్లా బలమైన ఆహారం. అయితే వీటిలో కొవ్వు శాతం కాస్త ఎక్కువే. 100 గ్రాముల వాల్‌నట్స్ నుంచి దాదాపు 64 శాతం కొవ్వు, 687 కెలోరీల శక్తి లభ్యమవుతాయి. ప్రొటీన్లు- 15 గ్రా., పిండిపదార్థాలు- 11 గ్రా., ఉంటాయి.

పోషకాలమ్

- ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండెకు మేలు చేసే గుడ్ కొలెస్ట్రాల్‌ను పెంపొందిస్తాయి.
- వీటిలో ఒమేగా ఫ్యాటీ-3 ఆమ్లాలతోపాటు పాలీఫినాల్స్ కూడా మెండుగానే ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌ను నిరోధిస్తాయి.
- వీటిని తింటే మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. అల్జీమర్స్, డిమెన్షియా లాంటి అనారోగ్యాలు దరిచేరవు.
- పేగుల్లో మంచి బ్యాక్టీరియాను ఈ వాల్‌నట్స్ వృద్ధి చేస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి.
- వీటిలో విటమిన్లు, క్యాల్షియం, పొటాషియం, సోడియం, కాపర్, మాంగనీస్ లాంటి ఖనిజ లవణాలు ఎక్కువగా ఉంటాయి. ఫోలిక్ యాసిడ్ కూడా అధికమే. రక్తహీనతతో బాధపడేవారు వీటిని తీసుకుంటే చాలా మంచిది.
- యాంటీఆక్సిడెంట్లు, యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఎక్కువే. అధిక బరువు ఉన్నవారు వీటిని తింటే త్వరగా ఆకలి వేయదు. దాంతో బరువు నియంత్రణలో ఉంటుంది.
- వీటిని నానబెట్టుకుని తింటే చాలా మంచిది. దీంట్లో పీచు అధిక మొత్తంలో ఉంటుంది. చిన్నాపెద్దా అందరూ తినొచ్చు.

ఎనోకి మష్రూమ్ ఆమ్లెట్

ఒక ప్రత్యేక రకమైన మష్రూమ్ ఇది. రుచికి మాంసంలా ఉంటుంది. దీంతో తయారుచేసే ఆమ్లెట్ చాలా రుచిగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ ఇష్టపడి తింటారు.

పాఠక వంట

కావాల్సినవి: ఎనోకి పుట్టగొడుగులు- 200 గ్రా., గుడ్లు- మూడు, సోయాసాస్- అర చెంచా, ఉప్పు- తగినంత, ఉల్లిపాయ- ఒకటి (సన్నగా తరగాలి), నూనె- సరిపడా.

తయారీ: పుట్టగొడుగుల కొనలను కత్తిరించాలి. గుత్తులుగా ఉండే వాటిని ఓ గిన్నెలో వేసి నీళ్లు పోయాలి. ఆ తర్వాత వేరుచేసి కొద్దిగా ఉప్పు చల్లి అయిదు నిమిషాలు నానబెట్టాలి. మరో గిన్నెలో గుడ్లు పగలగొట్టి పోయాలి. ఇందులోనే ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు, సోయాసాస్ వేసి బాగా కలపాలి. తర్వాత పాయ్యి మీద నాన్‌స్టిక్ పాన్ పెట్టి కొద్దిగా నూనె వేసి మష్రూమ్స్‌ను పువ్వులాగా వృత్తాకారంలో వేయాలి. దానిపై మరికాస్త నూనె వేయాలి. మష్రూమ్స్ నుంచి నీళ్లు బయటకు వచ్చి, పుట్టగొడుగులు వేగినట్లు అనిపించినప్పుడు గుడ్డు మిశ్రమాన్ని వాటిపై పోసి కొద్దిగా నూనె వేసుకోవాలి. ఇది కాస్త వేగిన తర్వాత ఆమ్లెట్‌ను మరోవైపు తిప్పి వేయించాలి. అంతే వేడి వేడి ఎనోకి మష్రూమ్ ఆమ్లెట్ రెడీ. చిన్నారులకు చేసిపెడితే ఇష్టంగా తింటారు. ఇందులో పోషకాలూ ఎక్కువే.

–ప్రతిభ అంజన్
హైదరాబాద్

పాత్రలను శుభ్రం చేసే పండ్లు

వంటింటి నేస్తం

స్ట్రాబెర్రీ, మామిడి, సంత్రా పండ్ల ముక్కలను చూడగానే నోరూరుతుందా.. అయితే మీరు పండుపై కాలేసినట్లే. ఇవి తినే ఫ్రూట్స్ కాదు... పాత్రలను శుభ్రం చేసేందుకు పండ్లముక్కల ఆకారంలో తయారుచేసిన స్క్రబ్బర్స్. వీటితో పాత్రలు, సింక్, కిచెన్ ప్లాట్‌ఫామ్‌ను చిటికెలో శుభ్రం చేయొచ్చు. అందంగానూ కనిపిస్తాయి.

(c) eenadu

బంగారం.. మాకంటే మాకు

ఈనాడు బిజినెస్ వారాంతం

● తనఖా రుణాలపై బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల మధ్య తీవ్ర పోటీ
● మధ్యతరగతిపైనే ఆర్థిక సంస్థల గురి ● పోటాపోటీగా రుణరేట్ల నిర్ణయం

పసిడి రుణాలంటే ఎక్కువగా గుర్తొచ్చేది బ్యాంకింగేతర ఆర్థిక కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ)లే. ఇటీవల కాలంలో బ్యాంకులు సైతం ఈ రుణాల మంజూరుపై దృష్టి సారించాయి. ముఖ్యంగా కరోనా రెండో దశ పరిణామాలతో, అత్యవసర నగదు కోసం ఎక్కువమంది ఆభరణాలు తనఖా పెట్టి రుణాలు తీసుకుంటున్నారు. పూచీకత్తుగా బంగారం ఉంటుంది కనుక, సురక్షితమని భావిస్తూ, ఈ రుణాలపై ఆర్థిక సంస్థలు మరింతగా దృష్టి సారించాయి. ఎన్‌బీఎఫ్‌సీల కంటే తక్కువ వడ్డీపైనే ఈ రుణాలిచ్చేందుకు బ్యాంకులూ ప్రయత్నిస్తున్నాయి.

పిల్లల చదువు నుంచి పెద్దల అనారోగ్యం వరకు ఇలా.. ఏదైనా అత్యవసరం కోసం స్వల్పకాలానికి రుణం కావాలంటే సులభంగా అందేది, నమ్మదగినది బంగారం తనఖా రుణమే. ఇంట్లో ఉన్న ఆభరణాన్ని తీసుకెళ్లి, నగదు తెచ్చుకుని, మళ్లీ ఏదైనా మొత్తం చేతికి రాగానే ఆభరణాలు విడిపించుకుంటారు. కొన్నేళ్లుగా బంగారం తనఖా రుణాల వ్యాపారంలో ఎన్‌బీఎఫ్‌సీలదే అధిక వాటా. తక్కువ వడ్డీ వసూలు చేస్తున్నా.. బ్యాంకులు మాత్రం ఈ విషయంలో వెనకబడే ఉన్నాయి. బ్యాంకుల్లో కావాల్సినంత రుణం ఇవ్వరని, రెండుమూడు సార్లు తిప్పుకుంటారనే ఆరోపణలు వచ్చేవి. అయితే ఇప్పుడు బ్యాంకులూ తీరు మార్చుకున్నాయి. గతేడాది కరోనా లాక్‌డౌన్‌లు తొలగించాక పసిడి ధరలు పెరిగాయి. అపుడు తనఖా రుణ వ్యాపారమూ పుంజుకుంది. కరోనా రెండో దశ మొదలయ్యాక, ఎగవేతలను తగ్గించుకునేందుకు ఎన్‌బీఎఫ్‌సీలు వడ్డీ రేట్లలో కోత వేశాయి. కొన్ని సంస్థలు రుణాలను పునరుద్ధరించడానికి సిద్ధపడగా.. మరికొన్ని దీపావళి సీజనులో ప్రత్యేక రుణ రేట్లతో ఆకర్షించాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) పరపతి విధాన సమీక్ష నిర్ణయాల కారణంగా వడ్డీ రేట్లు తగ్గాయి. స్వల్పకాలానికే కావడంతో పాటు చిన్న మొత్తాలు, తక్కువ రుణ రేట్ల కారణంగా బ్యాంకులు పసిడి తనఖా రుణాలను పెద్దగా పరిశీలించవు. బంగారం నాణ్యత తనిఖీలో పొరపాట్లు జరిగితే, తమకు చుట్టుకుంటుందనే భయం బ్యాంకు అధికారులకు ఉంటుందని ఎన్‌బీఎఫ్‌సీ ప్రతినిధులు చెబుతుంటారు.

గ్రామాలు 'పసిడి'కొమ్మలు

ఇటీవలి కాలంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ రాణించింది. కరోనా రెండో దశ అవాంతరాల నుంచి అసంఘటిత రంగం కూడా పుంజుకుంది. దీంతో మళ్లీ పసిడి రుణాలకు ఆసక్తి పెరిగిందని విశ్లేషిస్తున్నారు. ఒకప్పుడు సగటున 18 శాతంగా ఉన్న వడ్డీ రేటును ఎన్‌బీఎఫ్‌సీలు ఇపుడు 14-15 శాతంగానే వసూలు చేస్తున్నాయి. బ్యాంకులు మాత్రం 6.5-13 శాతం రుణ రేటుతో ఖాతాదార్లను ఆకట్టుకోవాలని భావిస్తున్నాయి.

ఎన్‌బీఎఫ్‌సీలకు ఎవరు? బ్యాంకులకెవరు?

సాధారణంగా రూ.75,000 వరకు రుణాలు కావాల్సిన వారు ఎన్‌బీఎఫ్‌సీలకు వెళతుంటారని.. అదే రూ.లక్షకు మించి రుణాలు ఆశించే వినియోగదార్లు బ్యాంకులను ఎంచుకుంటారని ఒక ఎన్‌బీఎఫ్‌సీ సంస్థ మార్కెటింగ్ అధిపతి చెబుతున్నారు. సాధారణంగా పసిడి రుణాల నగటు గడువు నాలుగు నెలలు ఉంటుంది. ఇందువల్ల అధిక కార్యకలాపాల వ్యయాలవుతాయి. ఎందుకంటే పసిడి నిల్వ, బీమా వ్యయాలకు తోడు లోహం నాణ్యతను ధ్రువీకరించే అప్రైజర్ ఖర్చులు కూడా కలిసి ఉంటాయి. అదే గృహ రుణాల గడువు 15- 25 ఏళ్లుగా ఉంటుంది. ఒకసారి రుణం ఇస్తే, తరవాత వసూలు చేసుకోవడమే. సాధారణంగా అధిక విలువ రుణాలు ఇచ్చి కార్యకలాపాల వ్యయాలను తగ్గించుకోవాలని బ్యాంకులు భావిస్తున్నాయి. కరోనా అనంతరం మధ్యతరగతి వ్యక్తులు కూడా పసిడి రుణాలకు వస్తున్నారు. వీరంతా అధిక విలువ రుణాలనే కోరుతుంటారు. ప్రస్తుత ధోరణి కొనసాగితే పసిడి తనఖా రుణాలు 3-4 రెట్ల మేర పెరుగుతాయని ఒక బ్యాంకరు అంచనా వేస్తున్నారు.

వ్యవసాయమే ఆదుకుంది

● నెలవారీ విశ్లేషణలో ఆర్థికశాఖ
● అన్ని రంగాలూ పుంజుకుంటున్నట్లు వెల్లడి

ఈనాడు, దిల్లీ: 'వ్యవసాయం భారత దేశానికి పునాది. ఈ రంగం ఇచ్చిన ఊతం వల్లే 2021-22లో ఆర్థిక పునరుత్థానం వేగం పుంజుకొంది'.. దేశంలోని పరిస్థితులపై విడుదల చేసిన నెలవారీ విశ్లేషణ నివేదికలో ఆర్థిక శాఖ అభిప్రాయం ఇది. వాతావరణం అనుకూలించడంతో ఈ ఏడాది తొలి రెండు త్రైమాసికాల్లో వ్యవసాయం 4.5% వృద్ధిని నమోదు చేసింది. రబీలో నూనె గింజల సాగు క్రితం సారి కంటే 29.2% పెరిగింది. ఎరువుల విక్రయాలు అత్యధికంగా నమోదయ్యాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు ట్రాక్టర్ అమ్మకాలు గతేడాది కంటే 7% పెరిగాయి. 2021-22 ఖరీఫ్, రబీ పంటకు కనీస మద్దతు ధర వృద్ధి చెందింది. బీయ్యం సేకరణ వల్ల 49 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. తద్వారా గ్రామీణ ఆదాయం పెరిగింది.

అన్ని కొలమానాల్లోనూ పురోగతి: ప్రస్తుతం దేశ ఆర్థిక పురోగతి అన్ని కొలమానాల్లోనూ సానుకూలత కనిపిస్తోంది. మొత్తం 22 ప్రైఫ్రీక్వెన్సీ సూచీల్లో 19 సూచీలు 2021 అక్టోబరు, నవంబరు నెలల్లో మహమ్మారి ముందునాటి (2019లో ఇదే నెలల్లో) పరిస్థితులను దాటేశాయి. 'ఒమిక్రాన్ ప్రపంచ ఆర్థిక పురోగతికి ముప్పుగా పరిణమించవచ్చనే ఆందోళన ఉన్నప్పటికీ దాని తీవ్రత తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. వ్యాక్సినేషన్ పెరిగే కొద్దీ కొత్త రకం వైరస్ ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

రెండో త్రైమాసిక వృద్ధిరేటు 8.4%: 2021-22 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రియల్ జీడీపీ 8.4% వృద్ధి రేటు సాధించింది. 2019-20 ఇదే త్రైమాసికంతో పోలిస్తే రికవరీ 100%కి మించి జరిగింది. వరుసగా నాలుగు త్రైమాసికాలు (2021 3, 4 త్రైమాసికాలు, 2022లో 1, 2 త్రైమాసికాలు) వృద్ధి నమోదుచేసిన దేశాల్లో భారత్ ఒకటి. సేవల రంగం పుంజుకోవడం, తయారీ రంగంలో పూర్తి రికవరీ కనిపించడం, వ్యవసాయ రంగంలో సుస్థిర వృద్ధి నమోదువల్లే ఇది సాధ్యమైంది.

మహమ్మారి ముందునాటి పరిస్థితులతో పోలిస్తే..

- ఎగుమతులు 17%, పెట్టుబడులు 1.5% పెరిగాయి.
- తయారీ, నిర్మాణ రంగాలు కొవిడ్ ముందు స్థాయిని మించాయి.
- ట్రేడ్, హోటల్, కమ్యూనికేషన్ సేవల స్థూల అదనపు విలువ మెరుగుపడింది. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో 70%, 2వ త్రైమాసికం నాటికి 90% రికవరీ సాధించాయి.
- బొగ్గు, సిమెంట్, సహజవాయువుల వినియోగం పెరిగింది.
- దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు ఒక్క నవంబరులోనే రూ.30వేల కోట్లకుపైగా పెట్టుబడి పెట్టారు.
- ఈ ఏడాది తొలి 6నెలల్లోనే ఎఫ్‌డీఐలు 20 బి.డాలర్లను మించాయి.
- విదేశీ మారకద్రవ్య నిల్వలు 640.4 బిలియన్ డాలర్లకు చేరి సౌకర్యవంతమైన స్థితిలో ఉన్నాయి.
- చమురు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలు తగ్గించడం ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తగ్గించింది.
- ప్రత్యక్ష, పరోక్ష పన్నుల్లో మెరుగుదల నమోదుకావడం వల్ల ఆదాయాలు స్థిరంగా పెరుగుతున్నాయి.
- 'ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఏడునెలల్లో మౌలికపనులపై ప్రభుత్వ వ్యయం 28.3% పెరిగింది. ఇదే సమయంలో రెవిన్యూ వ్యయం వృద్ధిరేటూ తగ్గింది. ఇది ప్రభుత్వ వ్యయంలో నాణ్యత పెరిగిందనడానికి అద్దం పడుతోంది" అని ఆర్థిక శాఖ నివేదికలో పేర్కొంది.

మెగాసాఫ్ట్ ఎండీ, సీఈఓ రాజీనామా

ఈనాడు, హైదరాబాద్: సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ మెగాసాఫ్ట్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ జీవీ కుమార్ రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది. బోర్డులో స్వతంత్ర డైరెక్టర్‌గా ఉన్న ఉపేందర్ రెడ్డి మేకల కూడా తన డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు. కంపెనీకి సూతన సీఈఓగా సునీల్ కుమార్ కలిదిండిని నియమించారు. అంతేగాక కంపెనీ వ్యాపార కార్యకలాపాలకు అవాంతరాలు ఏర్పడరాదనే ఉద్దేశంతో జీవీ కుమార్‌ను కంపెనీకి అధ్యక్షుడిగా నియమిస్తూ మెగాసాఫ్ట్ డైరెక్టర్ల బోర్డు నిర్ణయం తీసుకుంది.

వేదాంతా రూ.13.50 మధ్యంతర డివిడెండ్

దిల్లీ: అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంతా రూ.1 ముఖవిలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరుపై రూ.13.50 రెండో మధ్యంతర డివిడెండును ప్రకటించింది. కంపెనీ ఇందుకోసం రూ.5,019 కోట్లు వెచ్చించనుంది. డివిడెండు పొందేందుకు రికార్డు తేదీగా డిసెంబరు 18ను వేదాంతా నిర్ణయించింది. మొత్తం వ్యాపారాన్ని పునర్‌వ్యవస్థీకరించే పనిలో కంపెనీ ఉంది. అల్యూమినియం, ఇనుము-ఉక్కు, చమురు- గ్యాస్ వ్యాపారాలను ప్రత్యేక సంస్థలు విభజించి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేయాలని భావిస్తోంది.

కలలు కనటం కాదు ఆచరణలోకి తీసుకురావాలి..

● సైయెంట్ వ్యవస్థాపకుడు బీవీఆర్ మోహన్‌రెడ్డి
● ఐఎస్‌బీ లీడర్‌షిప్ సమ్మిట్

ఈనాడు, హైదరాబాద్: కలలు కనటంతోనే సరికాదు.. వాటిని ఆచరణ లోకి తీసుకురావాలి. అప్పుడే పారిశ్రామికవేత్త కాగలరు- అని సైయెంట్ వ్యవస్థాపకుడు బీవీఆర్ మోహన్ రెడ్డి అన్నారు. 'ఐఎస్‌బీ లీడర్‌షిప్ సమ్మిట్'లో శనివారం ఆయన ప్రధానోపన్యాసం చేశారు. ముందుగా సమస్యను గుర్తించాలని, అక్కడే పారిశ్రామికవేత్తల ప్రయాణం మొదలవుతుందని పేర్కొన్నారు. ఒక వ్యాపారాలోచనను అమల్లోకి తీసుకువచ్చే ముందు, దానికి ఎంత మార్కెట్ ఉంది, అందులో ఏ మేరకు విస్తరించగలం.. అనే అంశాలను పరిశీలించాలని సూచించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ భవిష్యత్తును నిర్మించుకోవటానికి కొన్ని విజయసూత్రాలు పాటించాలని ఆయన వివరించారు.

ఎస్‌బీఐ ఎండీ సీఎస్ శెట్టి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగం భవిష్యత్తులో ఎన్నో మార్పులకు లోనుకానుందని వివరించారు. నియంత్రణ, డిజిటైజేషన్, డేటా.. తదితరాలు బ్యాంకులపై చూపే ప్రభావాన్ని విశ్లేషించారు. ఆతిథ్య రంగం తీరుతెన్నులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఈ రంగంలో ఉన్న అవకాశాలను ఓయో వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ వెల్లడించారు. పారిశ్రామికవేత్తగా తన ప్రయాణంలో చోటుచేసుకున్న కొన్ని అరుదైన అనుభవాలు, ఉదంతాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. దేశంలో వైద్య రంగం తీరుతెన్నులు, మార్పులపై ఆపోలో హాస్పిటల్స్ అధ్యక్షుడు డాక్టర్ హరి ప్రసాద్, కాంటినెంటల్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ రియాజ్ ఖాన్, కేర్ హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ మంజుల అనగాని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో 'ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు ఎంతో అవసరమని, ఇందులో పాల్గొనేందుకు ప్రైవేటు రంగ ఆస్పత్రులను ప్రోత్సహించాలని కోరారు. ఒక మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేసినంత మాత్రాన 'డాక్టర్ కన్సల్టేషన్'కు ప్రత్యామ్నాయాన్ని కనుగొన్నట్లు కాదని, రోగిని డాక్టర్ నేరుగా చూడటానికి వేరే ఏదీ ప్రత్యామ్నాయం కాదని వివరించారు. ప్రజల ఆరోగ్య సమాచారాన్ని పరిశీలిస్తే కానీ ఆరోగ్య పరంగా ఎదురుకానున్న సవాళ్లు ఏమిటనేది అర్థం కాదని వివరించారు. ఆన్‌లైన్లోనే వైద్యసేవలు విస్తరించిన పక్షంలో 'డిజిటల్ డివైడ్' సమస్య పెద్దది అవుతుందని, మళ్లీ అప్పుడు దీనికి పరిష్కారమార్గాలు కనుగొనాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. ఐఎస్‌బీ డీన్ మదన్ పిల్లుట్ల ఈ సదస్సును ప్రారంభించారు.

భగీరథ కెమికల్స్ రైట్స్ ఇష్యూ

ఈ నెల 14న తుది నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న భగీరథ కెమికల్స్ అండ్ ఇండస్ట్రీస్ తన విస్తరణ అవసరాలకు అనువైన నిధులు సేకరించేందుకు రైట్స్ ఇష్యూ చేపట్టే ఆలోచన చేస్తోంది. తత్ఫలితంగా ప్రస్తుత వాటాదార్ల నుంచి నిధులు సమీకరించే అవకాశం కంపెనీకి లభిస్తుంది. ఈ నెల 14న జరిగే బోర్డు డైరెక్టర్ల సమావేశంలో రైట్స్ ఇష్యూ అంశాన్ని పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు కంపెనీ వెల్లడించింది. కంపెనీ జారీ మూల ధనం ప్రస్తుతం రూ.8.30 కోట్లు (ఒక్కొక్కటీ రూ.10 ముఖ విలువున్న 83.09 లక్షల షేర్లు) కాగా, రైట్స్ ఇష్యూ నిష్పత్తి ప్రకారం, ఆ తర్వాత జారీ మూలధనం పెరిగే అవకాశం ఏర్పడుతుంది.

ప్రోత్సాహక పని వాతావరణాన్ని పెంపొందించడంపై బెటర్.కామ్ దృష్టి

సీఈఓ సెలవులోకి వెళ్లడానికి కారణమిదే!

న్యూయార్క్: 'ప్రోత్సాహక పని వాతావరణాన్ని' పెంపొందించాలని కంపెనీ భావించడం వల్లే బెటర్.కామ్ సీఈఓ విశాల్ గార్గ్ సెలవులోకి వెళ్లినట్లు ప్రసార మాధ్యమాల కథనాల ఆధారంగా తెలుస్తోంది. కంపెనీలోని 900 మందికి పైగా ఉద్యోగులను జూమ్ కాల్‌లోనే తొలగించి ఈ భారత సంతతి వ్యక్తి వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. గార్గ్ సెలవును తక్షణమే బోర్డు ఆమోదం తెలిపిందని డైరెక్టర్ల బోర్డు నుంచి వచ్చిన ఇ-మెయిల్‌లో వివరాలను ఉటంకిస్తూ సీఎన్ఎన్ వార్తాఛానల్ తెలిపింది. రోజువారీ కార్యకలాపాల బాధ్యతలను సీఎఫ్ఓ కెవిన్ ర్యాన్‌కు అప్పగించారని పేర్కొంది. 'నాయకత్వం, పని సంస్కృతిపై మదింపు నిర్వహించేందుకు ఓ థర్డ్‌పార్టీ సంస్థను బెటర్.కామ్ నియమించుకోనుంది. ఈ సంస్థ ఇచ్చే సిఫారసుల ఆధారంగా కంపెనీలో దీర్ఘకాలిక సుస్థిరమైన, ప్రోత్సాహక వాతావరణాన్ని అభివృద్ధి చేయాలని అనుకుంటోంద'ని వెల్లడించింది.

మొబైల్ ఇంటర్నెట్‌తో వృద్ధి సర్వవ్యాప్తం

● ఉద్యోగాల సృష్టికీ దోహదం ● నోబెల్ బహుమతి విజేత మైఖేల్ స్పెన్స్

దిల్లీ: మొబైల్ ఇంటర్నెట్‌తో వృద్ధి సర్వవ్యాప్తం అవుతుందని నోబెల్ బహుమతి గ్రహీత, ఆర్థిక వేత్త మైఖేల్ స్పెన్స్ అభిప్రాయపడ్డారు. ఉద్యోగావకాశాలనూ సృష్టిస్తుందని పేర్కొన్నారు. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ (ఎన్ఎస్ఈ), న్యూయార్క్ యూనివర్సిటీ నిర్వహించిన ఓ వెబినార్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత్‌లో మొబైల్ ఇంటర్నెట్ కారణంగా ఇటీవల కాలంలో డిజిటల్ లావాదేవీలు గణనీయంగా పెరిగాయని పేర్కొన్నారు. మొబైల్ ఇంటర్నెట్ 'ప్రజలకు పాక్షిక ప్రయోజనకారి' అని అభివర్ణిస్తూ.. ఐటీలో మరిన్ని ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రావడానికి ఇది తోడ్పడుతోందని పేర్కొన్నారు. మొబైల్ ధరలు, డేటా ఛార్జీలు తగ్గడం, డేటా వేగం పెరగడం మొబైల్ ఇంటర్నెట్ వ్యాప్తి గణనీయంగా పెరగడానికి దోహదం చేస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో ఆరోగ్య సంరక్షణ, విద్యా రంగాలు మెరుగవ్వడంపై ఇంటర్నెట్ అసాధారణ ప్రభావాన్ని చూపుతోందని పేర్కొన్నారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ఎన్నో అంశాల్లో ప్రస్తుతం భారత్ ముందు వరుసలో ఉందని, ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని తెలిపారు. ప్రైవేట్ రంగం నుంచి అధిక పెట్టుబడులు రావడానికి మొబైల్ ఇంటర్నెట్ తోడ్పడుతుందని, సామాజిక ఫలాలు అందేందుకు దోహదం చేస్తుందని చెప్పారు.

జీవిత బీమా తొలి ప్రీమియంలో 42 శాతం వృద్ధి

ఈనాడు, హైదరాబాద్: జీవిత బీమా పాలసీల తొలి ప్రీమియం వసూళ్లు నవంబరులో 42 శాతం మేరకు పెరిగాయి. మొత్తంగా అన్ని బీమా సంస్థలూ కలిపి గత నెలలో రూ.27,177.26 కోట్లు వసూలు చేశాయని భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) వెల్లడించింది. గత ఏడాది ఇదే సమయంలో 24 బీమా సంస్థలు కలిపి రూ.19,159.30 కోట్ల మేరకు తొలి బీమా ప్రీమియాన్ని ఆర్జించాయి. ప్రభుత్వ బీమా సంస్థ దిగ్గజం భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మొత్తం రూ.15,967.51 కోట్ల తొలి ప్రీమియాన్ని వసూలు చేసింది. గతంలో వసూలైన రూ.12,092.66 కోట్లతో పోలిస్తే ఇది 32 శాతం అధికం. మిగతా 23 సంస్థలూ కలిపి 58.63శాతం వృద్ధితో రూ.11,209.75 కోట్లను వసూలు చేశాయి. ఏప్రిల్ నుంచి నవంబరు కాలానికి చూస్తే.. తొలి ప్రీమియం వసూళ్లు 8.46శాతం పెరిగి, రూ.1,80,765 కోట్లుగా ఉన్నాయి. ఇందులో ఎల్ఐసీ వాటా రూ.1,14,580.89 కోట్లు. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే.. 0.93శాతం క్షీణత కనిపించింది. ప్రైవేటు బీమా సంస్థలు ఈ ఎనిమిది నెలల కాలంలో 30 శాతం వృద్ధితో రూ.66,184.52 కోట్లు వసూలు చేశాయి. ఎల్ఐసీ 63.39 శాతం, ఎస్‌బీఐ లైఫ్ 8.77, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ 7.86%, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 4.91%, మ్యాక్స్ లైఫ్ 2.36%, బజాజ్ అలియాంజ్ లైఫ్ 2.62% మార్కెట్ వాటా సాధించాయి.

పదవీ విరమణ తర్వాత ఎలా?

● 10లో 9 మంది ఆలోచన ఇదే
● మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ సర్వే



ఈనాడు, హైదరాబాద్: 'పదవీ విరమణ తర్వాత జీవితం ప్రశాంతంగా గడిపేందుకు సన్నద్ధంగా ఉన్నవారు చాలా తక్కువే. సంపాదన ఆగిపోయిన తర్వాత పదేళ్ల తర్వాత ఉన్న డబ్బంతా ఖర్చయిపోతుందని, ఆ తర్వాత ఎలా అనే దిగులు చాలామందిలో ఉంది. నలుగురిలో ఒకరు మాత్రం పదవీ విరమణ గురించి ఆలోచించడమే లేదు' ఇవన్నీ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వహించిన పదవీ విరమణ సూచీ నివేదికలో తేలిన విషయాలు. కార్వీ ఇన్‌సైట్స్‌తో కలిసి నిర్వహించిన ఈ 'ఇండియా రిటైర్మెంట్ ఇండెక్స్ స్టడీ'లో పలు ఆసక్తికర విషయాలు తేలాయని వెల్లడించింది.

ఈ నివేదిక ప్రకారం నగర భారతం ఈ సూచీలో 44 దగ్గర నిలిచింది. ఆరోగ్యం, ఆర్థికం, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకుని, దీనిని రూపొందించింది. 28 నగరాల్లోని 1,800 మందికి పైగా ఈ డిజిటల్ సర్వేలో పాల్గొన్నారు.

✦ ప్రతి ముగ్గురు దేశీయుల్లో ఒకరు పదవీ విరమణ చేసేందుకు ఇష్టపడటం లేదు. 56-60 ఏళ్ల మధ్య 19శాతం, 61-65 ఏళ్ల మధ్య 12 శాతం మంది రిటైర్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారు.
✦ 47 శాతం మంది ఆర్థిక స్వేచ్ఛ కోసం పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు.
✦ 70శాతం మందికి పదవీ విరమణ తర్వాత అవసరాల గురించి అవగాహన ఉంది. సాధ్యమైనంత తొందరగా పదవీ విరమణ ప్రణాళిక ప్రారంభించాలని 80 శాతం మంది భావిస్తున్నారు. 41 శాతం మంది ఇతర బాధ్యతలతో పాటు పదవీ విరమణ కోసమూ పెట్టుబడులు ప్రారంభించాలని భావిస్తున్నారు. నలుగురిలో ఒకరు మాత్రం 65 ఏళ్ల వయసు వచ్చాకే విశ్రాంత జీవనం కోసం ఆలోచిస్తున్నారు.
✦ 45 శాతం మంది రిటైరయ్యాక తమ పిల్లల మీద ఆధారపడతామని వెల్లడించారు. 36 శాతం మంది తమ దగ్గర కావాల్సినంత సంపద ఉందని పేర్కొన్నారు.
✦ పదవీ విరమణ కోసం పొదుపు అనేది ముఖ్యమైన ఆర్థిక అంశంగా 24 శాతం మంది చెబుతుండగా.. 56 శాతం మంది తమ దగ్గరున్న పొదుపు మొత్తం, రిటైరయ్యాక 10 ఏళ్లలో ఖర్చయిపోతుందని భావిస్తున్నారు.
✦ 67 శాతం మంది పట్టణవాసులు పదవీ విరమణ కోసం జీవిత బీమా మంచి పథకం అనుకుంటుండగా.. 40 శాతం మంది మాత్రమే వీటిని ఎంపిక చేసుకున్నారు.

మన వంట నూనెకు మరో 15-20 ఏళ్లు ఆగాల్సిందే!

మన దేశం వంట నూనెల్లో స్వయం సమృద్ధి సాధించాలంటే కనీసం మరో 15-20 ఏళ్లు పట్టొచ్చని భారత సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, పరిశ్రమ దిగ్గజం బి.వి.మెహతా అభిప్రాయపడ్డారు. ఇది సాధ్యం కావాలన్నా ప్రభుత్వ విధానాలు రైతులకు అనుకూలంగా ఉండాలని పేర్కొన్నారు. దేశంలో వంట నూనెల వినియోగం ఏటా 2-3% చొప్పున పెరుగుతున్నందున, దిగుమతులు ప్రస్తుత స్థాయికే పరిమితం చేయాలన్నా, భారత్ ఏడాదికి 20 లక్షల టన్నుల నూనె గింజల దిగుబడిని పెంచుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ పంటలు వేసే వారికి మంచి ప్రతిఫలం అందుతుందన్న భరోసాను ప్రభుత్వం కల్పిస్తేనే ఇది సాధ్యమవుతుందని వార్తా సంస్థ 'ఇన్‌మిస్ట్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ముఖ్యాంశాలివీ..

ఈనాడు ఇంటర్వ్యూ
మెహతా ఈడీ, భారత సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్

● 1992లో దిగుమతులు 3%.. ఇప్పుడు 70%
● నూనెగింజలను కనీస మద్దతు ధరతో ప్రభుత్వమే కొనాలి
● రూ.5,000 కోట్లతో నిధి ఏర్పాటు చేయాలి

? నూనె గింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాకారమవుతుందా

గత 15-20 ఏళ్లుగా ఈ అంశంపై మాట్లాడుకుంటూనే ఉన్నాం. ప్రభుత్వ విధానాలు రైతులకు అనుకూలంగా ఉంటే మరో 15-20 ఏళ్లలో ఇది సాకారం కావొచ్చు. లేకపోతే మనం దిగుమతులపై ఆధారపడక తప్పదు. 1992లో మన అవసరాల్లో 3 శాతం వంట నూనెల్ని దిగుమతి చేసుకునే వాళ్లం. ఇప్పుడు అది 65-70 శాతానికి పెరిగింది. నూనె గింజలకు సరైన ప్రతిఫలం అందనందునే, రైతులు ఇతర పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. ఏటా 2-3 శాతం మేర వంట నూనెలకు గిరాకీ పెరుగుతోంది. ప్రస్తుతం 2.2 కోట్ల టన్నుల వినియోగం జరుగుతోంది. దిగుమతులు బాగా పెరగడంతో బిల్లుభారం రూ.1.2 లక్షల కోట్లకు చేరింది. 2019-20లో ఇది రూ.80,000 కోట్లే. నూనెల దిగుమతుల్ని ప్రస్తుత స్థాయి అయిన 1.3-1.5 కోట్ల టన్నుల వద్దే ఉంచాలంటే, ఏటా 20 లక్షల టన్నుల నూనె గింజల్ని అదనంగా పండించాలి.

? ప్రధాన వంట నూనెల ధరలు సమీప కాలంలో ఎలా ఉంటాయనుకుంటున్నారు

అంతర్జాతీయ విపణిలో ధరలు అలాగే ఉన్నాయి. జనవరి-ఫిబ్రవరి వరకు ధరలు చల్లబడతాయని నేను అనుకోవట్లేదు. మార్చి తర్వాత ధరలు తగ్గొచ్చని చాలా మంది విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

? ప్రభుత్వం ఇటీవలే వంట నూనెల దిగుమతులపై సుంకం తగ్గించి, దాన్ని వినియోగదార్లకు బదిలీ చేయమని నూనె తయారీ కంపెనీలకు సూచించింది కదా

దిగుమతి సుంకం ప్రకటన వచ్చినపుడు ధర కిలోకు రూ.10-12 మేర తగ్గింది. తర్వాత మళ్లీ అంతర్జాతీయంగా ధరలు పెరిగాయి. దీంతో వినియోగదార్లకు లభించిన ప్రయోజనం ఆవిరైపోయింది. సుంకాన్ని తగ్గించే బదులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా దిగువ మధ్య తరగతి ప్రజలకు రాయితీపై వంట నూనెల్ని అందిస్తే బాగుంటుంది.

? నూనెలపై దిగుమతి సుంకం తగ్గించడంతో మన రైతులకు ఇబ్బంది ఉంటుందని అనుకుంటున్నారా

రైతులు వంట వేసేటపుడు ఏ ధర ఉందో చూసుకుంటారు. సుంకాల్లో మార్పు, ఇతర అంశాలు కేవలం పరిశ్రమకు మాత్రమే. రైతులు వీటిని పట్టించుకోరు. అయితే విధాన మార్పుల వల్ల వారు పండించిన పంటకు కనీస మద్దతు ధర రాకపోతేనే వారు ఆందోళన చెందుతారు. ప్రభుత్వం ఒక నిధి ఏర్పాటు చేసి, కనీస మద్దతు ధరతో పంటను కొనుగోలు చేసేందుకు వినియోగించాలి.

? నూనె గింజల రంగం బాగుపడాలంటే ప్రభుత్వం నుంచి మీరు ఏం కోరుకుంటున్నారు

నూనె గింజలపై జాతీయ మిషన్ కోసం మేం ఎదురుచూస్తున్నాం. తగినన్ని నిధులతో వీలైనంత త్వరగా ఇది ఏర్పాటు అవుతుందని భావిస్తున్నాం. ప్రభుత్వానికి దిగుమతి సుంకం రూపంలో రూ.40,000 కోట్ల ఆదాయం వస్తోంది. ఇందులో రూ.5,000 కోట్లను నూనె గింజల అభివృద్ధి పథకానికి వినియోగించాలని కోరుతున్నాం.

రూ.61,500 కోట్లకు భారత సాఫ్ట్‌వేర్ రంగ ఆదాయాలు

దిల్లీ: ఈ ఏడాది చివరికల్లా భారత సాఫ్ట్‌వేర్ విపణి 8.2 బిలియన్ డాలర్ల(దాదాపు రూ.61,500 కోట్లు)కు చేరుకోవచ్చని పరిశోధనా సంస్థ ఐడీసీ అంచనా వేస్తోంది. 2021 ప్రథమార్ధంలో సాఫ్ట్‌వేర్ మార్కెట్ 2020 ఇదే ఆరు నెలలతో పోలిస్తే 15.9 శాతం వృద్ధితో 4 బిలియన్ డాలర్ల(సుమారు రూ.30,000 కోట్లు)కు చేరిందని ఐడీసీ వరల్డ్‌వై

ఛాయ్! ఓ బ్రేక్!!

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి చూద్దాం.

ఆరాధన, ఆవేదన, ఆక్రందన, ఆలాపన, ఆస్వాదన, ప్రేలాపన, గీతాలాపన, నివేదన, వేదన, వదిన, నటన, సంఘటన, దుర్ఘటన, లలన, లాలన, పాలన, శశివదన, గజగమన, నది, సమూహా, ఆలనాపాలనా, అన్వేషణ

న	ప	గీ	ఆ	ట	సం	న	న	గీ	గా	న	ప
లా	న	న	క్రం	ఘ	ప	ట	ట	ఆ	స్వా	ద	న
ఆ	గీ	శ	ద	లా	ఘ	ఆ	ర్ఘ	ఆ	న	గీ	గా
అ	ఆ	శి	న	సం	న	స్వా	దు	అ	ల	ల	న
న్వే	ద	వ	గీ	ప	న	స్వా	స్వా	అ	గ	జ	ది
ష	వే	ద	తా	న	మూ	మ	మ	మ	గ	న	వ
ణ	ని	న	లా	ధ	నా	స్వా	వం	వం	పా	గ	నా
లా	గీ	తా	గీ	రా	ఆ	ద	న	త	ల	జ	ల
ఆ	న	ప్రే	తా	ఆ	స్వా	ద	ధ	డు	న	గ	పా
లా	ల	ఆ	లా	ద	వే	ఆ	న	న	మూ	మ	నా
ప	లా	ప	ప	ప	స్వా	ద	ట	న	నా	న	ల
ఆ	న	ఆ	న	ద	న	ఘ	న	ద	వే	ని	ఆ

అంకెలతో బొమ్మ!



జంతర్ మంతర్

నేస్తాలూ కింది పదాల్లోని అక్షరాలు సరిగా లేవు. వాటిని సరైన క్రమంలో రాస్తే అర్థవంతమైన పదాలు వస్తాయి.

1. sndtsuet
2. secetahr
3. sealedr
4. serfamr
5. socdotr

నా పేరు చెప్పుకోండి!

నేనో పది అక్షరాల ఆంగ్ల పదాన్ని. 7, 9, 10 అక్షరాలను కలిపితే 'కొడుకు' అని, 5, 6, 7, 8, 9, 10 అక్షరాలను కలిపితే 'దృష్టి' అని, 10, 9 అక్షరాలను కలిపితే 'కాదు' అని, 9, 10 అక్షరాలను కలిపితే 'మీద' అని, 1, 6, 10 అక్షరాలను కలిపితే 'డబ్బా' అనే అర్థం వస్తుంది. ఇంతకీ నా పేరేంటో చెప్పుకోండి?

బొమ్మల్లో గప్‌చుప్!

అక్షరాల ఆధారంగా చిత్రాల్లో ఉన్నవాటి పేర్లను గళ్లలో రాయగలరా!



గాజు పూలకుండీ..!

పల్లవ దేశాన్ని పూర్వం.. జయంతుడు పాలించేవాడు. అతని భార్య లీలావతి. యువరాణి పద్మావతిని ఎంతో అల్లారు ముద్దుగా పెంచారు. పద్మావతికి దేశదేశాల నుంచి వింత వస్తువులు సేకరించే అలవాటు ఉంది. ఏదైనా వస్తువు పాడైతే దాన్ని బయట పారేయించేది.

పద్మావతి ఒకసారి ఒక గాజు పూలకుండీని తెప్పించింది. అది ఎన్నో రత్నాలతో పొదగబడి, ఎంతో అందంగా ఉండేది. దాన్ని తన ప్రత్యేక మందిరంలో పెట్టుకుని ఎంతో అపురూపంగా చూసుకునేది. ఆ మందిరాన్ని సీత, వనజ, సుమిత్ర, రేణుక అనే నలుగురు చెలికత్తెలు అందంగా అలంకరించేవారు.

ఒక రోజు ఆ గాజు పూలకుండీ పగిలిపోయింది. నలుగురు చెలికత్తెలను పిలిపించి ఎవరు పగలగొట్టారో చెప్పమని నిలదీసింది యువరాణి. నలుగురు వరుసగా నిలబడ్డారు. 'నేను కాదు, నేను కాదు' అన్నారు సీత తప్ప మిగతా ముగ్గురు. సీత వేలికి కట్టు కట్టి ఉంది. సీతను నిలదీసింది పద్మావతి. 'యువరాణీ! పగిలిన గాజు ముక్కలు మీ కాలిలో ఎక్కడ గుచ్చుకుంటాయోనని వాటిని కుప్ప చేసి ఎత్తుతుండగా ఒక గాజు ముక్క గుచ్చుకుంది. అంతేకానీ ఎవరు పగలగొట్టారో మాత్రం నాకు తెలియదు' అంది సీత. 'ఆమె వేలికి గాజు ముక్క గుచ్చుకున్న ఆధారం దొరికింది కాబట్టి ఆమే గాజుకుండీని పగలగొట్టింది అనడానికి ఎటువంటి సందేహమూ లేదు' అని ముక్తకంఠంతో అన్నారు వనజ, సుమిత్ర, రేణుక.

అప్పుడే అక్కడకు వచ్చి అందరి మాటలు విన్న మంత్రి సుశర్మ 'యువరాణీ! విచారణ తర్వాత జరుగుతుంది. ముందుగా సీతను చెరశాలలో పెట్టిద్దాము' అన్నాడు. దానికి యువరాణి సరే అని 'ఈ గాజు ముక్కలను బయట పారేయండి' అని మిగతా ముగ్గురు చెలికత్తెలకు చెప్పి అక్కడి నుంచి వెళ్లి పోయింది.

ఆ ముగ్గురు చెలికత్తెలు ఒక సంచిలో ఆ ముక్కలను భద్రపరిచారు. కొలువు అయిపోయాక ఆ సంచిని తీసుకుని దారిలో ఒక పాడుపడ్డ ఇంటి వద్దకు చేరుకున్నారు. అక్కడ కూర్చుని గాజుముక్కల నుంచి ఒక్కో రత్నాన్ని వేరు చేశారు. 'మొత్తం పంద రత్నాలు ఉండాలి. జాగ్రత్తగా గాజు ముక్కలను పగలగొట్టి విడదీయండి' అని సుమిత్ర, రేణుకతో అంది వనజ.

'గాజు కుండీ పగిలేలా ప్రణాళిక భలే రచించావు' అన్నారు సుమిత్ర, రేణుక. 'అవును గాజుకుండీ వచ్చిన రోజు నుంచి దాని మీద ఉన్న రత్నాలను లెక్కబెట్టాను.. సీత నిజాయతీ కలది. ఆమె సహకరించదు. అందుకే ఈ ఒక్క కుండీతో మన ముగ్గురి కష్టాలు తీరతాయి. అని మీతో చెప్పాను. నేను చేసే పనికి మీరు సహకరిస్తామన్నారు. ఆ ధైర్యంతోనే పూలకుండీ పగలగొట్టి పక్కకు తప్పుకున్నాను. అదే సమయానికి సీత రావడంతో ఆ తప్పు ఆమె మీద సులువుగా పడింది. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు..' అంది వనజ.

'ఒక్కొక్కరికీ ముప్ఫైమూడు వస్తాయి. ఒకటి మాత్రం మిగులుతోంది' అంది సుమిత్ర. 'దాన్ని నేనే తీసుకుంటాను' అంది వనజ. 'అవును అది నువ్వు తీసుకోవడమే ఉత్తమం' అంది రేణుక. 'అమ్మల్లారా..! మీ ముగ్గురూ గొప్పవారు అవుతున్నారు. ఆ ఒక్కటి ఈ బిచ్చగాడికి ఇస్తే మీకు కాస్త పుణ్యం వస్తుంది' అని అన్నాడు అక్కడకు వచ్చిన యాచకుడు. 'ఆ.. అది కుదరని పని నువ్వు దాన్ని అమ్మేటప్పుడు, నీకు ఎక్కడిది అని అందరికీ అనుమానం వస్తుంది. అప్పుడు డొంకంతా కదులుతుంది.. నువ్వు ఇక్కడ నుంచి పోతావా. పోవా?' అని గట్టిగా అంది వనజ.

'పోతా.. పోతా.. మీ ముగ్గురిని కూడా పట్టుకుపోతా..' అని చప్పట్లు చరిచాడు బిచ్చగాడి వేషంలో ఉన్న మంత్రి. కాస్త దూరంలో ఉన్న భటులు వచ్చి వారిని బంధించి కోటకు తీసుకెళ్లి చెరసాలలో పెట్టారు. మరుసటి రోజు సభలో సీత, వనజ, సుమిత్ర, రేణుకలను ప్రవేశపెట్టారు.

'మహారాజా..! సీతను చెరసాలలో పెట్టగానే మిగతా ముగ్గురి మీద దృష్టి పెట్టి బిచ్చగాడి వేషంలో వారిని అనుసరించి పట్టుకున్నాను' అని మంత్రి విషయం చెప్పాడు. మహారాజు ఆ ముగ్గురికీ దేశబహిష్కరణ శిక్ష విధించాడు. సీతను చెరసాల నుంచి విడుదల చేసి, విలువైన బహుమతులు ఇచ్చాడు. అసలు దొంగలను చాలా చాకచక్యంగా పట్టుకున్న మంత్రిని ఘనంగా సన్మానించాడు.

– యు.విజయశేఖరరెడ్డి

తేడాలు కనుక్కోండి

కింది బొమ్మల్లో ఆరు తేడాలున్నాయి. కనుక్కోండి చూద్దాం.

నవ్వుల్.. నవ్వుల్..!

గట్టి ప్రయత్నమే!

నాన్న: ఏంటి చింటూ..! పుస్తకంలో అదేపనిగా ఏదో దిద్దుతున్నావు. ఏంటది చూపించు?

చింటు: ప్రోగ్రెస్ రిపోర్టు మీద మీ సంతకం కోసం.. ప్రతిసారీ మీ ముందు చేతులు కట్టుకొని నిల్చోవాల్సి వస్తోందిగా..

నాన్న: ఆ.. వస్తే...

చింటు: నాకు ఇకపై ఆ దుస్థితి రాకుండా.. ఉండాలని మీ సంతకాన్ని ప్రాక్టీస్ చేస్తున్నా.

నాన్న: ఆఁ!!

ఓహో.. అదా కారణం!

టీచర్: పింకీ..! నువ్వు హోం వర్క్ ఎందుకు చేయలేదు.

పింకి: కానీన చెట్టుకే రాళ్ల దెబ్బలు.. అని నిన్న మీరే చెప్పారుగా టీచర్.

టీచర్: అవును.. చెప్పాను. అయితే.. దానికి.. దీనికీ సంబంధం ఏంటి?

పింకి: చెట్టు కాయకుంటే రాళ్ల దెబ్బలుండవు. నేను హోం వర్క్ చేయకుంటే తప్పొప్పుల సమస్యే ఉండదుగా.. అందుకని..!

టీచర్: ఆఁ!!

రాయగలరా!

ఆధారాల సాయంతో గడులను నింపండి.

1. నీరు:	జ
2. నాగలి:	హ
3. శక్తి:	బ
4. రంధ్రం:	బి
5. సమయం:	కా
6. రాతపరికరం:	క
7. ఓ పువ్వు:	కమ
8. ఓ దేశం:	శ్రీ క

ఈ విజయానికి 102 మెట్లు!

సాధారణంగా పిల్లలు మెట్లు దిగేటప్పుడు ఎక్కడ పడిపోతారో అని జాగ్రత్తగా తీసుకెళ్తారు అమ్మానాన్న. కానీ ఈ బుడతడ్ని చూశారా! చక్రాసనంలో మెట్లు దిగుతూ ఔరా అనిపిస్తున్నాడు. ప్రశంసలు అందుకోవడంతో పాటు రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతున్నాడు. మరి తనెవరో తెలుసుకుందామా..! మీరు మాత్రం ఈ విన్యాసాలను అస్సలు అనుకరించకండి సరేనా.. నేస్తాలూ!

యోగాసనాల్లో చక్రాసనం చాలా కష్టం. అదీ కాక ఆ చక్రాసన స్థితిలో మెట్లు దిగడం అంటే చాలా నైపుణ్యం ఉండాలి. ఎంతో కఠోర శ్రమ, సాధన అవసరం. అలాంటిది ఏడేళ్ల వయసులో ఇందులో పట్టు సాధించాడు ఈ నేస్తం. తనుండే భవనంలోని అయిదవ అంతస్తు నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌కు అంటే 102 మెట్లు కేవలం 1నిమిషం 13 సెకన్లలో చక్రాసనంలో ఉండి దిగాడు. అన్నేసి మెట్లు అంత తక్కువ టైమ్‌లో దిగడం చూసి అందరూ అవాక్కయ్యారు. తన ప్రతిభకు గానూ 'వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం కూడా పొందాడు.

సరదాగా మొదలుపెట్టి!

నాగ్‌పూర్‌లోని బాజీప్రభు నగర్‌కు చెందిన రాఘవ్ సాహిల్ బాంద్రే, వయసు ఏడేళ్లు. చిన్నప్పట్నుంచీ రాఘవ్ చాలా చురుగ్గా ఉండేవాడు. తనకు తానుగా సరదాగా వెనక్కి పల్టీలు కొడుతూ విన్యాసాలు చేసేవాడు. తన ఆసక్తిని గమనించిన అమ్మానాన్న నాగ్‌పూర్‌లోని విదర్భ కరాటే అసోసియేషన్‌కు చెందిన కోచ్ విజయ్ ఫిచారే దగ్గర శిక్షణకు పంపారు. రోజుకు అందులో నాలుగు గంటలు సాధన చేసేవాడు. తన ఏకాగ్రత, పట్టుదల చూసి కోచ్ కూడా ఆశ్చర్యపోయేవారు. అలా అయిదేళ్ల వయసులోనే ఒక్క నిమిషంలో 125 రాతి పలకల్ని(టైల్స్) పగలకొట్టాడు. తర్వాత అక్కడ యోగాసనాల్లో భాగంగా చక్రాసనంలో కూడా పట్టు సాధించి రెండేళ్ల వ్యవధిలోనే మళ్లీ ఈ రికార్డు సాధించాడు. ఇంత చిన్న వయసులో విభిన్న రీతిలో ప్రతిభ కనపరచడం నిజంగా గ్రేట్ కదూ! మరింకేం నేస్తానికి అభినందనలు తెలిపేయండి.

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512

జవాబులు

బొమ్మల్లో గప్‌చుప్!: **నిలువు:** 1.నెమలి 2.పులిహోర 3.పెరుగు 4.బీరకాయ **అడ్డం:** 1.పెద్దపులి 2.గులాబీ పువ్వు 3.కారంపొడి 4.గాలిమర

జంతర్ మంతర్ : 1.students 2.teachers 3.leaders 4.farmers 5.doctors

రాయగలరా!: 1.జలం 2.హలం 3.బలం 4.బిలం 5.కాలం 6.కలం 7.కమలం 8.శ్రీలంక

నా పేరు చెప్పుకోండి!: television

తేడాలు కనుక్కోండి: 1.ఎలుగుబంటి చెవి 2.తోక 3.పెంగ్విన్ రెక్క 5.చెట్టు 6.టోపీ

నేను గీసిన బొమ్మ!

- ఎ.విష్ణు, ఏడో తరగతి, కాటారం, భూపాలపల్లి జిల్లా

- జి.మధుప్రియ, ఎనిమిదో తరగతి, ముధోల్‌రూర్

- కె.నేహ, ఏడో తరగతి, దుబ్బాక, సిద్ధిపేట జిల్లా



- టి.ప్రశాంత్, ఏడో తరగతి, సర్వాయపల్లి



- జక్కిరెడ్డి రీచా, తొమ్మిదో తరగతి, జక్కాపూర్

email: hai@eenadu.in

(c) eenadu

ఈనాడు ప్రతిభ

కణచక్రం

* ప్రతి జీవి అభివృద్ధి దశల్లో మొదట ఒకే ఒక కణం నుంచి ఏర్పడుతూ ఉంటుంది. తల్లి కణం విడిపోయి పిల్ల కణాలను ఏర్పర్చడమే దీనికి ప్రధానం కారణం.
* జీవులన్నింటిలో కణ విభజన చాలా ముఖ్యమైన చర్య. ఇందులో డీఎన్ఏ ప్రతికృతి, కణం పెరుగుదల మొదలైన ఘట్టాలు జరుగుతాయి. ఈ చర్యలన్నీ సక్రమ పద్ధతిలో జరిగినప్పుడు సరైన జీనోమ్‌లు కలిగిన సంతతి ఏర్పడుతుంది.
* ఒక వరుస క్రమంలో జరిగే ప్రక్రియల ద్వారా జన్యు పదార్థాలు రెండుగా ఏర్పడి, కణంలో ఉన్న వివిధ అనుఘటకాలు సంశ్లేషణ చెంది, చివరగా ఒక మాతృకణం రెండు పిల్లకణాలుగా విభజన చెందుతుంది. ఈ ప్రక్రియను 'కణచక్రం' అంటారు. ఈ చర్యలన్నీ జన్యు నియంత్రణ ద్వారా జరుగుతాయి.

దశలు

కణచక్రాన్ని రెండు ప్రధాన దశలుగా విభజిస్తారు. అవి:

1) సమవిభజన దశ (M దశ)
2) అంతర్దశ

● సమవిభజన దశను దృశ్యమాన కణవిభజన దశ అని కూడా అంటారు. ప్రతి రెండు M దశలకు మధ్య ఉన్న దశను అంతర్దశగా పేర్కొంటారు.

● మానవ కణచక్రం జరిగే 24 గంటల వ్యవధిలో అసలైన విభజన కేవలం గంటసేపు మాత్రమే ఉంటుంది. కణచక్రంలో అంతర్దశ వ్యవధి 95% కంటే ఎక్కువ.

● M దశ కేంద్రక విభజనతో ప్రారంభమై, పిల్ల క్రోమోజోమ్‌లుగా విడిపోయి, కణద్రవ్య విభజన లేదా సైటోకైనెసిస్‌తో పూర్తవుతుంది.

● అంతర్దశ బయటకు కనిపించదు. దీన్ని విరామ దశగా పరిగణిస్తారు. అయినప్పటికీ, ఈ దశలో కణ పెరుగుదల, డీఎన్ఏ ప్రతికృతి క్రమపద్ధతిలో జరిగి, కణవిభజనకు కణం తయారవుతుంది.

● అంతర్దశను మూడు ఉపదశలుగా వర్గీకరిస్తారు.
i) G_1 దశ (గాప్ 1 దశ)
ii) S దశ (సంశ్లేషణ దశ)
iii) G_2 దశ (గాప్ 2 దశ)

✤ సమవిభజనకు, డీఎన్ఏ ప్రతికృతి ఆరంభానికి మధ్య ఉన్న దశను G_1 దశ అంటారు.

✤ G_1 దశలో కణం నిరంతరం పెరుగుదలను కొనసాగిస్తూ, జీవక్రియా పరంగా అధిక క్రియాశీలతను కలిగి ఉంటుంది. కానీ డీఎన్ఏ ప్రతికృతి జరగదు.

✺ **సంశ్లేషణ దశలో** డీఎన్ఏ సంశ్లేషణ లేదా ప్రతికృతి జరుగుతుంది.

✺ ఈ సమయంలో కణంలోని డీఎన్ఏ పరిమాణం రెట్టింపు అవుతుంది. కానీ క్రోమోజోమ్‌ల సంఖ్య పెరగదు.

✺ కణచక్రంలోని G_1 దశలో ద్వయస్థితిక క్రోమోజోమ్‌లు ఉండి, S- దశలోనూ ద్వయస్థితిక క్రోమోజోమ్‌లు ఉంటే S- దశ తర్వాత కూడా అదే ద్వయస్థితిక (2n) క్రోమోజోమ్‌ల సంఖ్య ఉంటుంది.

❖ జంతు కణాల్లో S దశలో డీఎన్ఏ ప్రతికృతి కేంద్రకంలో మొదలవుతుంది. సెంట్రియోల్ కణద్రవ్యంలో ద్విగుణీకృతం అవుతుంది. G_2 **దశలో** సమవిభజన కోసం ప్రోటీన్లు సంశ్లేషణ చెందుతూ, కణం పెరుగుదల జరుగుతుంది.

జీవుల్లో కణవిభజన

❖ జంతువుల్లో సమవిభజన ద్వయ స్థితిక శారీరక కణాల్లో మాత్రమే జరుగుతుంది. కానీ మొక్కల్లో ఏకస్థితిక, ద్వయస్థితిక కణాలు రెండింటిలో సమవిభజన జరుగుతుంది.

❖ మొక్కలు లేదా జంతువుల్లో కణవిభజన రెండు విధాలుగా జరుగుతుంది.
i) సమవిభజన ii) క్షయకరణ విభజన

సమవిభజన

✧ దీన్ని శాఖీయ కణాల్లో గమనించవచ్చు. ఇది పెరుగుదల, అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

✧ ఉల్లి (ఆలియం సీపా) మొక్క వేరుభాగంలో ఎసిటో కార్మైన్ అభిరంజనాన్ని ఉపయోగించి చేసే స్క్వాష్ ప్రయోగంలో సమవిభజన దశలను ప్రయోగాత్మకంగా గుర్తించవచ్చు.

✧ కణవిభజన ప్రగతిశీల పద్ధతిలో నిరంతరం కొనసాగుతూ ఉంటుంది. దీని వల్ల ప్రతి దశకు కచ్చితమైన పరిధిని నిర్ణయించలేం. అవగాహన కోసం మాత్రమే సమవిభజనను నాలుగు దశలుగా విభజించారు. అవి:
i) ప్రథమ దశ లేదా ప్రోఫేజ్
ii) మధ్యస్థ దశ లేదా మెటాఫేజ్
iii) చలన దశ లేదా ఎనాఫేజ్
iv) అంతిమ దశ లేదా టీలోఫేజ్

ప్రథమ దశ:

◆ సమవిభజనలో మొదటి దశను ప్రథమ దశ అంటారు. ఇందులో క్రోమోజోమ్ నిర్మాణం క్రమేపీ సంగ్రహణం చెంది దళసరిగా మారుతుంది.

◆ క్రోమోజోమ్‌లలో రెండు క్రోమాటిడ్లు సెంట్రోమియర్ వద్ద ఒకదానికొకటి అతుక్కుని ఉంటాయి.

◆ ఈ దశలోనే కణద్రవ్యంలో ఉన్న ప్రోటీన్ పదార్థం, సూక్ష్మనాళికలు కండె పరికరం ఏర్పడటానికి సహాయపడతాయి.

రచయిత
కొర్లాం సాయివెంకటేష్
అసిస్టెంట్ ప్రొఫెసర్

◆ ప్రథమ దశ చివరను సూక్ష్మదర్శినితో పరిశీలిస్తే కణంలో గాల్జి సంక్లిష్టం, అంతర్జీవ ద్రవ్యజాలం, కేంద్రకాంశం, కేంద్రక త్వచం కనిపించవు.

మధ్యస్థ దశ:

❄ ఈ దశలో క్రోమోజోమ్‌లో రెండు సోదర క్రోమాటిడ్లు సెంట్రోమియర్‌కు అతుక్కుని ఉంటాయి.

❄ సెంట్రోమియర్ ఉపరితల భాగంలో సూక్ష్మ చక్రం లాంటి నిర్మాణాలు ఉంటాయి. వీటిని కైనెటోకోర్‌లు అంటారు.

❄ కైనెటోకోర్‌లతో కండెపోగులు లగ్నీకృతం చెంది, క్రోమోజోమ్‌లను కణమధ్య భాగానికి చేరుస్తాయి.

❄ మధ్యస్థదశలో క్రోమోజోమ్‌ల అమరిక తలాన్ని మధ్యస్థ ఫలకంగా వ్యవహరిస్తారు.

చలనదశ:

★ చలనదశలో సెంట్రోమియర్లు చీలి, క్రోమాటిడ్లు విడిపోతాయి.

★ క్రోమాటిడ్లు ఎదురెదురు ధ్రువాలవైపు చలనాన్ని ప్రదర్శిస్తాయి.

అంతిమదశ:

★ సమవిభజన అంతిమదశలో క్రోమోజోమ్‌ల సమూహం నిజరూపాన్ని కోల్పోతాయి. అవి ధ్రువాల వద్దకు చేరి, క్రోమాటిన్‌గా మారే క్రమంలో చుట్టూ కేంద్రక త్వచాన్ని పొందుతాయి. కేంద్రకాంశం, గాల్జిసంక్లిష్టం, అంతర్జీవద్రవ్యజాలం పునర్నిర్మితమవుతాయి.

★ సమవిభజనలో ద్విగుణీకృతమైన క్రోమోజోమ్‌లు పృథక్కరణ చెంది, రెండు పిల్ల కేంద్రకాలు ఏర్పడతాయి. తర్వాత కణద్రవ్య విభజన ద్వారా రెండు పిల్లకణాలు ఏర్పడి కణవిభజన ప్రక్రియ పూర్తవుతుంది.

కణద్రవ్య విభజనను ఏమంటారు?

పోలీస్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం — బయాలజీ

మాదిరి ప్రశ్నలు

1. క్షయకరణ విభజనలో సినాప్సిస్‌లో పాల్గొన్న లేదా సూత్రయుగ్మనమైన ఒక జత సమజాతీయ క్రోమోజోమ్‌లను ఏమంటారు?
1) బైవలెంట్‌లు 2) క్రొమాటిడ్‌లు
3) కయాస్మాలు 4) సహక్రోమోజోమ్‌లు

2. మానవుల మియోసైట్‌లలో ఉండే క్రోమోజోమ్‌ల సంఖ్య.....
1) 46 2) 23 3) 12 4) 24

3. కణద్రవ్య విభజనను ఏమంటారు?
1) కేరియోకైనెసిస్ 2) క్రొమటోకైనెసిస్
3) సైటోకైనెసిస్ 4) డిప్లోటీన్

4. మొక్క పరాగకోశంలో 800 పరాగ రేణువులు ఏర్పడటానికి ఎన్ని సూక్ష్మసిద్ధ బీజమాతృ కణాలు అవసరం?
1) 100 2) 200 3) 300 4) 400

5. సినాప్టోనిమల్ సంక్లిష్టాన్ని ఏ దశలో గమనించవచ్చు?
1) ప్రథమదశ - II 2) చలనదశ - II
3) చలనదశ - I 4) ప్రథమదశ - I

6. 400 కణాలు ఒకేసారి సమవిభజనలో పాల్గొంటే పచ్చే మొత్తం పిల్ల కణాల సంఖ్య...
1) 100 2) 200 3) 300 4) 400

సమాధానాలు

1-1 2-1 3-3 4-2 5-4 6-4

రేపటి ప్రతిభ పేజీల్లో...

★ కరెంట్ అఫైర్స్ - మాదిరి ప్రశ్నలు

★ బ్యాంక్ ఎగ్జామ్స్ - ఫైనాన్షియల్ అవేర్‌నెస్

క్షయకరణ విభజన

క్షయకరణ విభజన లేదా మియాసిస్ అనేది లైంగిక కణాలు అంటే సంయోగబీజ మాతృ కణాల్లో జరుగుతుంది. సాధారణంగా ద్వయస్థితికంగా ఉండే కణాలు జన్యుపరంగా ఏకస్థితికంగా మారతాయి.

✦ లైంగికోత్పత్తిలో రెండు ఏకస్థితిక సంయోగ బీజాల కలయికతో సంతానోత్పత్తి జరుగుతుంది. ఈ సంయోగ బీజాలు ప్రత్యేకమైన ద్వయస్థితిక కణాల నుంచి ఏర్పడతాయి.

✦ ఈ ప్రత్యేక కణాల నుంచి, విభజన ద్వారా క్రోమోజోమ్‌ల సంఖ్య సగం అయ్యి, ఏకస్థితిక పిల్లకణాలు ఏర్పడతాయి. ఈ విభజనను క్షయకరణ విభజన అంటారు. దీన్నే మియాసిస్ అని కూడా అంటారు.

✦ ఇందులో క్షయకరణ విభజన-I, క్షయకరణ విభజన-II ఒకదాని తర్వాత మరొకటి జరుగుతాయి. కానీ డీఎన్ఏ ప్రతికృతి ఒక్కసారి మాత్రమే జరుగుతుంది.

✦ S-దశలో జనక క్రోమోజోమ్‌లు ప్రతికృతిని జరిపి రెండు సమానమైన క్రొమాటిడ్లను రూపొందిస్తాయి. దీంతో క్షయకరణ విభజన-I మొదలవుతుంది. క్షయకరణ విభజనలో సమజాతీయ క్రోమోజోమ్‌లు జంటగా ఏర్పడి వాటి మధ్య పునఃసంయోజనం జరుగుతుంది. క్షయకరణ విభజన-II తర్వాత నాలుగు ఏకస్థితిక పిల్లకణాలు ఏర్పడతాయి.

✦ క్షయకరణ విభజన-Iలో ప్రథమదశ-I, మధ్యస్థదశ-I, చలనదశ-I, అంత్యదశ-I మొదలైనవి ఉంటాయి. ఇదే విధంగా క్షయకరణ విభజన-IIలో కూడా ఉంటాయి. క్షయకరణ విభజన-II సమవిభజనను పోలి ఉంటుంది.

✦ క్రోమోజోమ్‌ల ప్రవర్తన ఆధారంగా ప్రథమదశ Iని 5 ఉపదశలుగా విభజించారు. అవి లెప్టోటీన్, జైగోటీన్, పాకీటీన్, డిప్లోటీన్, డయాకైనెసిస్.

లెప్టోటీన్: ఇందులో క్రోమోజోమ్‌లు కుదింపు ప్రక్రియకు లోనై దగ్గరగా కుచించినట్లవుతాయి.

జైగోటీన్: క్రోమోజోమ్‌లు జతకూడతాయి. దీన్నే సూత్రయుగ్మనం లేదా సినాప్సిస్ అంటారు.

పాకీటీన్: ఈ దశలో సోదరేతర క్రోమోజోమ్‌ల మధ్య వినిమయం జరుగుతుంది.

డిప్లోటీన్: ఈ దశ మొదట్లో సమజాతీయ క్రోమోజోమ్‌లు జన్యుమార్పిడి ప్రదేశం వద్ద మినహా మిగిలిన భాగమంతా వికర్షణకులోనై విడిపోతాయి. ఈ స్థితిలోనే 'X' ఆకారపు కయాస్మాలు ఏర్పడతాయి.

డయాకైనెసిస్: ఈ దశలో కయాస్మాలు అంతిమ స్థిరీకరణం చెందుతాయి. ఈ దశ చివర్లో కేంద్రకాంశం అంతర్ధానం అవుతుంది.

■ మధ్యస్థ దశ-Iలో బైవలెంట్లు మధ్యస్థ ఫలకంలో అమరుతాయి. దీని తర్వాత చలన దశ-Iలో సమజాతీయ క్రోమోజోమ్‌లు క్రొమాటిడ్లతో ఎదురెదురు ధ్రువాలవైపు చలిస్తాయి. ఒక్కొక్క ధ్రువంవైపు జనకకణంలో సగం క్రోమోజోమ్‌లు చేరతాయి. అంత్యదశ-Iలో కేంద్రకత్వచం, కేంద్రకాంశం తిరిగి ఏర్పడతాయి. క్షయకరణ విభజన-II చివరి భాగం అంత్యదశ-II లో సోదర క్రొమాటిడ్లు విడిపోయి నాలుగు పిల్లకణాలను ఏర్పాటు చేస్తాయి.

■ క్షయకరణ విభజన లైంగిక ప్రత్యుత్పత్తి జరిపే జీవుల్లో జాతి నిర్దిష్ట క్రోమోజోమ్‌ల సంఖ్య మారకుండా చేస్తుంది. జనాభాలో ఒక తరం నుంచి మరో తరానికి జన్యు వైవిధ్యం ఏర్పడటానికి మియాసిసే కారణం.

Who got third rank in Urdu?

Distribution

Directions (1-3): Study the given information carefully and answer the given questions:

Five persons A, B, C, D and E like different colours among red, white, green, yellow and orange but not necessarily in the same order. Each one likes only one colour. Either B or E likes white. Neither A nor C likes yellow and orange. D likes neither green nor yellow. Neither C nor E likes red and yellow.

1. Who likes green colour?
1) C 2) A 3) B 4) E 5) C or E

2. E likes which colour?
1) Red 2) Orange 3) White
4) Green 5) Yellow

3. Four of the following five are alike in a certain way hence form a group. Find the one which does not belong to that group.
1) A – Red 2) D – Orange 3) E – White
4) C – Green 5) B – White

Explanation:
A- Red B- Yellow C- Green
D- Orange E-White

Ans: 1-1; 2-3; 3-5

Writer
G. Sashi Kumar, Senior Faculty, Sreedhar's CCE

Directions (4 – 6): Study the given information carefully and answer the given questions:

Six persons P, Q, R, S, T and U like different fruits among apple, banana, guava, mango, kiwi and plum but not necessarily in the same order. Each person likes exactly one fruit. Neither Q nor U likes plum and guava. Either P or S likes Banana. T likes neither mango nor apple. R likes kiwi or guava. Neither P nor T likes plum. U does not like mango and T does not like kiwi.

4. Who likes Apple?
1) P 2) S 3) U 4) Q 5) U or Q

5. Which fruit does S like?
1) Apple 2) Mango 3) Plum
4) Guava 5) Banana

6. Which of the following person fruit combination is true?
1) T - Kiwi 2) R - Guava
3) S – Banana 4) Q - Mango
5) None of these

Explanation:
P- Banana Q- Mango R-Kiwi
S- Plum T- Guava U- Apple

Ans: **4-3; 5-3; 6-4**

Directions (Q.7 -11): Study the following information carefully and answer the questions given below. In a class five persons P, Q, R, S and T are the top five rankers in a class in three subjects Urdu, Tamil, Oriya not necessarily in the same order. No two students got the same rank in a subject and no student got the same rank in a subject and no student got the same rank in any two subjects. Further it given that in Tamil P got better rank than R. Neither Q nor T got the first rank in any subject. T got better rank in Urdu than S in Tamil. The student who got second rank in Urdu got fourth rank in Oriya and third rank in Tamil, in each subject Q always got worse rank than S. R got better rank than S in Oriya.

7. Who got third rank in Urdu?
1) P 2) Q 3) R 4) S 5) T

8. What is P's rank in Oriya?
1) First 2) Second 3) Third
4) Fourth 5) Fifth

9. How many students got better rank than Q in Oriya?
1) Three 2) None 3) Two
4) Four 5) One

10. Who among the following got alternative ranks?
1) Q 2) P 3) R 4) S 5) T

11. Which among the following is definitely false?
1) P always got better rank than R
2) S always got better rank than Q
3) T got consecutive ranks
4) P got alternative ranks
5) Q got consecutive ranks

Explanation:

	Urdu	Tamil	Oriya
1	S	P	R
2	T	R	S
3	P	T	Q
4	Q	S	T
5	R	Q	P

Ans: **7-1; 8-5; 9-3; 10-2; 11-1**

Directions (Q.12-16): Study the following information carefully and answer the given questions:

Seven persons A, B, C, D, E, F and G buys seven different items viz. Tie, Coat, Ring, Nail paint, Shirt, Diary and Goggles on different

days. One person buys one item in a day. Four persons buy items between A and the one who buys Tie. The one who buys Coat buys immediately after the one who buys Tie. Two persons buys items between D and the one who buys Tie. F buys immediately after D. B buys his item immediately after the one who buys Diary. Two persons buys items between the one who buys Coat and the one who buys Shirt. E buys Ring. Goggles were bought immediately after A. Two persons buys item between the one who buys Ring and the one who buys Diary. G buys his item before C.

12. Who among the following buys Nail paint?
1) G 2) C 3) D
4) F 5) None of These

13. Which item was bought immediately after Shirt?
1) Diary 2) Goggles 3) Tie
4) Coat 5) None of These

14. How many persons buy items between E and B?
1) One 2) Two 3) Three
4) Four 5) None of These

Bank Exams Special • Reasoning

15. Which of the following combination is true?
1) C – Tie 2) D – Dairy 3) F – Goggles
4) A – Dairy 5) None is true

16. Who among the following buys item immediately before Ring?
1) G 2) C 3) D
4) F 5) None of These

Explanation:
G – Tie C – Coat E – Ring
D – Nail Paint F – Shirt A – Dairy
B – Goggles

Ans: **12-3; 13-1; 14-3; 15-4; 16-2**

Directions (17 - 21): Study the following information carefully and answer the given questions:

Eight friends M, N, O, P, Q, R, S and T like different fruits- Banana, Cherry, Apricot, Peach, Plumcot, Star fruit, Strawberry and Pineapple. Each friend also like different colors namely Red, Pink, Blue, Purple, Black, White, Orange and Silver (not necessarily in the same order). R likes Red color and neither likes Apricot nor Peach. The one who likes Banana also likes Pink. The one who likes Pineapple also likes Silver color. M likes Cherry but neither likes Purple nor like Black. N likes White and does not like Peach. P likes Plumcot but doesn't likes Purple color. The one who likes Peach does not likes Black color. T neither likes Pink and nor likes Peach. Q does not like Peach.

The one who likes Orange color also likes Strawberry fruit. S neither likes Pink color nor Pineapple fruit. O and Q doesn't like Orange color. Q doesn't like Pineapple. S doesn't like Purple color.

17. Which of the following color does P like?
1) Black 2) Blue 3) Silver
4) Purple 5) None of these

18. Which of the following combinations of fruit and color is correct with respect to O?
1) Pineapple and Pink
2) Plumcot and Silver
3) Peach and Purple
4) Pineapple and Silver 5) Peach and Pink

19. Four of the following five are alike in a certain way and so form a group. Which of the following does not belong to that group?
1) M – Peach 2) P – Star fruit
3) O – Banana 4) P – Plumcot
5) Q - Pineapple

20. Four of the following five are alike in a certain way and so form a group. Which of the following does not belong to that group?
1) Blue – Cherry 2) Pink – Plumcot
3) Silver –Star fruit 4) Red – Apricot
5) Blue - Pineapple

21. Which fruit does R like?
1) Apricot 2) Star fruit
3) Banana 4) Plumcot
5) None of these

Explanation:

Person	Color	Fruit
M	Blue	Cherry
N	White	Apricot
O	Purple	Peach
P	Black	Plumcot
Q	Pink	Banana
R	Red	Star fruit
S	Orange	Straw Berry
T	Silver	Pine Apple

Ans: **17-1; 18-3; 19-4; 20-1; 21-2**

Directions (Q.22-26): Study the following information carefully and answer the given questions:

Kalpana, Jeevan, Ismail, Harini, Girish, Eswari, Divya and Chandini are eight persons. All eight persons order goods in different online sites namely – Amazon, Flipkart, Snapdeal, Paytm, ebay, Jabong, Myntra and Croma; and purchased goods are Laptop, Jewellery, Books, TV, Juicer, Refrigerator, Ipod and Mobile not necessarily in same order. ★ Kalpana, who purchases Ipod ordered in neither Croma nor ebay ★ The one who orders in Snapdeal doesn't purchases either Books or Juicer. ★ Girish and Eswari purchase Jewellery and Refrigerator. ★ Jeevan orders in Paytm and does not purchase either Laptop or Books. ★ The one who orders in ebay purchases Refrigerator. ★ Ismail does not order in Croma ★ Chandini does not purchase Juicer. ★ The one who orders in Amazon purchases TV ★ Harini purchases Mobile. Divya orders in Jabong and does not purchase laptop. ★ The one who purchases Mobile orders in Flipkart and who purchases in Myntra orders Jewellery.

22. Who among the following purchase Laptop?
1) Girish 2) Jeevan
3) The one who orders in Croma
4) Eswari 5) The one who orders in Paytm

23. Who among the following orders in Jabong?
1) Kalpana 2) Divya
3) Who purchases books
4) Who purchases Jewellery
5) Both (2) and (3)

24. If Girish orders in ebay then Eswari purchases which of the following goods?
1) Jewellery 2) Refrigerator
3) Ipod 4) Laptop
5) Cannot be determined

25. Which among the following combination is definitely true?
1) Girish – Refrigerator – ebay
2) Ismail – TV – Paytm
3) Eswari – Jewellery – Myntra
4) Harini – Mobile – Flipkart
5) Chandini – Juicer – Snapdeal

26. Which among the following combination is definitely false?
1) Jeevan – Paytm – Juicer
2) Jabong – Laptop – Divya
3) Harini – Mobile – Flipkart
4) Eswari – Refrigerator – ebay
5) More than one

Explanation:

Person	Goods	Online Site
Kalpana	Ipod	Snapdeal
Jeevan	Juicer	Paytm
Ismail	TV	Amazon
Harini	Mobile	Flipkart
Girish	Jewellery/ Refrigerator	Myntra/ Ebay
Eswari	Refrigerator/ Jewellery	Ebay/ Myntra
Divya	Books	Jabong
Chandini	Laptop	Croma

Ans: **22-3; 23-5; 24-1; 25-4; 26-5**

(c) eenadu